వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక
VEEKSHANAM, TELUGU MONTHLY
సంపుటి : 15 సంచిక : 10 హైదరాబాద్ 195 అక్టోబర్ 2017 పేజీలు : 68 రు. 20

* 'సామాజిక స్మగ్లర్లు కోమటోళ్లు' వివాదం
* తెలంగాణ భూసర్వే - పరిశీలన
* ఓటు, నోటు, కులాధిపత్య రాజకీయాలు
* గౌరీ లంకేశ్ హత్యకు నిరసనలు
* గోప్యత హక్కు, ట్రిపుల్ తలాఖ్ తీర్పులు
* డేరా సచ్చాసౌదా నేర సామ్రాజ్యం
* ఎవరికీ పట్టని రోహింగ్యాల రోదన

ఆర్ ఎస్ రావు స్మారక సదస్సు 2017

విద్యారంగంలో ప్రత్యామ్నాయాలు - అవగాహన, ఆచరణ

ప్రఖ్యాత మార్క్సిస్టు రాజకీయార్థిక శాస్త్రవేత్త, అరుదైన ప్రజామేధావి అమరుడు ప్రొ. ఆర్ ఎస్ రావు సంస్మరణలో గత ఆరు సంవత్సరాలుగా నిరంతరాయంగా జరుగుతున్న ఆర్ ఎస్ రావు స్మారక సదస్సు ఈ సంవత్సరానికి నవంబర్ 12, ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు షోయబ్ హాల్ (సుందరయ్య విజ్ఞాన కేంద్రం), బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్‌లో జరుగుతుంది.

ఎప్పటిలాగనే ఈసారి సదస్సులో కూడ అమరులు ఆర్ ఎస్ రావు గారు తీవ్రంగా కృషి చేసిన, సమాజం అత్యవసరంగా ఆలోచించవలసిన రాజకీయార్థిక విషయాల మీద పత్రాలు, ఉపన్యాసాలు, చర్చలు ఉంటాయి.

ఈసారి సదస్సు ప్రధాన ఇతివృత్తం 'విద్యారంగంలో ప్రత్యామ్నాయాలు - అవగాహన, ఆచరణ'. విద్యారంగంలో, బోధనలో, శిక్షణలో ప్రత్యామ్నాయాల గురించి ఆలోచనలు, అవగాహనలు, చర్చలు ఎన్నో దశాబ్దాలుగా సాగుతున్నాయి. ఆ అవగాహనలలో కొన్నిటిని ఆచరణాత్మకంగా పరీక్షించడం కూడ జరిగింది, జరుగుతున్నది. ఈ సదస్సులో ప్రత్యామ్నాయ అవగాహనల గురించి, సోవియట్ యూనియన్‌లో, చైనాలో అమలైన ప్రత్యామ్నాయ ఆచరణల గురించి, దండకారణ్యంలో అమలవుతున్న ప్రత్యామ్నాయ ఆచరణ గురించి, దేశంలోనే వ్యవస్థలో అంతర్భాగంగానే జరిగిన, జరుగుతున్న కిశోర్ భారతి వంటి ప్రత్యామ్నాయ ఆచరణల గురించి పత్రాలు ఉంటాయి.

అందరూ ఆహ్వానితులే

KLVA105M1

195

ISSN 2231-6892

వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక

అక్టోబర్ 201_
సంపుటి : 1_
సంచిక : 1_

'వీక్షణం' పేరిట రచనలు, ఎం.ఓ.లు, చెక్కులు,డి.డి లు పంపాల్సిన చిరునామా

వీక్షణం
VEEKSHANAM

మైత్రి రెసిడెన్సీ, 3-6-394, స్ట్రీట్ నెం. 3, హిమాయత్‌నగర్,
హైదరాబాద్ - 500 029. ఫాక్స్, ఫోన్ : 040-66843495
Email : veekshanam2003@gmail.com
www.veekshanam.wordpress.com

ప్రింటర్స్ : చరితా ఇంప్రెషన్స్
ఆజామాబాద్, హైదరాబాద్. ఫోన్ : 040 - 27678411

వీక్షణం చందా వివరాలు

	సంస్థలకు / లైబ్రరీలకు	వ్యక్తులకు
విడి ప్రతి	రు. 20	రు. 2[illegible]
సంవత్సరం	రు. 240	రు. 2[illegible]
మూడు సంవత్సరాలు	రు. 600	రు. 5[illegible]
ఐదు సంవత్సరాలు	రు. 1000	రు. 9[illegible]
పది సంవత్సరాలు	రు. 2000	రు. 1[illegible]

ఆన్‌లైన్ ఆంధ్రబ్యాంక్ ద్వారా డబ్బులు పంపేవారు బ్యాంక్ స్లిప్‌లపై VEEKSHANA... అని రాసి తమ పేరు కూడా రాయాలి. వీక్షణం అ... **013911011002175** ఆంధ్రాబ్యాంక్, గగన్‌మహల్ ... పేరు మీద వేయాలి. ఇతర బ్యాంకులలో వేసేవారు ANDB 0000 3... తమ పేరు కూడా రాసి వేయాలి.

వీక్షణం చేస్తున్న కృషి పదికాలాల పాటు కొనసాగాలనే ఆకాంక్షతో మూలనిధికి 2017 ఆగస్టు నెలలో వచ్చిన విరాళాలు - సంహిత, జమ్మికుంట, రు. 1,000; శ్రేయోభిలాషి, హైదరాబాద్, రు. 20,000. మిత్రులకు కృతజ్ఞతలు - సం.

వీక్షణం సెప్టెంబర్ సంచిక ఆద్యంతం ఆకట్టుకుంది. అరాచక రాజ్యంలో, భక్తి ముసుగులో అరాచక మూక సంపాదకీయం వాస్తవికతకు అద్దం పట్టింది. భక్తి పేరిట కొనసాగించిన రామ్ రహీమ్ లీలలు జాతి మొత్తం తలవంచుకునేదిగా ఉంది. తెలుగు ఉభయ రాష్ట్రాల తీరుపై సంపాదకీయ వ్యాఖ్యలు ఏలిన వారికి చురకలంటించే విధంగా ఉన్నాయి. మత్తులో జోగుతున్న మహానగరం మత్తువదిలేదెపుడో సర్కారుకే తెలియాలి. యోగి పాలనలో ప్రాణ వాయువు అందక చిన్నారుల మరణాలు చూస్తుంటే హృదయం మూగగా రోదించింది. ఈ నేల, ఇరుగు పొరుగు, భూగోళంలో ఇచ్చిన వార్తలు తెలుసుకోదగ్గవి.

- బిక్కునూరి రాజేశ్వర్
పొన్కల్, నిర్మల్

చాలా సంవత్సరాలుగా వీక్షణం పాఠకుడిగా ఉన్న అనుభవంతో సంపాదకులకు ఒక విన్నపం చేయదలచుకున్నాను. మీరు 'పాఠకుల వీక్షణం' శీర్షిక కింద అచ్చువేసే ఉత్తరాలు చదివి వేస్తున్నారా? చదవకుండానే ఎవరు ఏమి రాస్తే అదే వేస్తున్నారా? అసందర్భమైన, అసమంజసమైన ఉత్తరాలను, మిమ్మల్ని విమర్శించే ఉత్తరాలను, పత్రికలో వచ్చిన వ్యాసాలను అడ్డదిడ్డంగా విమర్శించిన ఉత్తరాలను అచ్చువేయడం మీ ప్రజాస్వామిక దృక్పథం అని చూపించుకోవటానికి వేస్తున్నారా? ఈ సందేహాలు నాకు చాలా రోజులుగా ఉన్నాయి. కాని సెప్టెంబర్ సంచికలో బి. ఎ. నారాయణ రావు, టి హనుమాన్ చౌదరి గార్ల ఉత్తరాలు చూసిన తర్వాత మీరు ఉత్తరాలు వేసే పద్ధతిని ఖండించాలని బలంగా అనిపిస్తున్నది. ఉదాహరణకు నారాయణరావు రాసిన ఉత్తరంలో వ్యాసం పూర్తి కాకుండానే, ఇంకా ఉంది అని ఉండగానే, వచ్చిన భాగం మాత్రమే చదివి అవాకులూ చవాకులూ రాశారు. అది మీరు ఎలా వేశారో అర్థం కావడం లేదు. ఈ ఉత్తర రచయితకు తత్వశాస్త్రం వంటి క్లిష్టమైన విషయం అర్థం కాలేదని, కాదని స్పష్టంగా తెలిసి పోతున్నది. రంగనాయకమ్మ గారి మీద మూఢభక్తి తప్ప ఆ ఉత్తరంలో మరేమన్నా ఉన్నదా? లంకా పాపిరెడ్డి అనే పేరు పట్టుకుని లంకేశ్వరుడు అని వెటకారం చేయడం దారుణం. మార్క్సిజంలో ప్రధాన భాగమైన తత్వశాస్త్రం అవసరమే లేదని అంటూనే తనను తాను మార్క్సిస్టుగా చెప్పుకునే రంగనాయకమ్మ గారు దాని పరిచయం పుస్తకం రాయడం గురించీ, అందులో చేసిన పొరపాట్ల గురించీ లంకా పాపిరెడ్డి ఎత్తిచూపారు. పాపిరెడ్డిని విమర్శించ దలచుకుంటే మార్క్సిజంలో తత్వశాస్త్రం ఎలా భాగం కాదో రాయాలి, రంగనాయకమ్మ మాట ఎందుకు మారుస్తున్నారో రాయాలి, పొరపాట్లుగా ఎత్తిచూపినవి ఎలా పొరపాట్లు కావో రాయాలి. కాని నోటికి వచ్చిన తిట్లన్నీ రాస్తే విమర్శ కాదు. రాసిన వాళ్ల విజ్ఞత ఎటువంటిదైనా, అది మీరు యథాతథంగా అచ్చువేయడం మీ విజ్ఞతకు చిహ్నం కాదు. ఈ ఉత్తర రచయిత స్థాయి ఏమిటో ఆ ఉత్తరంలోని రెండో భాగంలోనే తెలిసిపోతున్నది. వ్యాపార ప్రకటనకూ, వ్యాసానికి తేడా తెలియని అజ్ఞానులు, ప్రకటనలో ఏమి ఉండాలో ఏమి ఉండకూడదో చెప్పే హక్కు పత్రికలకు ఉండదని తెలియనివారు కూడ పత్రికల గురించి వ్యాఖ్యానించగలమని అనుకోవచ్చు. వారి ఆత్మవిశ్వాసానికి జోహార్లు. కాని నిత్యం ఆర్థిక సమస్యల్లో ఉన్నామని ప్రకటించుకుంటున్న మీ పత్రిక, ఎన్నోసార్లు పత్రికల నిర్వహణకు వ్యాపార ప్రకటనల మీద ఆధారపడక తప్పదని వివరణలు రాసిన (ఈ సంచికలో కూడ ఇపిడబ్ల్యు గురించి రాసిన వ్యాసంలో చిన్న పత్రికల ఆర్థిక సమస్యల ప్రస్తావన ఉంది) మీ పత్రిక ఈ ఉత్తరాన్ని యథాతథంగా వేయడమే ఆశ్చర్యంగా ఉంది. నేను వీక్షణం మొదటి సంచిక నుంచీ పాఠకుడిని. ఈ పద్నాలుగు సంవత్సరాలలో మూడు నాలుగు ప్రభుత్వాలు, అంతకన్న ఎక్కువ ముఖ్యమంత్రులు, వారందరి ప్రకటనలు వచ్చాయి. కాని ఒక్కటంటే ఒక్క వ్యాసమో, సంపాదకీయమో, ఒక్క వాక్యమైనా ప్రభుత్వాలకు అనుకూలంగా వచ్చినట్టు నేను చూడలేదు. ఇక 'స్వాతంత్ర్యం' గురించి రాసిన వ్యాసంలో కమ్యూనిస్టు పార్టీల చరిత్ర ఎందుకు రాయలేదని ప్రశ్నించిన హనుమాన్ చౌదరి వ్యాసం విషయం ఏమిటో, శీర్షిక ఏమిటో చదివి ఉత్తరం రాశారా, తన కమ్యూనిస్టు వ్యతిరేక అక్కసు (అందులోనూ అబద్ధాలు, అర్ధసత్యాలు, వక్రీకరణలు బోలెడన్ని. అవన్నీ ఎత్తి చూపాలంటే ఒక వ్యాసమో, కొన్ని వ్యాసాలో రాయాలి) ను వెళ్లగక్కడానికి రాశారా తెలియటం లేదు. ఇటువంటి అజ్ఞానపు ఉత్తరాలు వేయడం ద్వారా నా వంటి పాఠకులను అవమానపరచకండి.

- పి. అంజయ్య,
హైదరాబాద్

గత వీక్షణం సంచికలో బి. రామకృష్ణగారు రాసిన 'ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం' అనే వ్యాసం ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం (ఆర్‌సిఇపి) వల్ల జరుగనున్న విధ్వంసాలను అవగాహన చేసుకోవడానికి ఉపయోగపడింది. భారత్ ఈ చర్చల్లో 2013 నుండి పాల్గొంటున్నా వాటికి సంబంధించిన వివరాలను బయటపెట్టక పోవడం, లీకైన సమాచారాన్ని గమనించినా విపరీతమైన అనుమానాలకు తావిస్తోంది. కేరళ ప్రభుత్వమే కాకుండా అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ ఒప్పందాన్ని బహిష్కరించాల్సిన అవసరముంది. రాష్ట్ర ప్రభుత్వం దీన్ని వ్యతిరేకించకుండా, హైదరాబాద్‌లో సమావేశాలకు అనుమతులు ఇవ్వడం శోచనీయం. మరో అసంబద్ధ విషయం ఏమిటంటే, ఈ ఒప్పందం వల్ల దేశంలోని 2 కోట్ల మంది పాడి రైతుల జీవనం ప్రమాదకరంగా మారనున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బర్రెలు పంపిణీ చేస్తామని, పాలకు రు. 4 ఇన్సెంటివ్‌గా ఇస్తామని ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు కల్పిస్తామని, నైపుణ్యవంతమైన మానవ వనరులను తయారు చేయడం కోసమని స్కిల్ ఇండియా లాంటి పథకాలను ప్రవేశపెట్టడం నాణేనికి ఒక వైపైతే ఆర్‌సిఇపి ఒప్పందం వల్ల కోట్ల మంది రైతులు, ముఖ్యంగా సుమారు 2 కోట్ల మంది పాడి రైతులు 5 కోట్ల మంది నూనె గింజల (పామాయిల్) రైతుల జీవనం దుర్భరం కానున్నది. ఇప్పటికే నోట్లరద్దు, జిఎస్‌టిల వల్ల ఆర్థిక వృద్ధి మందగించిందని పరోక్షంగా ప్రభుత్వం ఒప్పుకునే ఉద్దీపన చర్యలు తీసుకుంటున్నట్లు మనకు తెలుస్తూనే ఉన్నది. ఆర్‌సిఇపి ఒప్పందం కుదుర్చుకొని మరో విపత్కర నిర్ణయం తీసుకోకుండా ప్రజలు జాగృతం కావాల్సిన తరుణం ఇది. ఇటువంటి అత్యంత భయానక ఒప్పందం గురించి ప్రధాన స్రవంతి మీడియా కొద్దిమేరకైనా కథనాలు వెలువరించకపోవడం విషాదకరం. ఎన్. వేణుగోపాల్ గారు రాసిన 'అదాని కోసం' వ్యాసం ద్వారా ఇపిడబ్ల్యు ఘనతను, పుట్టుకను తెలుసుకున్నాను. ఈ మధ్య కాలంలో మేధావుల గొంతును, కలాన్ని

(మిగతా 50వ పేజీలో...)

అసహజ మరణాల సూచి జిల్లాల కరస్పాండెంట్లు

తెలంగాణ : ఆదిలాబాద్ - సి.ఎచ్. శ్రీమన్నారాయణ మూర్తి; ఖమ్మం - సి.ఎచ్. గిరిజ; మెదక్ - ముత్తనగారి రాజేందర్‌రెడ్డి; మహబూబ్‌నగర్ - మహమ్మద్ ఇక్బాల్;

ఆంధ్రప్రదేశ్ : అనంతపూర్ - కె. నాగేశ్వరాచారి; చిత్తూరు - పలమనేరు బాలాజి; కడప - కొండ్రాయుడు; కర్నూలు - జి.వి. సుధాకర్ రెడ్డి; తూర్పు గోదావరి - కె.ఎస్. ప్రకాష్‌రావు; శ్రీకాకుళం - ఆర్. శ్రీలత; విశాఖపట్నం - పి.వి. రమణ

(ఈ సంచికలోని హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, వరంగల్, నల్గొండ, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, విజయనగరం, ప. గోదావరి జిల్లాల అసహజ మరణాల వివరాలు అందిస్తున్నవారు ఎస్. వెంకటేశ్)

హిట్లర్ కూడా ఆశ్చర్యపోయే సంఘ్ పరివార్ దూకుడు

హిందుత్వ దుర్మార్గాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన హేతువాది, జర్నలిస్టు, సామాజిక కార్యకర్త గౌరి లంకేశ్ ను హిందూ మతోన్మాద శక్తులు దారుణంగా హత్య చేయడం మన సమాజంలో ప్రగతిశీల శక్తులన్నీ తక్షణమే తీవ్రంగా ఆలోచించవలసిన, ప్రతిఘటనా పోరాటరూపాలు రూపొందించుకోవలసిన అవసరాన్ని బలంగా ముందుకు తెస్తున్నది. ఈ హంతక భావజాలానికీ, ఆచరణకూ పునాది అయిన సంఘ్ పరివార్ గురించీ, దాన్ని అడ్డుకోవడం గురించీ క్రియాశీల ఆచరణకు దిగవలసిన అవసరాన్ని ఈ హత్య ప్రగతిశీలశక్తుల ముందుకు తెస్తున్నది.

అరవై ఏడేళ్ల జీవితంలో అరవై సంవత్సరాలుగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తగా, ప్రచారకుడిగా, నాయకుడిగా గడిపిన నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి పదవి చేపట్టిననాటి నుంచీ సంఘ్ పరివారానికి అంతకు ముందే ఉన్న కోరలతో పాటు కొత్త కొమ్ములు మొలిచాయి. దేశాధికారం తమకు దక్కిందని, దేశాన్ని తమ ఇష్టం వచ్చినట్టుగా మార్చే అవకాశంగా దీన్ని మలచుకోవాలని, ఏ రాజ్యాంగమూ చట్టమూ ప్రజాస్వామిక సూత్రాలూ సభ్యసమాజ మర్యాదలూ తమకు అడ్డం రాబోవని సంఘ్ పరివార్ భావిస్తున్నది. దేశవ్యాప్తంగా సంఘ్ పరివార్ శక్తులు వ్యవహరిస్తున్న తీరు, ప్రదర్శిస్తున్న దూకుడు హిట్లర్ నూ, గోబెల్స్ నూ, నాజీ దళాలనూ కూడ ఆశ్చర్య పరిచే రీతిలో ముందుకు సాగుతున్నాయి. తొమ్మిది దశాబ్దాలుగా సమాజంలో తాము నాటుతున్న విద్వేష బీజాలు వటవృక్షాలై తమకు రాజకీయ ఫలాలు ఇస్తున్నాయని, ఇప్పుడిక ఆ ఫలాలను అనుభవించడమూ, ఆ విద్వేష బీజాలను బహిరంగ ప్రజాజీవితంలోకి తీసుకురావడమూ నిరభ్యంతరంగా చేయవచ్చుననీ సంఘ్ పరివార్ అనుకుంటున్నది. బ్రిటిష్ వ్యతిరేక స్వాతంత్ర్యోద్యమంలో, ప్రజా ఉద్యమాలలో చిన్నమెత్తు పాత్ర కూడ లేకపోయినా, గాంధీ హత్య ఆరోపణపై నిషేధానికి గురైనా, రాజకీయాలలో కనీస స్థానం కూడ ఎన్నడూ రాకపోయినా సంఘ పరివార్ లేలేత వయసు విద్యార్థులలో శాఖల ద్వారా, సరస్వతీ శిశు మందిరాల ద్వారా, విద్యార్థి, రైతు, కార్మిక రంగాలలో తన సొంత సంఘాల ద్వారా సమాజంలో ఊడలు పాకింది. అత్యధిక సంఖ్యాకులకు వ్యతిరేకమైన, విషపూరితమైన అసమానతా వివక్షా భావజాలాన్ని ఇంత విస్తృతంగా ప్రచారం చేయగలగడం, ఎవరిని అవమానించే భావజాలాన్ని ప్రచారం చేస్తున్నదో వారినే ఆ భావజాలం వైపు ఆకర్షించడం నిజంగానే సంఘ్ పరివార్ కుటిల శక్తికి నిదర్శనాలు. ఎమర్జెన్సీ లో ఇందిరాగాంధీ ఆగ్రహానికి గురైన అనేక శక్తులలో ఒకటిగా గౌరవాన్నీ, సాధికారతనూ సంపాదించుకుని ఎమర్జెన్సీ అనంతరం రాజకీయ రంగంలో ప్రధానపాత్ర వహించే స్థితికి చేరింది. విద్యా, ప్రచార రంగాలమీద కేంద్రీకరించి ఆలోచనలను ప్రభావితం చేసింది. రామజన్మభూమి, ఏకాత్మతా యాత్ర, రథయాత్రల పేరుతో ఒకవైపు ముస్లింల మీద ఊచకోతలనూ, మరొకవైపు తన రాజకీయ నియోజకవర్గం విస్తరణనూ సాధించగలిగింది. పాలకవర్గాల ముఠా తగాదాలనూ, ఐక్యసంఘటన, మిశ్రమ మంత్రివర్గాల రాజకీయాలనూ వాడుకుని మెట్టుమెట్టుగా కేంద్ర ప్రభుత్వ అధికారానికి ఎగబాకింది. ఒకసారి ఆ అధికారపీఠానికి చేరిన తర్వాత ఇక అడ్డూ ఆపూ లేని తన విద్వేష రాజకీయాల ఎజెండాను బహిరంగంగానే అమలు చేయడం ప్రారంభించింది. అధికార వత్తసుతో సంఘ్ పరివార్ గత తొమ్మిది దశాబ్దాలలో సాధించగలిగినంతనో, అంతకన్న ఎక్కువో గత మూడున్నర సంవత్సరాలలో సాధించగలిగిందన్నా ఆశ్చర్యం లేద[illegible] సంవత్సరాల ఘటనలు, పరిణామాలు చూస్తే, సంఘ్ [illegible] ఎజెండాను సునాయాసంగా ముందుకు తీసుకు పోగల[illegible] అడ్డుకునే శక్తులు మాత్రం కనీస ప్రతిఘటన కూడ [illegible] బలహీనంగా, అనైక్యంగా ఉన్నాయని స్పష్టమవుతుం[illegible].

సంఘ పరివార్ మౌలిక ఎజెండాకు సమ్మతి [illegible] పరోక్ష కార్యక్రమాలను ఈ మూడున్నర సంవత్[illegible] సాగించింది. గోమాంసం ఉన్నదనే తప్పుడు ఆరో[illegible] జునేద్ నూ హత్య చేసింది. గో చర్మం ఒలుస్తున్నారనే [illegible] ఊనా లో దళితులను చిత్రహింసలకు గురిచేసింది. [illegible] ఉత్తర భారతమంతా దళితులలో, ముస్లింలలో [illegible] వ్యాపింపజేసింది. ముజఫర్ నగర్ హింసాకాండ[illegible] నినాదాలతో, లవ్ జిహాద్ బెదిరింపులతో ముస్లింల[illegible] ముంచింది. గోమాంసం తినడమైనా, చనిపో[illegible] ఒలవడమైనా ప్రమాదకరమైన పనులని అనిపించేంత[illegible] తరతరాల అలవాటుగా ఉన్న ఆహారాన్ని తినడం, [illegible] నిర్దేశించిన కులధర్మాన్ని పాటించడం కూడ భయప[illegible] మార్చింది. ఇది ఆహారానికీ, కులవృత్తికీ మాత్రమే సం[illegible] కాదు. దేశంలోని రెండు పెద్ద సమూహాలు నిత్య[illegible] చెప్పుచేతల్లో, తమకు ఎక్కడ కోపం తెప్పిస్తామో అనే [illegible] ఈడ్వాలన్నదే సంఘ్ పరివార్ కోరిక. సంఘ్ పరివా[illegible] అని చెప్పుకుంటుంది గాని నిజానికి అది ఒక పాల[illegible] సైన్యం. అది దేశభక్తి అని, జాతీయత అని ప్రగల్[illegible] గాని పుట్టిననాటి నుంచి ఇవాళ్టి దాకా దా[illegible] సామ్రాజ్యవాదుల అంటకాగిన చరిత్ర. అతి పెద్ద [illegible] హిందూ చాతుర్వర్ణ వ్యవస్థకు బైటి శక్తులు గనుక సం[illegible] లక్ష్యం దళితులూ ముస్లింలూ గాని, అసలు పీడకులం[illegible] అభిప్రాయాలున్నవారందరి పట్లా, క్రియాశీలంగా ఉండ[illegible] దానికి అనుమానం, ద్వేషం. అందుకే అది గోవింద్ [illegible] కల్బుర్గి, గౌరి లంకేశ్‌లను హత్య చేసింది. పుణె ఫిల్మ్ [illegible] ఐఐటి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ఢిల్లీ [illegible] యూనివర్సిటీ, జాదవ్‌పూర్ యూనివర్సిటీ. [illegible] యూనివర్సిటీ వంటి అనేక విద్యాసంస్థలలో స్వతంత్ర [illegible] ప్రచారాన్ని అడ్డుకోవడానికి హింసనూ దౌర్జన్యాన్నీ [illegible]

ఇంత పకడ్బందీగా, దూకుడుగా సాగుతున్న [illegible] హింసాకాండకు వ్యతిరేకంగా సంఘటితం కావలసిన [illegible] తమలో తమ విభేదాలతోనో, రానున్న ఫాసిస్టు ప్రమాదా[illegible] జాలకనో, శక్తిసామర్థ్యాలు సరిపోకనో ఇంకా తగినంత [illegible] లేదు. హిట్లర్ ఫాసిస్టు పోకడలను తొలిరోజుల్లోనే [illegible] జర్మనీలో బీభత్సకాండ, రెండో ప్రపంచయుద్ధం. [illegible] త్యాగాలు అవసరం ఉండేవి కావనే చారిత్రక పాఠాన్ని [illegible] చారిత్రక సందర్భం ఇది. హిందూ బ్రాహ్మణీయ [illegible] ఎదిరించడానికి, నిలువరించడానికి విశాల ఐక్య సంఘ[illegible] సంఘ్ పరివార్‌ను ప్రతిఘటించడంలో క్రియాశీలంగా [illegible] చరిత్ర ప్రగతిశీల శక్తుల మీద పెడుతున్న బాధ్యత.

కొత్త గ్రామీణ ఆధిపత్య వర్గాల తయారీ

ప్రభుత్వాధికారానికి వచ్చిన ప్రతి కొత్త రాజకీయ పక్షమూ అట్టడుగున గ్రామీణ స్థాయి నుంచి తన నిర్మాణాన్ని బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నించడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఆ క్రమంలో అంతవరకూ ఉన్న నిర్మాణాలనూ ధ్వంసం చేయడానికి కూడ పాలకపక్షం ప్రయత్నిస్తుంది. ఈ సాధారణ సూత్రానికి తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం రెండాకులు ఎక్కువ కలుపుతున్నది. గ్రామీణ ప్రాంతంలో ఇప్పటికి ఉన్న ఎన్నికైన గ్రామ పంచాయితీల అధికారాన్ని తొలగించకుండానే, ప్రత్యామ్నాయ నిర్మాణాలను చేపట్టి, వాటికే అన్ని అధికారాలనూ, నిధుల పంపిణీ యాజమాన్యాన్నీ కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్నది. ఇది ప్రభుత్వ నిధుల ద్వారా, ప్రజాధనం ద్వారా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసుకోవడానికీ, పార్టీకి చెందిన గ్రామ స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి నాయకులకు ఆదాయ వనరులను, పదవులను కట్టబెట్టడానికీ జరుపుతున్న కుట్ర. రైతులు పంటలు వేసుకోవడానికి ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, ఎకరానికి నాలుగువేల రూపాయల చొప్పున ఖరీఫ్‌కు, రబీకీ, ఏడాదికి ఎనిమిది వేలు ఇస్తామనీ, ఇలా ఆర్థిక సహాయం అందించే బాధ్యతను రైతు సమన్వయ సమితులకు అప్పగిస్తామనీ ప్రభుత్వం అంటున్నది. నిజంగా ఆర్థిక సహాయం అందించడమే ఉద్దేశమయితే ఇప్పుడు ఉన్న అధికార వ్యవస్థలు గాని, ఎన్నికైన వ్యవస్థలు గాని సరిపోతాయి. దాని కోసం కొత్త వ్యవస్థను సృష్టించవలసిన అవసరం లేదు. పోనీ, ఆ వ్యవస్థ రైతు ప్రతినిధులతో, ఎన్నికల ద్వారా, ప్రజాస్వామికంగా, పారదర్శకంగా ఏర్పాటవుతున్నదా అంటే అది కూడ లేదు. మంత్రులు ఈ నాలుగు స్థాయిల సమితుల సభ్యులను నామినేట్ చేస్తారు. మంత్రులే ఆ సమితుల సమన్వయకర్తలను నామినేట్ చేస్తారు. గ్రామ సమితుల్లో దాదాపు లక్షా అరవై వేల మంది, మండల సమితులలో దాదాపు పదివేల మంది, జిల్లా సమితులలో దాదాపు ఏడువందల మంది, రాష్ట్ర సమితిలో 42 మంది అధికారపార్టీ కార్యకర్తలకు స్థానం దొరుకుతుంది. సమన్వయ కర్తలుగా మరికొంతమందికి స్థానం దొరుకుతుంది. రైతులకు పంటల ఆర్థిక సహాయం వీరి చేతుల మీదుగా జరగడం అంటే వీరికి ఒక నమ్మకమైన ఆదాయవనరు కల్పించినట్టే. ఈ కుటిల ప్రయత్నం ఒకవైపు చేస్తూ, ఏ రైతులకు ఆర్థిక సహాయం చేయాలో తేల్చడానికి రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేయవలసి ఉన్నదనే పేరుతో ఒక వందరోజుల పెద్ద ఆర్భాటపు ప్రహసనం కూడ ప్రారంభించారు. ఈ భూసర్వే అసలు ఉద్దేశం నిజమైన సాగుదార్లను గుర్తించడం కాదు. పట్టాదార్లను గుర్తించడం మాత్రమే. అంటే సాగుకు సహాయం పేరుతో అనుపస్థిత భూస్వాములకు, పట్టాదార్లకు ప్రజాధనాన్ని దోచిపెట్టడానికి ఒక ప్రయత్నం జరుగుతున్నది. భూస్వాముల అధికారం స్థిరపరచడానికి, ప్రభుత్వ భూముల లెక్కలు తేల్చి, ఆధిపత్య వర్గాల దురాక్రమణలకు అప్పగించడానికి ప్రయత్నం జరుగు తున్నది. నిజంగా రైతులకు పంటలకు సహాయం అందించాలనే ఉద్దేశం ఉన్నా అది అమలు చేయడానికి రైతు సమన్వయ సమితులు, భూసర్వేలు అవసరం లేదు. ఈ పేర్లతో హడావుడి చేసి, ఆ హడావుడి కింద అసలు ఉద్దేశాలను మరుగుపరచి, ఏదో మహత్తరమైన పని చేస్తున్నామనే భ్రమలు కల్పించి, తమ ఆశ్రితుల, దళారీల ప్రయోజనాలు నెరవేర్చడమే, కొత్త పెత్తందారీ, ఆధిపత్య వర్గాన్ని తయారు చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలా కనబడుతున్నది.

సంపాదకీయ వ్యాఖ్య - ఆంధ్రప్రదేశ్

ఇది ప్రజాస్వామిక, రాజ్యాంగబద్ధ ప్రభుత్వమేనా?


నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చర్యలు చూస్తుంటే అక్కడ నడుస్తున్నది రాజ్యాంగబద్ధ, ప్రజాస్వామిక ప్రభుత్వమేనా అని సందేహం కలుగుతున్నది. మూడున్నర సంవత్సరాల కింద ఆ ప్రభుత్వం అధికారం చేపట్టిననాటి నుంచీ కూడ ప్రజా అవసరాలు, ప్రజా సంక్షేమం, ప్రజా ప్రతినిధులుగా శాసనసభ్యుల చర్చలతో ప్రజా పాలనా విధానం రూపొందడం, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకూ, అమలుకూ మంత్రివర్గానికో, శాసనసభకో బాధ్యత ఉండడం వంటి కనీస బూర్జువా ప్రజాస్వామిక సంప్రదాయాలు కూడ కొనసాగడం లేదు. కేవలం ముఖ్యమంత్రి ఒక్కరో, లేదా ఆయన సహచరులైన ఒక చిన్న ముఠానో, వారి ప్రయోజనాల కోసం తీసుకునే ఏకపక్ష, నిరంకుశ నిర్ణయాలే ప్రభుత్వ నిర్ణయాలుగా అమలైపోతున్నాయి. మూడున్నర సంవత్సరాల కింద రాజధాని ఎక్కడ ఉండాలనే దగ్గర ప్రారంభమైన ఈ పద్ధతి, రాజధానికి ఎంత భూమి అవసరం, ఆ భూమి ఎలా సేకరించాలి, రాజధానిలో ఏయే సౌకర్యాలు నెలకొల్పాలి, రాజధానిలో సౌకర్యాల, భవనాల, రహదారుల రూపకల్పన ఎవరు చేయాలి వంటి ప్రశ్నలన్నిటికీ కూడ కొనసాగుతున్నది. రాజధానిలో మెట్రో ఏర్పాటు చేస్తామని ఆర్భాటం చేశారు. మెట్రో సలహాదారుగా వచ్చిన నిపుణులు ఇది ఆచరణీయ ప్రతిపాదన కాదని ఉపసంహరించుకున్నారు. రాజధాని నిర్మాణ రూపకల్పన కోసం జపాన్, సింగపూర్ తదితర దేశాలనూ, బహుళ జాతి సంస్థలనూ ముందు సంప్రదించారు. ప్రతి రూపశిల్పి, సంస్థ వచ్చినప్పుడు వారే ప్రపంచంలోకెల్లా అత్యున్నత ప్రమాణాలు గల వారని, వారు అంతర్జాతీయ రాజధానికి రూపకల్పన చేయబోతున్నారని ఊదర కొట్టారు. వారు రచించిన రూపకల్పనలన్నిటికీ ఏమయిందో తెలియదు, ఇప్పుడు హఠాత్తుగా ఒక సినిమా దర్శకుడికి రాజధాని రూపకల్పన బాధ్యతలు ఇవ్వబోతున్నారని వార్తలు వస్తున్నాయి. ఆ దర్శకుడు సినిమా రంగంలో ఎంతటి మహా నిపుణుడైనా కావచ్చు గాని నిర్మాణ శాస్త్రం చదువుకున్నవారు కాదు. వారు ఇటీవల తీసిన ఒక సినిమాలోని భారీ సెట్టింగులు రాజధాని నిర్మాణానికి పనికి వస్తాయని ముఖ్యమంత్రి అనుకున్నట్టున్నారు. కాని ఆ భారీ సెట్టింగుల ఊహ, ఎక్కువలో ఎక్కువ రాజప్రాసాదాల ఊహ మాత్రమే దర్శకులది కావచ్చు. కళా దర్శకులు మాత్రమే వాస్తవంగా ఆ భవనాలు ఎలా ఉండాలో చిత్రరూపంలో తయారు చేస్తారు, వాస్తవంగా శ్రామికులు అట్టముక్కలతో ఆ రాజప్రాసాదాలను నిర్మించి ఉంటారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి భ్రమరావతి కాబోతున్నదని విమర్శకులు గత మూడు సంవత్సరాలుగా చేస్తున్న వ్యాఖ్యలను ముఖ్యమంత్రి తాజా నిర్ణయం నిజం చేస్తున్నది. అది వాస్తవ రాజధానిగా కాక, సినిమాలకోసం అట్టముక్కలతో నిర్మించే సెట్టింగ్‌గా, సినిమా పని అయిపోగానే ఎక్కడికక్కడ విడదీసి పీకి పడవేసేదిగా ఉండబోతున్నదనడానికి ఈ నియామకం ఒక సూచన కావచ్చు. మొదట స్థానిక నిపుణులను, ప్రభుత్వంలోనే ఉన్న భవన నిర్మాణ, పట్టణ ప్రణాళికా విభాగ నిపుణులను పక్కన పెట్టి, దేశీయ నిపుణులను కూడ సంప్రదించకుండా, విదేశీ బహుళ జాతి సంస్థల వైపు చూడడం, ఇప్పుడు అది కూడ వదిలి, ఒక సినిమా దర్శకుడి వైపు చూడడం, అది కూడ ఆయన సామాజిక వర్గమే ప్రాతిపదికగా జరుగుతున్నదని అనుమానాలు బైటపడడం, ఒక అవసరమైన కొత్త రాజధాని విషయంలో శుభసూచకాలు కావు.

సామ్రాజ్యవాదాన్ని సవాలు చేస్తున్న ఉత్తర కొరియా

అమెరికా అంటేనే సామ్రాజ్యవాదం. సామ్రాజ్యవాదం అంటేనే యుద్ధం. రాజ్యకాంక్ష! అందువల్లనే నిత్యం యుద్ధాలు, ఘర్షణలు, రక్తపాతం కోరుకునే యుద్ధోన్మాది అమెరికా తాజాగా ఉత్తరకొరియాపై దాడికి రంకెలేస్తున్నది. సెప్టెంబర్ 19న ఐరాసలో తొలిసారి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రసంగం కొరియా ద్వీపకల్పంలో మరో యుద్ధానికి పిలుపునిచ్చినట్లున్నది. ఉత్తరకొరియాను సర్వనాశనం చేసే సత్తా తమకుందని, నాశనం చేసే ఆలోచన కూడా ఉందని ట్రంప్ ఐరాసలో గర్జించాడు. ఉత్తరకొరియా తన అణ్వాయుధ కార్యక్రమాన్ని, ఖండాంతర క్షిపణుల ప్రయోగాన్ని ఆపకపోతే అంతుచూస్తానని బెదిరించాడు. నిజానికి అమెరికా బెదిరింపులు, దక్షిణకొరియా, జపాన్‌లతో కలిసి అది చేస్తున్న సైనిక విన్యాసాలు గమనించే ఉత్తరకొరియా ఆత్మరక్షణ కోసం అణ్వాయుధ కార్యక్రమానికీ, ఆధునిక క్షిపణుల తయారీకి దిగిందన్నది యథార్థం. మొత్తం ప్రపంచాన్ని పలుమార్లు నాశనం చేయగలన్ని అణుబాంబులు దాచుకున్న అమెరికా కొత్తగా అణుకార్యక్రమంలోకి దిగుతున్న ఇరాన్, ఉత్తర కొరియా దేశాలను అదిరించి, బెదిరిస్తోంది. ఆర్థిక ఆంక్షలు విధిస్తోంది. ఉత్తర కొరియా నిర్వహిస్తున్న అణు, క్షిపణి పరీక్షలపై గంగవెర్రులెత్తుతున్న ట్రంప్ రెండున్నర కోట్ల జనాభా కలిగిన చిన్న దేశం పీక నులిమేయాలని చూస్తున్నాడు. దక్షిణ కొరియా, జపాన్‌లతో కలిసి 50,000 మందికి పైగా సైనికులతో అమెరికా పదిరోజుల పాటు భూ, సాగర, గగన తలాల్లో నిర్వహించిన సంయుక్త సైనిక విన్యాసాలు, దక్షిణ కొరియాలో అధునాతన క్షిపణి రక్షణ వ్యవస్థ (థాడ్) ఏర్పాటు, ఉత్తర కొరియా గగన తలంలో బి-1బి, ఎఫ్-35బి, ఎఫ్-15కె వంటి అమెరికన్ యుద్ధ విమానాల చొరబాటు వంటి చర్యలు యుద్ధ వాతావరణాన్ని తలపిస్తున్నాయి.

రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన నాటి నుండి [illegible] కొరియా అంటే కంటగింపే. కొరియా ద్వీప కల్పంలో ఉద్రిక్తత [illegible] పోసే చర్యలకు స్వస్తి చెప్పాలని, బహుళపక్ష చర్చ [illegible] పరిష్కరించుకోవాలని రష్యా, చైనాలు చేసిన సూచన [illegible] ఉత్తర కొరియాపై దాడికే ట్రంప్ నిశ్చయించుకున్నట్టుగా క [illegible] అమెరికా చేసే బెదిరింపులకు భయపడేది లేదని, దేశ [illegible] జరిగే ఎటువంటి దాడినైనా తిప్పికొట్టేందుకు సిద్ధంగా [illegible] లక్ష్యంగా పెట్టుకున్న అణు కార్యక్రమాన్ని పూర్తి చేస్తా [illegible] అధ్యక్షుడు కిమ్ స్పష్టం చేస్తున్నారు. ఇరాక్, లిబియా, [illegible] బలికావడానికి కిమ్స్ సిద్ధంగా లేడని విదితమవుతుంది [illegible] రాగానే యుద్ధోన్మాదంతో ఉత్తర కొరియాపై '[illegible] (సర్వనాశనం) విధానం ప్రకటించారు. 1961లో చైనా, [illegible] దేశాల మధ్య కుదిరిన సైనిక ఒప్పందం ప్రకారం ఉత్తర కొ[illegible] దేశం దురాక్రమణకు పాల్పడినా చైనా రంగంలోకి వస్తు[illegible] చైనా స్పష్టంగా ప్రకటించింది. మరోవైపు అమెరికా [illegible] నాశనం చేయాలనుకుంటే దానికి ఆశ్రయం ఇస్తు[illegible] కొరియాలను వదలబోనని ఉత్తరకొరియా హెచ్చ[illegible] ద్వీపకల్పంలో అమెరికా చిచ్చు పెట్టడాన్ని జపాన్, దక్షిణ కొరియ[illegible] వ్యతిరేకిస్తున్నారు. ప్రతిరోజూ ఈ రెండు దేశాల్లో పె[illegible] యుద్ధాన్ని విరమించుకోవాలని శాంతి ప్రదర్శనలు చే[illegible] యుద్ధమే కనుక వస్తే ప్రపంచ యుద్ధంగా మారే ప్రమా[illegible]

- [illegible]





❖ **కీచురాళ్లు** - జ్వాలాక్షరి - 78 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 50, ప్రతులకు: బి. నరసింహ, ఏ1, ఆర్యమిత్ర స్నో డ్రాప్, అల్కాపూర్ టౌన్‌షిప్, హైదరాబాద్ - 500089; ఫోన్: 9573343400, 7993973060 ఈమెయిల్: b.narasimha1952@rediffmail.com



❖ **మల్లెచెట్టు చౌరస్తా** - కవిత్వం - మమత వేణు - సాహితీ సోపతి - 100 పేజీలు, 1/8 డెమీ, ప్రతులకు: మమత కాచె, ఇ.నెం. 5-5/3/2, శాతవాహన కాలనీ, రేకుర్తి, కరీంనగర్. ఫోన్: 9866973959



❖ **బంజారాల చరిత్ర, సంస్కృతి** - డా. గుగులోతు వీరన్న - ప్రాగ్మా పబ్లికేషన్స్ - 168 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 200, ప్రతులకు: ప్రాగ్మా పబ్లికేషన్స్, 1-9-295/8/1, స్ట్రీట్ నం. 7, విద్యానగర్, హైదరాబాద్-44; ఫోన్: 8790603220, 9553138181 pragmapublication.blogspot.com ఈమెయిల్: pragmapublication@gmail.com



❖ **అమృతవర్షిణి** - నాటికల సంపుటి - డా. అమృతలత - 142 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 100



❖ **ఓటెందుకు?** - డా. అమృతలత - 64 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 50


పై రెండు ప్రతులకు: డా. అమృతలత, విజయ హైస్కూల్, ముబాకర్ నగర్, నిజామాబాద్ - 503 003; ఫోన్: 08462-237887; సెల్: 9848868068



❖ **క్షతగాత్ర** - కవిత్వం - రొక్కం కామేశ్వరరావు - అభ్యుదయ రచయితల సంఘం - 64 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 50, ప్రతులకు: రొక్కం కామేశ్వరరావు, ఇ.నం. 27-8-14, కొత్త నం. 209, కన్నవారితోట 3వ లైన్, ఫస్ట్ క్రాస్, గుంటూరు-522004 (ఆం.ప్ర.); సెల్: 08143759423; ఈమెయిల్: rokkamkrao@gmail.com




❖ **యుద్ధం స్త్రీ ప్రకృతికి విరుద్ధం** - వంద సంవత్సరాల బోల్షివిక్ విప్లవం - ఎస్. అలెక్సీయెచ్, తెలుగు: నిడమర్తి ఉమారాజేశ్వరరావు - మలుపు ప్రచురణ - 112 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 100, ప్రతులకు: మలుపు, 2-1-1/5, నల్లకుంట, హైదరాబాద్ - 500 044; సెల్ :9866559868



❖ **ఊదారంగు కలలు** - కవిత్వం - విజయచంద్ర -198 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 100, ప్రతులకు: ఆర్. చంద్రశేఖర్, 20, సారథీనగర్, నీలకంఠనగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, బరంపురం-760002; ఫోన్ : 0680-2260065 సెల్ :9438720409 ఈమెయిల్: poetvijaychandra@gmail.com బ్లాగ్ : poetry700.wordpress.com



❖ **మర్లబడ్డ మొగిలిచర్ల** - ఎస్.కె. జకీర్ - దేవులపల్లి పబ్లికేషన్స్ - 282 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 250, ప్రతులకు: ప్రజాతంత్ర, 12-1-62, విజయ గార్డెన్స్, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్ - 500 068; మొబైల్: 9885557406; అన్ని ప్రముఖ పుస్తక షాపుల్లో




❖ **నా అక్షరం మాట్లాడుతుంటది** - నానీలు - నడిమెట్ల రామయ్య - 46 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 50, ప్రతులకు: నడిమెట్ల రామయ్య (ప్రజాకవి), ఇ.నెం. 6-6-834, శివాజీ నగర్, కరీంనగర్-505 001; సెల్: 8106657657



❖ **అమరుడు కామ్రేడ్ సరోజ్‌దత్తా రచనలు** - అనువాదం: ఆలూరి భుజంగరావు- విరసం ప్రచురణ - 72 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 40, ప్రతులకు: పి. వరలక్ష్మి, 5-1820, గీతాశ్రమం వీధి, ప్రొద్దుటూరు, కడప - 516 360; అన్ని ప్రముఖ పుస్తక షాపుల్లో



❖ **ప్రజా ప్రత్యామ్నాయం - నక్సల్బరీ చారిత్రక పత్రాలు** - సంపాదకుడు: సునీతికుమార్ ఘోష్ - శామికవర్గ ప్రచురణలు - 318పేజీలు, 1/8 డెమీ, వెల రు. 170



❖ **నక్సల్బరీ** - యాభై వసంతాల సందర్భంగా - శ్రామికవర్గ ప్రచురణలు - 48పేజీలు, 1/8 డెమీ, వెల రు. 10

పై రెండు పుస్తక ప్రతులకు: వరవరరావు, ఫ్లాట్ నం. 419, హిమసాయి హైట్స్, స్ట్రీట్ నం. 6, జవహర్‌నగర్, గాంధీనగర్, హైదరాబాద్-500 020; అన్ని ప్రముఖ పుస్తక షాపుల్లో



❖ **కిడ్నాప్...** (రియల్ స్టోరీ) - నక్సల్స్ చెరలో ఎమ్మెల్యే - యాటకర్ల మల్లేష్ (జర్నలిస్ట్) - ఉదయ్ పబ్లికేషన్స్ - 98 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 60, ప్రతులకు: ఉదయ పబ్లికేషన్స్, ఈదుల మల్లయ్య నిలయం, ఇ.నం. 2-107, కేశపల్లి, జక్రాన్‌పల్లి మం. నిజామాబాద్; సెల్: 9492225111



❖ **పల్లెపూల వాన** - బాల్యం బతుకు కథలు - బెల్లంకొండ సంపత్‌కుమార్ - తెలంగాణ బాల సాహిత్య పరిషత్ - 86 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 50, ప్రతులకు: డా. బెల్లంకొండ సంపత్‌కుమార్, 302, శ్రీ శివగంగ టవర్స్, మంజీరానగర్, ఓల్డ్ అల్వాల్, సికింద్రాబాద్-10 సెల్: 9908519151; అన్ని ప్రముఖ పుస్తక షాపుల్లో



❖ **ఆధునికతకు చిరునామా - సైన్స్** - సైన్స్‌తో ముడిపడ్డ సామాజిక అంశాల వ్యాస సంపుటి - డా. నాగసూరి వేణుగోపాల్ - నవచేతన పబ్లిషింగ్ హౌస్- 134 పేజీలు, 1/8 డెమీ, వెల రు.100, ప్రతులకు: నవచేతన పబ్లిషింగ్ హౌస్, గిరిప్రసాద్ భవన్, జి.ఎస్.ఐ పోస్టు, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-500 068, తెలంగాణ, ఫోన్ : 040-24224453/54 ఈమెయిల్: navachethanaph@gmail.com

'సామాజిక స్మగ్లర్లు కోమటోళ్లు' వివాదం

ప్రొ. కంచ ఐలయ్య రాసిన పుస్తకం ఆధారంగా రెండు తెలుగు రాష్ట్రాలలోను జరుగుతున్న వివాదంలో ప్రగతిశీల శక్తు[illegible] ఏ వైఖరి తీసుకోవాలో సూచిస్తున్నారు ఎన్. వేణుగోపాల్

రాజనీతి శాస్త్రవేత్త, బహు గ్రంథకర్త, బహుజన సామాజిక కార్యకర్త ప్రొ. కంచ ఐలయ్య షెఫర్డ్ రాసిన 'సామాజిక స్మగ్లర్లు కోమటోళ్ళు' అనే చిన్న పుస్తకంపై గత మూడు వారాలుగా విపరీతమైన చర్చ జరుగుతున్నది. ఆ పుస్తకం, ముఖ్యంగా ఆ పుస్తక శీర్షిక తమ మనోభావాలను గాయ పరచిందని అనడం దగ్గర ప్రారంభించి ఐలయ్యను దూషించడం, అవమానించడం, ఉరి తీయాలని, నడివీథిలో నరుకుతామని అనడం, భౌతిక దాడి చేయడానికి ప్రయత్నించడం, పుస్తకాన్ని నిషేధించాలని, రచయితను శిక్షించాలని అధికార యంత్రాంగానికి విజ్ఞప్తులు చేయడం దాకా ఆర్యవైశ్య సంఘాలు, సాధారణంగా కోమటి కులస్తులు తమ ప్రతిస్పందన ప్రకటిస్తున్నారు. ఆందోళనలు చేస్తున్నారు. పనిలో పనిగా హిందూ మతోన్మాద సంఘ్ పరివార్ శక్తులు, బాబాలు, స్వాములు కూడ ఈ వ్యవహారంలోకి దిగి కోమట్లను రెచ్చగొట్టడానికి, కుల వివాదాల మంటను ఎగసన దోయడానికి ప్రయత్నిస్తున్నారు. రాజ్యాంగయంత్రం కూడ ఈ వివాదంలో తలదూర్చి ఐలయ్య మీద ఏ కేసు పెట్టాలా అని ఆలోచిస్తున్నది. స్వయంగా మంత్రులు, శాసనసభ్యులు పుస్తకానికి వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్నారు. మరొకవైపు దళిత, బహుజన శక్తులు, ముఖ్యంగా విద్యావంతులు, మేధావులు, సంఘాలు ఐలయ్య మీద దాడిని ఖండిస్తూ, ఆయనకు ఏమైనా జరిగితే ఈ ఆర్యవైశ్య, సంఘ్ పరివార్ శక్తులే బాధ్యత వహించాలని అంటున్నాయి. శీర్షికతో సహా పుస్తకాన్ని, అందులోని అంశాలను పూర్తిగా అంగీకరించేవారి దగ్గరి నుంచి ఐలయ్య ఉపయోగించిన సంవిధానంతో ఏకీభావం లేనివారి వరకు ఎందరో ఈ దాడిని ఖండిస్తున్నారు. ఐలయ్యకు తమ మద్దతు ప్రకటిస్తున్నారు.

నిజానికి ఈ వివాదం ఇప్పుడే చెలరేగడానికి ఈ పుస్తకం ఐలయ్య తాజా రచనేమీ కాదు. ఆ భావాలను ఐలయ్య ఇప్పుడే కొత్తగా వ్యక్తీకరించడం లేదు. ఆయన గత ఇరవై సంవత్సరాలుగా రాస్తున్న పుస్తకాలలో, వ్యాసాలలో, చేస్తున్న ఉపన్యాసాలలో ఇటువంటి భావనలు, వాదనలు ఎన్నో ఉన్నాయి. ప్రత్యేకించి ఈ పుస్తకం విషయానికే వస్తే, ఇది ఐలయ్య రాసిన, 2009లో సేజ్ పబ్లికేషన్స్ అనే ప్రతిష్ఠాత్మకమైన ప్రచురణ సంస్థ ప్రచురించిన 'పోస్ట్ హిందూ ఇండియా' అనే పెద్ద పుస్తకంలో ఒక అధ్యాయం మాత్రమే. ఆ పుస్తకం తెలుగు అనువాదాన్ని 'హిందూ మతానంతర భారతదేశం' పేరుతో 2011 లో ఎమెస్కో ప్రచురణ సంస్థ వెలువరించింది. హిందూ మతం నిర్మించిన, శతాబ్దాలుగా పెంచి పోషించిన కుల ఆధారిత సాంస్కృతిక వ్యవస్థలోని అంతర్గత వైరుధ్యాల వల్ల భారతదేశంలో లోలోపల ఒక అంతర్యుద్ధం సాగుతున్నదని, ఆ అంతర్యుద్ధం ఎప్పుడైనా విస్ఫోటనం కావచ్చునని, అలా తన స్వభావం వల్లనే హిందూ మతం అంతరించి పోతుందని ఐలయ్య సూత్రీకరించారు.



హిందూ మతం అంతరించిన తర్వాత భారతదేశం ఎలా ఉంటుందని ఐలయ్య ఆ పుస్తకంలో కొన్ని ఆలోచనలు చేశారు.

ఏ మతానికైనా ఆధ్యాత్మిక న్యాయం అనే భావన పునాదిగా ఉంటుందని, ఉండాలని, కాని హిందూ మతానికి ఆ పునాది లేదని రుజువు చేయడానికి ఆయన హిందూ మతంలోని కులవ్యవస్థలోని అన్యాయాన్ని విప్పి చెప్పడానికి ప్రయత్నించారు. ప్రపంచంలోని నాలుగు [illegible] క్రైస్తవం, ఇస్లాం, బౌద్ధం, హిందూ మతాలలో మొదటి [illegible] స్థాయిల్లో ఆధ్యాత్మిక న్యాయ భావనను ఆలంబన చేసు[illegible] మతం మాత్రం ఆధ్యాత్మిక ఫాసిజాన్ని, ఆధ్యాత్మిక [illegible] పునాదిగా పెట్టుకున్నదని ఆయన వాదించారు. [illegible] ఆధిపత్యవాదాన్ని వివరించడానికి ఆయన కుల[illegible] శాస్త్రవిజ్ఞానం అనే మూడు కోణాల నుంచి ఒక్కొక్క [illegible] పరిశీలనలు ప్రకటించారు. పదమూడు అధ్యాయాల పు[illegible] ఎనిమిది అధ్యాయాలలో ఉత్పత్తి కులాలను, శ్రామిక కులా[illegible] చండాల, శూద్ర కులాలను విశ్లేషించారు. తొమ్మిదో అధ్యా[illegible] (వైశ్యుల) గురించి, పదో అధ్యాయంలో బ్రాహ్మణుల గురి[illegible] అధ్యాయంలో బ్రాహ్మణ – బనియా విద్యావంతుల [illegible] రానున్న అంతర్యుద్ధం, తత్ఫలితంగా అంతరించిపోనున్న హి[illegible] గురించి పన్నెండో అధ్యాయంలో, హిందూ మతానంతర భా[illegible] గురించి పదమూడో అధ్యాయంలో రాశారు. నిజానికి ఇం[illegible] అధ్యాయాలకు ఆయన పెట్టిన శీర్షికల్లో కుల ప్రస్తావ[illegible] ఉపాధ్యాయులు, సబాల్టర్న్ శాస్త్రవేత్తలు, ఉత్పాదక సైని[illegible] స్త్రీవాదులు, సామాజిక వైద్యులు, మాంసం, పాల ఆర్థిక[illegible] నిర్మాణశాస్త్రవేత్తలు, ఆహార ఉత్పత్తిదారులు, సామాజిక స్మ[illegible] ఫాసిస్టులు, మేధో గూండాలు అనేవే ఆయన ఇంగ్లిష్ మ[illegible] శీర్షికలు. పుస్తకానికి తెలుగు అనువాదం వెలువడిన[illegible] శీర్షికలు అలాగే ఉన్నాయి.

అయితే భూమి బుక్ ట్రస్ట్ అనే ప్రచురణ సంస్థ 2017[illegible] అధ్యాయాన్నీ ఒక్కొక్క చిన్న పుస్తకంగా పన్నెండు పుస్తకాలు [illegible]

'మాలల తత్వం,' 'మాదిగ తత్వం', 'అజ్ఞాత ఇంజనీర్లు కుమ్మరి, కమ్మరి, కంసాలి, వడ్రంగి, గౌండ్ల', 'ఉచిత ఉపాధ్యాయులు ఆదివాసీలు', 'బహుజన స్త్రీవాదులు చాకలోళ్లు', 'సామాజిక వైద్యులు మంగలోళ్లు', 'కాపులు - శూద్రులు', 'ఆధ్యాత్మిక ఫాసిస్టులు బ్రాహ్మణులు' 'ఇంటలెక్చువల్ గూండాలు,' అనే శీర్షికలు పెట్టింది. ఈ పుస్తకాలలో కొన్నిటికి ఐలయ్య కొత్త ముందుమాటలు కూడ రాశారు.

పుస్తకంలో ఏముంది, దానిలో చర్చించిన అంశాలలో ఆమోదయోగ్యమైనవి, సమర్థనీయమైనవి, తిరస్కరణీయమైనవి, చర్చనీయమైనవి ఏమిటి అని విమర్శనాత్మకమైన, విశ్లేషణాత్మకమైన సంభాషణ జరిగితే సమాజానికీ, రచయితకూ, ఆయా వర్గాలకూ కూడ ఉపయోగకరంగా ఉండేది. కాని శీర్షిక చూస్తూనే కోమటి కులస్తులు అది తమను అవమానించేలా ఉందని, తమ మనోభావాలు దెబ్బతిన్నాయని ఫిర్యాదు ప్రారంభించారు. అది ఫిర్యాదు స్థాయిలోనే ఉన్నా కూడ చర్చకు ఆస్కారం ఉండేది. కాని త్వరలోనే వీధి ప్రదర్శనలు, ఐలయ్య మీద వ్యంగ్యవ్యాఖ్యలు, దుర్భాషలు, చెప్పుల దండలు వేయడాలు, అవమానకర దూషణ నినాదాలతో ఊరేగింపులు, దిష్టిబొమ్మ తగులబెట్టడాలు, కేసు పెట్టమని పోలీసులకు, ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇవ్వడాలు మొదలయ్యాయి. ఈ ఆందోళనలకు ఆర్యవైశ్య సంఘాల నాయకులు, అవోపా నాయకులు నేతృత్వం వహించారు. ఈ నిరసన సభల్లో ఐలయ్యకు ఉరి విధించాలని, నడివీధిలో నరికి చంపాలని కూడ ఆర్యవైశ్య నాయకులు ఉద్రేకపూరిత ప్రసంగాలు చేశారు. చాల చోట్ల ఆర్యవైశ్య సంఘాల ఊరేగింపులు హిందూ జెండాలతో, నినాదాలతో సాగాయి. సంఘ్ పరివార్ నాయకులు స్వయంగా ఈ నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్నారు, నాయకత్వం కూడ అందించారు. కోమటి కులానికి అవమానం అనే దగ్గరినుంచి క్రమక్రమంగా హిందూ మతానికి అవమానం, పరాయి మతాల కోసమే, క్రైస్తవ నిధులతోనే ఈ వివాదం అనేంత దూరం ఈ నిందలు సాగాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలలోనూ ఆర్యవైశ్య సంఘాలు, సంఘ్ పరివార్ శక్తులు ప్రభుత్వానికి, పోలీసులకు ఫిర్యాదులు కూడ చేశారు. రెండు రాష్ట్రాలలోను కొందరు మంత్రులు, శాసనసభ్యులు ఐలయ్య పుస్తకాన్ని వ్యతిరేకిస్తూ మాట్లాడారు. పోలీసులు కేసులు నమోదు చేశారు. వీటన్నిటికీ పరాకాష్ఠగా జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా పరకాలలో ఆర్యవైశ్య మూకలు ఐలయ్య వాహనాన్ని అడ్డుకుని, ఆయనపై భౌతిక దాడి చేయడానికి కూడ ప్రయత్నించాయి.

నిజానికి ఐలయ్య పుస్తక శీర్షిక కన్న, పుస్తకంలో ఐలయ్య చేసిన విశ్లేషణల కన్న తీవ్రమైన, నిందార్థకమైన, వ్యంగ్యమైన వ్యాఖ్యలు సమాజంలో ఎప్పటి నుంచో అన్ని కులాల మీదా ఉన్నాయి, ప్రత్యేకించి కోమట్ల మీద కూడ ఉన్నాయి. వేమన పద్యాలలో కోమట్ల గురించి ఉన్న వ్యాఖ్యలతో, చింతామణి వంటి ఎన్నో నాటకాలలో కోమటి పాత్ర చిత్రణతో పోలిస్తే ఐలయ్య వ్యాఖ్యలు ఎక్కువేమీ కాదు. మన సమాజంలోని అన్ని కులాలకూ ఒక్కొక్క ప్రత్యేక నిర్దిష్ట స్వభావాన్ని ఆపాదించి, దాని మీద ఆధారపడిన వ్యంగ్య వ్యాఖ్యలు, నిందలు, అవమానకరమైన సామెతలు ఎన్నో ఉన్నాయి. ఆమాటకొస్తే కులాల గురించి వ్యంగ్య, నిందార్థ, దూషణ వ్యాఖ్యలను కూడ ఒక ప్రత్యేక నేపథ్యంలో చూడవలసి ఉంది. అన్ని కులాల మీద వ్యాఖ్యలూ ఒకటి కావు. అణచివేతకు గురైన కులాల మీద, శూద్ర కులాల మీద, దళిత కులాల మీద ఇంకా దుర్మార్గమైన, నీచమైన, నిందార్థపు వ్యాఖ్యలు, సామెతలూ ఎన్నో ఉన్నాయి. అవి హిందూ పవిత్ర గ్రంథాలనబడేవాటికి కూడ ఎక్కాయి. మత ఆమోదాన్ని కూడ పొందాయి. లోతుగా ఆలోచించకుండా అలవోకగా పునరుక్తి చేసే సాధారణ వ్యవహారంలో కూడ ఉన్నాయి. వాటిని ఎవరూ ఎప్పుడూ ఖండించి, ఆ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా, భాషను సంస్కరించుకోవడానికి ఉద్యమం జరపలేదు. వాటి వల్ల గాయపడిన మనోభావాలకు ఇంతవరకూ ఎప్పుడూ పరిహారం దొరకలేదు. ఒక్క మనుస్మృతి చదివినా శూద్రుల మీద, చండాలుల మీద ఇటువంటి అవమానకరమైన నీచమైన వ్యాఖ్యలు కోకొల్లలుగా దొరుకుతాయి. ఇవాళ ఒక మాట తమను అవమానించిందని వీధికెక్కుతున్నవాళ్లందరూ ఆ అవమానాల పుస్తకాన్ని పవిత్ర గ్రంథంగానే పూజిస్తున్నారు. మన సమాజంలో ఆధిపత్య కులాల మీద కూడ ఇటువంటి వ్యాఖ్యలు, సామెతలు ఉన్నమాట నిజమే. అయితే ఆధిపత్య కులాల మీద ఉన్న వ్యాఖ్యలూ తక్కువే, వాటిని వారివల్ల అణగారినవారు కడుపు మండి సృష్టించుకుని ఉంటారు, పేదవాడి కోపం పెదవికి చేటు అన్నట్టు తమలో తాము మాత్రమే గొణుక్కుని ఉంటారు. ఇప్పుడు కొన్ని వందల, వేల ఏళ్ల తర్వాత ఆయా అణగారిన కులాల నుంచి విద్యావంతులూ, చైతన్యవంతులూ ఎదిగివచ్చిన తర్వాత తమ సంస్కృతిని వ్యక్తీకరించడంలో భాగంగా ఆ వ్యాఖ్యలనూ, సామెతలనూ బైటపెడుతున్నారు, అక్షరాలకు ఎక్కిస్తున్నారు. కనుక ఐలయ్య చేసిన వ్యాఖ్య అవమానకరంగా ఉందనో, తమ మనోభావాలను గాయపరిచిందనో అనే ముందు మన ఈ సామాజిక నేపథ్యం గురించి చర్చించవలసి ఉంది.

ఐలయ్య వ్యాఖ్యల మీద మర్యాదకరంగా ఉన్నట్టు కనబడుతున్న మరొక అభ్యంతరం అటువంటి తప్పులు చేసినవారు కొందరున్నా దాన్ని మొత్తం కులానికి అంటగడతారా అని. ఎవరు స్మగ్లింగ్ చేశారో వారిని నేరుగా విమర్శించవచ్చు గాని మొత్తంగా కులానికి ఆపాదిస్తారా, నేరం చేసినవారిని విచారించాలి, శిక్షించాలి గాని, నేరంలో భాగం లేనివారిని నిందించడం తగునా అనే ఈ ప్రశ్న న్యాయమైనదిలా కనబడుతుంది. కాని ఈ ప్రశ్నకు మూడు స్థాయిలలో జవాబు ఉంది.

ఒకటి, కులానికి ఒక స్వభావం ఉంటుందని, అది ఆ కులంలో పుట్టిన మనుషులందరికీ ఉంటుందని అంటున్నవాళ్లలో ఐలయ్య మొదటివారు కాదు. ఈ దేశంలో కులాన్ని పుట్టించి, పెంచి పోషించిన హిందూ మతం కులస్వభావం అనే భావనను నమ్ముతున్నది. పుట్టుకే స్వభావాన్ని నిర్ణయిస్తుందని నమ్ముతున్నది. ఒకసారి ఒక మనిషి ఒక కులంలో పుడితే వృత్తిలోనూ, ఆచారవ్యవహారాలలోనూ, కుటుంబ, వివాహ సంబంధాలలోనూ ఆ కుల పరిధులను దాటగూడదని విధినిషేధాలు విధించినది హిందూ మతమే. కుల విభజనను స్థిరీకరించి, అనుల్లంఘనీయంగా మార్చి, దానికి నిచ్చెనమెట్ల నిమ్నోన్నత స్వభావాన్ని ఇచ్చినది కూడ హిందూ మతమే. అందువల్ల ఒక కులానికి ఒక స్వభావం ఇచ్చి అందరినీ నిందిస్తున్నారని ఐలయ్యను విమర్శించే ముందు అసలు హిందూ మతం ప్రారంభించిన, మనుస్మృతి అక్షరాలా సూత్రీకరించిన సంస్కృతి అదేనని గుర్తించాలి. భారత సమాజంలో కులం అనుల్లంఘనీయమైనది గనుక, అది కేవలం భౌతిక అంశాలలో మాత్రమే కాక, మానసిక, మేధో అంశాలలో కూడ, సాధారణ ఆలోచనలలో కూడ ప్రభావం వేస్తుంది గనుక, ప్రతి ఒక్కరూ తమను తాము నిరంతరం, ప్రతి పనిలో, ప్రతి మాటలో తరచి చూసుకుని పరీక్షించుకుని, సంస్కరించుకోకుండా ఉంటే ఆ కుల స్వభావం ఎప్పుడైనా ఎక్కడైనా చొరబడుతుంది. ఆ స్వభావం తరతరాలుగా వచ్చిన ఆధిపత్య ధోరణి

కావచ్చు, లేదా ఆత్మన్యూనతా ధోరణి కావచ్చు, లేదా కొందరి దగ్గర ఆధిపత్యం, కొందరి దగ్గర న్యూనత ప్రకటించే ధోరణి కావచ్చు. ఎవరైనా దీని నుంచి తప్పించుకుని, 'కులాన్ని అధిగమించాను' అని చెప్పే పరిస్థితి ఇవాళ్టికైతే లేదు. అది వారి చైతన్యంతో మాత్రమే సాధించగలిగేది కాదు, సామాజిక వాతావరణంలో సమూలమైన మార్పుకు సంబంధించినది. చైతన్యం, నిరంతర విమర్శ – ఆత్మవిమర్శలతో ఎప్పటికప్పుడు ముందు జాగ్రత్తలకు, సవరణలకు మాత్రమే అవకాశం ఉంది.

రెండు, కొందరు నిజంగానే స్మగ్లర్లు గానే ఉండినా, అక్రమంగా సామాజిక సంపదను తమ స్వాధీనం చేసుకున్నా వారిని నేరుగా విమర్శించాలి గాని, ఆ పాపంలో భాగస్తులు కాని, కేవలం ఆ కులంలో పుట్టినవారందరినీ ఈ మాటతో అవమానించడం తగునా అనే ప్రశ్న పైకి చూడడానికి తార్కికంగా, సంబద్ధంగా ఉన్నట్టు కనబడుతుంది. కాని కాదు. చర్చలో ఎప్పుడైనా రాజకీయ పరిభాష ఉంటుంది. 'ఒక తప్పు గురించి సాధారణీకరించి చెప్పేటప్పుడు ఆ తప్పు చేసిన మనిషి ఏ సమూహానికి, ఏ జాతికి, ఏ ప్రాంతానికి, ఏ దేశానికి చెందుతారో ఆ విశాల సమూహం పేరు చెప్పడం సాధారణ రాజకీయ పరిభాషే. ఈ అలవాటు ప్రపంచవ్యాప్తంగా ఉండగా భారతదేశంలో విభిన్న కుల, మత, ప్రాంత, భాషా సమూహాల వల్ల, నిచ్చెనమెట్ల వ్యవస్థలో ఒకరి పట్ల ఒకరికి ఉన్న దురభిప్రాయాల వల్ల మరింత ఎక్కువగా ఉంది. ఒక్క పురుషుడిలో, కొందరు పురుషులలో బైటపడిన ధోరణుల, స్వభావాల వ్యక్తీకరణగా పురుషాధిపత్యం, పితృస్వామ్యం అనే భావనలు వచ్చాయి. హిందూ మతోన్మాదం అన్నప్పుడు, లేదా ఇతర మతోన్మాదాల గురించి మాట్లాడినప్పుడు కూడ ఆ మతంలోని మనుషులందరూ ఆ పని చేశారని కాదు. అన్నిటికన్న పెద్ద ఉదాహరణ చెప్పాలంటే, పిడికెడు మంది బ్రిటిష్ వ్యాపారస్తులు కలిసి పెట్టుకున్న ఈస్ట్ ఇండియా కంపెనీ ఈ దేశానికి వచ్చి దోపిడీ, పీడన, పాలన సాగిస్తే మన స్వాతంత్ర్యోద్యమం మొత్తం బ్రిటిష్ వారిని మాత్రమే కాదు, తెల్లవాళ్లందరినీ తిట్టిపోసింది. ఈ రాజకీయ పరిభాష అసలు ఉద్దేశాన్ని అర్థం చేసుకుని ఆమోదించవలసిందే తప్ప, 'ఆ సమూహాన్ని అంటున్నాము గాని ఆ సమూహంలో అందరినీ అనడం లేదు' అనే వివరణ ప్రతి సందర్భంలోనూ ఇస్తూ పోవాలని అడగడం హాస్యాస్పదం.

మూడు, ఒకవేళ ఒకరు ఆ సమూహంలో పుట్టినా, చారిత్రకంగా ఆ సమూహం చేసిన దురన్యాయాల పట్ల వారికి స్పృహ ఉంటే, ఆ సమూహపు దురన్యాయాలను విమర్శించినప్పుడు వారు ఉక్రోషపడ నవసరం లేదు. 'ఔను నేను పుట్టిన సమూహం ఇంత దుర్మార్గంగా, అభ్యంతరకరంగా ప్రవర్తించింది, వారి తప్పులను నేను గుర్తెరిగాను, వాటినుంచి నన్ను నేను దూరం చేసుకుంటున్నాను' అని అనుకోగలిగితే ఆ ఉక్రోషం, మనోభావాలు గాయపడడం జరగనే జరగదు. ఆ సమూహాన్ని అధిగమించామని, తమకు కుల స్వభావం లేదని చెప్పుకునే వారు ఆ సమూహం మీద, కులం మీద విమర్శలకు [illegible] అవసరం లేదు.

ఈ సందర్భంగా గుర్తించవలసిన మరొక అంశం [illegible] మీద, ఒక రచన మీద జరుగుతున్న దాడిని నిర్ద్వంద్వంగా [illegible] ఉంది. ఆ దాడి వెనుక సంఘ్ పరివార్ శక్తులు [illegible] గోవింద్ పన్సారే, ఎం ఎం కల్బుర్గి, గౌరి లంకేశ్‌లన [illegible] ప్రకటించిన భావాల కొరకే సంఘ్ పరివార్ శక్తుల [illegible] నేపథ్యంలో ఐలయ్యకు సంపూర్ణ క్రియాశీల సంఘీభా[illegible] ఉంది. అయితే ఈ దాడిని ఖండించడం, ఆయన ప్రజాస్వామిక [illegible] పరిరక్షించడం ఒక ఎత్తు అయితే, ఆయన ప్రకటించిన భావాల [illegible] చేసిన వాదనలన్నిటినీ బేషరతుగా సమర్థించడం మరొక ఎత్తు [illegible] దళిత, బహుజన, ప్రగతిశీల శక్తులు ఈ రెండు విభిన్న అంశాల[illegible] కలగలిపి చూస్తున్నాయి. ఐలయ్య మీద దాడిని ఖండించడమంటే [illegible] రచనలోని ప్రతి అక్షరాన్నీ సమర్థించడం అని అర్థం చెప్తు[illegible] ఐలయ్య ఈ పుస్తకంలో గాని, ఇతరంగా గాని చేసిన, చే[illegible] కొన్ని సమస్యలు ఉన్నాయి. ఆయన చాల సందర్భాలలో [illegible] సాధారణీకరణలు చేస్తారు. ఒక సూత్రీకరణ చేయడానికి [illegible] సామాజికానుభవం అవసరమని, వ్యక్తిగత, యాదృచ్ఛిక [illegible] సూత్రీకరణలు చేస్తే వాటికి విశ్వసనీయత, సంబద్ధ[illegible] మరచిపోతారు. వాస్తవాల నుంచి సత్యాన్ని వెలికితీ[illegible] సాక్ష్యాధారాలతో సూత్రీకరణలు చేయడం వంటి సామాజిక శాస్త్ర[illegible] సాధారణంగా పాటించవలసిన మంచి పద్ధతులను ఆయన [illegible] చాల సూత్రీకరణలను చారిత్రక దృక్పథానికి దూరంగా [illegible] సంబంధం లేకుండా చేస్తారు. తన వాదనలకు వ్యతిరేకుల [illegible] కొద్దిమంది అని, తనవైపు, అవతలివైపు కాకుండా మధ్యలో [illegible] వలసిన వారు చాలమంది అని, వాదనలలో వారిని [illegible] ఒక ప్రత్యేక వాదనా పద్ధతి అవసరం అని ఆయన గుర్తించరు. [illegible] లేనివారందరూ తన శత్రువులే అన్న పద్ధతిలో అతివేలపు సూత్రీక[illegible] చేస్తారు.

ఈ లోపాలు ఎన్ని ఉన్నప్పటికీ పీడితకులాల తరపున, [illegible] విద్యావంతుడిగా ఆయన చేస్తున్న వాదనలను మొదట [illegible] గౌరవించి, వాటితో చర్చకు, సంభాషణకు, సంవాదానికి [illegible] ప్రగతిశీల శక్తులు చేయవలసిన పని. 'నువ్వు ప్రకటి[illegible] నాకు ఏకీభావం లేకపోవచ్చు. కాని ఆ భావాలు ప్రకటించే [illegible] కాపాడడానికి నా ప్రాణాలైనా ఇస్తాను' అనే వోల్టేర్ ప్రజాస్వామిక [illegible] ఐలయ్య మీద దాడిని ఖండించడం, ఐలయ్యకు సంపూ[illegible] ప్రకటించడం, ఐలయ్య వాదనలతో చర్చకు దిగడం [illegible]

(రచయిత వీక్షణం సంపాదకులు)

వచ్చే సంచికలలో...

- దళితులకు భూమి అందని ద్రాక్షేనా - నలమాస క్రిష్ణ
- పూష్కిన్ - ఒక ప్రశంస - మాక్సిమ్ గోర్కీ
- బహుజనులకు రాజ్యాంగ హోదా - సి.హెచ్. బిక్షమయ్య

చర్వితచర్వణం గౌరీ లంకేశ్ హత్య!

***ఈ దేశంలో లౌకికతత్వాన్ని, హేతుబద్ధతను బలపరుస్తున్న వ్యక్తులను హత్యచేస్తూ మొత్తంగా సమాజాన్నే అభద్రతలోకి నెట్టివేసే కుట్రలో భాగంగానే గౌరీ లంకేశ్ హత్యను అర్థం చేసుకోవాలని అంటున్నారు* విద్యాభూషణ్**

భారత రాజ్యాంగం తన శీర్షికలో 'లౌకితత్వం'ను (సెక్యులర్) ఇరికించుకున్నా అది కేవలం అలంకార ప్రాయమేనని మరోసారి రుజువైంది. ఇది కేవలం 'రుజువు' చేసుకోవడమే కాదు, మరోసారి తన లక్ష్యాన్ని తాను బలపరుచుకుందనే చెప్పాలి. ఎందుకంటే? ప్రజా చైతన్యానికే కట్టుబద్ధ కన్నడ సాహితీ మూర్తి కల్బుర్గి హిందూ ఛాందస వాదుల కాల్పులకు బలైయ్యారు. దీనికి ముందు మహారాష్ట్రకు చెందిన డాక్టర్ నరేంద్ర దభోల్కర్‌ను ఇదే ఛాందస మూక 2013లో హత్య చేసింది. దభోల్కర్ హత్యా ఉదంతం తరువాతనే మహారాష్ట్ర ప్రభుత్వం మూఢ విశ్వాసాల నిరోధక చట్టాన్ని చేపట్టింది. ఈ తరహా చట్టాన్ని కర్నాటకలోనూ చేపట్టాలన్నదే కల్బుర్గి చేసిన నేరం. ఈ క్రమంలోనే మనస్సాక్షికనుగుణంగా వ్యవహరించిన గోవింద్ పన్సారే ఛాందసవాద కాల్పులకు 2015 ఫిబ్రవరి 16న బలైపోయారు. అప్పుడు కూడా మోటార్ సైకిల్‌పై వచ్చిన దుండగులు ఉదయం వాహ్యాళికెళ్లి వస్తున్న పన్సారేని కాల్చి చంపారు. కల్బుర్గిని హత్య చేసిన ధోరణిలోనే మళ్లీ ఇన్నాళ్లకు పాత్రికేయురాలు గౌరీ లంకేశ్‌ను బలితీసుకున్నారు. అదే పద్ధతిలో, అదే లక్ష్యంతో పనిచేస్తున్న జర్నలిస్టును మళ్లీ అదే పద్ధతిలో, ద్విచక్ర వాహనం పై వచ్చి కాల్పులకు పాల్పడి అదృశ్యమవడం ఒకటే ధోరణి. ఒకే లక్ష్యం. సంఘ పరివార్ రాజకీయాలను, సిద్ధాంతాలను ఎవరు వ్యతిరేకించినా, మాట్లాడినా ఈ తరహా దాడులు, కడకు హత్యలే పరిష్కారమవుతున్నాయి.

ఇంతకీ గౌరీ లంకేశ్ చేసిందేమిటి?

ప్రముఖ కవి, జర్నలిస్టు పి. లంకేశ్ ఓ పత్రిక నడుపుతుండేవారు. తన లక్ష్యాలకనువుగా వ్యాపార ప్రకటనలకు దూరంగా లక్ష్య శుద్ధితో కొనసాగుతూ 2000 జనవరిలో ఆకస్మికంగా మరణిస్తే, ఆ లక్ష్యాన్ని భుజానికెత్తుకుని గౌరీ లంకేశ్ కొనసాగనారంభించారు. 2005లో తన సోదరునితో వచ్చిన విభేదాల మూలంగా బాధ్యతల నుంచి తప్పుకుని, సొంతగా 'గౌరీ లంకేశ్' పేరిట టాబ్లాయిడ్ అనే (వార పత్రిక) ప్రారంభించారు. తండ్రి పంథానే కొనసాగిస్తూ ఎవరికీ తలొంచక, తీవ్ర విమర్శలతో కొనసాగుతూ వచ్చారు. వామపక్ష భావాలతో గౌరీ ప్రజాపక్షం వహించి, అధికార వర్గీయులందరికీ కంటగింపయ్యారు. అన్నిచోట్ల మాదిరిగానే మానవ హక్కుల్ని సమర్థిస్తూ - బూటకపు ఎన్‌కౌంటర్లను వ్యతిరేకిస్తూ వచ్చినా మావోయిస్టు మద్దతుదారులనే ముద్రకు గురైనట్టుగానే, గౌరీ లంకేశ్ సైతం గురైనారు. హిందుత్వ రాజకీయాలనూ, మత-కులతత్వాలనూ విమర్శిస్తే హిందుత్వం భరించలేదు. సమసమాజ స్థాపన రాజ్యాంగ విధిగా భావిస్తున్న వారిని వెలివేస్తుంది. కడకు కడతేర్చేందుకు సైతం వెనుకాడని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ కారణంగానే, నీతికి - నిజాయితీకి కట్టుబడి నిబద్ధతతో పనిచేసే పాత్రికేయులు తమ ప్రాణాలను పణంగా పెట్టాల్సి వస్తుంది. ఇందుకు సజీవ ఉదాహరణ గత సంవత్సరం ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్సు విడుదల చేసిన నివేదిక. ఈ నివేదిక మేరకు ప్రపంచవ్యాప్తంగా గత ఏడాదిలో 122 మంది పాత్రికేయులు అసువులుబాశారు. వీరిలో 93 మంది హత్యలకు గురైనవారే. ఈ జర్నలిస్టుల మరణాల్లో భారత్ ఎనిమిదో స్థానంలో నిలిచింది. ఏ దేశంలో పాత్రికేయులకు స్వేచ్ఛ ఉందనే విషయం లెక్కిస్తే, ఈ ఏడాదికి ప్రెస్ ఫ్రీడం ఇచ్చిన ర్యాంకింగ్ ప్రకారం 192 దేశాలను పరిగణనలోకి తీసుకుంటే భారత్ 136వ ర్యాంకులో నిలిచింది. గత పాతికేళ్లలో భారత్‌లో 40 మంది జర్నలిస్టులను పగబట్టి చంపారని, 'కమిటీ-టు-ప్రొటక్ట్ జర్నలిస్ట్' వెల్లడించింది.

ఇంతకీ ఈ హత్యాక్రమం దేనికి ప్రతీక? విధి-విధాన విమర్శనే నేరంగా పరిగణిస్తే ఇక ప్రజాస్వామ్యానికి మనుగడ ఎక్కడ? భావ ప్రకటననే భరించలేనప్పుడు మనం రూపొందించుకున్న రాజ్యాంగ చట్టాలకు, సంస్కారాలకు ఎక్కడదీ విలువ? ఒక ప్రజాస్వామిక వ్యవస్థ విజయం సాధించాలంటే ఆ సమాజం లౌకికంగా ఉండాలని - అన్ని మతాలు సహజీవనాన్ని నెరపాలని రొమిల్లా థాపర్ పేర్కొన్నారు. 'లౌకితత్వం' అంటే మతరాహిత్యమే కాకపోవచ్చు. రాజ్యం ఒక మతాన్నే ప్రోత్సహించదు. దీనికంటే విస్తృతమైన భావన ఉండాలి. అసలు 'మతం' అనే భావననీ, ఆలోచననీ హర్షించమనే లక్ష్యం దానికుండాలి - ఉండి తీరాలి. మతం నుంచీ, మతపరమైన ఆచరణ నుంచీ రాజ్యం విడివడాలనీ, వేరు పడాలనీ దాని అర్థంగా ఉండాలి. మతం నుంచి, మతపరమైన కర్మకాండ నుంచి వేరుపడి, రాజ్యపు ప్రధానంగాలు, రాజ్యాన్ని నడపించేవారు దూరంగా ఉండాలనే అర్థం ఖచ్చితంగా అందులో ఇమిడి ఉండాలి.

'లౌకికతత్వ' మంటే ఓ శాస్త్రీయ అవగాహన. అది మూఢ విశ్వాసాల్ని, మతాచారాల్ని వ్యతిరేకిస్తుంది. కానీ లౌకికతత్వానికి విరుద్ధమైన, పునరుద్ధరణావాద శక్తి ఈ దేశ ప్రజలపై పట్టు సాధించడానికై తీవ్రంగా ప్రయత్నిస్తుంది. ఈ పునరుద్ధరణావాదం మత, ప్రాంతీయ, భాషా, కుల పరమైన ఘర్షణల్ని సృష్టించేందుకు ఎన్నో ముసుగులతో మనకీనాడు దర్శనమిస్తోందని న్యాయమూర్తి చిన్నపరెడ్డి పేర్కొన్నది అక్షర సత్యమని మరోమారు రుజువవుతుంది. దీనికి మూలం 'హిందుత్వం' పేరిట పరమత విధ్వంసం ద్వారా భారత రాజ్యాంగం మీదనే దాడి జరుగుతోంది.

గత ఐదారు దశాబ్దాల కాలంగా హిందుత్వం తన రహస్య మత

ఎజెండాను ప్రతిపాదిస్తూనే ఉంది. సరళీకృత ఆర్థిక విధానాల మాటున బాబ్రీ మసీదు విధ్వంసం ద్వారా హిందుత్వ శక్తులు బలపడుతూ వచ్చాయి. ఇక మోడీ అధికారాన్ని చేపట్టిన తర్వాత వీటి ప్రభావం మరింత విస్తృతమైంది. చరిత్ర, సంస్కృతి, సాహిత్య రంగాల్లో పాదునుకో నారంభించాయి. కడకు హిందుత్వం పేరిట ఏ దుస్తులు ధరించాలో, ఏం తినాలో, ఏ తరహా జీవనాన్ని అవలంబించాలో, ఓ రాజ్యాంగేతర శక్తిగా 'హిందుత్వం' ఆదేశింప చూస్తోంది.

రెండున్నర వేల ఏళ్ల క్రితమే బౌద్ధం, జైన నాగరికతలు వర్ధిల్లిన ఈ నేల మీద నేడు హిందుత్వం జడలు విదిలిస్తుంది. 'ఇస్లాం' వంటి ఛాందస వాద ప్రమాదాల మాటున 'హిందుత్వం' కూడా చేరుకోనుంది. ఈ రెండు ప్రమాదాల ఏక లక్ష్యాలుగా ఫత్వాల జారీ, అమలు చేయకపోతే హత్యలకు పాల్పడడం సుస్పష్టం. మరో మాటగా - లేదా లక్ష్యంగా, మత రాజకీయకరణ (పొలిటికలైజేషన్ ఆఫ్ రిలీజియన్), రాజకీయాలను మతపరం చేయడం నేడు స్పష్టంగా కనిపిస్తుంది. ఇస్లాంకు సరిజోడిగా 'హిందుత్వం' పరివర్తనకు గురిచేయాలనుకోవడంతో హిందుత్వ ఫాసిజం మితిమీరుతోంది. రాజకీయాల కోసం మతాన్ని వాడుకోవాలనుకున్నప్పుడే ఉగ్రవాద రాజకీయాలు అనివార్యమవుతాయన్నది మనం గతం నుంచి గుర్తెరిగిందే. తాజా రాజకీయ పరిస్థితి ఇందుకు అనువుగాను, చేరువగాను ఉంది. బాబ్రీ మసీదు కూల్చివేత తరువాత పశుమాంస భక్షణ తెరమీదకు వచ్చింది. ఆవు మాంసం తినడం పాపమంటూనే, దాన్ని పశుమాంస భక్షణకు అన్వయించేస్తున్నారు. ఫలితంగా అధికంగా ముస్లిం జనాభా ఉన్న కశ్మీర్‌లో నిషేధించే స్థితిని చూస్తున్నాం.

అయితే హిందూ మత జీవన సరళి ఒకే జీవన విధానంతో ఏర్పడింది కాదు. విభిన్న కులాలు, ఆచారాలు, అలవాట్లు మిళిత సంస్కృతి. భిన్న సంస్కృతులు, భాషలు, జాతులు. ఇక్కడ ఏ ఏకీకృత ఆచార నిర్ణయం ఆచరణ సాధ్యం కాదు. ఏక జీవన విధానం వర్తించదు. తీవ్ర సామాజిక సంక్షోభానికి తెరతీస్తుంది. వత్తిడి తెచ్చే క్రమంలో సామాజిక సంక్షోభానికి పునాది వేస్తుంది. ఇది రానున్న కాలంలో ప్రగతిశీల సామాజిక పరిణామానికి ఓ ప్రాతిపదిక కావొచ్చు. ఇకపోతే మత సంస్కరణ, పునరుద్ధరణ ఇప్పుడు తాజాగా వెలుగు చూస్తున్న ధోరణులు. ఒకే ఒరలో రెండు కత్తులు ఇమడవు. గత కాలపు మత ధోరణులను వర్తమానానికి అనువుగా వర్తించుకోవడం ఒకటైతే ఆధునికానికనువుగా చోటుచేసుకుంటున్న మార్పులను అడ్డుకుని, గత కాలపు ధోరణులనే పునరుద్ధరించడం రెండోది. రెండూ భిన్న ధోరణులు. ఈ ధోరణికి ఓ సజీవ ఉదాహరణ 'వాలంటైన్స్ డే'ను సంఘపరివార్ వ్యతిరేకించడం. 'వాలంటైన్స్ డే' ఉత్సవాల్లో సామ్రాజ్యవాద సంస్కృతితో పాటు ఫ్యూడల్, రాచరిక సంస్కృతుల పట్ల ధిక్కారం సైతం దాగి ఉంది. సామ్రాజ్య వాదంతో అంటకాగుతున్న హిందుత్వ శక్తులకు, హిందూ పునరుద్ధరణ పేరిట 'వాలంటైన్స్ డే'ను వ్యతిరేకించే నైతికత లేదు. పైగా ఇదో అభివృద్ధి నిరోధక చర్యగానే మిగిలిపోనుంది.

మత కలహాలను రెచ్చగొడుతూ దురహంకారానికి పాల్పడుతున్నందునే బ్రిటిష్ వారి హయాంలో నిషేధానికి గురైంది ఆర్ఎస్ఎస్. మత సామరస్యతను ప్రధానం చేస్తూ, భిన్నమత సహజీవనాన్ని బోధించినందుకే గాంధీని ఆర్ఎస్ఎస్‌కు చెందిన గాడ్సే హత్య చేయడం జరిగింది. అంటే విద్వేష హత్యలకు పునాది - మూలం నాడే ఉన్నాయన్నది సుస్పష్టం. ఈ క్రమానికి పునరావృతంగా నే 2002 నాటి గుజరాత్. గుజరాత్ నరమేధానికి నాయకుడూ, బాధ్యుడూ అయిన నరేంద్రమోడీని ప్రధానిని చేశారు. ఈయన ఆర్ఎస్ఎస్ [illegible] విద్వేషాన్నీ కలగలిపి పాలన సాగిస్తున్నాడు. ప్రణాళికా సంఘం రద్దు, చరిత్ర శాఖలో హేతువాదుల తొలగింపు వంటి చర్యల్ని చేపట్టి [illegible] రచనా వ్యాసాంగాన్ని దేశం మీద రుద్దుతున్నాడు. [illegible] విద్యా రంగాన్ని కాషాయీకరణం చేస్తున్నాడు.

లౌకిక విలువలను విశ్వసించే వారంతా దేశ అంతరంగిక [illegible] ప్రభుత్వంలో హిందూ మతోన్మాద ఆర్ఎస్ఎస్ జోక్యాన్ని ఖండించాలి. భిన్న మతాలు, కులాలు.. భిన్న సంస్కృతులకు నిలయం భారతదేశమని గుర్తెరిగి వారి-వారి ఔన్నత్యాలను నిలవనీయాలి. అప్పుడే ప్రజాస్వామి భారతీయమవుతుంది. లేకుంటే నెపోలియన్ కాలం నాటి 'బోనా పార్టిస్ట్ డెమోక్రసీ' మాటున మనం కాలం వెళ్లబుచ్చుతున్నామనే [illegible] గుర్తెరగాలి. ఈ బోనా-పార్టిస్ట్ డెమోక్రసీ అంటే మరేమీ కాదు. పరిపాలన సాగించే రాజుగారొక్కరే 'ప్రజాస్వామ్యం' గురించి మాటా[illegible] ప్రజల తరపున మాటాడే హక్కు ఆయనొక్కడికే ఉంటుంది. ఆయన నిర్దేశించుకున్న విధానాలకు ఏ ఒక్కరూ అడ్డు రాకూడదు. [illegible] ఇదిగో ఈ రీతిన వచ్చారే.. ఈ రాజరిక ప్రజాస్వామ్యం రోజు రోజుకీ బలపడుతూ వస్తోంది. వాస్తవాలను-చారిత్రక పరిణామాలను ప్రజలకు తెలియపరచకూడదు. కేంద్రం నుంచి రాష్ట్ర స్థాయి వరకు పాలకులకి నువ్వు జనాన్ని మోసం చేస్తున్నావు అంటే, ఆ మాట [illegible] కోట్లాది మందినీ అవమానించినట్లుగానే పాలకులు ప్రకటిస్తారు. [illegible] వందిగామధులు చెప్పిందే తడవుగా అరాచకానికి ప్రకోపిస్తారు. [illegible] పార్టీ వ్యవస్థలో అందునా ప్రజాస్వామ్యంలో సవాళ్లు - [illegible] ప్రజాహితానికి అనువుగా ప్రకటించాల్సి ఉంటుంది. ఈ ప్రకటన సాధ్య - సాధ్యాలను - మంచి చెడులను వర్గ రీత్యా కులం [illegible] ఎవరికి ఏ మేరకు సానుకూలమన్నది వ్యవస్థలో నాలుగో [illegible] ఉన్న ప్రచార సాధనాలు విశ్లేషిస్తాయి. వివరిస్తాయి. ప్రజల్ని చైతన్య వంతులుగా చేసే బాధ్యతను భుజానికెత్తుకుంటాయి. [illegible] పరిగణించి, అంతం చేసేందుకై ప్రయత్నిస్తే, అది ఇంకెక్కడి ప్రజాస్వామ్యం.

నేటి ఆధునిక వ్యవస్థలో ప్రజాహితాన్ని ఆశించే రాజకీయ సిద్ధాంతాలు కరువైనాయి. పార్టీలన్నింటి లక్ష్యం ఒక్కటే. సరళీకృత ఆర్థిక విధానాల మాటున దేశాన్నీ - దేశ ప్రజలనీ విదేశీ శక్తులకు [illegible] పెట్టేయడమే; వంచన(ల)తో ప్రజలను మోసం చేయడమే [illegible] కొత్త పరదాల చాటున తెరతీసేయడమే. రాచరికాన్ని తలపించే వారసత్వాన్ని ఆవిష్కరింపచేయడమే. విటన్నింటినీ వెలికి [illegible] లౌకిక విలువల ప్రాపకాన్ని ప్రచారం చేస్తున్నందుకు, హిందుత్వ రాజకీయ భేషజాల్ని ఎండగడుతున్నందుకే గౌరీ లంకేష్ హత్యకు [illegible] ముఖాస్తుతికి ఎన్ని ఎంక్వయిరీలు వేసినా, జరిగేది ఒరిగేది ఏమీ ఉండదు ప్రజాస్వామిక వాదులంతా ఏకమవ్వాలి! కళ్లు తెరవాలి! గౌరీ లంకేశ్ కడసారిగా పేర్కొన్న వాస్తవాన్ని గుర్తెరగాలి!! మనవారిలోనే కొందరు తమలో తాము కలహించుకుంటున్నారు అనిపిస్తుంది. పెద్ద శత్రువు ఎవరో మనందరికీ తెలుసు. దానిమీద దృష్టి పెట్టలేమా? [illegible] దృష్టి పెట్టాలి మరి. లేకుంటే భవిష్యత్తు భిన్నంగా ఉండదు

(రచయిత పాత్రికేయులు) ✿

గౌరీ లంకేశ్ వాదన ఇంకా ముగియలేదు

హిందూ మతోన్మాద దుర్మార్గాల పట్ల తన అభిప్రాయాలను నిర్భయంగా ప్రకటించినందుకే గౌరీ లంకేశ్ హత్యకు గురైందనీ, ఈ మతఛాందస, ఫాసిస్ట్ హత్యలకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక వాదులు పోరాడాలనీ అంటున్నారు మానష్ ఫిరాక్ భట్టాచార్జీ

హత్యకు గురైన జర్నలిస్టు, సామాజిక కార్యకర్త గౌరి లంకేశ్‌కు బెంగళూరులో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. అది ఒక రాజకీయ హత్య. ఆ హత్య చేసిన కిరాయి గూండాలకు ఆమె గురించి ఏమీ తెలిసి ఉండకపోవచ్చు. తాము చంపవలసిన మనిషి అని తప్ప. అధికార అహంకారంతో తప్పుడు పనులు చేసే రాజకీయ నాయకులు తమ తప్పుడు పనుల గురించి మాట్లాడేవాళ్ల నోరు నొక్కడానికి ఈ కిరాయి హంతకులను ఉపయోగించుకుంటారు. రాజకీయ నాయకులు తమ పదవిని అడ్డం పెట్టుకుని ఏమైనా చేయవచ్చునని, పౌరులకు మాత్రం హద్దుదాటి వారిని ప్రశ్నించే హక్కులేదని వాళ్ల తర్కం.

కాని ప్రజాస్వామ్యంలో ఆ అనుమతించే హద్దు ఏమిటో ఎవరు నిర్ణయిస్తారు? రాజకీయ నాయకులా, పౌరులా, పౌరుల హక్కులకు హామీ ఇచ్చే చట్టాలా? అధికారానికీ ప్రజలకూ మధ్య ఒక కనిపించని ముళ్లతీగ వ్యాపించి ఉంది. మీరు ఆ తీగను దాటడానికి ప్రయత్నిస్తే, నెత్తురు ఓడ్చడానికి సిద్ధపడి ఉండాలి.

ప్రజాస్వామ్యాన్ని విశ్వసించిన గౌరి లంకేశ్ నెత్తురోడడానికి భయపడలేదు. తనకు ప్రమాదం వచ్చినా సరే ఆ ముళ్ల కంచెను దాటాలని నిశ్చయించుకుంది. ప్రజాస్వామ్యంలో మీరు గొంతు విప్పడానికి హామీ ఉందేమో గాని మీరు ప్రాణాలతో బతికి ఉంటారనడానికి హామీ లేదు. ప్రజాస్వామ్యం అనేది రాజకీయాల కుతంత్రాలకు అడ్డుకట్ట వేసేది కాదు. గాంధీకి ముందూ తర్వాతా కూడ ఏ రాజకీయాలైనా మతక హింసా తర్కాన్ని ఓడించలేకపోయాయి.

ఇద్దరు భారతీయ జనతా పార్టీ సభ్యులు వేసిన ఒక పరువు నష్టం దావాలో 2016 డిసెంబర్‌లో గౌరి లంకేశ్‌కు శిక్ష పడింది. ఆరునెలల జైలు శిక్ష, జరిమానా. తాను నడుపుతుండిన 'గౌరి లంకేశ్ పత్రికె'లో గౌరి ఈ ఇద్దరు రాజకీయవేత్తలకు వ్యతిరేకంగా కొన్ని ఆరోపణలు ప్రచురించింది. అయితే శిక్ష విధించిన న్యాయస్థానమే ఆమెకు బెయిల్ ఇచ్చింది. ఆ తీర్పు మీద పునర్విచారణకు పై కోర్టుకు వెళ్లవచ్చునని అనుమతించింది. ఈ అనుమతి కూడ ఆమెకు ప్రాణాంతకంగానే మారింది. న్యాయస్థానాలు మీ చట్టపరమైన హక్కునూ స్వాతంత్ర్యాన్నీ హామీ ఇస్తాయి గాని, మీ ప్రాణాలకు హామీ ఇవ్వజాలవు. భారత ప్రజాస్వామ్యాన్ని ఆక్రమించడానికి ఫాసిస్టులు చేస్తున్న ప్రయత్నాలను నిరంతరాయంగా వ్యతిరేకించడమే తన కర్తవ్యం అన్నట్టు గౌరి లంకేశ్ పరిశోధనాత్మక జర్నలిస్టుగా చేసిన కృషి, అభిప్రాయాలు కూడ ఉండేవి. ప్రతి విషయంలోనూ ఆమె రాజకీయ వాదనల శక్తి ఆమె ఇచ్చే వివరాలతో బలోపేతమయ్యేది.

ఈ సంవత్సరం మార్చ్‌లో ఢిల్లీలో జరిగిన మానవ హక్కుల పరిరక్షకుల జాతీయ సదస్సులో ఆమె తన మనసులోని భావాలనూ ఆందోళనలనూ బహిరంగంగానే ప్రకటించారు: 'ఒక ప్రగతిశీల, లౌకిక రాష్ట్రంగా ఉండిన కర్ణాటక ప్రయాణం మతోన్మాద రాష్ట్రంగా మారేవైపు సాగుతుండడం ఆందోళనకరంగా, నిరాశాజనకంగా ఉంది...' అని ఆమె అన్నారు. కర్ణాటకలో పన్నెండో శతాబ్దిలో ఉండిన సామాజిక సంస్కర్త బసవన్న గురించి ఆమె మాట్లాడారు. ఆ బసవన్న 'మార్క్స్ కన్న చాల ముందే శ్రమకు దక్కవలసిన గౌరవం గురించి, సమానత్వం గురించి, హేతువాదం గురించి, మరీ ప్రత్యేకంగా బ్రాహ్మణ ఆధిపత్యం గురించి మాట్లాడాడు' అని ఆమె అన్నారు. ఆ బసవన్నను ఇవాళ హిందూ అభివృద్ధి నిరోధకులు సొంతం చేసుకోవడానికి అక్రమంగా ప్రయత్నిస్తు న్నారని ఆమె అన్నారు. అలాగే ఆమె పందొమ్మిదో శతాబ్ది ముస్లిం మత ప్రచారకుడు – కవి శిశునాల షరీఫా గురించి కూడ చెప్పారు. ఆయనను కర్ణాటక కబీర్ అని పిలుస్తారు. ఆయన గురువు గోవింద భట్ట అనే బ్రాహ్మణ సన్యాసి.

ఈ సాంస్కృతిక నేపథ్యంలో వర్తమాన కర్ణాటక రాజకీయాలు పూర్తిగా మతోన్మాదంతో, హత్య చేస్తామనే బెదిరింపులతో, అన్ని రకాల వేధింపుల తో నిండిపోవడం గురించి సభ దృష్టికి తెచ్చారు: ఆమె ఏదో ఒక విషయం వాదిస్తున్నట్టుగా కాక, తన సొంత ఉద్వేగాలు చెపుతున్నట్టుగా ఆవేదనతో మాట్లాడారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి చూడండి అని శ్రోతలను కోరారు. ఇప్పుడు ఆమె హత్య వార్త తర్వాత ఆ వాదనలూ విన్నపాలు మరింత తీవ్రంగా ప్రతిధ్వనిస్తున్నాయి. సత్యాలను వినదలచుకోని వారూ, ఇతరులు కూడ వాటిని మరచిపోవాలని కోరుకునేవారూ ఆమె చెపుతున్నదంతా నిజం కాదేమో అన్నట్టుగా, నిజమైనా మరచిపోదగినదన్నట్టుగా ప్రవర్తించారు. ఆమె వాదనల నిరంతర పునరుక్తిని హత్య చేయడానికి జరిగిన ప్రయత్నమే ఆమె హత్య. కాని మౌనంలోకి నెట్టబడిన ఆమె గళం ఎంత ఎక్కువగా, ఎన్ని ఎక్కువసార్లు మాట్లాడుతున్నదంటే, వాటిని వినకుండా ఉండడం చివరికి గోడలకైనా అసాధ్యమవుతుంది.

గౌరి లంకేశ్, ఆమె మిత్రులు 2015లో సుప్రీం కోర్టులో ఒక పిటిషన్ వేశారు. కర్ణాటకలోని చిక్కమగళూరు జిల్లాలో గురు దత్తాత్రేయ బాబా బుడన్ స్వామి దర్గా లౌకిక స్వభావాన్ని వక్రీకరించడానికి జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవలసిందిగా ఆ పిటిషన్ కోరింది. హిందువులు, ముస్లింలు ఉమ్మడిగా ప్రార్థనలు, పూజలు జరిపే ఆ పవిత్ర స్థలాన్ని దక్షిణ భారతపు అయోధ్యగా మార్చడానికి, దాన్ని దేవాలయంగా మార్చి పూజారిని నియమించడానికి జరుగుతున్న ప్రయత్నాలను గురించి ఆమె

మరో ఇద్దరు జర్నలిస్టుల హత్య

జర్నలిస్ట్ గౌరీ లంకేశ్ హత్య జరిగి రెండు వారాలు గడవకుండానే మరో ఇద్దరు జర్నలిస్టులు హత్యకు గురయ్యారు.



త్రిపురలో టెలివిజన్ విలేకరిగా పనిచేస్తున్న శంతను భౌమిక్ (27)ను ఇండిజెనస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర (ఐపిఎఫ్‌టి) అనే సంస్థ కార్యకర్తలు సెప్టెంబర్ 20న మాండ్వాయి పట్టణంలో హత్య చేశారు. భారతీయ జనతా పార్టీ అనుబంధ సంస్థ అయిన ఐపిఎఫ్‌టి తిప్రా ల్యాండ్ అనే ప్రత్యేక ఆదివాసి రాష్ట్రం కోరుతూ జరుపుతున్న ఆందోళనలో భాగంగా జరిగిన రాస్తారోకో గురించి రిపోర్ట్ చేయడానికి శంతను భౌమిక్ వెళ్లినప్పుడు ఆయన హత్య జరిగింది. త్రిపురలోని సిపిఎం ప్రభుత్వానికి, సిపిఎం అనుబంధ సంస్థలకు వ్యతిరేకంగా హింసాత్మక దాడులు చేస్తున్న ఐపిఎఫ్‌టి వాటి వివరా[illegible] వార్తలలో బయటికి [illegible] ఆయనను హత్య చేశారు.

గతంలో ఇండియన్ [illegible] తో సహా ఎన్నో పత్రికలలో ప[illegible] ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా ఉన[illegible] (64)ను, అనారోగ్య[illegible] ఆయన తల్లి గురుశరణ్ [illegible] పంజాబ్‌లోని మొహాలీలో వారి స్వగృహంలో గుర్తు తెలి[illegible] హత్య చేశారు. ఆయన వంటి మీద కత్తిపోట్లు, గొంతుక[illegible] ఉండగా, తల్లిని గొంతు నులిమి హత్యచేశారు.

ఈ హత్యలకు కారకులెవరో ఇంకా తెలియ[illegible], జర్నలిస్టుగా ఆయన కృషి వల్లనే ఈ హత్య జరిగి ఉం[illegible] కథనాలు చెప్తున్నాయి.

ఫిర్యాదు చేశారు. సంపన్నమైన సాంస్కృతిక చిహ్నాన్ని, పురాజ్ఞాపకాన్ని ధ్వంసం చేయడానికి జరుగుతున్న ప్రయత్నాల పట్ల ఆమె తీవ్రంగా స్పందించారు.

అన్నిటికన్న మిన్నగా ఒక ప్రజాస్వామికవాదిగా ఆమె స్పందించారు. ఒక భారత పౌరురాలిగా భారతీయ జనతాపార్టీ ఫాసిస్టు, మతోన్మాద రాజకీయాలను నేను వ్యతిరేకిస్తున్నాను అని ఆమె ప్రకటించారు. ఆమె తనను తాను హిందువునని కూడ గాఢంగానే ప్రకటించుకున్నారు. హిందూ ధర్మపు ఆదర్శాలకు భారతీయ జనతా పార్టీ చేస్తున్న తప్పుడు వ్యాఖ్యానాలను నేను ఖండిస్తున్నాను అన్నారు.

అదే సమయంలో హిందువుగా ఉండడంలోని అన్యాయం గురించి కూడ ఆమె మాట్లాడారు. హిందూ ధర్మంలోని కులవ్యవస్థను నేను వ్యతిరేకిస్తాను. అది అన్యాయమైనది, అక్రమమైనది, పురుషాధిపత్యంతో కూడినది అని అన్నారామె. ఆమెను చంపడానికి కిరాయి కుదుర్చుకుని వచ్చిన హంతకులకు ప్రజాస్వామ్యం గురించీ, హిందూ తత్వం గురించీ, కుల వ్యవస్థ గురించీ ఏవైనా అభిప్రాయాలు ఉన్నాయో లేవో తెలియదు. అసలు ఆమాటకొస్తే ఏ విషయమైనా తెలుసో లేదో తెలియదు. అర్థాలనూ, ప్రాణాలనూ చిదిమేయడం ఎట్లా అనేది మాత్రమే తెలుసు.

ఇవాళ ప్రతి ఒక్కరూ తన గురించి అడుగుతున్న ప్రశ్ననే గౌరి లంకేశ్ గతంలో ఒక ఇంటర్వ్యూలో అడిగింది. 'ఎవరైనా ఒక స్త్రీని కేవలం ఆమె తన అభిప్రాయాలు ప్రకటిస్తున్నదనే కారణంతో అవమానించగలవా?' అని. ప్రజాస్వామ్యంలో రాజకీయాలకూ, సంస్కృతికీ సంబంధించిన కీలకమైన ప్రశ్న ఇది.

గౌరి లంకేశ్ హత్య వార్త సోషల్ మీడియాలో ప్రచారంలోకి వచ్చిన తర్వాత, హిందూ అభివృద్ధి నిరోధక పక్షాల కార్యకర్తలు, వారిలో చాలమంది ట్విట్టర్ ఖాతాల్లో భారతీయ జనతా పార్టీ నాయకుల సహచరులు, తమ విషపూరిత ద్వేషాన్ని కుమ్మరించారు. తీవ్రమైన రాజకీయ భిన్నాభిప్రాయాలు ఉండడమే ఆమె హత్యకు [illegible] సమర్థన అయినట్టుగా వ్యక్తీకరించారు.

ద్వేషం కళ్ల మీద ఎటువంటి పొరలు కప్పుతుంద[illegible] సానుభూతీ, పశ్చాత్తాపమూ కూడ మాయమవుతాయి. [illegible] జాతీయవాదం తన తప్పుల గురించి ఒక్క క్షణం [illegible] జాతీయవాదమే అవుతుంది. తన తప్పులకు పశ్చాత్తాప[illegible] జాతీయవాదం తన పాత నేరాలనే అడ్డూ ఆపూ లేకుండా [illegible] బహుశా జాతీయవాదం తరువాతనే ప్రపంచంలో [illegible] అస్థిపంజరా లను అంతిమంగా ఖననం చేయడం జరు[illegible]

2015 ఆగస్టులో జరిగిన విద్యావేత్త ఎం.ఎం. క[illegible] కొట్టవచ్చినట్టుగా కనబడే పోలికలు ఉండడం మాత్ర[illegible] లంకేశ్ హత్య అదే 2015 ఆగస్టులో కరాచీలో కాల్చి చంప[illegible] మానవ హక్కుల కార్యకర్త, సామాజిక కార్యకర్త సబీన్ మ[illegible] కూడ గుర్తు తెస్తున్నది. వారి బహిరంగ వ్యక్తీకరణ నచ్చ[illegible] పురుషులు హత్య చేసిన స్త్రీలు కావడం వల్ల మాత్రమే [illegible]

రాజకీయ చరిత్రలు వేరువేరు అయినప్పటికీ ఈ [illegible] దేశాలలోనూ ఉదార గళాల స్థలం అంతకంతకూ ఎలా [illegible] పోతున్నదో ఈ ఘటనలు చూపుతున్నాయి. కాని ఆ [illegible] ఇంకా మరింత బిగ్గరగా, మరింత స్పష్టంగా మార్మోగు[illegible] ప్రేరణనిస్తూనే ఉన్నాయి. ఏ విధంగా చూసినా ఫాసిజా[illegible] గౌరి లంకేశ్ చేసిన వాదన ఇంకా ముగియలేదు.

ఈ వ్యాసం https://thewire.in/175027/gau[illegible] argument-not-laid-rest/ నుంచి అను[illegible]

(రచయిత న్యూఢిల్లీలోని అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో అ[illegible]

మనువాద శవపేటికకు దిగ్గొట్టిన నాలుగు మేకులు

హిందూ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా గొంతెత్తుతున్న వారిని హత్యలు చేస్తూ ప్రజల్ని భయపెట్టి, బెదిరించి పరిపాలించే లక్ష్యంతో ప్రభుత్వాలు ముందుకెళ్తున్నాయనీ, మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందనీ అంటున్నారు ఎన్. నారాయణరావు

2013 ఆగస్టు 20 నుండి నరేంద్ర దభోల్కర్ హత్యతో మొదలై, 2015లో గోవింద్ పన్సారే, ప్రొఫెసర్ కల్బుర్గి, 2017 సెప్టెంబరు గౌరీ లంకేశ్ (జర్నలిస్టు) హత్యతో హిందూ మనువాద ఫాసిస్టుల అరాచకాలు తారాస్థాయికి చేరుకున్నాయి. నాలుగు హత్యలు.... హంతకుడు ఒక్కరే... అవే తుపాకీ గుళ్లు. ఈ దేశంలో మేధావులు తుపాకీ గుండ్లకు పిట్టల్లా రాలిపోతుంటే ఈ ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు చీమకుట్టినట్లయినా లేదు. 2013 లోనే మహారాష్ట్ర బిజెపి ప్రభుత్వం దభోల్కర్ హంతకులను పట్టుకుని ఉంటే 'పన్సారే' ప్రాణాలు నిలిచేవి. కల్బుర్గి ప్రాణాలు నిలిచేవి. పోనీ 2015లో కల్బుర్గి హంతకులను కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుకోగలిగితే 'గౌరీ లంకేశ్' మనకు దక్కేది.

ఈ నాలుగు హత్యలకు ఎంత సంబంధం ఉందో అదేవిధంగా హంతకులను అరెస్టు చేయకుండా మొసలికన్నీరు కారుస్తున్న కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలకు అంతే సంబంధం ఉంది. హిందూ ఫాసిస్టు అరాచకాలకు అండదండలు వారిద్దరూ. హత్యగావించబడ్డ వాళ్లందరూ వయసు పైబడినవారే. సంఘ్‌పరివార్ సిద్ధాంతం ప్రపంచాన్ని కాల్చుకుతిన్న హిట్లర్, ముస్సోలినీల వారసత్వ ఫాసిస్టు హిందూ జాతీయవాదం. అంటే ఆర్ఎస్ఎస్ రూపమాత్రంగానే మతోన్మాద సంస్థ – సారాంశంలో ఫాసిజం దానితత్వం. 'జాతి' పేరిట ప్రజల అవసరాల్ని తన అవసరాలకు లోబరుచుకుంటే తప్ప తనకంటే ముందున్న పెట్టుబడిదారులతో తాను పోటీ పడలేనని గుర్తిస్తుంది. దానినే ఫాసిజం అంటారు. ఫాసిజం ఎప్పుడు కూడా జాతి పేరిట బూర్జువా వర్గం అవసరాల్ని సంరక్షిస్తుంది.

పరిపాలనా వ్యవస్థలు మారుతూ ప్రజాస్వామ్యం ఉనికిలోకి వచ్చి దశాబ్దాలు గడుస్తున్నప్పటికి ఫాసిస్టు పాలన తరహాలో హత్యలు జరగడాన్ని ప్రజాస్వామిక వ్యవస్థనే ప్రశ్నార్థకంగా చేస్తున్నాయి. రాజ్యాంగంలో నిర్దేశించుకున్న సెక్యులర్ లౌకికరాజ్యం నియమాల పట్ల ప్రభుత్వాలు అవలంభిస్తున్న బాధ్యతారాహిత్యం నేడు ఆ పదాలనే రాజ్యాంగం నుండి తొలగించాలనే దాక సాగుతున్న హిందుత్వదాడి ప్రజాస్వామికవాదులను కలవరపెడ్తోంది. ఫెడరల్ విధానం, కులరహిత, మతరహిత ఆలోచనలు కలిగిన అభ్యుదయ సమాజం ఈ ప్రజాస్వామ్య దేశంపై సామ్రాజ్యవాద దేశాల వత్తిడిని ప్రశ్నిస్తున్నందుకే ప్రజాస్వామిక వాదులను హత్యకావిస్తున్నారు. రాజ్యాంగానికి ఉన్న ప్రామాణికతను గుర్తించే చైతన్యం రాజ్యాంగంపై ప్రమాణం చేస్తున్న రాజకీయ నాయకులకు లేకపోవడం విచారకరం. ఆధిపత్య వర్గాల ద్వారా కొనసాగుతున్న దాడిలో ప్రజలకు ప్రాథమిక హక్కులు సైతం అమలుకావడం లేదు. శాస్త్రీయత కోసం, జీవించే హక్కుపై జరుగుతున్న హిందుత్వ దాడిని ఎదిరించడం కోసం భావప్రకటన స్వేచ్ఛ కోసం పోరాడుతున్న ఇలాంటి ప్రజాస్వామిక వాదులను రాజ్యమే హత్య చేసిందని ప్రజలు భావిస్తున్నారు. శివాజీని లౌకికవాదిగా నిరూపించి సామ్రాజ్యవాద అభివృద్ధిలో భాగమైన టోల్‌టాక్స్ వ్యతిరేకిస్తూ ఉద్యమాన్ని నడిపినందుకు హిందూ మతఛాందసవాదులే పన్సారేను హత్య చేశారు. మూఢనమ్మకాల అజ్ఞానబలంతో ఉనికిలో ఉన్న వర్గప్రయోజనాలు, సమాజంలో మనిషికన్నా మతానికే ప్రాధాన్యత ఇచ్చే రాజకీయ పార్టీల మనుగడలే ప్రజాస్వామికవాదుల హత్యలకు ప్రధాన కారణంగా ప్రజలు భావిస్తున్నారు.

ప్రజాస్వామిక వాదుల హత్యల కొనసాగింపులో భాగంగా 2017 సెప్టెంబర్ 5న బెంగుళూర్‌లోని రాజరాజేశ్వరినగర్‌లో రాత్రి జర్నలిస్టు గౌరీ లంకేశ్‌ను తుపాకీ గుళ్లతో మతోన్మాదశక్తులే హత్యగావించాయి. గౌరీ లంకేశ్‌ను హిందూ మతం ఒక మతం కాదని అది ఒక ఆధిపత్య వ్యవస్థను కాపాడుతున్న విధానమని ఇది మహిళలను ద్వితీయశ్రేణి పౌరురాలుగా గుర్తిస్తుందని పేర్కొంటూ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. గౌరీ లంకేశ్ కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, బ్రాహ్మణీయ భావజాలానికి వ్యతిరేకంగా ఉద్యమించడంలో ముందు వరుసలో నిలబడింది. ప్రజాస్వామ్యంపై విశ్వాసంలేని హిందూ మతోన్మాద శక్తులు గౌరీ లంకేశ్‌ను హత్య చేశాయని భావిస్తున్నారు. ఈ హత్యను దేశంలోని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండించాయి. కర్ణాటకలో ఎం.ఎం. కల్బుర్గి హత్య తర్వాత మరొక హిందూ మతోన్మాదహత్యగా జర్నలిస్టు గౌరీ లంకేశ్ హత్యను ప్రపంచం గుర్తిస్తున్నది. ఉత్తర భారతంలో దళితులపై హిందూ మతోన్మాదదాడులు కొనసాగుతూనే ఉన్నాయి, మైనార్టీలను హత్యచేస్తునే ఉన్నారు. జెఎన్‌యులో విద్యార్థి నజీబ్ ఇంకా అదృశ్యంగానే ఉన్నాడు. నజీబ్‌ను హత్య చేసి శవాన్ని ఎక్కడో దొరకకుండా దాచేశారనే అనుమానం అందరిని వెంటాడుతున్నది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 42 మిస్సింగ్ కేసులు ఇప్పటికే నమోదు కాబడి ఉన్నాయి. ప్రభుత్వాలకు మాత్రం అవి మిస్సింగ్ కేసులు కావు కాబట్టి వాటిపై సరియైన దర్యాప్తును కొనసాగించటం లేదు. మిస్సింగ్‌లు అన్ని కూడా పోలీసులే హత్య చేశారని ఆరోపణ ఉన్నా కూడా ప్రభుత్వాలు ఇంకా బాధ్యతారాహిత్యంగానే వ్యవహరిస్తున్నాయి. నేటికి మిస్సింగ్ కేసులు అలాగే కొనసాగుతున్నాయి. ఇప్పుడు నజీబ్ కూడా మిస్సింగ్‌లో చూడాల్సిందే తప్ప అతని ఆచూకి దొరకదు. ప్రభుత్వం చేసిన హత్యల్లో నిందింతులు ఎలాగైతే దొరకరో మిస్సింగ్ కేసులకు కూడా పరిష్కారాలు దొరకవు. నేడు హిందూ మతోన్మాద శక్తులు రాజ్యాధికార బలాన్ని దుర్వినియోగపరుస్తూ అదృశ్యం, హత్యలు చేసే స్థితిలోకి ప్రవేశించాయి. వారే మైనార్టీ మతస్థులపై దాడులు, హత్యలు నిరంతరం కొనసాగిస్తూనే ఉన్నారు. గౌరీ లంకేశ్ హంతకులను పట్టుకొని శిక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. గుజరాత్ నమూనానే దేశవ్యాప్తంగా కొనసాగించాలని కలలు కంటున్న హిందూ మతోన్మాద ఫాసిస్టు పాలనకు

వ్యతిరేకంగా బలమైన ప్రజాస్వామిక ఉద్యమాన్ని కొనసాగించినప్పుడే గౌరీ లంకేశ్ లాంటి వారి హత్యలను నిరోధించగలం, అదే ప్రజాస్వామిక వ్యవస్థకు బలంగా ఉంటుంది.

మనిషిమనిషిగా జీవించడం కోసం ఒక వ్యవస్థ అవసరం ఎల్లప్పుడూ ఉంటుంది. మనిషిగానే జీవించనీయకపోతే ఆ వ్యవస్థ పై తిరుగుబాటు చేసి మరొక వ్యవస్థ కోసం పోరాడి సాధించుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుంది. నేటి సామాజిక వ్యవస్థ బలమైన రాజ్యంగా ఉండి ప్రభుత్వం ముసుగులో అనాగరిక వ్యవస్థలో లాగా మనుషులను వేటాడుతున్నది. ఆధునాతన ఆయుధాలు కలిగిన అర్ధ సైన్య బలగాలతో మధ్యభారతంలో ఆదివాసీలను వేటాడుతున్నది. ఆధిపత్య కులాలు హిందూ మతోన్మాద బలంతో దేశవ్యాప్తంగా ఉన్న దళితులను, మైనారిటీ మత ప్రజలను వేటాడి చంపుతున్నది. వేటాడి, వెంటాడి సాగిస్తున్న దమనకాండలను ప్రశ్నిస్తున్న గాంధేయవాది. హిమాంశు కుమార్, స్వామి అగ్నివేశ్, సోనిసోరి, బేలాభాటియా, మాలిని సుబ్రమణ్యం, శాలీని గెరా, ఇషాకాందల్ వాల్‌పై దాడులు చేసి వారి కార్యచరణలను నియంత్రించే విధంగా నిర్బంధం అమలు చేస్తున్నది. డా. దభోల్కర్, గోవింద్ పన్సారే, ఎం.ఎం. కల్బుర్గిలతో పాటు నేడు జర్నలిస్టు గౌరీ లంకేశ్‌ను హత్య చేసింది హిందూ ఫాసిస్టు ప్రభుత్వాలే. జీవించే హక్కును రక్షించలేని పాలక వర్గాలు చట్టపరమైన చర్యలు చేపట్టాలి.

ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో భాగమే. ప్రశ్నించడమే నేరమైతే ఇది ప్రజాస్వామ్యమే కాదు. ప్రభుత్వాలు స్పష్టంచేయాల్సింది దేశంలో ప్రజాస్వామ్యం ఉందా? లేదా? ప్రజాస్వామ్యం ఒక ముసుగుగా ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయా? రాజ్యాంగాన్ని అమలు చేయకుండా చట్ట ఉల్లంఘనను ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయని ప్రజాస్వామిక వాదులు భావిస్తున్నారు. కానీ నిజమైన ప్రజాస్వామిక విలువల కోసం ప్రజలు పోరాడుతున్నారు. ప్రజాస్వామ్యం ముసుగులో ఉన్న ప్రభుత్వం మేధావులను, ప్రజాస్వామిక వాదుదలను హత్యచేస్తున్నది. అందులో భాగంగానే సఫ్దర్‌హష్మీ నుండి నేటి గౌరీ లంకేశ్ వరకు, హత్యగావించబడ్డారు. ప్రభుత్వాల దళారి, అప్రజాస్వామిక విధానాలే ప్రజాస్వామిక వాదుల హత్యలకు దారితీస్తున్నాయి. మేధావుల విజ్ఞాన, లౌకిక ప్రశ్నలకు ప్రభుత్వాలు తూటాలతో సమాధానం చెప్తున్నాయి. ప్రభుత్వాలు ప్రజాస్వామ్యం విలువలు లేకుండా ప్రవర్తిస్తున్నాయి. ప్రభుత్వాలే హంతకులు అవుతున్నప్పుడు ప్రజలేం చేయాలి అన్నదే మౌలిక ప్రశ్న. ప్రభుత్వ హత్యలు కొనసాగుతున్న ప్రజా ఉద్యమాల అనైక్యత ఒక బలహీనతగా ఉండడం వల్లనే ఫాసిస్టు రాజ్యం దాడి రోజు రోజుకు పెరుగుతున్నది. ఇది ప్రజాస్వామ్యం హత్యగావించబడడమే. దభోల్కర్, పన్సారే హత్యలకు నైతిక బాధ్యత వహిస్తూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామ చేయాలి. కల్బుర్గీ, గౌరీ లంకేశ్‌ల హత్యలకు నైతిక బాధ్యత వహిస్తూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామ చేయాలి. అన్ని రాష్ట్రాలలోని ముఖ్యమంత్రులు సంఘపరివార్ చేసిన ఈ హత్య కాండను ఖండిచాలి. ఈ హత్య ఖండించకపోతే ప్రజాస్వామ్యం హత్యలో వాళ్లు భాగస్తులు అవ్వడమే తప్ప మరొకటి కాదు.

ప్రజలు దేశాన్ని స్వతంత్రించుకోవడం ద్వారా అభివృద్ధిని, హక్కులను సాధించవచ్చని ఆకాంక్షించారు. భారతీయ ఆర్థిక వ్యవస్థను కుదేలుచేస్తున్న విదేశీ వాణిజ్య విధానాలను ఎదిరించకుండా అంతర్గత వైరుధ్యాలయిన కుల, మత, జాతి, ఆధ్యాత్మిక వైరుధ్యాలను పరిష్కరించుకోలేమనే వాస్తవాన్ని గుర్తించారు. దేశం వలసపాలనలో ఉన్నప్పుడు బ్రిటీష్ వాళ్లు మనలో అంతర్లీనంగా ఉన్న అన్ని వైషమ్యాలను వాడుకుని వందల సంవత్సరాల దోపిడీ చేశారు. భగత్‌సింగ్ లాంటి దేశభక్తులు దేశంపై బ్రిటీష్ వాళ్ల ప్రత్యక్ష పట్టు లేకుండా చేయగలిగారు.

భూమి గుండ్రంగా ఉందని చెప్పిన గెలిలీయోను [illegible] చేసిన విధానాన్ని వ్యతిరేకించిన మనం, శాస్త్రీయంగా ఆలోచించే విధానాన్ని నేర్పుతున్న మేధావులపై అమలయిన నిర్బంధాన్ని ప్రశ్నించడం కోసం మనందరం ఐక్యం కావాల్సిన అవసరం ఉంది. స్వేచ్ఛ కోసం ప్రజల ఉద్యమాల్లోకి సమీకరించబడడమనే ఒక అనివార్య పరిస్థితిని మనం చూస్తున్నాం. అధికార వర్గాలు, ఆధిపత్య కులాలు చట్టాన్ని ఉల్లంఘిస్తూ కొనసాగిస్తున్న నిర్బంధం హత్యలు ఉద్యమాలకు తాత్కాలిక అవరోధం కల్గవచ్చు. కాని ప్రజాస్వామిక ప్రజా ఉద్యమాలు బలంగా ప్రజల్లోకి వెళ్లి చైతన్యవంతుల్ని చేస్తుంది. మత విభేదాలను నేటికీ కొనసాగిస్తూ తద్వారా ప్రజలు ఐక్యమవకుండా చేస్తూ, దేశీయ పెట్టుబడిదారులు సామ్రాజ్యవాదులు కలిసి తమ ప్రతినిధిగా మోడీద్వారా ఈ హత్యాకాండను కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజాస్వామికవాదులు ఈ దాడులను నిరోధించగలిగి, ప్రజాస్వామ్యం నిర్దేశించిన హక్కులైన అమలయ్యేలాగా చూడాల్సిన అవసరం ఉంది. కశ్మీర్ నుండి కేరళ వరకు ఎంతో మంది హక్కుల ఉద్యమకారులను, ప్రజా ఉద్యమకారులను ప్రభుత్వాలు కాల్చి చంపాయి. జార్ఖండ్‌లో కార్మిక నాయకుడు శంకర్‌గుహా నియోగి, [illegible] ఆంధ్రప్రదేశ్‌లో డా. రామనాథం లాంటి హక్కుల నేత [illegible] తో ప్రజలకు బలాన్నిచ్చిన బెల్లిలలితను కిరాతకంగా చంపిన ఘనత ఈ ప్రజాస్వామ్య ప్రభుత్వాలదే. దేశవ్యాప్తంగా ప్రజాస్వామికవాదుల హంతకులను ప్రభుత్వాలు గుర్తించలేకపోయాయి. కమిషన్‌లను ఏర్పాటు చేశాయి. కాని ఇంతవరకు ఒక హంతకుడిని భారత న్యాయవ్యవస్థ శిక్షించలేకపోయింది. ఇంతటి చారిత్రక హత్యలను చూస్తున్న ప్రజానీకం న్యాయవ్యవస్థ పనితీరును అనుమానాస్పదమైన దృషితో చూస్తున్నారనేది వాస్తవం. దేశ పార్లమెంట్, అసెంబ్లీలో ఎన్నికైన రాజకీయ నాయకులందరూ సుమారుగా 90 శాతం పైగా నేరస్వభావం కల్గిన వారేనని ప్రభుత్వ నివేదికలే ప్రజల ముందుకు పెట్టాయి. ప్రజాపరిపాలనలో స్వార్ధపర ప్రయోజనాలను ప్రశ్నిస్తూ సమాజాభివృద్ధికి నడుంగట్టిన దభోల్కర్ పన్సారే, కల్బుర్గి, గౌరీ లంకేశ్‌ల పట్ల రాజకీయ నాయకుల కక్షపూరిత వైఖరే వారిపై దాడులకు కారణంగా భావించాలి. రాజకీయాలు దేశాభివృద్ధిని కాంక్షించడం లేదు. కేవలం వారి ఉన్నతి కోసమే తాపత్రయపడ్తున్నాయి. ప్రజాస్వామ్య ప్రభుత్వాల్లో ప్రజాస్వామిక విలువలు ఉండేలా ప్రజల వత్తిడి పెరిగే విధంగా మేధావుల ప్రయత్నం కొనసాగాలి. శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమిస్తున్న విద్యార్థి రంగం, శాస్త్రీయ జ్ఞానాన్ని ప్రజలకందించడానికి కృషి చేసిన మేధావుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. హిందూ మతోన్మాద భావజాలన్ని ప్రశ్నించిన కల్బుర్గి గౌరీ లంకేశ్‌ల భావ ప్రకటన హక్కు కోసం మనందరం కదలాల్సి ఉంది.

సమాజంలో విజ్ఞానంతో పాటు అదేస్థాయిలో భౌతికవాద [illegible] పెరగకపోవడంతో అతీత శక్తులపై నమ్మకం, మూఢ విశ్వాసాలు వికృతరూపం దాల్చుతున్నాయి. మతం దానితాత్విక పునాదిపై ఉండే [illegible] పోరాటం కొనసాగాలి. మతాతీత లౌకిక రాజ్యం, రాజకీయాలు నిజమైన అర్థంలో ఉనికిలోకి రావాలి. భౌతికవాద దృక్పథం గల మేధావులు ఉన్నతమైన ఆశయాలను ముందుతరంలోకి తీసుకెళ్లడానికి బాధ్యత వహించాలి.

ఎవరికీ పట్టని రోహింగ్యాల రోదన

రోహింగ్యాల చారిత్రక నేపథ్యాన్ని, తమ జాతిని కాపాడుకోవడం కోసం వారు పడుతున్న తపనను, వారిపట్ల మయన్మార్ ప్రభుత్వం జరుపుతున్న దమనకాండ తీరును వివరిస్తున్నారు ఎ. నర్సింహా రెడ్డి

ప్రపంచంలోనే అత్యంత అణచివేతకు గురైన మైనారిటీలు రోహింగ్యాలంటూ, వేలాది మంది మయన్మార్ నుంచి బంగ్లాదేశ్‌కు శరణార్థులుగా పారిపోవడానికి దారితీసిన హింసాకాండను ఆపాలని ఐక్యరాజ్య సమితి ఆగస్ట్ 27న చేసిన ప్రకటన ఆందోళన గొలిపేదిగా ఉంది. లాఠీ దెబ్బలతో విరిగిన ఎముకలు, తూటాల తూట్లతో రక్తమోడుతున్న శరీరాలు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని చేస్తున్న ప్రయాణం. అది మయన్మార్ రోహింగ్యాలు ఎదుర్కొంటున్న భీకర సమస్య. ప్రపంచంలో అత్యంత పీడిత ప్రజలు వీరే. అంగ్‌సాన్‌సూకీ వైఖరిని ప్రపంచ వ్యాప్తంగా ఖండిస్తున్న నేపథ్యంలోనే ఐక్యరాజ్య సమితి స్పందించింది. మయన్మార్‌లో మైనారిటీ రోహింగ్యాల మీద జరుగుతున్న దాడులు, మహిళలపై జరిగే అత్యాచారాలు వెరసి సాగుతున్న మానవ హక్కుల హననంపై ఐక్యరాజ్య సమితి ఈ ప్రకటన చేసింది. మయన్మార్ బలగాల దాడిని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల విభాగం అధికార ప్రతినిధి జైద్‌రాడ్ అల్ హుస్సేన్ తీవ్రంగా ఖండించారు. ఎటువంటి వివక్ష లేకుండా ప్రజలందరినీ సంరక్షించే బాధ్యతను మయన్మార్ ప్రభుత్వం తీసుకోవాలని ఆయన కోరారు. దీన్ని అతిపెద్ద మానవ హక్కుల సంక్షోభంగా ఐక్యరాజ్య సమితి శరణార్థుల విభాగం అభివర్ణిస్తోంది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి రోహింగ్యాలు ఎవరు? అనే ఆలోచన చేయడానికి ఆస్కారం కల్పించింది. వీరికి సొంత దేశమంటూ లేదు. ఏ దేశంలో పౌరసత్వం లేదు. ఏ దేశంలో ఉన్నా శరణార్థులే.

1978 నుంచి క్రమం తప్పకుండా బుద్ధిస్టులు, రోహింగ్యాల మధ్య చెలరేగుతున్న హింసాకాండ వల్ల ఇప్పటికే దాదాపు నాలుగు లక్షల మంది రోహింగ్యాలు పొరుగునున్న బంగ్లాదేశ్‌కూ, మన దేశంతో సహా మరికొన్ని ఇతర దేశాలకూ వలసపోయారు. 2012 నుంచి

తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుల బలిదానాలే 'రాజ్యహత్య' లుగా పేర్కొన్న ప్రజాస్వామికవాదులు, మేధావులు రాజ్యం చేస్తున్న ఈ హత్యలను ప్రశ్నించడంలో మీమాంసలో ఉన్నారు. అదే రాజ్యబలంగా మారి మన నడింట్లోకి వచ్చి మృత్యువు కిటికీని తెరిచి ఉంచుతుంది. ప్రజల్ని భయపెట్టి, బెదిరించి పాలించడం ద్వారా కొద్దిగా అణచివేయవచ్చేమో కాని ఎన్నటికైన ప్రజాస్వామిక పాలనే ప్రజల ఆకాంక్షలను గుర్తించగలుగుతుంది. రాజ్యాంగం దృష్టిలో అన్నిమతాలు సమానహోదాతో, సమాన స్థాయిలో కొనసాగాలని ఉంది. ప్రభుత్వంలో హిందూ మతోన్మాదులు రాజ్యాంగాన్ని సవరించి 'హిందూరాజ్' గామార్చాలని బలమైన కుట్రను ప్రజలందరూ గమనిస్తున్నారు. మూఢనమ్మకాలపై పోరాటం ప్రజాస్వామ్యానికే అవసరం. మూఢనమ్మకాలను బలపరచడం, బలోపేతం చేయడం ఫాసిస్టు ధోరణికి అవసరం. ఒకవైపు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించి అంతరిక్షంపై అడుగులేస్తున్న పరిస్థితి ఒకవైపు ఉంటే, గ్రామాలలో చేతబడి నెపంతో మనుషులను సజీవదహనం చేస్తున్న దుర్మార్గ పరిస్థితి మరోవైపు మనకళ్లముందర ఉన్నది. అభివృద్ధి చెందుతున్న శాస్త్రాన్ని బాహ్య ప్రపంచానికి ఉపయోగపడని వస్తువుగా మార్చి దాచిపెడుతున్నారు. శాస్త్రవేత్తలు కనుగొన్న సాంకేతికతను వెలుగులో చూడడానికి బదులు, అశాస్త్రీయతపై, భావవాదంపై ఆధారపడే విధంగా ప్రజలను నెట్టి ప్రజలకు అయోమయ పరిస్థితిని కల్పిస్తున్నారు. శాస్త్రీయత ఉన్నత స్థాయిలో కూడా అశాస్త్రీయ భూమికను చొప్పిస్తున్నారు. భూమి పూజ పేరుతో హిందూయిజాన్ని రాజ్యమే ప్రోత్సహించి అశాస్త్రీయతను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఒక బలమైన ప్రయత్నం చేస్తూనే ఉంది. మూఢవిశ్వాసాల వ్యాప్తికి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంతో పోటీపడుతున్నాయి.

నేడు పెట్టుబడి, హిందూమతోన్మాదం కలిసి బలమైన బంధంగా మారి ప్రజాస్వామిక విలువలపై తీవ్రమైన దాడిని కొనసాగిస్తున్నారు. ఫ్యూడల్ సమాజపు భావజాలం గ్రామీణ ప్రాంతాల్లో 'ఖైర్లాంజి'లను సృష్టిస్తుంటే, మూఢవిశ్వాసాల మాటు జరుగుతున్న అమానుష దోపిడీని నిలదీస్తూ ప్రజల మధ్య కార్మికవర్గ శ్రేణుల్లో చైతన్యం నింపుతున్నందుకు మేధావులను హత్యచేయడానికి కూడా సిద్ధమయ్యారు. హంతకులను గుర్తించడంలో ఉన్న వెనుకబాటుతనమే నిజంగా వాస్తవమైతే న్యాయవ్యవస్థ, ప్రజారక్షణ వ్యవస్థ ప్రజల పౌర ప్రజాస్వామిక హక్కులను కాపాడడంలో విఫలం అవుతున్నట్టుగానే మనం భావించాల్సి ఉంది. ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు కాపాడలేని ప్రభుత్వాలకు ప్రజలను పరిపాలించే నైతికహక్కు లేదనేది రాజ్యాంగబద్ధమైన సూత్రం.

గౌరీ లంకేశ్ హత్య వెనుక సంఘ్‌పరివార్ శక్తులు బిజెపి ప్రభుత్వాలు, అమిత్‌షా, మోడీలు ఉన్నారని ప్రజలు అనుమానిస్తున్నారు. జర్నలిస్టులపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో. గులామ్‌రసూల్‌తో మొదలైనా రాజ్య నిర్బంధం, ఇప్పటికి ప్రజా ఉద్యమాలు కొనసాగుతున్న చోట పాత్రికేయులు అక్రమ కేసుల్లో నిర్బంధించబడుతున్నారు. ఉద్యమ ప్రాంతాల నుంచి తరిమి వేయ పడ్తున్నారు. కొన్ని చోట్ల హత్యకు గురి కాబడ్తున్నారు. ఇదంతా కూడా ప్రభుత్వాల్లో ప్రజాస్వామికత లోపించడమే. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడం కోసం, హత్యలు లేని సమాజాన్ని నిలబెట్టుకోవడం కోసం ప్రజలందరు ఉద్యమించాల్సిన అవసరం ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజాసంఘాలు, ప్రజాస్వామికవాదులు, వ్యక్తులు ఐక్యంగా ఉద్యమించాల్సిన ఒక పరిస్థితి నెలకొని ఉన్నది. గౌరీ లంకేశ్ హంతకులను శిక్షించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలియచేస్తున్నాం.

(రచయిత ప్రధానకార్యదర్శి, పౌరహక్కులసంఘం) వీ

రోహింగ్యాలకు, మయన్మార్ సైనిక బలగాలకు మధ్య ఘర్షణలు అధికం అయ్యాయి. మయన్మార్ ప్రభుత్వం రోహింగ్యా ముస్లింలను తమ నేలపై లేకుండా చేయాలనే తలంపుతో ఉన్నట్లు, జాతి ప్రక్షాళన (ఎథ్నిక్ క్లీన్సింగ్) కు ఆ దేశం ప్రయత్నిస్తోందని అంతర్జాతీయంగా ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. అరకన్ రోహింగ్యా సాల్వేషన్ ఆర్మీ (ఏఆర్ఎస్ఏ) ఆగస్ట్ 25న మయన్మార్ పోలీస్ పోస్ట్‌లపై పెద్ద ఎత్తున దాడులకు దిగింది. ఈ ఘర్షణల్లో మయన్మార్ భద్రతా బలగాలకు చెందిన 15 మంది, సాధారణ పౌరులు మరో 14 మంది చనిపోయారు. ఈ సంఘటన తర్వాత పోలీసు, సైన్యం రోహింగ్యాలను పెద్దఎత్తున ముట్టడించాయి. సైన్యం హింస కాండకు భయపడి ఎంతోమంది సమీపంలోని బంగ్లాదేశ్‌కు తరలి వెళ్లారు.

ఇక, గత అక్టోబర్‌లో బంగ్లాదేశ్‌కు సరిహద్దున గల మేయూ పర్వత శ్రేణులల్లో అరకాన్ రోహింగ్యా విముక్తి సేన (ఆర్సా) పేరిట ఓ దళాన్ని ఏర్పాటు చేశారు. ట్విట్టర్‌లోనూ అకౌంట్ ఓపెన్ చేశారు. ఈ గ్రూపులోని సభ్యులు విదేశాల్లో జిహాదీ శిక్షణ తీసుకుంటున్నారని, మయన్మార్ ప్రభుత్వం ప్రకటించింది. దీనిని తీవ్రవాద సంస్థగా పరిగణించిన మయన్మార్ ప్రభుత్వం రోహింగ్యాలపై అణచివేతను ముమ్మరం చేసింది. సైన్యం వారిపై విరుచుకుపడుతోంది. ముస్లింలలో ప్రత్యేక తెగకు చెందిన దాదాపు పది లక్షల మంది రోహింగ్యాలు తరతరాలుగా మయన్మార్‌లో నివసిస్తున్నారు. కానీ, ఆ దేశం వారిని పౌరులుగా గుర్తించడం లేదు. రోహింగ్యా బెంగాలీ పదమని, వారంతా అక్రమంగా తమ దేశానికి వచ్చారని మయన్మార్ వాదిస్తోంది.

తమ దేశం నుండి వెళ్లిపోయేలా పొగ పెడుతోంది. హింసను భరించలేక ప్రాణాలకు తెగించి కొండలు, నదులు, సముద్రం దాటి సమీప దేశాలకు వలస వెళుతున్నారు. సముద్రంలో నాటు పడవల్లో ప్రయాణిస్తూ బంగ్లాదేశ్, థాయ్‌లాండ్, మలేషియా తదితర దేశాలకు చేరుకుంటున్నారు. సముద్ర ప్రయాణంలోనే పలువురు ప్రమాదంలో చిక్కుకుని మరణిస్తున్నారు.

బౌద్ధమతం ప్రబలంగా ఉన్న మయన్మార్‌లో రోహింగ్యా ముస్లింలపై జాతి విద్వేషం శతాబ్దాలుగా కొనసాగుతున్నది. 2015లో ప్రపంచ నోబెల్ శాంతి బహుమతి గ్రహీత అంగ్‌సాన్‌సూకీ పార్టీ నేతృత్వంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోహింగ్యాల కష్టాలు మరింత పెరిగాయి. మయన్మార్ రోహింగ్యా ముస్లింల దుస్థితి వర్ణనాతీతం. మిలటరీ పాలకుల ఏలుబడిలో కంటే నోబెల్ శాంతి గ్రహీత పాలనలో వారికి మరింత కష్టం వచ్చిపడుతుందని ఎవరూ ఊహించలేదు. రోహింగ్యాల పక్షాన పోరాడుతున్న తీవ్రవాదులను అణచివేసే పేరిట మయన్మార్ సైన్యం సామాన్యులను ఊచకోత కోస్తున్నది, సైన్యం అణచివేత చర్యలు వార్తలుగా సోషల్ మీడియాలో రాకుండా సెన్సార్‌షిప్ మొదలైంది. నిజానికి మయన్మార్ ప్రభుత్వంతో సంధికి తాము సిద్ధంగా ఉన్నామని రోహింగ్యాల పక్షాన పోరాడుతున్న విముక్తి సైన్యం ప్రకటించింది.

రోహింగ్యా విముక్తి సేన (ఆర్సా), మయన్మార్ పోలీసు భద్రతా బలగాల మధ్య ఆగస్ట్ 25 నుంచి దాడులు, ప్రతి దాడులు చోటుచేసుకుంటున్నాయి. పెద్ద ఎత్తున హింస చెలరేగుతోంది. మరోవైపు బౌద్ధమతానికి చెందిన కొన్ని ముఠాలు రోహింగ్యాలపై దాడులు ప్రారంభించాయి. మయన్మార్ భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో 400 మంది మరణించారు. లక్షన్నర మంది పొరుగున బంగ్లాదేశ్ వైపు వెళ్తున్నారు. సైన్యం అమర్చిన మందుపాతరలు పేలి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ సంఘటనల ఫలితంగా రోహింగ్యా ముస్లింలు తరతరాలుగా నివసిస్తున్న దేశాన్ని వదిలిపెట్టి ప్రాణాలు అరచేత పట్టుకు పారిపోతున్నారు. భయంతో కట్టుబట్టలతో ఇతర దేశాలకు శరణార్థులుగా పయనమవుతున్నారు. అంతర్జాతీయంగా ఎంత ఒత్తిడి వస్తున్నప్పటికీ మయన్మార్ ప్రభుత్వం వారిని కరుణించడం లేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారి ఉనికిని సహించేది లేదన్నట్లుగా మయన్మార్ వైఖరి ఉంది. నిరుపేద వారిని అక్కున చేర్చుకునేందుకు పొరుగు దేశమైన బంగ్లాదేశ్ కూడా సిద్ధంగా లేదు.

అసలు ఎవరీ రోహింగ్యాలు? చరిత్రలో 8వ శతాబ్దంలోనే రోహింగ్యాల ప్రస్తావన ఉంది. వీరు దక్షిణాసియా సంతతివారు. ప్రస్తుత మయన్మార్‌లోని రఖైన్‌లో స్వతంత్ర రాజ్య నివాసులు. రఖైన్‌ను అరకాన్ అని కూడా పిలుస్తారు. 9 నుంచి 14 శతాబ్దాల మధ్యకాలంలో అరబ్ వర్తకుల సాన్నిహిత్యంతో ఇస్లాంతో వీరికి పరిచయం ఏర్పడింది. అదే సమయంలో అరకాన్, బెంగాల్‌ల మధ్య దృఢతర సంబంధాలేర్పడ్డాయి. ప్రస్తుత బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్ ప్రాంతం నుండి వాయవ్య బర్మాలోని రఖైన్ ప్రాంతానికి వలస వెళ్లారు. అప్పట్లో అది స్వతంత్ర సామ్రాజ్యం. 1784లో అరకాన్ మీద బర్మా రాజు బోడా పాయా దండయాత్ర చేసి కలుపుకున్నారు. ఫలితంగా అరకాన్ నుండి వేలాది మంది బెంగాల్‌కు శరణార్థులుగా తరలిపోయారు. 1824-1942 మధ్య కాలంలో ఇప్పుడు మయన్మార్‌గా వ్యవహరిస్తున్న నాటి బర్మా మొత్తం బ్రిటిష్ సామ్రాజ్యవాదుల హస్తగతమైంది. వలస పాలనలోని దేశంగా గుర్తింపు లభించింది.

1942లో బర్మామీద జపాన్ దండెత్తింది. బ్రిటిష్ పాలకులను తరిమి కొట్టింది. వలసపాలనలో బ్రిటిష్ వారి నుంచి బాగా లబ్ధిపొందారనే అపోహకు గురైన బర్మా జాతీయులు ఈ రోహింగ్యా ముస్లింల మీద దాడులకు తెగబడ్డారు. 1945లో అంగ్‌సాన్, రోహింగ్యా నేతల నేతృత్వంలో జపాన్ ఆక్రమణ నుంచి బర్మాకు బ్రిటిష్ వారే విముక్తి కల్పించారు. 1947లో ఆంగ్లేయులు భారతదేశాన్ని, బర్మాను వదిలి వెళ్లిపోతున్న తరుణంలో రోహింగ్యా ముస్లింలు తాము ఉంటున్న రఖైన్ రాష్ట్రాన్ని తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్) లో కలపాలని డిమాండ్ చేశారు. దీనికోసం జిన్నాను కూడా ఆశ్రయించారు. కానీ బర్మా వ్యవహారాల్లో తాను తలదూర్చనని చెప్పి జిన్నా దీన్ని వ్యతిరేకించారు. 1948 నుంచి స్వతంత్ర బర్మాలో ప్రభుత్వానికి, రోహింగ్యాలకు మధ్య ఉద్రిక్తతలు పెరుగుతూ వచ్చాయి. ముస్లిం ఆధిక్య పాకిస్తాన్‌లో అరకాన్ కలవాలని రోహింగ్యాలు ప్రయత్నించారు. ఈ చర్యను నిరోధించేందుకు ప్రభుత్వం రోహింగ్యాలను ప్రభుత్వోద్యోగాల నుంచి తొలగించడం వంటి కక్షసాధింపు చర్యలకు పూనుకుంది. దీనిపై కొందరు పోరాటానికు సిద్ధమయ్యారు. వీరికి ముజాహిదీన్ పేరిట ఏర్పాటైన సాయుధ ముఠాలు నాయకత్వం వహించాయి.

1962లో జనరల్ నీ విన్ సారథ్యంలోని బర్మా సోషలిస్ట్ ప్రోగ్రాం పార్టీ అధికారం చేజిక్కించుకుంది. తరువాత రోహింగ్యాల మీద కఠినంగా వ్యవహరించడం మొదలైంది. 1977లో విదేశీ జనాభా వడపోత పేరుతో డ్రాగన్ కింగ్ పేరు (ఆపరేషన్ నాగమిన్) తో ప్రభుత్వం ఒక కార్యక్రమం అమలు జరిపింది. ఈ వడపోతల ఫలితంగా సుమారు రెండు లక్షల

పైగా రోహింగ్యాలు ప్రాణాలు అరచేత పట్టుకుని బంగ్లాదేశ్‌కు శరణార్థులుగా వలస పోయారు. 1978లో ఐక్యరాజ్య సమితి మధ్య వర్తిత్వంతో శరణార్థుల అప్పగింతకై బంగ్లాదేశ్ – బర్మాలు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం అనేక మంది రోహింగ్యాలు తిరిగి మయన్మార్ వచ్చారు. 1982లో కొత్త పౌరసత్వ చట్టాన్ని తీసుకొచ్చారు. అందులో దేశవ్యాప్తంగా ఉన్న 135 ప్రత్యేక జాతులకు చోటు కల్పించారు. కానీ, రోహింగ్యాలను మాత్రం అందులో చేర్చలేదు. ఈ చట్టంలో వలసదారులు లేదా శరణార్థులకు మయన్మార్ ప్రభుత్వం కొత్త నిర్వచనమిచ్చింది. బ్రిటిష్ వలస పాలనలో దేశంలోకి ప్రవేశించిన వారందరినీ అక్రమ వలసదారులుగా లెక్కగట్టింది. ఇదే సూత్రాన్ని రోహింగ్యాలకూ వర్తింపజేసింది.

1989లో బర్మా పేరును మయన్మార్‌గా మిలటరీ పాలకులు మార్చారు. మయన్మార్ మిలటరీ పాలనలో రోహింగ్యాలు లక్ష్యంగా అనేక రూపాల్లో అసంఖ్యాకంగా దారుణాలు జరిగాయి. 1991లో మయన్మార్ మిలటరీ పాలనలో జరిగే వెట్టిచాకిరి, అత్యాచారాలు వంటి దారుణాలు తట్టుకోలేక సుమారు రెండున్నర లక్షల మందికి పైగా. రోహింగ్యాలు మయన్మార్‌ను వదిలిపోయారు. మరో అప్పగింత ఒప్పందంలో భాగంగా 1992 – 1997 మధ్యకాలంలో ఇప్పుడు రఖైన్‌గా వ్యవహరిస్తున్న అరకాన్‌కు రెండున్నర లక్షల మంది రోహింగ్యాలు తిరిగి వచ్చారు. 2012లో రోహింగ్యాలకూ, రఖైన్ బౌద్ధులకూ మధ్య జరిగిన ఘర్షణల్లో మృతిచెందిన 100 మందిలో అత్యధికులు రోహింగ్యాలు. రఖైన్‌లో ఏర్పాటు చేసిన శరణార్థి శిబిరాల్లో సుమారు లక్షా 50 వేల మందికి పైగా రోహింగ్యాలు ఆశ్రయం పొందారు.

2016లో సరిహద్దు గస్తీ స్థావరాలపై రోహింగ్యా మిలిటెంట్ గ్రూపు హరకల్ యకిన్ జరిపిన దాడుల్లో తొమ్మిది మంది సైనికులు మృతి చెందారు. దీనికి ప్రతిగా సైనికులు ప్రతిఘటించడంతో రఖైన్ నుంచి సుమారు 25 వేల మంది బంగ్లాదేశ్‌కు వలస పోయారు. ఈ క్రమంలో మిలటరీ హత్యలు, అత్యాచారాలు వంటి అనేక దారుణాలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. రఖైన్ రాష్ట్రంలో పుష్కలంగా ఉన్న ఖనిజ సంపదను బహుళజాతి కార్పొరేట్లకు అప్పగించడానికే మయన్మార్ ప్రభుత్వం రోహింగ్యాలను పారదోలడానికి ప్రయత్నిస్తోంది. వీటిపై ఐక్యరాజ్య సమితి స్పందించింది. ప్రస్తుతం మయన్మార్‌లో సుమారు 8 లక్షల మంది రోహింగ్యాలున్నట్లు తెలుస్తోంది. పొరుగునే ఉన్న బంగ్లాదేశ్, థాయ్‌లాండ్‌లలోనూ శరణార్థులుగా దుర్భర జీవనం సాగిస్తున్నారు. ఆగస్ట్ చివరి వారంలో జరిగిన ఘర్షణలో 400 మంది రోహింగ్యాలు మృతి చెందారు.

రోహింగ్యాలు నివసించే గ్రామాల్లో సైనికుల దాడులు పెరుగుతున్నాయని, ఇళ్లు తగులబెట్టేస్తున్నారని రోహింగ్యా ముస్లిం తెగకు చెందిన ప్రతినిధులు చెప్పడంతో అప్పటికప్పుడు రోహింగ్యాలు గ్రామాలను ఖాళీ చేసి బంగ్లాదేశ్ సరిహద్దుల వెంబడి బారులు తీరుతున్నారు. దాదాపు లక్ష మంది రోహింగ్యాలు బంగ్లాదేశ్ సరిహద్దు వెంట బారులు తీరారని బంగ్లాదేశ్ కాక్స్ జిల్లాలోని రోహింగ్యా శరణార్థుల శిబిరం నాయకుడు మహ్మద్ నూర్ తెలిపారు. నల్లదుస్తులు ధరించిన ముసుగు మనుషులు ఆగస్ట్ 27న ఇళ్లపై దాడిచేసి 86 మందిని చంపారని బంగ్లాకు చేరిన శరణార్థులు తెలిపారు. ఆ ప్రాంతం మయన్మార్‌లో మంగు జిల్లాలో ఉంది. మయన్మార్ సైన్యం దాడులకు గురైన రోహింగ్యాలు బుల్లెట్ గాయలతో కాక్స్‌బజార్‌లోని సదర్ హాస్పిటల్‌లో చేరినట్టు వైద్యాధికారి షాహిన్ అబ్దుల్ రెహ్మాన్ చౌధురీ తెలిపారు.

ఎన్నో ఏళ్లుగా మిలటరీ పాలనలో ఉన్న మయన్మార్‌లో 2015 నవంబర్‌లో ఎన్నికలు జరిగాయి. పదిహేనేళ్ల పాటు గృహ నిర్బంధంలో ఉంటూ ప్రజాస్వామ్యం కోసం నిరంతర పోరాటం చేసిన అంగ్ సాన్ సూకీ ఎన్నికల్లో నెగ్గినప్పుడు ప్రపంచమంతా సంతోషించింది. ప్రపంచం దృష్టిలో ఆమె స్వేచ్ఛకు మానవ హక్కులకు ప్రతీక. నోబెల్ బహుమతి గ్రహీత ఆంగ్‌సాన్‌సూకీ సారథ్యంలోని ఎన్ఎల్‌డీ పార్టీ అధికారంలోకి వచ్చింది. పౌర ప్రభుత్వం ఏర్పడింది. దీంతో రోహింగ్యా సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆశపడ్డారు. సంప్రదింపులు, చర్చల ద్వారా శాంతి స్థాపనకు దోహదపడతానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. సూకీ పార్టీ ప్రభుత్వం 2016 ఆగస్టులో ఐక్యరాజ్య సమితి మాజీ సెక్రటరీ జనరల్ కోఫీ అన్నన్ నేతృత్వంలో 9 మంది సభ్యుల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ సిఫార్సులలో కొన్నింటినైనా మయన్మార్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేసి ఉంటే నేడు ఇంతటి మానవ సంక్షోభం తలెత్తి ఉండేది కాదు. 'అంతర్జాతీయ సహాయం పేరుతో మయన్మార్‌లో పనిచేస్తున్న కార్యకర్తలను టెర్రరిస్టులకు (రోహింగ్యా ముస్లింలు) సహాయపడుతున్నారు' అని, భారత్‌కు కశ్మీర్ సమస్య ఎలాంటిదో తమ దేశానికి రోహింగ్యాల సమస్య అలాంటిదని సూకీ వ్యాఖ్యానించడంతో రోహింగ్యాల ఆందోళన మరింత పెరిగింది.

ఆమె ఒక బ్రిటిషర్‌ను వివాహం చేసుకున్నందున బర్మా సైనిక ప్రభుత్వం ముందుగానే కుట్రపూర్వకంగా చేసిన ఒక చట్టం కారణాన దేశాధ్యక్ష పదవిలో కూర్చోడానికి వీలుకాలేదు. అధ్యక్షురాలిగా సూకీయే ఎన్నిక కావాల్సి ఉంది. కానీ... మాజీ భర్త, పిల్లలు విదేశీయులు కావడంతో రాజ్యాంగం ప్రకారం సూకీ అధ్యక్షురాలు కాలేకపోయారు. అయితే, ప్రధాని హోదాతో సమానమైన 'స్టేట్ కౌన్సిలర్'గా బాధ్యతలు చేపట్టారు. పేరుకు బర్మా అధ్యక్షుడిగా టిన్‌క్యా ఉన్నా అధికారాన్ని చలాయించేది సూకీయే. ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడినా ఇప్పటికీ సైన్యం తోడ్పాటులేనిదే కీలకమైన నిర్ణయాలు తీసుకోలేని స్థితి ఆమెది. అయినా, రోహింగ్యాల దుస్థితిపై సూకీ వ్యాఖ్యలు అమానవీయంగా ఉంటూ ఆశ్చర్యమూ, ఆగ్రహమూ కలిగిస్తున్నాయి. అరకాన్ రోహింగ్యా విముక్తిసేన (అర్సా) ను అణచివేసే పేరుతో సైన్యం సాగిస్తున్న నరమేధాన్ని సూకీ పట్టించుకోదల్చుకోలేదు. సైనికులు రఖైన్ రాష్ట్రంలో ఊళ్లకు ఊళ్లను తగలబెడుతున్నారు. లక్షలాది మంది వలసపోతున్న దుస్థితి ఆమె మనసుకు తాకడం లేదు. సైన్యాన్ని పూర్తిగా వెనకేసుకొస్తోంది.

రోహింగ్యా ముస్లింలకు మయన్మార్ తిప్పి పంపే విషయంలో భారత ప్రభుత్వ వైఖరి తెలపాలని ఆగస్ట్ 27న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా, న్యాయమూర్తులు ఎ.ఎం. ఖాన్‌విల్కర్, డి.వై. చంద్రచూడ్ లతో కూడిన ధర్మాసనం కేంద్రాన్ని ఆదేశించింది. భారత్ నుంచి రోహింగ్యాలను మయన్మార్‌కు తిప్పి పంపాలన్న నిర్ణయంపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. భారత ప్రభుత్వం పక్షాన హోంశాఖ సహాయమంత్రి కిరణ్ రిజిజ్ స్పందిస్తూ చట్టవిరుద్ధంగా భారత్‌లో ఉన్న రోహింగ్యాలను దేశం నుంచి వెనక్కి పంపించాల్సిందే నన్నారు. వీరంతా చట్టవిరుద్ధంగా ఉంటున్న విషయాన్ని అంతర్జాతీయ

సంస్థలకు తెలియజేస్తామన్నారు. కాగా తమను మయన్మార్ పంపించ వద్దంటూ కేంద్రానికి ఆదేశాలివ్వాలని కోరుతూ ఇద్దరు రోహింగ్యాలు మొహమ్మద్ సలీముల్లా, మొహమ్మద్ షాఖిర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో తనను పార్టీగా చేర్చాలంటూ ఆర్ఎస్ఎస్ మాజీ సిద్ధాంతవేత్త, రాష్ట్రీయ స్వాభిమాన్ ఆందోళన్ నాయకుడు కె.ఎన్. గోవిందాచార్య సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. రోహింగ్యా కాందిశీకుల పిటిషన్‌ను ఆమోదిస్తే దేశం మరో విభజనకు దారీ తీయవచ్చునన్నది ఆయన వాదన. వారు శరణార్థులైనప్పటికీ ముస్లింలు కాబట్టి ఆయన వ్యతిరేకిస్తున్నారన్నది స్పష్టం.

ఇండోనేషియాలోని నుసాదువలో జరిగిన ప్రపంచ పార్లమెంటరీ ఫోరం సంయుక్త ప్రకటన (బాలీ డిక్లరేషన్)ను తిరస్కరించి భారత్ ఇరుగు పొరుగుదేశాల నుంచి ఏకాకి అయింది. మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రానికి చెందిన ముస్లిం రోహింగ్యా కాందిశీకుల పట్ల భారత ప్రభుత్వ ప్రతికూల వైఖరే ఇందుకు కారణం. కొద్దిరోజుల క్రితం మయన్మార్‌లో పర్యటించిన ప్రధాని నరేంద్రమోడీ రోహింగ్యాల విషయంలో ఆ ప్రభుత్వ వైఖరిని సమర్థించారు. దాని కొనసాగింపుగానే బాలీ డిక్లరేషన్‌లో ఆ అంశం చేర్చడాన్ని భారత్ వ్యతిరేకించింది. భారత ప్రతినిధి వర్గానికి లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ నాయకురాలు. డ్రాఫ్టింగ్ కమిటీ సమావేశంలో టర్కీ, మయన్మార్‌ను ప్రస్తావించగా, బంగ్లాదేశ్ బలపరిచిందని, భారత్ అభ్యంతరం చెప్పినా లెక్కచేయకుండా ఆతిథ్య దేశం (ఇండోనేషియా) డిక్లరేషన్‌ను ఆమోదించిందని విదేశాంగ శాఖ అధికారి చెప్పడం అమానుషంగా ఉంది.

కాగా మన పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, శ్రీలంక సహా మొత్తం 49 దేశాలు డిక్లరేషన్‌ను బలపరిచాయి. అంతర్జాతీయ నియమాల ప్రకారం శరణార్థులకు ఆశ్రయం నిరాకరిస్తున్న భారత ప్రభుత్వ వైఖరితో ఆ దేశాలు విభేదిస్తున్నట్లు విదితమవుతున్నది. 'రఖైన్ రాష్ట్రంలోని ప్రజల విశ్వాసం, జాతితో నిమిత్తం లేకుండా అక్కడి సుస్థిరత, భద్రత పునరుద్ధరణకు దోహదం చేయాలని, హింసకు పాల్పడకుండా గరిష్ట నిగ్రహం పాటించాలని, అందరి మానవ హక్కులు కాపాడాలని అన్ని పక్షాలకు' బాలీ డిక్లరేషన్ విజ్ఞప్తి చేసింది. కాందిశీకులకు ఆశ్రయమివ్వడానికి భారత్ నిరాకరిస్తున్నది. మయన్మార్‌లో రోహింగ్యాలు హింసాకాండను ఎదుర్కొంటుంటే, శరణార్థులైన వారిని భారత్ నుంచి వెళ్లగొడతామని భారత్ ప్రకటించడం దారుణం. కనీస మానవతా దృక్పథాన్ని భారత్ చూపకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

రోహింగ్యాల విషయంలో మయన్మార్ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తే వారు చైనాతో చెలిమి చేసి మన దేశానికి సమస్యలు సృష్టిస్తారన్న ఆందోళన భారత్‌కు ఉంది. పొరుగు దేశంలో ఏం జరిగినా అనవసరం అని మన పాలకులంతా ఎప్పుడో నిర్ణయానికొచ్చారు. ఒకప్పుడు ఈ వైఖరి ఆంగ్‌సాన్ సూకీకి కోపం తెప్పించింది. ప్రజాస్వామ్య ఉద్యమ సారథిగా 2012లో ఆమె మన దేశం వచ్చినప్పుడు మన పాలకులను నిష్ఠూరమాడారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలోనూ, తర్వాతా ప్రజాస్వామిక ఉద్యమాలకు నైతిక మద్దతు అందించిన భారత్ ఆపత్కాలంలో మయన్మార్ ప్రజలను వదిలిపెట్టిందని ఆనాటి ప్రధాని మన్మోహన్ సమక్షంలో ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

మయన్మార్‌లో సైనికులు, ఆయుధాలు ధరించిన సాధారణ పౌరు కలిసి రోహింగ్యా ముస్లింలపై మారణకాండ సాగిస్తున్నారు. రోహింగ్యా పురుషులు, మహిళలు, పిల్లలను విచక్షణా రహితంగా మట్టు బెడుతున్నారు. మయన్మార్ హింసాకాండ బాధితులకు ఆహార మందులు, ఇతర ముఖ్య సరఫరాలను ఐక్యరాజ్య సమితి సహాయ సంస్థలు అందించడాన్ని ఆ ప్రభుత్వం అడ్డుకుంటోంది. మయన్మార్ రఖైన్‌లోని రోహింగ్యా బాధితులకు సరఫరాలు అంద[illegible] బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రోహింగ్యా శరణార్థుల దుస్థితిని [illegible] భద్రతా మండలి దృష్టికి తెస్తున్నారు. అమాయక పౌరుల [illegible] చర్యలు తీసుకోవాలని బంగ్లా ప్రభుత్వం మయన్మార్‌ను కోరుతోంది. భారీ ఎత్తున ప్రజలు సరిహద్దులు దాటి తమ దేశంలోకి వలస రావడాన్ని అరికట్టాలని కూడా బంగ్లా సూచించింది. ఉమ్మడి భద్రతా [illegible] సాగించేందుకు ప్రతిపాదించింది. అయినా మయన్మార్ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు.

ఇప్పటికే ఉన్న 4 లక్షల మంది మయన్మార్ రోహింగ్యా ముస్లింల వల్ల దేశంలో భారీ సామాజిక, ఆర్థిక, పర్యావరణ సమస్యలు తలెత్తాయని బంగ్లాదేశ్ పేర్కొంది. ఆగస్టు 26న ఢాకాలోని మయన్మార్ రాయబార కార్యాలయానికి నోటీసులిచ్చిన బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ వారి చొరబాటుపై తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేసింది. తాజా ఘటనల ఫలితంగా వేల సంఖ్యలో శరణార్థులు మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రం నుంచి బంగ్లాదేశ్‌లోకి అడుగు పెడుతున్నారు. ఒక వారం రోజుల్లో బంగ్లాదేశ్‌లోకి దాదాపు 1,40,000 మంది రోహింగ్యా ముస్లిం శరణార్థులు వలస వచ్చినట్లు అంచనా. మరో 1[illegible],000 మంది బంగ్లాదేశ్‌లో అడుగు పెట్టేందుకు మయన్మార్ బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఎదురుచూస్తున్నారు. వలస వస్తున్న వారిలో చిన్న పిల్లలు, మహిళలు అధికంగా ఉంటున్నారు. వారందరికీ తగిన సదుపాయాలు కల్పించలేక బంగ్లాదేశ్ ప్రభుత్వ యంత్రాంగం తీవ్రమైన ఒత్తిడికి లోనవుతుంది. బంగ్లాదేశ్‌లోని కాక్స్ బజార్ జిల్లా రోహింగ్యా శరణార్థులతో కిటకిటలాడిపోతోంది. అక్కడ పౌర సమస్యలు, శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆందోళన చెందుతోంది.

ఇప్పటికీ మయన్మార్‌లో 8 లక్షల మంది రోహింగ్యా ముస్లింలు ఉన్నట్లు అంచనా. ఎన్నో ఏళ్ల నుంచి సాగుతున్న ఘర్షణల వల్ల ఇతర దేశాలకు వలస వెళ్లిన వారు మరో 8 లక్షల మంది అయి ఉంటారని అంచనా. ఇందులో కొందరు శరణార్థులుగా, మరికొందరు కూలీలుగా ఇతర దేశాలకు వెళ్లినవారే. మయన్మార్ వెలుపల రోహింగ్యాలు అధికంగా సౌదీ అరేబియా, బంగ్లాదేశ్‌లలో ఉన్నారు. సౌదీలో 4 లక్షల మంది బంగ్లాదేశ్‌లో 4 లక్షల మంది ఉంటారని అంచనా. మరికొందరు థాయ్‌లాండ్, మలేషియా, భారత్, నేపాల్, అమెరికా తదితర దేశాలకు వెళ్లి తలదాచుకున్నారు. రోహింగ్యాల సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడానికి అంతర్జాతీయంగా గట్టి ప్రయత్నం జరగలేదు. అమెరికా, ఐక్యరాజ్య సమితి, హ్యూమన్ రైట్స్ వాచ్ మయన్మార్ పాలకులకు చేసిన విజ్ఞప్తులు ఫలితాన్ని ఇవ్వలేదు. అందుకే ఇది అపరిష్కృత సమస్యగా మిగిలిపోయింది. ఇంతటి భయానకమైన మానవ సంక్షోభంలో సామూహిక వలసలు పోతున్న వారి దుస్థితి పట్ల, భారత సర్కార్ ప్రదర్శిస్తున్న వైఖరి తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది.

(రచయిత ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, రాజనీతిశాస్త్ర విద్యార్థి వీ

వ్యక్తిగత గోప్యత హక్కు - సుప్రీంకోర్టు తీర్పు

ఆధార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం సేకరించిన పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని కార్పొరేట్, బహుళజాతి సంస్థలకు అందజేస్తూ దేశ ప్రజల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిస్తున్నదని అంటూ సుప్రీంకోర్టు తీర్పును విశ్లేషిస్తున్నారు బి. రామకృష్ణ

వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కులో భాగమేనని, అది ఒక ప్రాథమిక హక్కేనని తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం 2017, ఆగస్టు 24న తీర్పు చెప్పింది. వ్యక్తిగత గోప్యత హక్కు అనేది రాజ్యాంగబద్ధమైన హక్కు కాదని మోదీ ప్రభుత్వం కోర్టులో వాదిస్తూ వచ్చింది. ప్రభుత్వం ఆధార్‌ను ప్రభుత్వ పథకాలకు అన్నింటికీ అనుసంధానించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను విచారిస్తున్న సందర్భంగా ఈ తీర్పు వచ్చింది.

ఆధార్‌ను ఎందుకు, ఎలా ఉపయోగిస్తారో సాధ్యాసాధ్యాల స్పష్టత గాని, పౌరుల హక్కులకు సంబంధించి దీనివల్ల ప్రయోజనం ఏమిటి? ప్రజలపై రాజ్యం అధికారం ఏమిటి అనే స్పష్టతలు లేకుండా ఆధార్ ప్రాజెక్టును 2009లో యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐడిఎఐ) చేపట్టింది. ఓ వైపు ఆధార్ స్వచ్ఛందమేనని చెబుతూ మరోవైపు దాని కోసం బలవంతం చేస్తున్నారు. పాఠశాల, విద్యాసంస్థల ప్రవేశాలల్లో, మధ్యాహ్న భోజనం, బ్యాంకు ఖాతాలు, గ్యాస్ కనెక్షన్లు, పాన్ కార్డులు, రుణాలు, రేషన్ కార్డులు, పాస్‌పోర్టు ఇలా సమస్తం ఆధార్ ఆధారితం చేశారు. ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలకు ఆధార్‌ను తప్పనిసరి చేశారు. దేశపౌరులకు జాతీయ గుర్తింపును, ఇస్తుందని ప్రజా పంపిణీ వ్యవస్థ, ఉపాధి హామీ పథకం, పెన్షన్లు, రాయితీలు మొదలగునవి దుర్వినియోగం కాకుండా ఉండడం కోసం ఆధార్ ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

వ్యక్తిగత బయోమెట్రిక్ (వేలిముద్రలు, ఐరిస్) సమాచారం, పుట్టినతేది, నివాసం, వృత్తి, ఆదాయం, కులం, మతం, ఫోన్ నెంబర్ తదితర వివరాలను ఆధార్‌లో సేకరిస్తున్నారు. ఆధార్ కార్డు కోసం ఇచ్చిన సమాచారం ప్రైవేటు సంస్థల వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నాయని, తమ వ్యక్తిగత సమాచారానికి ఎంతమేరకు భద్రత ఉందని, కృత్రిమ వేలిముద్రలను తయారుచేసి వాటితో వేరెవరైనా నేరాలకు పాల్పడితే పరిస్థితేమిటి? అనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

భారత్ ఆధార్ సమాచారం అమెరికా వద్దకు చేరిందని వికీలీక్స్ తెలిపింది. దీనివల్ల అమెరికాలోని సిఐఎకు అలాగే విదేశీ కంపెనీలకు భారత ప్రజల వ్యక్తిగత, బయోమెట్రిక్ వివరాలు తేటతెల్లం అయ్యాయి. దీనివల్ల ప్రజలపై విదేశీ నిఘాకు ఆస్కారం ఏర్పడుతుంది. అలాగే ఆయా కంపెనీల వాణిజ్య అవసరాలను తీరుస్తుంది. వ్యక్తిగత గుర్తింపులు దుర్వినియోగం అయ్యే అవకాశాలున్నాయి. ఆధార్‌ను తప్పనిసరి చేయొద్దని పలు సందర్భాల్లో కోర్టులు చెబుతూనే ఉన్నాయి. అయినా సరే ప్రభుత్వాలు పెడచెవిన పెడుతూనే ఉన్నాయి.

2014 ఏప్రిల్‌లో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బెంగుళూరులో నరేంద్రమోదీ ఆధార్‌ను, నగదు బదిలీలను తీవ్రంగా వ్యతిరేకించారు. అధికారంలోకి వస్తే వాటిని రద్దు చేస్తానని అన్నాడు. అధికారంలోకి వచ్చాక ఆహార భద్రత, ఆదాయపు పన్ను, బ్యాంకు ఖాతా, గ్యాస్, పాన్‌కార్డ్, రైల్వే రాయితీలు, రైతు రుణాలు, ప్రావిడెంట్ ఫండ్లకు అన్నింటికి ఆధార్‌ను తప్పనిసరి చేశారు. ఆధార్ పేరిట సేకరిస్తున్న సమాచారానికి రక్షణలేమిటో తెలియవు.

పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించి, మోసం చేసే సైబర్ నేరాలకు ఆస్కారం ఏర్పడుతున్నది. ప్రజల జీవితాలపై రాజ్యం నిఘా, దాష్టీకం పెరుగుతున్నది. హిందుత్వ పేరుతో అరాచక శక్తులు తమకు నచ్చనివారిని జాతి విద్రోహులని, జాతి వ్యతిరేకులని ముద్రలు వేసి దాడులు చేయడం పెరుగుతున్న సందర్భంలో పౌరుల వ్యక్తిగత సమాచారం బహిరంగంగా ఉండటం ఎటు దారితీస్తుంది? విమర్శకులను, ప్రత్యర్థులను, తమతో విభేదించే వారిని లక్ష్యంగా చేసుకుని ఇబ్బంది పెట్టే ఆస్కారాన్ని కాదనలేని పరిస్థితి ఉన్నది. ప్రజా జీవితంలోకి చొచ్చుకుపోయి భయాందోళనలను కలిగించే యంత్రాంగంగా రాజ్యాన్ని నేటి ప్రభుత్వం తయారు చేస్తున్నది.

సామ్రాజ్యవాద, మతతత్వవాద, బహుళ జాతి కార్పొరేట్ల, ఊడలు బలంగా లోతుగా విస్తరిస్తూ ఉన్న నేపథ్యంలో ప్రజల సంక్షేమం మాట మూటలు గట్టబడి వారి వ్యక్తిగత గోప్యత, వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కులు తీవ్రమైన ప్రమాదంలో పడుతున్నాయి.

వ్యక్తిగత వివరాల భద్రతపై, గోప్యతలపై సందేహాలను లేవనెత్తుతూ 2015లో ఆధార్‌ను తప్పనిసరి చేయడాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీన్ని అధిగమించడానికి 2016లో ఆధార్ చట్టం చేశారు. ఆధార్ బిల్లును ద్రవ్యబిల్లు కానప్పటికీ కూడా ద్రవ్యబిల్లు పేరుమీద రాజ్యసభతో సంబంధం లేకుండా లోక్సభలో మెజారిటీ ఉంది కదా! అని నెగ్గించుకున్నారు.

ఆధార్ కోసం బయోమెట్రిక్ వివరాలను సేకరించడం, దాన్ని ఇతరులతో పంచుకోవడం ప్రాథమిక హక్కు అయిన వ్యక్తిగత గోప్యతకు భంగకరం అనే వాదనలు కోర్టు ముందుకు వచ్చాయి. ఆ సందర్భంలో 1954లో 8 మంది న్యాయమూర్తుల ధర్మాసనం వ్యక్తిగత గోప్యత అనేది ప్రాథమిక హక్కు కాదని ఇచ్చిన తీర్పును ఆమోదించాలని లేదంటే 9 మంది న్యాయమూర్తులచే మరో ధర్మాసనం ఏర్పాటు చేసి పునః పరిశీలన జరపాలనీ ప్రస్తుత అటార్నీ జనరల్ కె.కె. వేణుగోపాల్ వాదించారు. గోప్యత సంపూర్ణమైన హక్కు కాదని దీనిపై న్యాయపరమైన నియంత్రణలు విధించే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని చెప్పారు. కర్నాటక, పశ్చిమబెంగాల్, పంజాబ్, పుదుచ్చేరి రాష్ట్రాలు వ్యక్తిగత గోప్యత హక్కుకు అనుకూలంగా సుప్రీంకోర్టులో వాదించాయి. కేంద్ర ప్రభుత్వంతో పాటుగా బి.జె.పి. పాలిత రాష్ట్రాలు ఈ హక్కుకు వ్యతిరేకంగా వాదించాయి.

గతంలో వ్యక్తిగత గోప్యత హక్కుకు సంబంధించి వచ్చిన తీర్పులు ఎన్నో ఉన్నాయి. దివాలా తీసిన దాల్మియా జైన్ ఎయిర్వేస్ లిమిటెడ్ అనే కంపెనీకి సంబంధించిన రికార్డులు, ఫైళ్లను ప్రభుత్వం స్వాధీనం

చేసుకోవడాన్ని ఆ సంస్థ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై 1954లో సుప్రీంకోర్టు స్పందిస్తూ అమెరికా రాజ్యాంగంలోని నాలుగవ సవరణ వలె భారతదేశ రాజ్యాంగంలో గోప్యత హక్కుకు సంబంధించి ఎటువంటి నిబంధనలు లేవని తీర్పు చెప్పింది. ఈ కేసు ఎం.పి. శర్మ వర్సెస్ సతీష్ చంద్ర కేసుగా రికార్డు అయ్యింది.

ఖరక్సింగ్ వర్సెస్ ఉత్తరప్రదేశ్ (1962)గా రికార్డయిన తీర్పులో ఖరక్సింగ్పై దోపిడి కేసు నమోదు కాగా ఆధారాలు లేవని కేసును కొట్టేసారు. కాని అతనిపై రౌడీషీట్ తెరిచి నిఘా ఉంచారు. దీనిపై ఖరక్సింగ్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా వ్యక్తిగత గోప్యత హక్కుకు రాజ్యాంగ గుర్తింపు లేదని తీర్పునిచ్చింది. అయితే ఆ ఆరుమంది న్యాయమూర్తుల్లో ఒకరైన జస్టిస్ కోకా సుబ్బారావు మాత్రం స్వేచ్ఛగా సంచరించే హక్కును ఇది హరిస్తోందని తెలిపారు. ఇలా చేయాలంటే న్యాయబద్ధమైన కారణాలుండాలని, ప్రాథమిక హక్కులు విడివిడిగా కాకుండా ఒకదానికి ఒకటి అనుసంధానమై ఉంటాయని తెలిపారు.

1950లో కమ్యూనిస్టు నాయకుడు ఎ.కె. గోపాలన్ను ప్రివెంటీవ్ డిటెన్షన్ చట్టం కింద అరెస్టు చేయడంపై దాఖలైన పిటిషన్కు సంబంధించి విచారించిన 6 మంది జడ్జిలలో ఒకరైన జస్టిస్ ఫజల్ అలి తన అసమ్మతి తీర్పును రికార్డు చేశారు. ఈ తీర్పులో ప్రాథమిక హక్కులు విడివిడిగా ఉండవని వ్యక్తుల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను కాపాడేవిగా ఉంటాయని చెప్పారు.

ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నపుడు ఎమర్జెన్సీ కాలంలో కారణం చూపకుండానే అరెస్టులు, జైళ్లు కొనసాగాయి. ఇది రాజ్యాంగ విరుద్ధమని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లను విచారించిన ఎ.ఎన్. రే, ఎచ్.ఆర్. ఖన్నా, ఎచ్.ఎం. బేగ్, వై.వి. చంద్రచూడ్, పి.ఎన్. భగవతిలతో కూడిన 5 మంది న్యాయమూర్తుల ధర్మాసనం ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పును ఇచ్చింది. అయితే ఎచ్.ఆర్. ఖన్నా ఈ తీర్పుపై అసమ్మతిని ప్రకటించారు. ఎమర్జెన్సీ ఉన్నప్పటికీ కూడా అది ఆర్టికల్ 21పై ప్రభావం చూపదని, మౌలికమైన జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కులు అమల్లో ఉంటాయని ప్రకటించారు.

గోవింద్ వర్సెస్ మధ్యప్రదేశ్ (1975) తీర్పుగా చెప్పబడిన దాంట్లో రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులన్నీ వ్యక్తిగత గోప్యత హక్కుకు సహకరించేవేనని అయితే ప్రజా ప్రయోజనాల రీత్యా వాటిపై తగిన ఆంక్షలుండొచ్చు అని చెప్పారు.

మేనకాగాంధీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1978) తీర్పులో వ్యక్తిగత స్వేచ్ఛ, గోప్యతలో జోక్యం చేసుకునే ఏ చట్టమైనా, విధానమైనా న్యాయం, ధర్మం సముచితమైనదిగా ఉండాలి. ఏకపక్షంగా, నిరంకుశంగా ఉండకూడదని చెప్పబడింది.

ఆర్. రాజగోపాల్ వర్సెస్ తమిళనాడు (1994) తీర్పులో గోప్యత హక్కు 21వ అధికరణం చెప్పే జీవించేహక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కుల్లో అంతర్భాగంగా ఉందని, ప్రతివారికి తన వ్యక్తిగత జీవితం, కుటుంబం, వివాహం, దాంపత్య జీవితం, మాతృత్వం, పిల్లల పెంపకం, విద్య తదితర వ్యవహారాల్లో గోప్యతను రక్షించుకునే హక్కు ఉంటుందని చెప్పారు.

మరెన్నో తీర్పులు వ్యక్తిగత గోప్యతను రాజ్యాంగం కల్పించిన హక్కుగా గుర్తించాయి. కాని ఈ తీర్పులకు విలువ లేకుండా పోయింది. ఎందుకంటే వీటికి ముందు విస్తృత ధర్మాసనాలు వ్యక్తిగత గోప్యతను రాజ్యాంగ హక్కుగా నిరాకరించాయి. వ్యక్తిగత గోప్యత హక్కు గురించి అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటన 1948లోని ఆర్టికల్ 12 వివరించింది.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జె.ఎస్. ఖేహార్తో పాటు న్యాయమూర్తులు జాస్తి చలమేశ్వర్, ఎస్.ఎ. బాబ్డే, ఆర్.కె. అగర్వాల్, ఆర్.ఎఫ్. నారీమన్, ఎ.ఎం. సప్రే, డి.వై. చంద్రచూడ్, ఎస్.కె. కౌల్, ఎస్. అబ్దుల్ నజీర్లతో కూడిన 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనం గతంలో 1954, 1962లో రెండు వేర్వేరు సందర్భాలలో వ్యక్తిగత గోప్యత రక్షించడం రాజ్యాంగ బాధ్యత కాదని చెప్పిన తీర్పును కొట్టివేసింది.

ఆర్టికల్ 21 ప్రకారం గోప్యత అనేది ప్రజల జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛలో అంతర్భాగంగా సమ్మిళితమై ఉంటుంది. జీవించే హక్కును, వ్యక్తిగత స్వేచ్ఛలను రాజ్యాంగం సృష్టించలేదు. ప్రతి వ్యక్తికి సొంతంగా అవిభాజ్యంగా ఉండే అంశాలను రాజ్యాంగం గుర్తించింది. గోప్యత వ్యక్తిగత గౌరవానికి, హుందాతనానికి మూలం. పౌరులకు గోప్యతా హక్కు సహజంగానే ఉంటుంది. అది పుట్టుకతో వచ్చి మరణంతోనే పోతుంది. రాజ్యం మనిషిని పుట్టించలేదు. జీవితాన్ని స్వేచ్ఛను రాజ్యాంగం ఇవ్వలేదు అయితే వీటిల్లోకి రాజ్యం ఎంతమేరకు చొచ్చుకురాగలదన్నదాన్ని రాజ్యాంగం చెప్పగలుగుతుంది అని కోర్టు అభిప్రాయపడింది.

వ్యక్తిగత గోప్యత హక్కును కోర్టులో వ్యతిరేకిస్తూ వచ్చిన పాలక వందిమాగధులు ఈ తీర్పును ఆహ్వానిస్తున్నామని, వ్యక్తిగత గోప్యత హక్కు సంపూర్ణమైనది కాదని దానికి న్యాయమైన పరిమితులు ఉంటాయని తాము చెప్పిన విషయాన్ని కోర్టు చెప్పిందని నాలుక తిప్పేశారు. సామాజిక – జీవన పరిస్థితుల్లో, రాజ్య ఆవిర్భావ క్రమంలో సహజసిద్ధంగా ఉండే స్వేచ్ఛలకు పరిమితులు ఏర్పడుతూ వచ్చాయి. వ్యక్తులుగా తమ స్వేచ్ఛలో కొంత భాగాన్ని రాజ్యంనకు దాఖలు పరచడం ద్వారా తమ హక్కులకు పరిమితులు పెట్టుకుంటారు. తప్పిస్తే నిజానికి స్వేచ్ఛలు ఎవరో ఇస్తే వచ్చేవి కావు, తీసుకోబడేవి కావు. దీన్ని ఆసరాగా తీసుకొని పాలకులు తమ వర్గ ప్రయోజనాల కొరకు తమ నియంతృత్వ విధానాలను ప్రజలపై బలవంతంగా రుద్దడంలో భాగంగా హక్కులపై వేటును వేస్తుంటాయి నిర్బంధాలను అమలు చేస్తుంటాయి.

వ్యక్తిగత గోప్యత హక్కు కాదనే వాదనలో పాలకవర్గాల తమకు వ్యతిరేకమనుకునే ప్రజా సమూహాలపై, ప్రత్యామ్నాయ రాజకీయ సిద్ధాంతాలను, కార్యాచరణలపై నిఘా పెంచడం వాటిని కట్టడి చేస్తూ నిర్బంధాలను చట్టబద్ధంగానే అమలు చేయడానికి అవకాశాలను మరింతగా విస్తృతం చేసుకోవడం అనే అంతఃసూత్రం దాగుంది. జర్మనీలో హిట్లర్ యూదు జాతి హనన చర్యను చేపట్టిన దుర్మార్గమైన ఘటనలు చరిత్రలో నమోదయ్యాయి. మాటల్లో చెప్పడానికి, కనీసం ఆలోచనలోకి సహితం తెచ్చుకోలేని జుగుప్సాకర రీతిలో సామూహికంగా, యూదులను ఊచకోత కోసిన సందర్భం గుర్తుకు వస్తే ఆందోళన చెందకుండా ఉండటం చాలా కష్టం.

వ్యక్తిగత గోప్యత హక్కును రక్షించకపోతే సమాజ అట్టడుగు పొరల్లో ఉన్న బలహీనులు, సామన్యుల బతుకులు రోడ్డున పడతాయి. పాలకవర్గాలు, కార్పొరేట్లు, భూస్వామ్య శక్తుల ఆగడాలక మరింతగా ఊతం లభిస్తుంది. ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి కార్పొరేటు శక్తులు, పోలీస్, సైన్యం అనుచితంగా చొరబడడం మరింతగా సులభతరమవుతుంది. అధికారాన్ని కేంద్రీకృతం చేసి తమ ఉక్కుపాదం మోపాలనుకునే ప్రభుత్వాలకు అడ్డూ అదుపులేకుండా పోతుంది. వ్యాపార, వాణిజ్య, రాజకీయార్థిక ప్రయోజనాల కోసం ఇటు పాలక వర్గాలు అటు కార్పొరేటు శక్తులు ప్రజల కనీస హక్కులను నిరాకరించే పరిస్థితి మరింతగా దాపురిస్తుంది.

జీవన విధానాన్ని వ్యక్తిగత ఇష్టాఇష్టాలు నిర్ణయిస్తాయి. ఇవి గోప్యతలో అంతర్భాగాలుగా ఉంటాయి. వ్యక్తి బహిరంగ ప్రదేశాల్లో ఉన్నంత

మాత్రాన తన ప్రైవసీని వదులుకోవాలని కాదు. ఇది మనిషి ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. వ్యక్తిగత గోప్యత హక్కు ప్రాథమిక హక్కుగా ఉన్నప్పుడు వ్యక్తి అంతర్ ప్రపంచాన్ని రాజ్యం, రాజ్యేతర శక్తులు చొరబాట్ల నుండి, ప్రమేయాల నుండి రక్షణను డిమాండ్ చేయగలిగే అవకాశముంటుంది. భిన్నత్వాలున్న, వైవిధ్య పూరితమైన దేశంలో ప్రైవసీ అనేది చాలా ముఖ్యమైన హక్కు. స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడానికి, ఎంపికలు చేసుకోవడానికి ఇది సహకరిస్తుంది. మెజారిటీ భావన పేరుతో సమూహాలకు సహితం వ్యక్తిగత గోప్యత హక్కును నిరాకరించడం రాజ్యాంగ హక్కులకు వర్తించదు. వ్యక్తిగత అన్యోన్యత, కుటుంబ జీవితం, వివాహం, సంతానం, ఇల్లు, లింగ నేపథ్యం, తన జీవితం ఎలా ఉండాలో కోరుకోవడం అనేది ప్రైవసీలో భాగం. భిన్నత్వాలను కాపాడుతూ దేశంలోని బహుళత్వాన్ని, వైవిధ్యాన్ని పరిరక్షించుకోవడంలో భాగంగా వ్యక్తిగత గోప్యతను చూడొచ్చు.

ఆధునిక ప్రపంచంలో వ్యక్తిగత వివరాలను, సమాచారాన్ని కాపాడేందుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయమని, ఇది ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాలు, ప్రభుత్వ న్యాయపరమైన అవసరాలను సమతుల్యం చేసేలా ఉండాలని, జాతీయ భద్రత, నేరాలను తగ్గించడం సృజనాత్మకతను ప్రోత్సహించడం, సంక్షేమ పథకాలు దుర్వినియోగం కాకుండా చూడడం ప్రభుత్వ అవసరంగా ఉండాలని సుప్రీంకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది.

"రాజ్యాంగంలోని 21వ ఆర్టికల్ ప్రకారం జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛల నుండి ప్రైవసీ హక్కు వచ్చిందని, ఇది వ్యక్తి స్వతంత్రతను గోప్యత కాపాడుతుంది. తన జీవితంలోని ముఖ్య సంఘటనలను నియంత్రించుకునే సామర్థ్యాన్ని ఇది ఇస్తుంది. అసాధారణ లైంగిక ధోరణి కారణంగా ఎల్.జి.బి.టి. వర్గానికి గోప్యత హక్కును నిరాకరించడం జరుగొద్దు. వ్యక్తుల లైంగిక అభిలాషల ఆధారంగా వివక్షత చూపిస్తే వారి వ్యక్తిత్వం దెబ్బతింటుంది. ఎల్.జి.బి.టి.లు తీవ్ర అనుమానాలను ఎదుర్కొంటున్నారు. రాజ్యాంగంలోని 14, 15,21 ఆర్టికల్స్ గోప్యతతో పాటు వ్యక్తిగత లైంగిక అంశాలకు కూడా రక్షణ ఇస్తున్నాయి. వ్యక్తిగత గోప్యత హక్కు ఇతర ప్రాథమిక హక్కుల లాగానే సంపూర్ణమైనదేమి కాదు." అని 9 మంది న్యాయమూర్తులలోని ఖేర్, అగర్వాల్, నజీర్, చంద్రచూడ్లు తమ తీర్పులో చెప్పారు.

జీవితాంతం కొనసాగాల్సిన వైద్య చికిత్సను వద్దని చెప్పి జీవితాన్ని ముగించడం, బిడ్డను కనాలా? గర్భస్రావం చేయించుకోవాలా? ప్రజలు ఏం తినాలి, ఎలాంటి బట్టలు వేసుకోవాలి, ఎవరితో కలిసి ఉండాలో వంటి వాటిని ప్రభుత్వాలు నిర్దేశించడాన్ని ఎవరూ ఒప్పుకోరని, గోప్యత కావాలంటారని న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్ అభిప్రాయపడ్డారు.

తన ఇంట్లోకి రావడానికి అనుమతించడం అంటే ఎవరైనా రావచ్చని కాదు. ప్రైవసీ హక్కు ఒక ప్రాథమిక హక్కు. ఇది ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, వ్యక్తులు అంతరంగిక జీవితంలోకి చొచ్చుకు రాకుండా రక్షణను ఇస్తుందని జస్టిస్ కిషన్కౌల్ అభిప్రాయపడ్డారు.

పుట్టుకతో సహజంగా లభించే హక్కు గోప్యత హక్కు. ఇది జీవితం అంతం వరకు ఉంటుంది. మనిషితో పాటే పుట్టి మనిషితో పాటే పోతుంది. అయితే దీనిపై ప్రజా ప్రయోజనాల కోణంలో కొన్ని సహేతుకమైన పరిమితులను విధించవచ్చు అని జస్టిస్ మనోహర్ సప్రే తెలిపారు. వీటి ద్వారా వ్యక్తిగత గోప్యత రహస్యానికి సంబంధించినది కాదనీ అది మనిషి మనుగడకు పునాది అని తెలుస్తుంది. అభివృద్ధి, సంక్షేమం పేరిట, వనరుల దుర్వినియోగాన్ని నివారించే పేరిట, సాంకేతిక పాలన పేరిట, వ్యక్తిగత గోప్యతను సంకెళ్లలో బంధించడం సరికాదని, సులభంగా ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడడం కుదరదని చెప్పినట్లయింది. ప్రజల ఆహారపు అలవాట్లు, మత స్వేచ్ఛ, నివాస స్వేచ్ఛ, భావప్రకటనా స్వేచ్ఛలపై జరిగే దాడులకు, గోరక్షణ పేరుతో ఇతరులపై దాడులు, గోమాంసం విక్రయిస్తున్నారని, తింటున్నారని, హత్యలు, దాడులు చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని సుప్రీంకోర్టు ఈ తీర్పు ద్వారా చెప్పినట్లయింది.

రాజ్యాంగం మంచిదా? కాదా? అనేది రాజ్యాంగంపై ఆధారపడి లేదని దాన్ని అమలు చేసే యంత్రాంగం మంచి చెడులపైనే ఆధార పడుతుందని అంబేద్కర్ చెప్పిన విషయాన్ని కోర్టు గుర్తు చేసింది. తద్వారా అధికారంలో ఉన్న పాలకవర్గాల స్వభావాన్ని, నేపథ్యాలను రాజ్యాంగం అమలుకు జవాబుదారీలుగా టార్గెట్ చేసినట్లైంది.

ఈ దేశంలో ప్రజాతాంత్రిక, లౌకిక శక్తులు, ప్రశ్నించే గొంతుకలు, సమానత్వం కోసం జరుగుతున్న ఉద్యమాలు ఇంకా మిగిలే ఉన్నాయి. వీటి ప్రభావం ఉన్నంతవరకు సంఘ్ పరివార్ శక్తుల ఆగడాలు సాగడం కష్టమే. కాని నెమ్మది నెమ్మదిగా క్షేత్రస్థాయిలో అరాచక భయోత్పాతాలు, దాడులు, ధబోల్కర్, కల్బర్గి, పన్సారే, గౌరిలంకేష్ హత్యలు, గో మాంసం తిన్నారనే నెపంతో గో రక్షణ పేరుతో దాడులు, హత్యలు పెరుగుతున్నాయి. దండకారణ్య ప్రాంతంలో ఆదివాసీ జీవితాలపై, అలాగే దేశవ్యాప్తంగా వనరుల వేటలో భాగంగా ఆదివాసీ సమాజంపై దమనకాండలు జరుగుతున్నాయి. మౌలిక మార్పుకోసం జరుగుతున్న ప్రత్యామ్నాయ రాజకీయ ఉద్యమాలకు నైతికంగా మద్దతు తెలిపే మధ్య తరగతి బుద్ధి జీవులపై అసహనం, అక్రమకేసులు, జైళ్లు, దాడులు పెరుగుతున్నాయి. ఈ సందర్భంలో వ్యక్తిగత గోప్యత హక్కు ప్రాథమిక హక్కేనని చెప్పిన సుప్రీంకోర్టు తీర్పుకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. కోర్టు చెప్పినంత మాత్రాన ఈ హక్కుకు గ్యారంటీ ఉంటుందని అనుకుంటే కష్టమే. రాజ్యాంగంలో స్పష్టంగా చెప్పబడిన హక్కులకే గ్యారంటీ లేకుండా అవి ఎంతగా హేళనకు గురవుతున్నాయో గతంలోగాని, వర్తమానంలోగాని జరుగుతున్న అనేక సంఘటనలు బుజువు చేస్తూనే ఉన్నాయి. ఇందుకు సాక్ష్యాలుగా సోనిసోరి, బేలాభాటియా, జగ్లగ్ బృందం, ప్రొఫెసర్ సాయిబాబా, తెలంగాణ డెమొక్రటిక్ ఫోరం నిజనిర్ధారణ బృందం పైన నిర్బంధం, అక్రమ కేసులు, బెదిరింపులు, జైళ్లు అన్నవి మచ్చుకు కొన్ని మాత్రమే.

జీవించే హక్కులో భాగంగా విద్యను హక్కుగా సుప్రీంకోర్టు 1992లో చెప్పింది. పదేళ్ల తరువాత 2002లో 86వ రాజ్యాంగ సవరణతో ఆర్టికల్ 21(ఏ)లో భాగంగా విద్యా హక్కుగా రూపొందింది. 6-14 సంవత్సరాల లోపు వారికి పరిమితం చేస్తూ విద్యాహక్కు చట్టంగా 2009లో ముందుకొచ్చింది. అంటే కోర్టు చెప్పిన తరువాత చట్టంగా మారడానికి 17 ఏళ్లు పట్టింది. విద్యాహక్కుగా రాజ్యాంగంలో చేరి చట్టంగా మారినప్పటికి ఎన్నో లొసుగులతో ప్రజలకు వ్యతిరేకంగా మారింది. మరి కోర్టు చెప్పిన వ్యక్తిగత హక్కు ప్రాథమిక హక్కుల్లో చేరడానికి ఎన్నేళ్లు పడుతుందో చూద్దాం. ఒకవేళ అలా జరిగినప్పటికీ ఆచరణలో ఆ స్పిరిట్ ఉంటుందా? అనేది అనుభవంలో తేలుతుంది.

రాజ్యం దానిలో అంతర్భాగమైన సంస్థలు, కోర్టులు వాటంతట అవే హక్కులను అనుభవంలోకి తెస్తాయనుకోవడం సులభమైన విషయం కాదు. లౌకిక, ప్రజాస్వామిక ఉద్యమ చైతన్య స్థాయిలు పెరుగుతున్న సందర్భంలోనే హక్కులు అందుబాటులోకి వస్తాయి. ❑

(రచయిత ఉపాధ్యాయులు)

తెలంగాణ భూ సర్వే - పరిశీలన

లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతమైన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టనున్న భూసర్వే చిత్తశుద్ధితో చేస్తేనే ఫలితం ఉంటుందనీ, లేని పక్షంలో అది మళ్లీ రాజకీయ నాయకుల, బడా భూస్వాములకే లాభం చేస్తుందనీ అంటున్నారు డా. ఎ. పున్నయ్య.

ప్రపంచ చరిత్రలో మరెక్కడా లేని విధంగా భారతదేశంలో మొదటిసారిగా భూరికార్డుల సమగ్ర ప్రక్షాళనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. భూరికార్డులు అస్తవ్యస్తంగా, అస్పష్టంగా ఉండడం వలన వివాదాలకు, ఘర్షణలకు కారణమౌతుంది. ఈ నేపథ్యంలో భూ వివాదాలు లేని రాష్ట్రంగా తెలంగాణను అభివృద్ధి చేసి అన్నదాతకు అన్నివిధాలుగా దన్నుగా నిలువాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. అందుకోసం భూమి రికార్డుల నిర్వహణ రిజిస్ట్రేషన్ విధానం అత్యంత పారదర్శకంగా ఉంటుందని, భూమి రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే (మ్యూటేషన్) అమ్మిన భూమిని పాసు పుస్తకంలోనుంచి డిలీట్ చేసి కొనుగోలు చేసిన వారి పాసు పుస్తకంలో నమోదుకు చర్యలుంటాయని పేర్కొన్నారు. ఇక నుండి భూ రికార్డుల నిర్వాహణలో కోర్ బ్యాంకింగ్ విధానాన్ని అమలు చేసి రైతుల ఇంటికి పాసు పుస్తకాలు కొరియర్ ద్వారా అందేలా చర్యలుంటాయని, అంతేగాక దీంతో ప్రభుత్వం అమలు చేయనున్న సంవత్సరానికి ఎనిమిది వేల రూపాయల రైతు పెట్టుబడి పథకంతో పాటు ప్రభుత్వం అందించనున్న రైతు సంక్షేమ ప్రయోజనాలను నిజమైన రైతులే పొందాలంటే భూరికార్డుల నవీకరణతో మాత్రమే సాధ్యమవుతుందని ప్రభుత్వం అంటున్నది. స్థూలంగా భూ సమగ్ర సర్వే భూ వివాదాలకు ముగింపు పలుకుతుందంటూ ఆర్భాటంగా మొదలు పెట్టిన సర్వే ఫలితాలు ఏ మేరకు అందుతాయో సర్వే సాధ్యాసాధ్యాలు సర్వే ముందున్న సమస్యలెన్నో సమీక్షించుకుందాం!

భూమి పుట్టుక పరిణామం

సుమారు 1500 కోట్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన విశ్వంలో భూమి వయస్సు 460 కోట్ల సంవత్సరాలు. కాగా, భూమిపై 22.5 కోట్ల సంవత్సరాల క్రిందట మానవ జీవన మూలాలకు పునాది ఏర్పడినప్పటికి మనిషి పూర్వీకులనదగిన 'జాతి' కేవలం 2 లక్షల ఏళ్ల నాటిదని పురావస్తు శాస్త్రజ్ఞులు ధృవీకరించారు. మనిషి ఈ భూమిపై మిగిలిన అన్ని ప్రాణులకన్నా ఆలోచనాత్మకమైన ఆచరణతో భిన్నమైన జీవిగా మనుగడ సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మనిషి అత్యంత సహజ సిద్ధమైన వనరులను వినియోగించుకుంటూ సంచార జీవనంలో ఆహారాన్వేషనకు అడుగులు వేసాడు. భయంకరమైన జంతువుల నుండి భద్రతనెరిగి, కీకారణ్యాలు, కొండలు, గుట్టలు పర్వతాలు, గుహల నొదిలి మైదాన ప్రాంతాలైన నదీలోయలకు చేరుకోవడం జరిగింది. అక్కడి భౌగోళిక వాతావరణం ఆహారానికి స్థిర నివాసానికి అనుకూలం కావడంతో భూములను ఆహార ఉత్పత్తికి వినియోగించుకోవాలనే స్పృహతో మనిషికి భూమికి అనుబంధం బలపడింది. సహజ వనరుల్లో భూమికి ప్రత్యేక స్థానం ఉంది. వ్యవసాయ, పారిశ్రామిక, సేవలరంగాల కార్యకలాపాలకు ముఖ్య ఉత్పాదితం భూమి మాత్రమే. అడవులు, గనులు, భవనాలు, రైలు రోడ్డు మార్గాలకు మూలాధారం భూమి. భూమి పరిమాణం సాంద్రత ఉపయోగితా సామర్ధ్యంపై ఆర్థికాభివృద్ధి ఆధారపడింది. భూమి కేంద్రంగా ఉన్న సమాజంలో సామాజిక సంబంధాలు భూమిపై ఉండే అధికారం ద్వారానే నిర్దేశించబడుతాయి. ఆధునిక సమాజం మూడు ప్రధాన అంశాల కలయిక. అవి ఒకటి భూమి, రెండు ప్రజలు, మూడు పనిముట్లు. అంటే ఏ సమాజంలోనైనా, ఏ సమూహంలోనైనా ప్రజలు భూమిని పనిముట్లను ఉపయోగించి ఉత్పత్తిని సాధిస్తూ జీవితాన్ని కొనసాగిస్తారు. అయితే ఈ ప్రజావసరాలకు అవసరమైన ఉత్పత్తిని సాధించే భూమి, పనిముట్లు వివిధ ప్రకారాలుగా పంచబడి ఉన్నాయి. ఈ విధానంలో అధిక భూమిని కలిగిన వారిని భూస్వాములని వేతనాలు పొంది పనిచేసే వారిని శ్రామికులని వీరి సమన్వయం చేస్తూ లాభ, నష్టాలను భరించే వారిని ఉద్యమదారులు లేదా పెట్టుబడిదారులుగా పిలుస్తున్నారు. భారతదేశంలో భూమి భూస్వాముల అధీనంలో నుండి అనేకానేక పోరాటాల ఫలితంగా స్వాతంత్ర్యానంతర జమీందారీ వ్యవస్థ రద్దుకావడం వల్ల భూ సంస్కరణల ద్వారా కొంతమేరకు 'బినామీ' పేర్లతో భూపంపిణీ పాక్షికంగా జరిగింది.

నిజాం కాలం నాటి భూ సర్వే - ప్రభుత్వాల తీరు తెన్నులు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి 30 సంవత్సరాలకొకసారి సమగ్ర భూసర్వే చేయించాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రభుత్వం ఆ సాహసం చేయలేదు. తెలంగాణ ప్రాంతంలో నిజాం పరిపాలనలో 1932-36 మధ్య కాలంలో ఉజ్జాయింపుగా జరిగిన సర్వే ప్రకారం భూముల వివరాలు. కాని తెలంగాణ ప్రాంతంలో నిజాం నవాబు పరిపాలించిన సందర్భం లోను, అనంతర కాలంలోనూ ప్రభుత్వాలు వివిధ రూపాలలో భూములు పేదలకు పంచడం జరిగింది. కాని వాటికి సరైన హద్దులు, ఆధారాలు ప్రజలకు చూపించలేకపోయాయి. ఈ ఎనిమిది దశాబ్దాల కాలంలో అనేక మార్పులు సంభవించాయి. ఫలితంగా భూరికార్డుల నిర్వహణలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. వ్యవసాయ శాఖ వద్ద ఉన్న వివరాలకు, రెవెన్యూ శాఖ వద్ద ఉన్న వివరాలకు పొంతనలేకుండా పోయింది. ఈ కారణంగా అనేక భూ సమస్యలు తలమీదికి వస్తున్నాయి.

1978-79 మధ్య కాలంలో ఆనాటి ప్రభుత్వం పేద ప్రజలకు భూమిని వాగ్దానాల రూపంలో పంపిణీ చేసింది. కాని భూమి హక్కు పత్రాలను ఇవ్వలేకపోయింది. తెలంగాణ ప్రాంతంలో కూడా ప్రభుత్వాలు మారినపుడల్లా భూ పంపిణి పేరుతో లక్షల ఎకరాల సీలింగ్ మిగులు భూములను పేదలకు ఇవ్వడం జరిగింది. సరైన హక్కులు కల్పించకపోవడం, అభద్రతా భావంతో పాటు సేద్యానికి అనుకూలంగా లేని కారణంగా బీడు భూములుగా తయారైనందున వీటిని లబ్దిదారులు ఇతర వ్యక్తులకు తక్కువ ధరలకు అమ్ముకోవడం జరిగింది. కష్టపడి సాగు చేసుకున

భూములు కూడా ప్రభుత్వ ప్రతిపాదిత తదితర కారణాల వలన వివాదాస్పదంగా మారి సివిల్ దావాల్లో ఇరుక్కుపోయి ఉంది. అలాగే ప్రభుత్వ భూములపై కన్నేసిన సంపన్న వర్గాలు అధికార, ధనబలంతో వేల కోట్ల విలువైన భూములను అక్రమంగా సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో పలుకుబడి కలిగిన రాజకీయ నాయకులు, పారిశ్రామిక వర్గాలు రాష్ట్ర రాజధాని చుట్టూ వేలాది ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లు వెలుగులోకి వచ్చింది. తెలంగాణ ప్రాంతంలో నేటి వరకు 22,74,560 ఎకరాల భూమిని 14,28,856 మంది రైతులకు పంపిణీ చేసినట్లు అధికార గణాంకాలుండగా వీటిలో సింహభాగం దాదాపుగా ఒక లక్ష ఎకరాల భూమి అక్రమ విక్రయాలకు గురైనట్లు ప్రభుత్వం ప్రకటించింది.

తెలంగాణ భూ భౌగోళిక స్థితిగతులు

2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం భూమి 1,12,077 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో, 3,51,93,978 మంది జనాభాతో స్థూలంగా త్రిభుజాకారంలో ఉంది. ఈ రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 23.89 శాతం (27.43 లక్షల హెక్టార్లు) అడవులు, 43.20 శాతం (49.61 లక్షల హెక్టార్లు) సాగులో ఉండగా 8.36 శాతం (9.60 లక్షల హెక్టార్లు) బీడు భూములు, 7.79 శాతం (8.95 లక్షల హెక్టార్లు) వ్యవసాయేతర అవసరాలకు వినియోగించిన భూమి, 6.2 శాతం (7.17 లక్షల హెక్టార్లు) ఇతర బీడు భూములు, మిగిలిన 5.2 శాతం సాగుకు యోగ్యమైన వృథా భూమి, శాశ్వత పచ్చిక బయళ్ళు, ఇతర గడ్డి భూముల కింద ఉన్నవి. నికరంగా విత్తన భూముల కింద లెక్కించిన ఇతర చెట్ల పంటలు, తోటలు మరొక 5.93 లక్షల హెక్టార్లు ఉన్నాయి. స్థూలంగా 49.61 లక్షల హెక్టార్లు వ్యవసాయదారులు సేద్యం చేస్తున్నారు. సేద్యం చేసే భూ పరిమాణాన్ని సాంకేతికంగా వ్యవసాయ కమతం అంటారు. ఒక హెక్టారు 2.471 ఎకరాలు. 2010-11 గణాంకాల ఆధారంగా రాష్ట్రంలో భూ కమతాల సంఖ్య 55.56 లక్షలు. ఇందులో 85 శాతం భూముల వివరాలు సక్రమంగానే ఉన్నాయి. మిగిలిన 15 శాతం మాత్రం వివాదాల్లో ఉన్నాయి.

నూతన సర్వే ముందున్న సవాళ్లు

తెలంగాణ ప్రాంతంలో సుమారు 2.28 కోట్ల ఎకరాల భూ విస్తీర్ణంగా దాదాపు 1.63 కోట్ల సర్వే నెంబర్స్‌తో భూమి ఉన్నట్లు రికార్డుల్లో నమోదు అయింది. క్షేత్రస్థాయిలో మాత్రం లెక్కకు మించిన గందరగోళాలున్నాయి. 1932-36 నిజాం పరిపాలన కాలంలో గొలుసుల ద్వారా నిర్వహించిన సర్వే ఆధారంగానే నేటికీ భూముల లెక్కలు కొనసాగుతున్నాయి. చెరువు శిఖాలు, బంజరు భూములు, చిన్న చిన్న గుట్టలు అటు ప్రభుత్వ ఇటు ప్రైవేట్ లెక్కల్లోకి రాని భూములు అప్రకటిత పొలాలు, ఆవాసాలుగా పరిణామం చెందినాయి. కొన్నింటిని అవినీతి రెవెన్యూ అధికారులు కాలక్రమంలో ఉపసంఖ్యలు వేసి పట్టాలు జారి చేసి సరిహద్దులను అధికారికంగా గుర్తించని కారణంగా కోర్టుల్లో వివాదాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటే గ్రామాల్లో కక్షలు, కార్పణ్యాలతో నిత్యం రగులుతూనే ఉన్నాయి. నిజాం కాలంనాటి సర్వే స్థానంలో ప్రస్తుతం ఆధునిక సాంకేతిక వైజ్ఞానిక వ్యవస్థను ఈ సర్వేలో వినియోగించనున్నారు. సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన గ్రాండ్ కంట్రోల్ పాయింట్లను ఆధారం చేసుకోనున్నారు. కంట్రోల్ పాయింట్ నుంచి 30 కి.మీ. దూరంలో మరో నిర్దేశిత కేంద్రాన్ని ఏర్పరిచి దాని నుంచి క్షేత్రస్థాయిలో భూముల సరిహద్దులను పారదర్శకంగా గుర్తించవచ్చు. దాంతో ఈ సమగ్ర భూ సర్వేకు డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (డిజిపియస్) విధానం ద్వారా అక్షాంశ రేఖాంశాల ఆధారంగా తెలంగాణ రాష్ట్ర భూ రికార్డులను నవీకరించాలని నిర్ణయించారు. భూ సర్వే జరిపేందుకు ప్రధానంగా శాటిలైట్, లైడార్, డిజిపియస్ అనే మూడు విధానాలున్నాయి. శాటిలైట్ ద్వారా జరిగే సర్వేలో ఫోటో కొలతల్లో 30 సెంటీమీటర్ల వ్యత్యాసం వస్తుంది. దీంతో భూమి లెక్కల్లో తేడాలొస్తాయి. లైడార్ సర్వేలో ఈ వ్యత్యాసం 5 సెంటిమీటర్లున్నప్పటికి రక్షణశాఖ అనుమతి నిరాకరించింది. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిజిపియస్ ద్వారానే సర్వే జరిపించాలని నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్రంలోని 10,875 రెవెన్యూ గ్రామాల్లో ఉన్న భూమిని గ్రామ కంఠాలుగా గుర్తించి డిజిపియస్ విధానం ద్వారా సర్వే చేయించాలంటే 2400 టూల్ మిషన్స్ వినియోగించాల్సిన అవసరముంటుంది. ఒక్కొక్క మిషన్ ఖరీదు రూ. 7 లక్షల వరకు ఉంటుంది. మిషన్ నిర్వాహణ సిబ్బంది వేతనాలతో కలిపి రమారమి రూ. 350 కోట్ల ఖర్చును అంచనా వేశారు. ఇంతవరకు బాగానే ఉంది. అయితే ఇది అధికారుల చిత్తశుద్ధి, రైతుల స్వీయ సమాచారంపై ఆధారపడి ఉంది. స్థానిక రైతాంగం వర్గ వైషమ్యాలకు తావులేకుండా భవిష్యత్ తెలంగాణ 'భౌగోళిక స్వరూపానికి' సహకరిస్తే తప్ప సమాచారాన్ని ఇంటర్‌నెట్‌లో నమోదు చేయనిస్థితి నెలకొంటుంది. ఇది జరగాలంటే ప్రభుత్వం నియమిత సమిష్టి రైతు సంఘాల విషయంలో స్వపర భేదం లేకుండా వ్యవహరించాల్సి ఉంటుంది. స్వోత్కర్షకు పోయి గ్రామ రైతు సంఘాలకు స్వప్రయోజనరీత్యా నియమించాలనుకున్నా, పార్టీకి ప్రయోజనకారిగా ఉండాలన్న ఆలోచన ఉన్నా ఈ ప్రయత్నమంతా బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది.

భూ సమగ్ర సర్వే ఫలితాలు - అనంతర చర్యలు

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిజాం పరిపాలనలో జరిగిన సర్వే ఆధారంగా నమోదుకాబడిన 82.32 లక్షల మంది లబ్ధిదారులు 584 మండలాల్లో 10,875 రెవెన్యూ గ్రామాల్లో ఇన్నాళ్లు చోటు చేసుకున్న అస్పష్టత ఈ భూనవీకరణ అనంతరమైనా స్పష్టత రావాలి. పారదర్శకంగా, సక్రమంగా ఈ సర్వే జరిగితే భూ బకాసురుల మాయలు, మతలబులన్నింటిని బయటపెట్టాలి. చట్టప్రకారం వాళ్లపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలి. అందుకు సహకరించిన అధికారులను సహితం శిక్షించాలి. నేటికి దస్త్రాల్లోకి ఎక్కని భూముల వివరాలన్నీ పైసా ఖర్చు లేకుండా దస్త్రాల్లోకి ఎక్కించాలి. దస్త్రాల్లో పేరు ఒకరిదిగా ఉండి కబ్జాల్లో మరొకరుంటే పాసు పుస్తకాలను పరిశీలించి తప్పును గుర్తించి చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలి. 1 (బి) నకళ్ల ద్వారా పూర్తిగా సరిచేసి సర్వే సంఖ్యలో ఉన్న గందరగోళాన్ని తొలగించాలి. సాగులో ఎవరున్నారన్న స్పష్ట ఇవ్వాలి. అసైన్డ్ శిఖం భూములు, సీలింగ్, భూదాన్ భూములన్నింటిని హద్దులతో బహిరంగ పరచాలి. ఈ సర్వే సక్రమంగా అమలైతే రైతుల భూమి క్రయవిక్రయాల సమయంలో మాత్రమే సంతకాల నిమిత్తమే రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చి అనంతరం పదిహేను రోజుల్లో పట్టాదారు పాసు పుస్తకం కొరియర్ ద్వారా ఇంటికొచ్చే చర్యలను మాటల్లో కాదు ఈ ప్రభుత్వం ఆచరణలో చూపించాలి. భూమి రిజిస్ట్రేషన్ అయిన రోజు మ్యూటేషన్ కూడ పూర్తి చేయాలి. నిషేధిత భూములు శిఖం భూములు లాంటి ప్రభుత్వ భూములేవైనా రిజిస్ట్రీ కాకుండా సాఫ్ట్‌వేర్‌లో ఎర్రర్ చూపించే విధంగా సాంకేతికమైన ఏర్పాట్లను జోడించాలి. పాసు పుస్తకాలను ఓపెన్ డాక్యుమెంట్ చేసి ఆన్‌లైన్ నుండి తీసుకునేలా ఏర్పాట్లు చేయాలి. ప్రభుత్వ భూములన్నింటిని బహిరంగ పరచాలి. ఈ భూములను అన్యాక్రాంతం చేసిన వారిపై భారీ పెనాల్టీ చెల్లించే విధంగా చట్టాల్లో

మోహన్ స్ఫూర్తి చిరకాలం జీవిస్తుంది!



గత ఐదు దశాబ్దాలుగా తెలుగు నేలపై సాగిన అన్ని ప్రజా ఉద్యమాలకు తన కళా సహకారం అందించిన ప్రజా ఉద్యమాల చిరకాల మిత్రుడు, కార్టూనిస్ట్, చిత్రకారుడు, కళా చరిత్రకారుడు, జర్నలిస్ట్, రచయిత, స్నేహశీలి తాడి మోహన్ (66) కొద్దికాలం అనారోగ్యంతో సెప్టెంబర్ 21 తెల్లవారుజామున మరణించారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ అనుబంధ ట్రేడ్ యూనియన్ నాయకుడి కొడుకుగా మోహన్ బాల్యం నుంచే కమ్యూనిస్ట్ రాజకీయాల ప్రభావంలోకి వచ్చారు. 1950 డిసెంబర్ 24న ఏలూరులో పుట్టిన మోహన్ తన పద్దెనిమిదో ఏట విశాలాంధ్ర దినపత్రికలో సబ్ ఎడిటర్‌గా ప్రారంభించి, కార్టూనిస్ట్‌గా, చిత్రకారుడుగా స్థిరపడ్డారు. ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఉదయం, నీహార్ ఆన్‌లైన్, సాక్షి వంటి ఎన్నో పత్రికా సంస్థలలో కార్టూనిస్ట్‌గా పనిచేయడంతో పాటు సిపిఐ నుంచి మావోయిస్టుల దాకా అన్ని ప్రగతిశీల సంస్థల, ఉద్యమాల పుస్తకాలకు కవర్ డిజైన్‌లు, సభలకు పోస్టర్‌లు, బ్యానర్‌లు, వేదిక చిత్రీకరణ వంటి సహకారం ఎంతో అందించారు. హైదరాబాద్‌లో తొలి యానిమేషన్ చిత్రాల తయారీదారుగా 'మ్యాజిక్ ల్యాంప్' అనే సంస్థను నెలకొల్పారు. సాక్షి టివి కోసం ఎన్నో యానిమే[illegible] చేశారు. ప్రపంచీకరణ మీద వం[illegible] రెండు పుస్తకాలు వెలువరించారు. ప్ర[illegible] చరిత్రను తనదైన అసాధారణ పద్ధ[illegible] పేరుతో పుస్తకంగా తెచ్చారు [illegible] అభ్యుదయ, ప్రగతిశీల కవులలో [illegible] లేకుండా పుస్తకాలు వేసినవారు అతిక[illegible] తెలుగు చిత్రకారులు మాత్రమే కాక [illegible] మేరియో మిరాండా వంటి ప్రపంచ [illegible] మోహన్ గీతను, రాతను ప్రశంసించారు. పద్ధతి [illegible] నేర్పకుండానే వందలాది మంది శిష్యులైన చిత్[illegible] చేశారు. ఆస్తి, కీర్తి, మమకారాలు లేకుండా [illegible] వచ్చిపోయే కమ్యూన్ లాంటి స్టూడియోను నడిపార[illegible] అక్షరాలు భావస్ఫోరకంగా లేవని, తాను కొత్త[illegible] పద్నాలుగేళ్లలో ఎన్నోసార్లు అన్నారు. చిత్రకళలో[illegible] మోహన్ స్ఫూర్తి చిరకాలం జీవిస్తుందని వీ[illegible] సవినయంగా నివాళి అర్పిస్తోంది.

మార్పులు తీసుకురావాలి. గతంలో కొనుగోలు చేసిన భూములను హక్కుదారులకు ఖర్చులేకుండా క్రమబద్ధీకరణ చేయాలి. భూ రికార్డుల్లో అర్థంకాని పదాలు తొలగించాలి. సర్వే నెంబర్లకు ఇచ్చే ఉపసంఖ్యలను, అక్షరాలను సాంకేతికంగా సరిగ్గా ఉండేటట్లు నిర్ధారించాలి. ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు, వేరే సీక్వెన్సుల్లో ఉండాలి. పహణి, పాస్‌బుక్, టైటిల్ డీడ్‌లో అవసరంలేని కాలమ్స్ తీసి ఆధునికంగా రూపొందించాలి.

ప్రజలను మభ్యపరచడానికి, ప్రజల దృష్టిని ప్రభుత్వాల అసమర్థ పాలనవైపు మరలకుండా పాలక వర్గాలు విప్లవాలను సృష్టించకుండా వ్యవసాయ రంగంలో మౌలిక మార్పులతో పాటు ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి ఈ భూ సమగ్ర సర్వే ఉపయోగపడాలి. తెలంగాణ రాష్ట్రం ప్రధానంగా గ్రామీణ నేపథ్యంగా 54.49 శాతం జనాభా నేటికి వ్యవసాయమే ప్రధాన వృత్తిగా జీవిస్తున్నారు. వ్యవసాయ రంగమే సమాజ అభివృద్ధికి మూలాధారం. కావున మొదటిగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసుకోవాలి. ఈ రంగ అభివృద్ధి అంటేనే భూ సంబంధాల్లో ప్రగతిశీల మార్పులు తెస్తూ నీటి పారుదల సౌకర్యాలు కల్పించడం. సమతౌల్య పంటల విధానం, విత్తనాలలో స్వావలంబన చేకూరుస్తూ, మార్కెట్ వసతులు, గిడ్డంగులు నిర్మించి పరపతి సౌకర్యాలను ఏర్పాటు చేయాలి. అన్నింటితో పాటు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించాలి.

ముగింపు

దాదాపుగా 90 శాతం భూములు గతంలోని రిజిస్ట్రేషన్స్‌కు చిన్న చిన్న మార్పులతో యథావిధిగా ఉన్నాయని ప్రభుత్వమే ప్రకటిస్తూ మిగిలిన 10 శాతం భూముల క్రమబద్ధీకరణకు రూ: 350 కోట్లు ఖర్చు చేయడం ఎంత మేరకు సమంజసమవుతుందో ఆలోచించాలి. పైగా ఈ 10 శాతం భూములు అనేక రకాల కేసులతో న్యాయస్థానాల్లో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నవే. వీటిని పరిష్కరించలేని భూ సమగ్ర సర్వే అసమగ్రమే అవుతుంది. ప్రభుత్వ ప్రకటనలకు స్పందించి అక్రమణదారులు ప్రభుత్వానికి తమ దగ్గరున్న భూములను కట్ట[illegible] భూ సంస్కరణలకన్నా గొప్పదిగా అభివర్ణించిన ప్ర[illegible] చెరలో ఉన్న అక్రమణ భూముల పట్ల ప్రభుత[illegible] చేయలేదు. అసైన్డ్ భూముల క్రయ విక్రయాల [illegible] దిదిశా నిర్దేశనం లేకుండా అధికారులు ప్రక[illegible] రూపొందిస్తారో అంతుబట్టదు. సమస్యాత్మక[illegible] వెళ్లకుండా బడా భూకామాందుల భూముల్లో అదు[illegible] క్లియర్‌గా ఉన్న భూ వివరాలను దుమ్ముదులిపి [illegible] పట్టాదారు పాసు పుస్తకాలను అందించడం వె[illegible] ఎజెండా ఏమిటో ప్రతిపక్షాలకు తెలిసినంత ప్రజ[illegible] అవివేకమే అవుతుంది. రైతు సమితుల పేరిట స[illegible] సన్నాహాలు తప్ప మరొకటి కాదనేది స్పష్టమౌత[illegible]

నిజంగా భూ ప్రక్షాళన పట్ల చిత్తశుద్ధి ఉం[illegible] మార్గదర్శి కాదలుచుకుంటే ప్రభుత్వం తన అ[illegible] ఉపయోగించి ఆక్రమణదారుల చెరలో ఉన్న భూ[illegible] గా వ్యవహరించి సంబంధిత భూములను విస్త[illegible] సూచనలు చర్యల నిబంధనల బోర్డులను బహిరం[illegible] నిరూపించుకోవాలి. లేని పక్షంలో ఈ సర్వే[illegible] వచ్చిపోయే కమిషన్లు, ఏ అక్కరకురాని ఒక్కరో[illegible] సర్వే గాలి వాటుకు కొట్టుకు పోయినట్లే ఇది కు[illegible] దిబ్బగా మిగిలిపోక తప్పదు. నిజంగా వివాదస్ప[illegible] జరిగిన నాడు, ప్రత్యేక ఆర్థిక మండళ్లు, పారిశ్రా[illegible] ఎకరాల భూముల అప్పగింత వందల ఎకరాల [illegible] పట్ల ప్రభుత్వ ప్రక్షాళనా దృక్పథం కొనసాగిన నా[illegible] హర్షిస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లే[illegible]

(రచయిత అసిస్టెంట్ ప్రొఫె[illegible]
అర్థశాస్త్ర విభాగం, తెలంగాణ విశ్వవిద్యాలయం [illegible]

భూమి కోసం దళిత యువకుడి ఆత్మహత్య

అభివృద్ధి పేరుతో పాలకులు అమలు చేస్తున్న పథకాలు రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలకేనని, అవి కొద్దిమందికి మేలు చేసినా, అందులోకి రానివారి జీవితాలు దుస్థితిలోకి నెట్టబడుతున్నాయని అంటున్నారు వై. రామచంద్రం

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన ఇద్దరు దళిత యువకులు – శ్రీనివాస్, పర్శరాములు ప్రభుత్వం అమలు చేసిన భూమి పంపకంలో తమకు అన్యాయం జరిగిందని తమను తాను నిప్పంటించుకున్నారు. ఈ ఘటన మానకొండూరు నియోజకవర్గ ఎంఎల్ఎకు చెందిన అల్గునూరులోని టిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయం ముందు సెప్టెంబర్ 3న జరిగింది. వీరిలో శ్రీనివాస్ (28) చికిత్స పొందుతూ సెప్టెంబర్ 24న మరణించాడు. పర్శరాములు చికిత్స పొందుతున్నారు. శ్రీనివాస్ మరణానికి ముందే ఈ ఘటనకు దారితీసిన కారణాలను తెలుసుకుందామనే ఉద్దేశ్యంతో ఆ గ్రామానికి వెళ్లాను. స్థానికులతో మాట్లాడగా దళితులకు మూడు ఎకరాల భూమి పంపకం పథకాన్ని అమలుచేసే క్రమంలో స్థానిక అధికార పార్టీ నాయకుల మధ్య ఉండే వైరుధ్యాలే ఇద్దరు యువకుల తమ ప్రాణాలు తీసుకోవడానికి పురికొల్పాయనే విషయం వారు చెప్పారు. సాధారణంగా ప్రభుత్వ పథకాలు ప్రతిపక్ష పార్టీలకు కాకుండా అధికారంలో ఉన్న పార్టీ తమ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల రీత్యా కార్యకర్తలకు, మద్దతుదారులకు ఇచ్చుకుంటుంది. ఇక్కడ గ్రామ పంచాయతీ తీర్మాణం లేకుండా, సర్పంచ్ ప్రమేయం లేకుండా ఇదే గ్రామానికి చెందిన మండల మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక జడ్.పి.టి.సి. సభ్యుడు కలిసి లబ్దిదారులను ఎంపిక చేసి భూమి పంపకాలు చేశారు.

ఆ గ్రామం మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్లు, జిల్లా కేంద్రానికి దాదాపు 35 కిలోమీటర్ల దూరంలో ఉంది. గ్రామం చుట్టూ రెండు మూడు చోట్ల వరి పొలాలు తప్ప అంతా పత్తి వేశారు. అది ఇప్పుడు అక్కడక్కడ ఏరుతున్నారు. ఈ గ్రామ జనాభా 1240. మొత్తం భూమి 1443.17 ఎకరాలు. ఈ గ్రామంలో 14 కులాల వారున్నారు. మొత్తం 310 గడపలు ఉన్నాయి. వెనుకబడిన కులాల తరువాత, దళితుల జనాభా ఎక్కువ ఉండాల్సింది ఇక్కడ రెండవ స్థానంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. ఇక్కడ 100 గడపలు రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు ఉండడమనేది అరుదుగా ఉన్న విషయం.

టిఆర్ఎస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 'దళితులకు కుటుంబానికి మూడు ఎకరాల భూమి', దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చింది. ఈ విషయంలో తల నరుక్కుంటా తప్ప మాట తప్పనని కె. చంద్రశేఖర్ రావు చెప్పారు. టి.ఆర్.ఎస్. పార్టీ ఎన్నికల్లో గెలిచి అధికారం లోకి వచ్చింది కాని దళితులకు ముఖ్యమంత్రి పదవి ఊసెత్తలేదు. దళితులకు కుటుంబానికి మూడెకరాల భూమి పంపకం పథకాన్ని అమలు చేస్తోంది. అందులో భాగంగానే ఈ పథకాన్ని గూడెం గ్రామంలో అమలు చేసింది. ప్రభుత్వం దళితులకు భూమి ఇవ్వడం కోసం ఇదే గ్రామానికి చెందిన 17 మంది, కల్లెపెల్లికి చెందిన ఇద్దరు మొత్తం 19 మంది (రెడ్డిలు 15 మంది, 3 మంది బి.సిలు, 1 ఎస్.సి)కి చెందిన వారి నుంచి మొత్తం 60 ఎకరాల 18 గుంటల భూమిని మూడున్నర కోట్ల రూపాయలకు కొనుగోలు చేసి 34 మంది లబ్దిదారులకు పంపిణీ చేసి సెప్టెంబర్ 1న రిజిస్ట్రేషన్ చేసింది.

లబ్దిదారుల ఎంపిక చేసిన తీరును పరిశీలిస్తే వెలుగులోకి వచ్చిన విషయాలు. గ్రామంలో అధికార పార్టీకి చెందిన సర్పంచ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో గ్రామంలో తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి ప్రజల్ని రెండు గ్రూపులుగా విభజించడం ఈ సమస్యకు ఒకానొక కారణం. మొదట గ్రామంలో ఈ పథకానికి సంబంధించి దప్పు చాటింపు చేశారు, కాని గ్రామ సభ జరపలేదు. లబ్దిదారుల ఎంపికకు సంబంధించి గ్రామ పంచాయతి తీర్మాణం చేయలేదు.

మొదట గ్రామ సర్పంచ్, గ్రామ రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, డిప్యూటి తహసిల్దార్, మార్కెట్ కమిటీ చైర్మన్, జడ్.పి.టి.సి ఆధ్వర్యంలో 26 మంది లబ్దిదార్ల పేర్లను రూపొందించారు. ఇందులో అసలే భూమిలేని వారు 16 మంది అయితే, వీరికి 3 ఎకరాలు, 10 మందికి ఒక ఎకరం, ఎకరంనర భూమి ఉన్నవాళ్లకు ఒక ఎకరా పది గుంటలు చొప్పున ఇవ్వాలని మొదటి లిస్టులో రాసుకున్నారు. ఆ లిస్టును కాదని మార్కెట్ కమిటీ చైర్మన్, జడ్.పి.టి.సి. కలిసి మరో లిస్టును ఎవరి ప్రమేయం లేకుండా రూపొందించారు. మొదటి లిస్టులోని కొద్ది మంది పేర్లను తీసుకుంటూనే తమకు మద్దతిచ్చే కార్యకర్తలకు భూమి ఉన్నా కూడా వారి పేర్లు కలుపుకొని 34 మంది లిస్టు తయారు చేసి భూమి పంచారు. ఇందులో అసలే భూమిలేని కొద్దిమందికి ఇవ్వక పోవడం, కొద్దిమందికి ఒక ఎకర పది గుంటలు ఇవ్వడం, మార్కెట్ కమిటీ చైర్మన్‌కు మద్దతు ఇచ్చే కార్యకర్తలకు మూడు ఎకరాల భూమి అందజేశారు. ఇందులో జరుగుతున్న వాస్తవాలను రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా సంయుక్త కలెక్టర్ దృష్టికి స్థానికులు, స్థానిక అధికారులు తీసుకెళ్లినా మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభావం ముందు వీరి పలుకుబడి పనిచేయలేకపోయింది. దీంతో సర్పంచ్‌ను బలపరిచే వారు 70 మంది స్థానిక టిఆర్ఎస్ ఎంఎల్ఏ రసమయి బాలకిషన్‌ను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకుందామని అలుగునూరులోని పార్టీ కార్యలయానికి వెళ్లారు. అక్కడ ఎంఎల్ఏ అందుబాటులో లేకపోవడం, మధ్యాహ్నం వరకు రాకపోవడంతో విసిగిపోయి ఎక్కడ న్యాయం జరగడం లేదనే ఒక నిస్సహాయతతో ఇద్దరు యువకులు ఒంటిపై పెట్రోలు పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. అది చివరికి శ్రీనివాస్ మరణానికి దారితీసింది.

దళితుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ పథకాన్ని రూపొందించి అమలుచేస్తోంది. ప్రభుత్వమే ఈ పథకం అమలులో రూపొందించుకున్న నియమ నిబంధనలను పరిశీలిస్తే 'షెడ్యూల్డు కులాల వార్షిక ప్రణాళిక 2017-18 కింద, భూమిలేని నిరుపేద గ్రామీణ దళిత వ్యవసాయ ఆధారిత షెడ్యూల్డు కులాల కుటుంబాల గృహిణులు/మహిళల పేరిట 3 ఎకరాల వరకు వ్యవసాయ యోగ్యమైన భూమిని పంపిణీ చేయడానికి ఆదేశాలు జారీచేశారు' దీన్ని ప్రధాన భూమికగా తీసుకొని ఎంపిక చేయాలి. మిగతా నిబంధనలను

చూస్తే అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, సాగుకు యోగ్యమైన వ్యవసాయ ఆధారిత భూమి గుర్తింపు, లబ్ధిదారులు, దళిత బస్తి, ఇతర గ్రామ కమిటీ సభ్యులచే భూమి పరిశీలన తర్వాత, భూమి యోగ్యత, ప్రతిపాదిత ధరలపైన, గుర్తించబడిన లబ్ధిదారులు సంతృప్తి చెందిన తరువాత సంబందిత తహసీల్దారు/రెవెన్యూ డివిజన్ అధికారుల ద్వారా నిర్ణీత ధృవీకరణ పత్రాలతో, సంబంధిత లబ్ధిదారుల సమ్మతి, పట్టెదారుల సమ్మతి, వ్యవసాయ అధికారి ధృవీకరణ, మండల రెవెన్యూ అధికారి భూ యాజమాన్య ధృవీకరణ, భూగర్భ ప్రతిపాదనలు సమర్పించడం జరిగింది. పై నిబంధనలు అన్ని కూడా అమలు చేసినట్లుగా రెవెన్యూ శాఖ విడుదల చేసిన పత్రంలో వెల్లడించింది.

లబ్ధిదారుల ఎంపిక అనేది కనీసం ప్రభుత్వం రూపొందించుకున్న నిబంధనల మేరకు 'భూమిలేని నిరుపేద గ్రామీణ దళిత వ్యవసాయ ఆధారిత షెడ్యూల్డు కులాల గృహిణులకు 3 ఎకరాల సాగుయోగ్యమైన భూమి ఇవ్వాలి' అనేది అమలు జరగలేదు. అమలులో అధికార పార్టీకి చెందిన తమ అనుయాయులకు భూమి ఉన్నా కూడా మూడు ఎకరాల భూమి ఇవ్వడం, అసలే భూమి లేనివారికి ఇవ్వకపోవడంతో ఇద్దరు దళిత యువకులు ఈ వ్యవస్థ మీద విశ్వాసం కోల్పోయి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడం, అందులో ఒకరు మరణించడం జరిగిపోయాయి. దీనికంతటికి వి.ఆర్.ఓనే కారణంగా చూపి సస్పెండ్ చేశారు. శ్రీనివాస్ కుటుంబానికి 1.10 గుంటల భూమి కేటాయించారు. పర్శరాములు కుటుంబానికి ఏమి ఇవ్వలేదు. తెలంగాణ సాధించుకున్నా, ప్రభుత్వాలు ఎన్ని పథకాలు అమలు చేసినా అట్టడుగు వర్గాల ప్రజలు అడుక్కునే స్థానంలోనే ఉన్నారంటే దీనికి బాధ్యులెవరు?

'స్వాతంత్ర్యం' వచ్చిన 70 ఏళ్ల కాలంలో ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన పేరుతో ఎన్నో పథకాలను 'గరీబీ హటావో', 'భూసంస్కరణలు' '20 సూత్రాల పథకం' 'దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ పథకం', 'కులాల వారిగా అమలు చేస్తున్న పథకాలు గొర్లు, బర్లు, ఆవులు, ఇలా చెప్పుకుంటూ పోతే పాలకులు మారినప్పుడల్లా పథకాల పేర్లు మారుతున్నాయి తప్పిచ్చి విధానాల్లో మార్పులేదు. ఆ పథకాల కొనసాగింపులో భాగంగా వచ్చిందే దళిత కుంటుంబానికి మూడు ఎకరాల భూమి కొనుగోలు పథకం. ప్రభుత్వాలు ఈ పథకాలను మళ్లీ మళ్లీ ముందుకు తెస్తున్నాయంటే దేశంలో భూసంస్కరణలు అమలు కాలేదనడానికి ఇప్పటికీ ఈ గ్రామంలోనే గుంటభూమి లేని నిరుపేదలున్నారు. భూమి ఉన్న అగ్రకులస్తున్నారనేది వాస్తవం. అట్టడుగు వర్గాలకు భూమి అవసరం ఉందనేది ఒక వాస్తవం.

గతంలో భూస్వాములు దళిత, వెనుకబడిన కులాల వాళ్లను జీతగాళ్లుగా, కూలీలుగా పెట్టుకుని వాళ్ల శ్రమను దోచుకొని బతికారు. ఇప్పుడు అదే భూమిని ప్రభుత్వం కొనడం ద్వారా ప్రయోజనం పొందుతున్నది ఒక రకంగా భూస్వాములే. అప్పుడు ఇప్పుడు జీవికకోసం జీతమున్నవారు ఇప్పుడూ అదే జీవిక కోసం భూమి కొనో లేదా ప్రభుత్వ ఇవ్వడం వల్లనో అదే భూమిని నమ్ముకొని బతుకు వెళ్లదీస్తున్నారు. భూస్వాములు భూమిలో వచ్చిన మిగులుతో, భూములు అమ్మగా వచ్చిన డబ్బును పెట్టుబడిగా నగరాలకు, పట్టణాలకు, విదేశాలకు సంచరింప జేస్తూ వస్తు, సేవల రూపంలో దోచుకుంటున్న పరిస్థితి కొనసాగుతోంది. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు సమాజంలో తీవ్రతరమవుతున్న ఆర్థిక వ్యత్యాసాలను, అవి లేవనెత్తుతున్న సవాళ్లను చూస్తే ఏమేరకు పూడుస్తున్నాయో అమలవుతున్న తీరును చూస్తే అర్థమవుతుంది.

ఈ గ్రామంలో జరిగిన భూ పంపిణీనే చూసినా ఈ గ్రామ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన 15 మంది భూమిని 25 మంది వరకైనా భూమిలేని దళితులకు ఎంతో కొంతైనా పంచారు. ఇంకా ఈ గ్రామంలో భూమిలేని దళితులు ఉన్నారనేది వాస్తవం. ఇది దేన్ని సూచిస్తుంది? ఇలా పాలకులు ఎన్ని పథకాలను అమలు చేసినా దానికి అట్టగున ఉన్న వారినందరిని కలుపుకునే అభివృద్ధి నమూనా పాలకు[illegible] ఒక వాస్తవం. పాలకులు అభివృద్ధి పేరుతో తెస్తున్న [illegible] కొద్దిమందికి మేలు జరిగినా దాని వల్ల [illegible] నిర్వాసితులుగా మారుతున్న లక్షలాది మంది [illegible] పాల్గొనడం లేదు. మిగులు మనుషులుగానే మి[illegible]

శ్రీనివాస్ అసహజ మరణమనేది ఒక ఘటన[illegible] పాలకులు అనుకోవచ్చు, సమాజం అనుకోవచ్చు, [illegible] ఒకటి రెండే కావచ్చు. కాని సమాజంలో [illegible] మవుతుందనేది ఒక వాస్తవం. జీవితం పట్ల, ము[illegible] ఒక అభద్రత వెంటాడుతోందనేది వాస్తవం. శ్రీనివాస్ [illegible] తన గ్రామానికి దొడ్డిదారిన తీసుకెళ్లడం, ఆ గ్రామానికి [illegible] పోలీసుల్ని మోహరించడం ఇవన్నీ దేనికి సంకే[illegible] వారిని అరెస్ట్ చేయడం గంటల వ్యవధిలోనే [illegible] మృతదేహానికి అంత్యక్రియలు చేయడం దేన్ని [illegible]

ప్రభుత్వం అభివృద్ధి పథకాల పేరుతో తెస్తున్న [illegible] తాము ఏర్పాటు చేసుకున్న నిబంధనలను కూడా [illegible] ఎవరైన వాటి గురించి నోరెత్తితే అభివృద్ధి ని[illegible] కాదంటే దేశ ద్రోహులవుతారు. కోనేరు రంగారావు కమిటీ [illegible] రాష్ట్రాల్లో దాదాపు 25 లక్షల ఎకరాల భూమి [illegible] 2005లో తేల్చింది. కాని ప్రభుత్వాలు దాన్ని కూడా [illegible] సిద్ధంగా లేవు. అదే భూములకు పథకాల పేరుతో [illegible] వ్యత్యాసాలను పెంచడానికే ప్రయత్నిస్తున్నాయి.

అభివృద్ధి పేరుతో జరుగుతున్న వృద్ధినే [illegible] భ్రమింపజేస్తున్నారు. ఈ క్రమంలో సహజ వన[illegible] సంవత్సరాలుగా పోగుపడిన ఇసుకను, ఖనిజ [illegible] తరలిస్తూ ప్రభుత్వాలే పర్యావరణాన్ని కాపాడడానికి [illegible] హరితహారం పేరుతో కోట్లు ఖర్చుపెడుతున్నారు

నేరెళ్ల చుట్టూ ఉన్న గ్రామాల్లోని దళిత, వెన[illegible] ప్రభుత్వ అభివృద్ధికి (ఇసుక రవాణాకు) అడ్డువచ్చారనే [illegible] అర్ధరాత్రి ఇళ్లలోంచి తీసుకెళ్లారు. మూడ[illegible] మర్మాంగాలకు కరెంట్ షాక్‌లిచ్చి తీవ్రంగా కొ[illegible] కుటుంబ సభ్యులకు గాని, బయటి సమాజానికి [illegible] మహిళలను వ్యభిచార నేరం కింద అరెస్ట్ చేస్తా[illegible] పెట్టి కోర్టుకు పంపారు. కోర్టు నుంచి రిమాండ్ [illegible] జైలరు వారి ఆరోగ్య స్థితిని చూసి జ్యుడిషియల్ క[illegible] నిరాకరించాడంటే పరిస్థితి ఏమేరకు దిగజారిం[illegible]

దళితుడైన మధుకర్ అగ్రకులం అమ్మా[illegible] హత్యచేశారు. దొంగతనం చేశాడనే ఆరోపణతో [illegible] ఒప్పుకొమ్మని ఎల్లారెడ్డి పేట ఎస్సై దర్డ్ డి[illegible] చిత్రహింసలకు గురిచేశాడు. ఇదే విషయాన్ని [illegible] సమయంలో సిరిసిల్ల మెజిస్ట్రేట్ నిందితునికి తీవ్రగా [illegible] రిపోర్టులో రాశారు. ఈ అనారోగ్యానికి జైలు [illegible] చికిత్స వల్ల మెరుగు కాకపోవడంతో కరీంనగర్ [illegible] తరలించడం అక్కడే ఆయన రక్తం కక్కుకొని జూ[illegible]

మహబూబాబాద్ జిల్లాలో గొత్తికోయల గుడిసె[illegible] అడ్డువచ్చిన ఆదివాసి మహిళలను తీవ్రంగా కొట్టి [illegible] అసలు ఆదివాసులు ఈ దేశ ప్రజలే కాదన్నట్లుగా [illegible] పోలీసులు. ఖమ్మంలో గిట్టుబాటు ధర అడిగిన మి[illegible] కేసులు పెట్టి సంకెళ్లతో జైలుకు తీసుకెళ్లారు. ఇది తెలంగా[illegible] అట్టడుగు వర్గాలకు జరుగుతున్న న్యాయం తీరు

(రచయిత వీక్షణం సహాయ సంపాదకులు)

రాచకోయలు ఏం నేరం చేశారని?

జీవిక కోసం అడవిలో పోడుచేసుకొని బతుకుతున్న రాచకోయల్లపై పోలీసులు దాడి చేసి ఇళ్లను కూల్చి, పంటలను నాశనం చేసి, నిత్యావసర వస్తువులను ఎత్తుకెళ్లిన తీరును వివరిస్తున్నారు **వంగాల సంపత్ రెడ్డి, నాగవెల్లి వెంకటేశ్వర్లు**

ఇంత దౌర్జన్యమా? ఇంత క్రూరత్వమా? మనుషులు ఇట్లా ప్రవర్తిస్తారా? అదీ బంగారు తెలంగాణలో? ఇలాంటి ప్రశ్నలు కందిరీగల్లా చుట్టుముట్టిన సందర్భం జనిగలంచె సందర్శనలో.

పాలకవర్గం పర్యావరణం పేరుతో ఇంత నైచత్యానికి ఎలా దిగజారింది? ఈ సంఘటన పూర్వాపరాలు ఏంటి? పరిశీలించాలనే ఉద్దేశంతో జనిగలంచె సందర్శనకు వెళ్లాం. గతంలో రామప్ప దేవాలయం పగుళ్లను సమాజం దృష్టికి తీసుకొచ్చిన వరంగల్ రచయితలు జనిగలంచె సంఘటనకు కారణాలేంటని పరిశీలించాలనుకున్నాం.

అయినా వాళ్లేం నేరం చేశారు? కొన్ని వేల ఏండ్ల నుండి వాళ్లు ఎలా బతికారో అలానే బతుకుతున్నారు కదా! వాళ్ల అడవిలో వాళ్లు ఉన్నారు కదా! వాళ్లు ఎవరిని ఏమి అనలేదు కదా! వారికి నోరు లేకపోవడమే నేరమా?

వాళ్ల అడవిలోకి వెళ్లింది మనం. వాళ్ల భూముల్లోకి వెళ్లింది మనం. వనరుల కోసం వాళ్ల కాళ్లకింది నేలను తవ్వుతున్నది మనం. మన పొలాలకు నీళ్ల కోసం వాళ్ల జీవితాలను ప్రాజెక్టుల్లో ముంచుతున్నది మనం. ఆపరేషన్ గ్రీన్‌హంట్ పేర అభివృద్ధి పేరుతో వారిని వేటాడుతున్నది మనం. రకరకాల ఆలోచనలు అడవిలో నడుస్తూ వెళ్లుతుంటే....

జనిగలంచె తాడ్వాయికి వెళ్లే దారిలో సుమారు మూడు నుండి నాలుగు కిలోమీటర్ల దూరంలో అడవిలో ఉన్న గ్రామం. ముప్పయి ఆరు కుటుంబాలు నివాసం ఉంటున్నాయి.. అన్ని కుటుంబాలు రాచకోయలవే. సల్వాజుడుం భయంతో ఛత్తీస్‌గఢ్ నుండి పొట్ట చేత పట్టుకొని వలస వచ్చిన కుటుంబాలు అవి. మాడ్వి, వట్టి, కుర్సం, కుంజం, మడ్కం, చవులం, చమ్మ, సొక్లు మొదలగునవి వారి ఇంటి పేర్లు. మేము మొదటగా వారిని గుత్తికోయలనుకున్నాం. కాని వారు తాము రాచకోయలమన్నారు.

150 నుండి 200 ఎకరాల సాగుభూమిలో సంప్రదాయ నీటి వనరుల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తూ బతుకులీడుస్తున్న గ్రామం.

రాచకోయలు పోడు కోసం అడవిని నరుకుతున్నారు. తద్వారా పర్యావరణం దెబ్బతింటుంది. అడవిని నరికిన ప్రాంతంలో తిరిగి హరితహారం పేర ప్లాంటేషన్ చేసి అడవిని తిరిగి పునరుద్ధరించడం కోసం రాచకోయలను ఖాళీ చేయించే ప్రయత్నం మాదని పది రోజుల కింద 200 మంది అటవీశాఖ అధికారులు ఆ ఊరి మీద దాడి చేశారు. ఆ దాడిలో భాగంగా రాచకోయల ఇండ్లను నేల మట్టం చేశారు. మంచినీటి బోరును జెసిబితో పెకిలించివేశారు. మొక్కజొన్న పంటను నాశనం చేశారు. గిన్నెలు, బియ్యం, పప్పులు, బట్టలు, నిత్యావసర వస్తువులను ట్రాక్టర్లలో వేసుకొని తాడ్వాయికి తరలించారు. తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులకు రాచకోయలకు మధ్య జరిగిన ఘర్షణలో గర్భిణీ స్త్రీకి గాయాలయ్యాయి. పిల్లలు గాయపడ్డారు. చాలామందికి గాయాలయ్యాయి. రాచకోయలకు నిలువ నీడ లేకుండా చేయాలన్న పట్టుదలతో అటవీ అధికారులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఆ దాడిలో స్త్రీలను, పిల్లలను చెట్లకు కట్టివేయడం జరిగింది. ఈ దాడి నాగరిక సమాజం ఎంత క్రూరంగా ప్రవర్తిస్తుందో అర్థమైంది. రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్‌లో ఆదివాసులకు కల్పించిన హక్కులను పాలకవర్గాలు నిరాకరిస్తున్నాయి. జనిగలంచెలో రాజ్యాంగం ఐదో షెడ్యూల్ అభాసుపాలైంది.

రాచకోయల మీద దాడికి కారణం ప్రధానంగా పర్యావరణమేనా? మరేదైనా ఉందా? అనుమానం కలిగింది. ఎందుకంటే ఆదివాసులు అడవులను ధ్వంసంచేసే వారయితే ఇప్పటికే అడవులు అంతమవ్వాలి. కాలేదంటే ఆదివాసులు అడవులను ధ్వంసం చేయరని నిరూపితమైనట్టే. ఆదివాసులు బతికేదే అడవి మీద కాబట్టి తల్లి లాంటి అడవిని ఏ ఆదివాసి ధ్వంసం చేయడు. తన కనీస అవసరాలను తీర్చుకోవడానికి మాత్రమే అడవిమీద ఆధారపడి బతుకుతాడు. అభివృద్ధి పేరుతో పాలక వర్గాలు ధ్వంసం చేసిన అడవితో పోల్చుకుంటే తన అవసరాలను తీర్చుకోవడానికి ఆదివాసి ధ్వంసం చేసిన అడవి ఎంత భాగం? స్వాతంత్ర్యం తరువాత ధ్వంసం అయిన అడవి ఎంత? ధ్వంసమైన అడవి వల్ల ఏర్పడిన అటవీ భూములు ఇప్పుడు ఎవరి ఆధీనంలో ఉన్నాయి? ఆ భూములు ఆదివాసుల ఆధీనంలో ఉన్నాయా? మరెవరి ఆధీనంలోనైనా ఉన్నాయా? లెక్క తేల్చి, అటవీ భూములను ఆదివాసులకు అప్పగిస్తే వారు పోడు కోసం అడవిని ధ్వంసం చేయరు కదా! అయినా తెలంగాణ ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి లకు మూడెకరాల భూమిని ఇస్తాననే హామీ ఇచ్చింది కదా! జనిగలంచెలో ఉన్న 150 నుండి 200 ఎకరాల భూములను రాచకోయలకే అప్పగిస్తే సమస్య తీరిపోతుంది కదా! రాచకోయలు స్థానికులు కాదు కదా అని వాదిస్తారేమో! నాలుగు సంవత్సరాలు చదువుకుంటే ఆంధ్రప్రాంతానికి చెందిన వారు తెలంగాణలో స్థానికులుగా చలామణి అవుతున్నారు. దానికి ప్రభుత్వం కూడా అంగీకరించింది కదా! మరి ఇరవై ఏండ్ల కింద వలస వచ్చిన రాచకోయలను తెలంగాణలో స్థానికులుగా గుర్తించాలి కదా! ఇక్కడే ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది.

పాలకవర్గాల కన్ను రాచకోయలు సాగుచేస్తున్న భూముల మీద పడడమే జనిగలంచె రాచకోయల మీద జరిగిన దాడికి కారణం.

"రాచకోయలకు ఉపాధి కల్పించాం. పునరావసం కల్పించాం. వారు అడవిని వదిలి మైదానం ప్రాంతంలో స్థిరపడితే వారిని మేము ఏమనం" అంటూ పాలకవర్గాలు ప్రచారం చేస్తున్నాయి. అడవిని వదిలి ఆదివాసి మైదానానికి రావడమంటే చేప నీటిని వదిలి రావడమే. ఆదివాసులకు మైదాన ప్రాంతంలో పునరావసం కల్పించడమంటే చేపకు ఏటి ఒడ్డున పునరావసం కల్పించడమే.

దేరా సచ్చా సౌదా నేర సామ్రాజ్యం

భక్తి ముసుగులో ప్రజలను ఒక మూఢత్వంలో ఉంచుతూ వారిని తప్పుదోవ పట్టిస్తూ అక్రమార్జనకు పాల్ప [illegible] రహీం వంటి నేరగాడికి ప్రభుత్వాలు కూడా అండగా నిలుస్తూ ఎలా సహకరించాయో వివరిస్తున్నార [illegible]

తనను తాను దైవంగా చెప్పుకొంటున్న సిర్సాలోని దేరా సచ్చా సౌదా అధినేత గుర్మీత్ రామ్ రహీం సింగ్ ఇన్సాన్‌ను 2002 నాటి రెండు అత్యాచార కేసుల్లో, మరొక హత్య కేసులో శిక్షార్హుడని హర్యానాలోని పంచ్‌కుల సిబిఐ ప్రత్యేక కోర్టు ఆగస్టు 25న తీర్పు చెప్పిన వెంటనే ఆయన అనుయాయులు హర్యాణా, పంజాబ్ రాష్ట్రాల్లో సృష్టించిన అల్లకల్లోలం దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసింది. తమను తాము ప్రేమీలుగా పిలుచుకునే రామ్ రహీం భక్తులు, దేరా బాబా గుర్మీత్ అనుచరులు న్యాయస్థానం ఆవరణ నుంచి ప్రారంభించి పంచ్‌కుల పట్టణంలోనూ, ఇతర ప్రాంతాలలోనూ తమ ద్వేష బీభత్సాన్ని ప్రదర్శించారు. హర్యాణా, పంజాబ్ రాష్ట్రాలు అట్టుడికిపోయాయి. క్షణాల్లో ఈ దావానలం ఢిల్లీ సహా యుపి, రాజస్థాన్‌లకు అంటుకుంది. వెరసి విధ్వంసం వికృతహేల చేసింది. ఎందుకీ విపరీతం!? ఒక నిజం నిరూపితమైనందుకు! ఇందులో దోషమేముంది, నిజం నిరూపణైతే మంచిదే కదా అనిపిస్తుంది ఎవరికైనా. కానీ నేటి పరిస్థితుల్లో దోషికి శిక్ష విధించడమే నేరంగా మారింది.

సిర్సా దేరా బాబాను దేవుని అంశగా భావించి ఆరాధించిన భక్తులు, బాబా బండారం బయటపడడంతో ఇన్నాళ్లుగా మోసపోయిన తమ అజ్ఞానానికి చింతిస్తుంటే, బాబా పెంచి పోషించిన అనుచర గుండాలు మాత్రం వీరంగం చేశారు. అందుకే వారివద్ద పెట్రోల్ బాంబులు, ఏకె 47లు, రైఫిళ్ళు, తల్వార్‌లు, తపంచాలు దర్శనమిచ్చాయి. చట్టాన్ని, న్యాయాన్ని, చివరికి రాజ్యాధికారాన్నే లెక్కచేయని వీరి తెగింపుకు కారణమేమిటి? అంటే, ప్రజల బలహీనతలు పునాదిగా, కాలం చెల్లిన భావజాలాన్ని, ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని గుర్మీత్ వంటి బురిడీ బాబాలు పుట్టుకొస్తుంటే, స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నాయకులు అటువంటి వారిని కాపాడుకొస్తున్నారు.

ఇటువంటి బురిడీ బాబాలు, స్వామిజీలు, ఆధ్యాత్మిక గురువుల ఉదంతాలు మన దేశానికేమీ కొత్తకాదు. దేశంలో స్వయం ప్రకటిత స్వామీజీలు, బాబాలు, అధ్యాత్మిక గురువులతో అధికార యంత్రాంగం, రాజకీయ పార్టీలు, సెలబ్రిటీస్‌ల బంధం కూడ కొత్తేమి కాదు. అయితే, నేడు బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ఇది పరాకాష్టకు చేరింది. బాబా గుర్మీత్ అనుచరులకు హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వం లొంగిపోయింది. లేకుంటే, గుర్మీత్ సింగ్‌కు అత్యున్నత స్థాయి జెడ్‌ప్లస్ కేటగిరి భద్రత కల్పించడమేమిటి? [illegible] నిర్ధారించిన తర్వాత కూడా ప్రభుత్వం, పార్టీ [illegible] పోవడంలోని అంతరార్థం ఏమిటి?

నాలుగు రాష్ట్రాల్లో చెలరేగిన హింసాత్మక సం[illegible] పౌరుల మరణం, 250 మందికి పైగా తీవ్ర [illegible], రైల్వేస్టేషన్లు, ఒక ఎక్స్‌ప్రెస్ రైలు, ఒక విద్యుత్ [illegible] పన్ను శాఖ భవనం, పలు ప్రభుత్వ భవనాలు, 70 వా[illegible] వాహనాల దహనం. కేవలం ఒక మత గురు[illegible] చేసిన లైంగిక నేరానికి న్యాయస్థానం శిక్షార్హుడి[illegible] అతని అనుచరులు సృష్టించిన మారణకాండ. [illegible] ఇంతటి హింస చెలరేగటానికి కారణం మతాన్ని [illegible] మూర్ఖంగా ఆలోచించే మన అమాయకత్వమా [illegible] అవసరాల కోసం వాడుకునే ఇటువంటి గోముఖ [illegible] గురువులను పెంచి పోషించే మన రాజకీయ [illegible] జరిగినప్పుడు సకాలంలో స్పందించకుండా ఎ[illegible] సాగిస్తూ కాలం గడిపే న్యాయస్థానాలా? ఇంతటి [illegible] ఈ దేరా బాబాను సమర్థిస్తోన్న కొంతమంది అధి[illegible] సభ్యులది మూర్ఖత్వం కాక మరేమవుతుంది? [illegible] అనుకుండా మరేమంటాం? చట్టాలపట్ల తమకు [illegible] ఇంకేమవుతుంది. మొత్తంగా చూస్తే దేశంలో [illegible] లేదని రుజువైంది.

హింసోన్మాదం ఏ స్థాయిలో ఉన్నదంటే నేరస్తు[illegible] ప్రకటించడానికి ఆగస్టు 27న న్యాయస్థానమే [illegible] తరలవలసి వచ్చింది. పంజాబ్, హర్యాణాల్లో [illegible] నిషేధించారు. కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ [illegible] న్యాయస్థానం తీర్పునివ్వడానికి మూడు రోజుల [illegible] పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంభాషిం[illegible] ముందు జాగ్రత్త చర్యలను సూచించారు.

మనదేశంలో అనాది నుండి మతాన్ని అగ్ర [illegible] స్వార్థ ప్రయోజనాల కొరకు పెంచి పోషిస్తున్నా[illegible] ఎదిరిస్తూ బౌద్ధం, జైన, సిఖ్ మతాలు పుట్టుక[illegible] మార్పిడీలు (ముస్లిం, క్రైస్తవ) జరిగాయి. [illegible]

గుత్తికోయల ముఖాల్లోని అవ్యక్త భావాల వెనుక ఎన్నో ప్రశ్నలు... సందేహాలు... అనుమానాలు. మాట్లాడవలసిన వాళ్లందరూ మౌనంగా ఉన్నంతకాలం ఇలాంటి దారుణాలు కొనసాగుతూనే ఉంటాయి. ప్రశ్నించ డాన్ని, మాట్లాడడాన్ని నేరంగా పాలకవర్గాలు భావిస్తున్న సందర్భంలో నాగరిక సమాజము తన బాధ్యతను నిర్వర్తించి నోరు లేని నిస్సహాయులైన వారి తరపున గొంతు విప్పి మాట్లాడవలసిన అవసరం ఉంది.

రాచకోయలను కలిసిన క్షణాలను మిత్రు [illegible] బతికినట్టుంది..."అని వర్ణించాడు. అంతేకాదు [illegible] పెట్టగానే "ఇక జీవచ్ఛవాలవుదాం రండి..." [illegible] బహుశా యాంత్రికత నాగరిక మనుషులను [illegible] మిత్రుడి మాటల్లో అర్థమైన మేమందరం మౌన[illegible]

(రచయితలు అధ్యాపకులు

దేశవ్యాప్తంగా చిన్న చిన్న విభిన్న మత ఆధ్యాత్మిక కేంద్రాలు పుట్టుకొచ్చాయి. ఆ క్రమంలోనే పంజాబ్, హర్యాణా రాష్ట్రాల్లో ప్రగతిశీల మతంగా ఆవిర్భవించిన సిఖ్ మతం కాలానుక్రమంలో ఆధిపత్య శక్తులకూ, అగ్ర వర్ణాలకూ, సంపన్నులకు నిలయంగా మారినప్పుడు దాన్ని నిరసిస్తూ ఎన్నో డేరాలు (మఠాలు) పుట్టుకొచ్చాయి. 15వ శతాబ్ది భక్తి కవి రవిదాస్ స్ఫూర్తితో మొగ్గ తొడిగిన ఆది దర్మి ఉద్యమం, దళితుల ఆత్మ గౌరవ పోరాటం వేసిన పునాదుల మీద 1940లలో పుట్టుకొచ్చిన డేరా సచ్చా సౌదా సహజంగానే పంజాబ్‌లో విస్తరించింది. దళితులను, వెనుకబడిన కులాలను పెద్ద ఎత్తున ఆకర్షించింది. కుల అసమానత లేని అధ్యాత్మిక ఏకానుభవాన్ని భక్తులందరికీ పంచింది. కాని, ఈ ప్రగతిశీల, ధిక్కార ధోరణితో పాటుగానే మతం అన్నప్పుడే ఉండే పీఠాధిపత్యం, దాని చుట్టూ ఆస్తి పోగుపడడం, స్వార్థపర శక్తులు ఆ పీఠాన్ని చేజిక్కించుకోవడానికి సామదానభేద దండోపాయాలు అమలు చేయడం జరిగాయి. 1990లలో గుర్మీత్ రామ్ రహీమ్ అధినేతగా స్థానం స్వీకరించేటప్పటికే డేరా సచ్చా సౌదాకు కోట్లాది రూపాయల ఆస్తి, ప్రపంచవ్యాప్తంగా భక్తులు, ఆస్తులు సమకూరాయి.

గుర్మీత్ రామ్ రహీమ్‌ను ఆగస్టు 25న సిబిఐ కోర్టు దోషిగా తేల్చిన అనంతరం హింసాత్మక ఘటనలు తలెత్తిన సందర్భంగా పంజాబ్, హర్యాణా హైకోర్టు స్పందిస్తూ 'నరేంద్ర మోడీ.. మీరు దేశం మొత్తానికి ప్రధానమంత్రి.. ఒక్క బిజెపికే కాదు. దేశంలో హర్యాణా భాగం కాదా? పంజాబ్, హర్యాణాలను కేంద్రం ఎందుకు మారు పిల్లలుగా భావిస్తున్నది' అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆందోళనకారులకు సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వం లొంగిపోయి, హింసను ప్రోత్సహించిందని మండిపడింది. రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం పంచ్‌కుల నగరాన్ని తగులబెడుతుంటే చూస్తున్నారా? అని నిలదీసింది. శాంతి, భద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వ యంత్రాంగం నిస్సహాయంగా వ్యవహరించిందని విమర్శించింది.

వేలాది మంది గుర్మీత్ అనుచరులు వారం రోజులుగా పంచ్‌కులకు చేరుకుంటున్నా, వారిని ఎందుకు నిలువరించలేదని ఖట్టర్‌ను ప్రశ్నించింది. డేరా కార్యకర్తలకు సిఎం ప్రత్యేకంగా రక్షణ కల్పిస్తూ వారిని వెనకేసుకొస్తున్నారని వెల్లడించింది. 'పంచ్‌కులతో పాటు హర్యాణాలోని పలు ప్రాంతాలు రణరంగంగా మారితే దీనంతటికీ బాధ్యుడిని చేస్తూ డిసిపిపై సస్పెన్షన్ వేటు వేశారు. అంటే మొత్తం ఘటనలన్నింటికీ ఆయన ఒక్కరే బాధ్యుడా? ఆయనను బలి పశువును చేసి, మీరు చేతులు దులుపుకున్నారు' అని నిలదీసింది. రాష్ట్రంలోని పరిస్థితిపై, డేరా కేంద్రాలను ఖాళీ చేయించే విషయమై కోర్టుకు సమగ్ర నివేదికను సమర్పించాలని ఖట్టర్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాక పంజాబ్, హర్యాణాల్లో ఉన్న డేరా ఆస్తుల వివరాలన్నింటిని ధర్మాసనం ముందు ఉంచాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆస్తులను కోర్టు తదుపరి ఉత్తర్వులిచ్చేవరకు వేరొకరికి అప్పగించ రాదని తెలిపింది.

2002 నాటి రెండు అత్యాచార కేసుల్లో గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్(50)కు సిబిఐ కోర్టు ఆగస్టు 28న 20 ఏళ్లు కఠిన కారాగార శిక్ష విధించింది. ఒక్కో కేసులో పదేళ్ల చొప్పున రెండు కేసుల్లో మొత్తంగా 20 ఏళ్ల శిక్ష వేస్తున్నట్లు సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి జగ్‌దీప్ సింగ్ స్పష్టం చేశారు. దీంతో పాటు ఒక్కో కేసుకు రు. 15 లక్షల చొప్పున జరిమానాను కూడా విధించారు. ఇందులో రు.14 లక్షల చొప్పున బాధితులకు అందజేయనున్నారు. రోహ్‌తక్ జిల్లా సునరియా జైల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టులో న్యాయమూర్తి శిక్ష ఖరారు చేశారు. సిర్సా డేరాలో అధికారులు సోదాలు చేస్తుంటే నివ్వెరపోయే నిజాలు వెలుగు చూస్తున్నాయి. భక్తులను హత్య చేసి వైద్య కళాశాలకు శవాలను తరలించేవాడని, 250కి పైగా మహిళా భక్తులపై అత్యాచారాలకు పాల్పడ్డారని తేలింది. ఆయుధాల తయారీ కర్మాగారం బయటపడింది.

ఇక గుర్మీత్ విశ్రాంతి తీసుకునే ఆవాస్ (గుహ) డెన్ నుంచి రెండు సొరంగ మార్గాలను అధికారులు గుర్తించారు. ఒక సొరంగం సాధ్వీ నివాస్ వరకు, మరో సొరంగ మార్గాన్ని డేరా ప్రధాన కార్యాలయానికి ఐదు కిలోమీటర్ల దూరం వరకూ నిర్మించారు. సాధ్వీ నివాస్‌కు వెళ్లే సొరంగ మార్గం అత్యంత విలాసవంతంగా ఉంది. మరో సొరంగ మార్గంలో బురద నిండి ఉంది. ఏదైనా విపత్తు సంభవిస్తే సినీ ఫక్కీలో తప్పించుకోవటానికి ఈ సొరంగ మార్గాన్ని నిర్మించినట్టు అధికారులు అనుమానిస్తున్నారు. ఇక వందలాది బూట్లు, రకరకాల డిజైన్లు, రంగు రంగుల దుస్తులు, విలాసవంతమైన భవనాలు వెలుగు చూశాయి. ఆయన స్థిర ఆస్తుల విలువ రు. 1435 కోట్లు, పలు బ్యాంకుల్లో కోట్ల రూపాయల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు ఉన్నాయి. హనీ ప్రీత్ బ్యాంక్ అకౌంట్‌లో రు. 75 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఇదిలా ఉంటే సెప్టెంబర్1న జరిపిన సోదాల్లో 600 అస్థి పంజరాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాక నంబర్ ప్లేట్ లేని కోటి రూపాయల ఖరీదైన ఓ లగ్జరీ కారు, ఓబి వ్యాన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

బినామీల నిధులతో గుర్మీత్ పలు వ్యాపారాలను నిర్వహించినట్టు బయటపడింది. తనే హీరోగా, కథా రచయిత, దర్శకుడిగా మొత్తం ఐదు సినిమాలు నిర్మించాడు. డేరాకు అనుబంధంగా ఏర్పాటైన హకీకత్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా సినిమాల నిర్మాణాన్ని చేపట్టాడు. సిర్సా ఆశ్రమ పరిసరాల్లోనే మిరుమిట్లు గొలిపే అత్యాధునిక అలంకరణలతో ఎంఎస్‌జి రిసార్ట్‌ను కూడా గుర్మీత్ ఏర్పాటు చేశాడు. దేశవ్యాప్తంగా డేరాకు 38 ఆశ్రమాలున్నాయి. డేరా భక్తుల ఓట్లనే పెట్టుబడిగా పెట్టి గుర్మీత్ ఉత్తరాది రాష్ట్రాల్లోని అధికార పార్టీలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకున్నాడు. తన మాటే డేరా భక్తులకు దైవవాక్కుగా చెప్పుకునే గుర్మీత్ రాజకీయ పార్టీల నుంచి పెద్ద మొత్తంలో నిధులు సమీకరించినట్టు పరిశీలకులు చెబుతున్నారు.

సచ్చా సౌదా అంటే సత్యాన్ని పలికే ప్రదేశం అని అర్థం. మస్తానా బలూచిస్తానీ అనే వ్యక్తి 1948లో దీనిని ప్రారంభించారు. దేశవ్యాప్తంగా దీనికి దాదాపు 50 ఆశ్రమాలున్నాయి. దాదాపు 4 కోట్ల మంది అనుచరులుంటారని చెబుతారు. సిర్సాలో ఉన్న డేరా సచ్చా సౌదా ప్రధానకేంద్రం దాదాపు వెయ్యి ఎకరాల్లో విస్తరించి ఉంటుంది. ఇందులోనే పాఠశాల, క్రీడాగ్రామం, ఆసుపత్రి, సినిమా హాలు తదితరాలున్నాయి. పితాజీ (గుర్మీత్) సందేశాలు వినడానికి వివిధ ప్రాంతాల నుంచి వేలమంది ప్రేమీలు సిర్సా ప్రధాన కేంద్రానికి వస్తుంటారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులూ వచ్చిపోతుంటారు. ఎన్నికల్లో ఎవరికి మద్దతివ్వాలన్న దానిని తన రాజకీయ విభాగానికి గుర్మీత్ వదిలిపెడుతుంటారు. 2007 పంజాబ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బలపరిచింది. 2014 ఎన్నికల్లో హర్యాణాలో భాజపాకు డేరా రాజకీయ విభాగం మద్దతిచ్చింది.

డేరా బాబా అనుచరుల్లో ఎక్కువమంది వెనుకబడిన కులాలు, తెగలకు చెందిన వారు. ముఖ్యంగా దళితులు, అణగారిన వర్గాల వారు. అన్ని కులాలకూ సమానత్వ హోదా ఇవ్వడం వల్లనే ఎక్కువమంది ఇటువైపు మొగ్గారు. ప్రతి ఒక్కరి పేరు పక్కన 'ఇన్సాన్' అని చేర్చుకుంటారు. ఇది మానవత్వానికి నిదర్శనమంటారు. రాష్ట్రాన్ని జోన్లు, యూనిట్లుగా విభజించి, ప్రతి యూనిట్‌కు ఒక 'భంగీ దాస్'ను నియమిస్తాడు. భంగీ అనేమాట నిమ్నజాతుల వారిని ఉద్దేశించినది. అందుకే అట్టడుగు వర్గాల వారు దీన్ని గౌరవంగా భావించి, ఇటువైపు వస్తున్నారు. పంజాబ్ హర్యాణాల్లో భూస్వాములైన జాట్‌ల ఆధిపత్యం ఎక్కువ. శిరోమణి

ప్రబంధక్ కమిటీ లాంటి వాటిలో జాట్ తదితర అగ్రవర్ణాల [illegible]రనే వాదన ఉంది. అందుకే దేరా సచ్చా సౌదా లాంటి [illegible] దళితులు, ఇతర వెనుకబడిన తరగతుల వారు మొగ్గుచూపు[illegible]. తమ విశ్వాసాల్ని గుర్మీత్ కించపరుస్తున్నారని ప్రధాన సిక్కు[illegible]లు ఆరోపిస్తుంటారు.

[illegible]ర్థ సేవ చేయడంలో తమ అధిపతి లక్షల మందికి స్ఫూర్తిగా [illegible]రని గుర్మీత్ అనుచరులు చెబుతారు. మాదకద్రవ్యాలు, [illegible]పానీయాలకు వ్యతిరేకంగా దేరాలు గళం విప్పుతారు కాబట్టి మహిళల్లో వీరికి విపరీతమైన మద్దతు ఉంది. రక్తం, అవయవ దానాలు, పేదలకు విద్యాబోధన, అన్నదానాలు లాంటి కార్యకలాపాల్ని గుర్మీత్ అనుచరులు చేస్తుంటారు. రాయితీ ధరలకు ఆహారం, ఉచిత మందులు అందివ్వడం కూడా వీరివైపు చాలా మంది ఆకర్షితులు కావడానికి కారణం. సిర్సా కేంద్రంలో, జిల్లా యూనిట్లలో సభ్యులకు రాయితీ ధరలకు తిండిగింజల్ని అందిస్తారు. ఇది పేదలకు వరం. దేరాలు సంగ్రూరు, బర్నాలా, మానస, భటిండా, ఫజిల్కా, ఫరీద్‌కోట్, ఫిరోజ్‌పూర్ జిల్లాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించారు. ఈ ప్రాంతాల్లో కేన్సర్, మోకాళ్ల నొప్పులతో బాధపడేవారు ఎక్కువ. ఇలాంటి వారందరికీ దేరా అనుచరులు ఉచిత చికిత్స అందిస్తుంటారు.

గుర్మీత్ ఒక బాబా, ఒంటికి విబూతి పూసుకుని, ఎల్లప్పుడూ కాషాయ దుస్తుల్లో కనిపించే మిగతా బాబాల్లాంటి వాడు మాత్రం కాదు. రాక్‌స్టార్ బాబా, షోకిల్లా రాయుడు. సంప్రదాయ, ఆధునిక జీవన శైలిల కలబోత. సాధువు, సేవాతత్పరుడు, గాయకుడు, క్రీడాకారుడు, నటుడు, సంగీత దర్శకుడు, పాటల రచయిత. ఇలా రకరకాల పాత్రల్ని తనలో ఇముడ్చుకున్న వింత మనిషి. ఖరీదైన రంగురంగుల దుస్తులు, అభరణాల్ని, ధరించి చూపరుల్ని ఇట్టే ఆకట్టుకుంటాడు. గ్లైడింగ్ చేస్తూ, గాల్లో నుంచి కిందికి దుముకుతాడు. అత్యంత ఖరీదైన బైక్‌లపై సవారీ చేస్తాడు. ఈ బాబా లాగానే అతను నడిపే వాహనాలూ రకరకాల అలంకరణలతో విచిత్రంగా కనిపిస్తుంటాయి.

బాబాలు, స్వాములు దొరకనంత వరకే దొరలు. దొరికితేనే వారి నేర గాథలు, చీకటి మాటు వెకిలి చేష్టలు బయల్పడుతున్నాయి. నిన్న మొన్నటివరకు గుర్మీత్ సేవా తత్పరుడు. అపర సామాజిక కార్యకర్త. సినిమా హీరో, వ్యాపారవేత్త స్వయంగా ప్రధాని మోడీనే గతంలో గుర్మీత్‌ను పొగిడారు. మోడీ, అమిత్‌షా ఆశీస్సులతో 2014లో హర్యాణా సిఎం అయిన మనోహర్‌లాల్ ఖట్టర్, ఆయన ప్రభుత్వంలోని పలువురు మంత్రులు, ఎంఎల్ఏలు, బిజెపి నాయకులు గుర్మీత్‌కు సాగిలపడినవారే. అందుకే గుర్మీత్ అరెస్టు అనంతరం ఆయన అనుచరులు తీవ్రమైన హింసాకాండకు పాల్పడినా చోద్యం చూశారు. రామ్ రహీం బాబాను మత గురువు అనే కంటే మతాన్ని అడ్డుపెట్టుకుని వ్యాపారం సాగించే బేహారి అని చెప్పవచ్చు. మన దేశంలో ఇటువంటి యోగా, మత గురువుల ఆస్తులను చూస్తే కళ్లు బైర్లు కమ్ముతాయి. వీరి ఆస్తులపై ఆదాయపు పన్ను శాఖలు కాని, అవినీతి నిరోధక శాఖలు కాని ఏనాడూ చర్యలు తీసుకున్న దాఖలాలు కనబడవు. ఎందుకంటే పలు సార్వత్రిక ఎన్నికల్లో ప్రముఖ పార్టీ నాయకులకు ఆర్థిక సహాయం చేసేది బాబానే.

ప్రజల అమాయకత్వాన్ని అడ్డం పెట్టుకుని మతం ముసుగులో సిర్సాలోని తన ఆశ్రమంలో ఎన్నో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వాలు ఏనాడు అటువైపు తొంగి చూసిన పాపాన పోలేదు. ఒకేసారి తన భక్తులు 300 మందిని హిజ్రాలుగా మార్చి సంచలనం సృష్టించినా ప్రభుత్వ యంత్రాంగం పట్టనట్టే ఉండిపోయింది. 2002లో ఇదే [illegible]శ్రమంలో ఇద్దరు మహిళలపై లైంగిక దాడి జరిగిన విషయం బాధిత మహిళల లేఖ ద్వారా వెలుగులోకి వచ్చింది. ఈ బాబా దురాగతాలు సైతం అప్పుడే బయటి ప్రపంచానికి తెలిశాయి. ఈ [illegible] ప్రధానమంత్రి వాజేపేయి పంజాబ్ న్యాయమూర్తికి పంపి[illegible] విచారణకు ఆదేశించడానికి సంవత్సరం పట్టింది. ఈ [illegible] యథాతథంగా పత్రికల్లో ప్రచురించిన జర్నలిస్ట్ రాంచం[illegible] బాబా అనుచరులు హత్య చేశారు. సిబిఐ సాక్షులను [illegible] పై కేసు నమోదు చెయ్యడానికి ఏడేళ్లు పట్టింది(2008 . 201[illegible] విషయంపై బాబాను విచారించగా తాను సన్యాసి[illegible], [illegible] పనికిరానని హిజ్రాగా జీవితం గడుపుతున్నానని నమ్మ[illegible] బలం చేకూర్చటానికే 300 మందిని హిజ్రాలుగా మ[illegible].

చట్టపాలన సవ్యంగా సాగుతున్నచోట ప్రైవేటు వ్యక్తులు [illegible] తమ చేతుల్లోకి తీసుకునే సాహసం చేయరు. అది లే[illegible] చెలరేగుతున్నారు. సాక్షాత్తూ డిప్యూటీ అడ్వకేట్ జనర[illegible] వ్యక్తి శిక్షపడిన గుర్మీత్‌తో కలిసి న్యాయస్థానానికి [illegible] కాదు, ఆయనగారి సూట్‌కేసును కూడా మోశారం[illegible] స్వయంగా కేంద్ర హోంమంత్రి చాలా ముందుగా [illegible] సిఎంలతో మాట్లాడినా ఫలితం లేకపోవడం ఎందువ[illegible]? [illegible] జవాబు. పాలకులు సక్రమంగా లేకపోవడం వల్ల' [illegible] అప్పటి ప్రధాని వాజ్‌పేయికి ఇద్దరు మహిళలు [illegible] విచారణ జరిపించాలని ఆయన సిబిఐకి ఆదేశా[illegible] పడడానికి ఇన్నేళ్లుపట్టింది. ఈలోగా ఆ [illegible] సాయపడ్డాడన్న అనుమానంతో దేరా సంస్థల [illegible] మేనేజర్ ఒకరిని 'గుర్తు తెలియని వ్యక్తులు' హత[illegible].

ఈ పదిహేనేళ్ల నుంచీ ఆయన ఆశ్రమం ము[illegible] సాగిలపడ్డారు. నోరారా కీర్తించారు. ఆయనతో [illegible] ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నయీముద్దీన్‌తో [illegible] అంటకాగినట్లే, సిర్సాలో దేరా బాబా వ్యవహారంలో [illegible] గుర్మీత్ ప్రవర్తనను తప్పుబట్టలేకపోయారు సరిగ[illegible] మహరాజ్ ఆయన 'గొప్ప ఆత్మ' అంటూ పొగిడ[illegible] ఏర్పడి, హింసకు పాల్పడే బృందాలకు సైత[illegible] లభిస్తున్నాయి. హింసకు పాల్పడేవారిని వెనువె[illegible] పోవడం, చేసినా కఠినమైన సెక్షన్లకింద కేసులు పె[illegible] చోట్ల కనబడుతోంది. ఒక నేరం జరిగితే. ఆ నేర వి[illegible] పడితే. మన న్యాయస్థానాలు ప్రజలకు ఏ సం[illegible]

బురిడీ బాబాలు మతం పేరిట జనాన్ని [illegible] తాము దైవాంశ సంభూతులుగా ప్రకటించుక[illegible] ఎందుకు మద్దతు పలుకుతున్నాయి? తమకు [illegible] పార్టీలకు కొన్ని ఓట్లు సంపాదించి పెట్టడం[illegible] ఉపయోగపడవచ్చుగాక! కానీ, దానివల్ల దే[illegible] వ్యవస్థలు కోలుకోలేని స్థాయిలో దెబ్బతింట[illegible]. ఈ [illegible] పౌర సమాజం గమనిస్తుందా? ఎన్ని[illegible] సంబంధించినవి. వీరిరువురి మధ్యలో [illegible] పోతున్నారు. సమాంతర ప్రభుత్వాలు [illegible] పరిణామాలే ప్రజాస్వామ్యం నడ్డి విరిచాయి. [illegible] ఎవరి పరిధుల్లో వారు ఉన్నంతవరకూ సమస[illegible] రామ్ రహీమ్ బాబాలు అక్రమాలకు [illegible] హత్యలకూ పూనుకొంటేనే కల్లోలం రేగుత[illegible] పరిస్థితుల్లోనూ మద్దతు పలకకుండా [illegible] ఇప్పుడూ ఎప్పుడూ రాజకీయ పార్టీలు చే[illegible]! సమాజం అప్రమత్తం కావల్సిన సందర్భ[illegible].

(రచయిత ఉపాధ్యా[illegible])

విద్యార్థినులపై కేంద్ర బలగాల లైంగిక వేధింపు

కేంద్ర పోలీసు బలగాల పైశాచికత్వం పెట్రేగిపోయి విద్యార్థినులను బెదిరించి వారిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఇంతటి సున్నితమైన అంశంలో విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కోర్టు విచారణ చేపట్టాలని అంటున్నారు లక్ష్మణ్ గడ్డం

పల్నార్ బాలికల రెసిడెన్సియల్ స్కూల్ అమ్మాయిలపై పోలీసు బలగాల లైంగిక చర్యలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయి. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిర్వహించుకునే రక్షాబంధన్ పండుగలో చెల్లెలు అనురాగంతో అన్నకు రాఖీ కట్టడం ఒక ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా పల్నార్ గ్రామ సమీపంలో సిఆర్‌పిఎఫ్ క్యాంపు నుంచి దాదాపుగా 200 మంది పోలసులు హాస్టల్‌లోకి ప్రవేశించి, అమాయకపు ఆడపిల్లలతో రాఖీలు కట్టించుకునే ప్రయత్నం చేశారు. తద్వారా తాము ప్రజలతో ఎంత అన్యోన్యంగా ఉంటామని తెలియజేయడానికి మోసపూరిత తాపత్రయ పడ్డారు. ఈ నేపంతో చొరబడ్డ పోలీసుల అసలు నైజం బయటపడింది.

రాఖీ బందన్‌లు జరుగుతున్న సమయంలో దాదాపుగా 10 మంది ఆడపిల్లలు బాత్‌రూం వెళుతుండగా కొంతమంది పోలీసులు వారిని అనుసరించి, మీకు శిక్ష వేస్తున్నాం, మీరు చేతులు గోడపైకి ఆనించి నిలబడమని ఆదేశించారు. మేం ఏం నేరం చేయలేదుకదా, శిక్ష ఏమిటి అని మనసులో ఉన్నా బయటికి అనలేని ఆడపిల్లలు వారి ఆదేశం ప్రకారం గోడపైకి చేతులు పెట్టి నిలబడితే, పైశాచిక పోలీసులు వారి సున్నితమైన బాగాలను తడమడం, నొక్కడం, పిచ్చెక్కినట్లు ప్రవర్తించి, పైశాచికానందం పొందడం మొదలు పెట్టారు. పిల్లలు వెంటనే ఇది శిక్షకాదు, శిక్ష పేరుమీద పోలీసులు లైంగిక చేష్టలు చేస్తున్నారని గమనించి, ఒక్కసారిగా భయకంపితులైన కొంతమంది టప్పున కింద కూర్చున్నారు. మరికొంతమంది గట్టిగా కేకలు పెడుతూ ఏడుపు లంకించారు. మరికొంత మంది బాత్‌రూంకు పరిగెడితే అక్కడ కూడా రెచ్చిపోయిన పోలీసులు అత్యాచార యత్నం చేశారు. పిల్లలందరూ ఒక్కసారిగా గట్టిగా ఏడుస్తూ మిగతా వారి వద్దకు చేరుకున్నారు.

ఇంత జరుగుతూ ఉంటే పెద్ద పెద్ద పోలీసు అధికారులు, మిగతా పోలీసులు, బిజెపికి చెందిన ప్రజా ప్రతినిధులు మాత్రం పెద్ద శబ్దాలతో కూడిన రికార్డింగు పాటలతో డ్యాన్సులు చేస్తూ, చిందులు వేయడంలో నిమగ్నమయ్యారు. ఒకవైపు డ్యాన్సులు చేసుకుంటూ మరోవైపు ఆడపిల్లలతో రాఖీలు కట్టించుకున్నారు. పోలీసుల అసభ్యకర చర్యలతో భయకంపితులైన 13 మంది బాలికలు ఈ గుంపులో చేరిపోయారు. ఏ పరిణామం ఎట్ల ఉంటుందోనన్న భయంతో అక్కడికక్కడ జరిగిన ఘటన ఎవరికీ చెప్పలేదు.

మరుసటి రోజు ఉదయం జరిగిన విషయాలు పూసగుచ్చినట్లుగా ప్యూన్‌కు వివరించారు. ప్యూన్ తిరిగి వార్డెన్‌కు వివరించింది. ఆగస్టు 1న వార్డెన్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా అదే రోజు కలెక్టర్, పోలీస్ సూపరింటెండెంట్, స్థానిక సర్పంచ్, ఇతర బిజెపి నాయకులతో హాస్టల్ సందర్శించారు. బాధితులైన బాలికలు జరిగిన విషయాలు వివరించారు. రికార్డు కూడా చేశారు. దోషులైన పోలీసులపైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాని వారం రోజుల వరకూ ఏ చర్యలు తీసుకోలేదు.

పల్నార్ హాస్టల్‌లో జరిగిన విషయాలు తెలుసుకున్న హక్కుల కార్యకర్త సోనిసోరి ఆగస్టు 3న హాస్టల్ సందర్శించింది. కాని హాస్టల్ ప్యూన్, వార్డెన్‌లు పూర్తిగా వత్తిడిలకు లొంగిపోయి విరుద్ధ దృక్పథాన్ని అవలంబించారు. 'మా హాస్టల్‌లో ఎలాంటి ఘటనలు జరగలేదు. మీరు అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని, మీరు వెళ్లిపోండని' నిష్టూరంగా మాట్లాడారు. పైగా మీవద్ద రుజువులున్నాయా అని దబాయించారు. చేసేదిలేక తిరుగు ముఖం పట్టిన సోనిసోరికి మరికొంత మంది హాస్టల్ బాలికలు హాస్టల్‌లోకి ప్రవేశిస్తూ తారసపడ్డారు. సోని వారిని విచారించగా వారు జరిగిన విషయం వాస్తవమేనని ఆ రోజు తోటి బాలికలకు జరిగిన అవమానాన్ని వివరించింది. ఈలోగా సామాజిక కార్యకర్తలైన లింగారాం, హిమాన్సులు బాలికలను కలిసి, మాట్లాడి రికార్డింగ్ కూడా చేశారు. ఇదిలా ఉండగా ఆగస్టు 7న ప్రభుత్వం రాఖీ బందన్ కార్యక్రమాన్ని చాలా విజయవంతంగా జరిగిందంటూ తెలియజేస్తూ టెలివిజన్ మాధ్యమాలలో ప్రసారం చేసింది. కాని ఇది మాత్రమే కాదు ఆ హాస్టల్‌లో అమాకులైన బాలికలపైన జరిగిన లైంగిక వేదింపులను రికార్డు చేసిన హిమాన్సు సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. పరస్పర విరుద్ధమైన ఈ రెండు వార్తలు సంచలనాన్ని సృష్టించడంతో ప్రజలు, సామాజిక కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు ప్రశ్నల వర్షం కురిపించడంతో విధిలేని పరిస్థితుల్లో కలెక్టర్ ఆదేశాలతో ఇద్దరు సిఆర్‌పిఎఫ్ పోలీసులను ఆగస్టు 9న అరెస్టు చేశారు.

అయితే జూలై 31న రాఖీ బందన్ కార్యక్రమం కోసం బాలికల హాస్టల్‌లోకి ప్రవేశించే అధికారం ఎవరిచ్చారు? పోలీసు దుస్తుల్లో, ఆధునిక ఆయుధాలతో హాస్టల్‌లోకి ప్రవేశిస్తే అభం శుభం తెలియని బాలికల మానసిక స్థితి ఎంత భంగపడుతుంది? వారిని పట్టుకుని రాఖీలు కట్టించుకుంటే ఎంత ఆందోళనకు గురవుతారు? పైగా పైశాచిక చర్యలకు పాల్పడే అధికారం ఎవరిచ్చారీ పోలీసులకు? పైగా పోలీసు దుస్తుల్లో ఉండి పోకిరీల్లా డ్యాన్సులు చేయడమేంటి? ఆగస్టు 1న సందర్శించిన అధికారులు ఆగస్టు 9 వరకు ఆగడం వెనుకనున్న ఆంతర్యమేమిటి? ఇద్దరిని మాత్రమే అరెస్టు చేసి మిగిలిన వారిని ఎందుకు వదిలి పెట్టినట్లు?

జాతీయ స్థాయి ప్రజాస్వామిక హక్కుల సంఘాల సమన్వయ కమిటీ ఆగస్టు 12న సదరు హాస్టల్‌ను సందర్శించడానికి వెళితే కలెక్టర్ లిఖి పూర్వక అనుమతి లేదనే నెపంతో ప్రవేశం నిరాకరించారు. మరి పండుల

తలాఖ్... తలాఖ్... తలాఖ్...

ట్రిపుల్ తలాఖ్ చెల్లదంటూ సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మకమైనదనీ, ముస్లిం సమాజంలోని మహిళలకు ఇది ఊరట కలిగించే [illegible] అయినప్పటికీ దీన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ ప్రయోజనం పొందే అవకాశం కూడా ఉందనీ అంటున్నారు రాజేంద్రబాబు [illegible]

భారత దేశంలోని ముస్లింలలో వివాహబంధం విడిపోవడానికి ఈ మూడు ముక్కలు – తలాఖ్.. తలాఖ్.. తలాఖ్.. చాలు. సెల్‌ఫోన్‌లో మెసేజ్ అయినా ఫర్వాలేదు. ఫోన్‌లో మూడు మాటల్లో లేదా ఒక ఈ మెయిల్ సరిపోయేది. ఈ సౌకర్యం ఒక్క మగాళ్లకే. భర్త తలపోస్తే చాలు భార్య పరిస్థితి రోడ్డపాలే. భరణం కూడా ఇవ్వాల్సిన పనిలేదు. ఇరవై ఒకటవ శతాబ్దంలో కూడా భారతీయ ముస్లిం మహిళల దుస్థితి ఇది దారుణమైన ఈ అమానవీయ పరిస్థితి లోంచి ఒక్కసారిగా ఊపిరి పీల్చుకుంది ముస్లిం మహిళ. అది 2017 ఆగస్టు 22న భారతదేశ అత్యున్నత న్యాయస్థానం చరిత్రలో నిలిచిపోయే తీర్పునిచ్చింది. మూడుసార్లు వెనువెంటనే ఒకే ఒక్క సందర్భంలో తలాఖ్.. తలాఖ్.. తలాఖ్ అని చెప్పి తాను వివాహమాడిన స్త్రీకి పురుషుడు విడాకులు ఇచ్చే పద్ధతి రాజ్యాంగ వ్యతిరేకమని, ముస్లింల మత గ్రంథమైన ఖురాన్‌లో సాధికారికంగా దాన్ని ధృవీకరించలేదని మెజార్టీ తీర్పు సుప్రీంకోర్టు వెలువరించింది. దాంతో 1966 ఏప్రిల్‌లో ప్రారంభమైన ముస్లిం మహిళా హక్కుల పరిరక్షణ ఉద్యమం ఒక చారిత్రకమైన విజయం సాధించింది. 1947 ఆగస్టు 15 స్వాతంత్రం తర్వాత 'ఇది ఇక అసాధ్యం' అని అనుకున్న దానిని ముస్లిం మహిళ పొందగలిగింది. స్త్రీలపై ముస్లిం పురుషుల ఆధిక్యతను ప్రశ్నించిన ముస్లిం మహిళకు సుప్రీంకోర్టు తన మద్దతు విస్పష్టంగా ప్రకటించింది.

తనకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టు గడప తొక్కిన ఐదు మంది అర్జీదారులలో నేహాఖాన్ ఒకరు. నేహాఖాన్‌కు పెళ్లయి ఏడు సంవత్సరాలైంది. ఆమె పుట్టిల్లు తూర్పు ముంబాయి నగరంలో మధ్యతరగతి నివసించే ఓ వీధిలో ఉంది. కొంతకాలం క్రితం ఆమె భర్త ఆమెను పుట్టింట్లో వదిలేసి వెళ్లాడు. క్రితం సంవత్సరం ఫిబ్రవరి మాసంలో ఆమె భర్త వచ్చాడు. ఆయన చేతిలో ఓ కాగితం ఉంది. ఆ కాగితాన్ని నిర్లక్ష్యంగా తన అత్త మామల ముందు, తన భార్యపైకి విసిరేసి మగ అహంకారంతో నడుచుకుంటూ వెళ్లిపోయాడు. ఆ కాగిత[illegible] మూడు సార్లు రాశాడు. అంతే... నేహాఖాన్ ఏడేళ్ల వైవాహిక [illegible] ముగిసిపోయింది. ఆ కాగితంపై ఆయన మూడు సార్లు [illegible] తలాఖ్. భారతదేశంలో ముస్లిం స్త్రీ జీవితం అల్లకల్లోల[illegible] మూడు పదాలు, ఓ అర నిమిషం' చాలు అన్న వాతావ[illegible]

విడాకుల కాగితం అందుకున్న నేహాఖాన్ ముం[illegible] ఉన్న ఒక్కొక్క మౌల్వాన్ని ప్రాధేయపడ్డది తన సమ[illegible] చూపమని. ఏ మత పెద్ద స్పందించలేదు. తన పెళ్లినాటి ఫొటో[illegible] తడిమి చూసుకుంటూ రోదించింది ఆమె. 'ఈ రకం[illegible] విచ్ఛిన్నం కావడం అల్లా సమ్మతించడు. ఈ పద్ధతి [illegible] అవకాశం లేదు' అని ఎంత వాదించినా ఏ ముస్లిం మ[illegible] మొర ఆలకించలేదు. ఏ రాజకీయ పార్టీ కార్యకర్త ఆ[illegible] నిలుచుండ లేదు.

వ్యక్తిగతంగా కాని, ఫోన్లో కాని, పోస్ట్ ద్వారా కాని, [illegible] వాట్సాప్ ద్వారా అయిన ముస్లిం మగవాడు ఈ [illegible] ఉపయోగిస్తే చాలు – పెళ్లి పెటాకులు అయిపోతుంది. [illegible] తన ప్రమేయం ఏమీ లేకుండా విడాకులు పొందిన స్త్రీ[illegible] పరిస్థితి. 'తలాఖ్' అన్నది ఓ అరబిక్ పదం. అరబిక్ భాష[illegible] ముస్లింలు కూడా ఈ పదాన్ని వాడి తమ వివాహాన్ని [illegible] ఉదంతాలు చాలానే ఉన్నాయి.

ఇలా విడాకులు పొందే వీలు ఒక్క పురుషులకే [illegible] ముస్లిం మహిళకు ముమ్మారు తలాఖ్ చెప్పి విడాకు[illegible] వెసులుబాటు లేదు. తలాఖ్ చెప్పి భర్త భార్యను [illegible] గెంటివేయవచ్చు. ఆమెకు భరణం ఇవ్వాల్సిన అవసర[illegible] తర్వాత ఎలా బతుకుతుంది, ఆమె జీవితంలో ఆర్థిక [illegible] అని ఆలోచించాల్సిన అవసరం, బాధ్యత ఆమెను వదిలి పెట్టి[illegible]

మంది పోలీసులు ప్రవేశించి డ్యాన్సులు చేసి, అసభ్యకరంగా ప్రవర్తించే అనుమతి ఎవరిచ్చినట్లు! అనుమతి లేకుండా ప్రవేశించడమే కాకుండా డ్యాన్సులు చేసిన అందరి పైనా చర్యలు తీసుకోవాలి కదా?

ఈ కేసులకు సంబంధించి సాక్ష్యాల పేరుతో కోర్టుల చుట్టూ తిప్పడం వలన పిల్లలు మరింత మానసిక వేదనకు గురవుతున్నారు. తల్లిదండ్రులు మరింత ఆందోళనకు గురవుతున్నారు. కావున వారి సాక్ష్యాలను హాస్టల్‌లోనే సేకరించాల్సిన ఆవశ్యకతను గుర్తించాలి. ఇప్పటికే మానసిక క్షోభకు గురైన అమాయకపు బాలికలతో బాధ్యతగా, [illegible] మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరము[illegible]

తమ పిల్లలు చదువుకుని పైకి వస్తారని ఆశించి స్కూ[illegible] తల్లిదండ్రులు, తమ పిల్లల రక్షణ ప్రశ్నార్థకం కావడం[illegible] చెందుతున్నారు. పాఠశాల బాలికలు, వారి తల్లిదండ్రుల[illegible] క్యాంపులు మా ప్రాంతం నుండి ఎత్తి వేయాలని కోరుకు[illegible]

(రచయిత అధ్యక్షులు, పౌరహక్కుల సంఘం

ఉండదు. 'భారతీయ ముస్లిం మహిళా ఆందోళన' అన్న స్వచ్ఛంద సంస్థ ముస్లిం మహిళల హక్కుల పరిరక్షణకై ఎన్నో ఆందోళనా కార్యక్రమాలు చేపట్టింది. ఆ సంస్థవారు 2014లో చేపట్టిన ఒక అధ్యయనం ప్రకారం భారతదేశంలో 50 శాతం మంది ముస్లిం మహిళలు నిరక్షరాస్యులు. ముస్లిం మహిళలలో కేవలం 14 శాతం మంది మాత్రం ఇల్లు విడిచి బయటికి వచ్చి ఉపాధి కోసం ఏదైనా పని చేసుకుంటారు. మిగతా వారంతా ఇంటి పట్టున బురఖా చాటున ఉండేవారే!

ఈ అమానవీయ పద్ధతిలో విడాకులకు గురయి రోడ్డు మీదకు విసిరివేయబడ్డ ఐదు మంది ముస్లిం మహిళలు సుప్రీంకోర్టు తలుపు తట్టారు. భారత రాజ్యాంగం హామీ ఇచ్చే సమానత్వపు హక్కు ఎలా ఉల్లంఘించబడుతుందో వారు ఉదహరించారు. ఈ ఐదుగురు మహిళలకు మద్దతుగా ముస్లిం మహిళల సంక్షేమం కోసం పనిచేస్తున్న మూడు మహిళా సంఘాలు కూడా కోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి.

'చట్టం ముందు అందరూ సమానులే' అని భారత రాజ్యాంగం ఘోషిస్తుంది. 'జాతి, మత, లింగ, కుల వివక్ష'ను అది నిషేధించింది. కాని, అదే రాజ్యాంగం ప్రకారం 'భారతీయులు తాము నమ్మిన మతాన్ని అవలంబించే, ఆచరించే, ప్రచారం చేసే' హక్కు కలిగి ఉంటారు. 'ఏ మతస్థులైన తమ ఆచారాలను, తమ సాంప్రదాయాలను, తాము నిర్వహించుకునే హక్కు' కలిగి ఉంటారు. మత ప్రమేయం లేకుండా అందరికి సమాన హక్కులు ఉన్నప్పటికీ, ఆచరణలో మాత్రం వివాహం, విడాకులు, మనోవర్తి, వారసత్వం లాంటి విషయాల్లో ఆయా మతస్థులు వారి వారి అలవాట్లు, సాంప్రదాయాల ప్రకారమే ఎవరిదారి వారిదే అన్న పద్ధతిలో వ్యవహరిస్తున్నారు. మన దేశంలో వివాహం, విడాకులకు సంబంధించి పౌరులందరికి ఒకేలా వర్తించే చట్టాలు లేవు. మత సంబంధమైన స్వేచ్ఛకు, వ్యక్తికి సంబంధించిన హక్కులకు వైరుధ్యం ఉంది.

ఈ 'తక్షణ విడాకుల' పద్ధతి వల్ల ఎంత మంది మహిళలు తీవ్రమైన అశనిపాతానికి గురవుతున్నారు, ముస్లిం సమాజంలో మహిళలను అభద్రతా భావానికి గురిచేసే ఈ పద్ధతి ఎంత విస్తృతంగా ఉందో తెలపడానికి సరైన గణాంకాలు అయితే లేవు గాని, 'ముస్లిం మహిళా ఆందోళన్' సంస్థవారు చేసిన అధ్యయనంలో 4,700 మంది ముస్లిం స్త్రీలను నమూనాగా తీసుకొని విచారిస్తే, వారిలో 525 మంది విడాకులు తీసుకున్న వారిగా తేలింది. ఈ 525 మందిలో 404 మంది ముమ్మారు తలాఖ్ ఉచ్చారణ పద్ధతి ద్వారా విడాకులు ఇవ్వబడి వైవాహిక సంబంధానికి అవల విసిరివేయబడ్డారు. మన దేశంలో ఇంకొక విచిత్రమైన విడాకుల పద్ధతి ఉంది. ముస్లిం మహిళ తనంత తాను నిర్ణయించుకొని విడాకులు తీసుకోవాలంటే ఆమె భర్త అనుమతి గాని, మౌల్వీ (పూజారి) అనుమతి గాని లేదా ఇస్లాం పెద్దల అనుమతి గాని తప్పనిసరి.

కోర్టులో జరిగిన వాద ప్రతివాదాల ద్వారా తెలిసిందేమంటే ముస్లిం మత గ్రంథం ఖురాన్‌లో మూడు సార్లు తలాఖ్ చెప్పి విడాకులు పొందే పద్ధతి ఎక్కడా ప్రస్తావించబడలేదు. మహమ్మద్ ప్రాఫెట్ బతికున్న కాలంలో విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకుంటే మూడు నెలలు వేచి చూసే నియమం ఉండేది. అంటే మొదటి నెలలో మొదటి సారి తలాఖ్ అని.. ఆ తర్వాత మరో నెల గడిచిన తర్వాత రెం తలాఖ్ అని.. అలా మూడు నెలల కాలంలో మూడు సార్లు నెల వ్యవధిలో తలాఖ్ చెప్పి విడాకులు పొందేవారు. ఈ మూడు కాలంలో భర్త, భార్య ఇద్దరూ సఖ్యతగా ఉండడానికి ప్రయత్నం చే సమస్యలు పరిష్కరించుకునేందుకు మూడు నెలల సమయం విధించ అప్పటికీ ఇద్దరి మధ్య విడాకులకు దారి తీసిన సమస్య పరిష్కారి కాకపోతే విడాకులు మంజూరు అవడానికి కాల నిర్దేశం చేశారు. మహమ్మద్ ప్రాఫెట్ చెప్పినట్లుగా చెప్పబడుతున్న సూక్తులు, అభి భాషణ (అవి నిజంగా మహమ్మద్ ప్రవక్త చెప్పాడా అన్న విషయంలో చాలా సందేహాలు ఉన్నాయి) ల కంటే ఖురాన్‌లో చెప్పిన వాటికే సాధికారత ఎక్కువ. అయినా ఇస్లాం సాంప్రదాయాలు ఏర్పడడంలో వీటి ప్రాధాన్యత కాదనలేం.

అయితే, వర్తమాన ముస్లిం సమాజంలో చాలా దేశాలలో ఈ 'తక్షణ విడాకుల' సంప్రదాయాన్ని పాటించడం లేదు. కొన్ని దేశాలలో దీన్ని ఇస్లాం సాంప్రదాయంగా అంగీకరించడం లేదు. ముస్లిం మతస్థులు అధిక సంఖ్యలో ఉన్న చాలా దేశాలలో ఇస్లాం మత పెద్దలు ముమ్మారు తలాఖ్ పద్ధతి అమానవీయమని, అసహ్యాకరమని, దంపతులు విడిపోవాలనుకుంటే, ముందు చిత్తశుద్ధితో కలిసి ఉండే ప్రయత్నం చేయాలని, వారి మధ్య ఉండే సమస్యలు పరిష్కరించుకునేందుకు మార్గాలు వెతకాలని ఖురాన్ ఇదే చెప్పిందని భోదిస్తున్నారు.

ముస్లింల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడతామని చెప్పుకుంటున్న 'ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డ్' 'తక్షణ విడాకుల' పద్ధతి ఇస్లాం సాంప్రదాయంలో భాగమని, ఈ పద్ధతికి రాజ్యాంగ పరమైన రక్షణ ఉన్నట్లే భావించాలని సుప్రీంకోర్టులో అఫిడవిట్ సమర్పించింది. హార్వర్డ్ లా స్కూల్‌లో చదువు వెలగ బెట్టిన మాజీ కేంద్ర న్యాయ శాఖ మంత్రి కపిల్ సిబాల్ ముస్లిం పర్సనల్ లా బోర్డ్ తరపున కోర్టులో వాదిస్తూ 'ముమ్మారు తలాఖ్ చెప్పి విడాకులు పొందే పద్ధతి ఈ దేశంలో 1400 సంవత్సరాలుగా అమలులో ఉంది. ఇప్పుడు అది ఎట్లా రాజ్యాంగ విరుద్ధం అవుతుంది' అని సుప్రీంకోర్టును నమ్మించే ప్రయత్నం చేశాడు. ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఇంకాస్తా ముందుకు వెళ్లి 'తక్షణ విడాకుల పద్ధతిని కొనసాగనివ్వకపోతే భర్తలు భార్యలను వదిలించుకోవాలనుకుంటే, వారిని చంపి వేయడం లేదా సజీవ దహనం చేయడం లాంటి చట్ట వ్యతిరేకమైన, నేరపూరితమైన చర్యలకు పాల్పడవచ్చు' అని కూడా అఫిడవిట్‌లో వాదించింది.

అయితే 'తక్షణ విడాకుల' సంగతి అలా ఉంచితే, భారత దేశంలో ముస్లింలు ఒక రకమైన అభద్రతా భావాన్ని కలిగి ఉన్నారన్న మాట వాస్తవం. ఆధునిక భారతదేశ చరిత్రలో హిందూ-ముస్లింల మధ్య జరిగిన ఘర్షణలు ప్రధాన భాగాన్ని ఆక్రమిస్తాయి. బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్రం పొంది భారత్, పాకిస్తాన్‌లుగా విడిపోయినప్పుడు 1940వ దశకంలో జరిగిన హిందూ-ముస్లిం మత కల్లోలాలలో పది లక్షల కంటే ఎక్కువ సంఖ్యలో ముస్లింలు మరణించారు. స్వాతంత్రం పొందిన తర్వాత పాకిస్తాన్ ముస్లిం దేశంగా ప్రకటించుకుంది. బహుళజాతి వ్యవస్థగా మనగలిగిన భారతదేశం మత రహిత రాజ్యాంగా తనను తాను పిలుచుకుంది. ఏ మతాన్ని ఆచరించినా, అందరూ సమానమేనని

రాజ్యాంగం ద్వారా వాగ్దానం చేసింది. మత పరమైన మైనార్టీలలో దేశంలో అతిపెద్దది ముస్లిం సమాజమే. దేశ జనాభాలో ముస్లింలు 14 శాతం ఉంటారు. బిజెపి పార్టీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి ముస్లింలు తీవ్రమైన అభద్రతా భావంలో బతుకుతున్నారు. ముస్లింలకు గొడ్డు మాంసం ప్రధానమైన ఆహారం. బిజెపి అధికారంలోకి వచ్చాక చాలా రాష్ట్రాలు ఆవు మాంసం అమ్మడాన్ని నిషేధించాయి. ఎక్కువ జనాభా కలిగిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో పశువధ శాలలపై ప్రభుత్వ బలగాలు దాడి చేసి బీభత్సం సృష్టించారు. ముస్లింలైన నేరానికి వారు ఆవు మాంసం కలిగి ఉన్నారని నేరం మోపి దారుణంగా హింసించారు. హతమార్చారు. మాంస విక్రయమే ఓ పెద్ద పరిశ్రమ. ఆ పరిశ్రమలో చాలా మంది ముస్లింలే ఉపాధి పొందుతారు. వారి ఉపాధికి ఎసరు పెట్టింది బిజెపి ప్రభుత్వం. వేల సంఖ్యలో ముస్లింలు తమ జీవనాధారం కోల్పోయారు.

భారత జాతీయ కాంగ్రెస్‌కు ఒకప్పుడు ముస్లింల మద్దతు బాగానే ఉండేది. 1985లో రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు విడాకులు ఇవ్వబడ్డ ముస్లిం మహిళ షాబానాకు నెలకు కొంత భరణం ఇవ్వాలని సుప్రీంకోర్టు రూలింగ్ ఇచ్చింది. విడాకులు తీసుకున్న ముస్లిం భర్త తన మాజీ భార్యకు భరణం ఇవ్వాల్సిన అవసరం లేదని, విడాకుల తర్వాత ఆ ముస్లిం మహిళ బంధువుల, స్వచ్ఛంద సంస్థల దయా దాక్షిణ్యాల మీద ఆధారపడడం తప్పులేదని పార్లమెంట్‌లో చట్టం చేయించి సుప్రీంకోర్టు తీర్పును నిర్వీర్యం చేశాడు రాజీవ్ గాంధీ. ఈ తప్పుడు చర్య ద్వారా ముస్లిం ఓటు బ్యాంకును కాపాడుకొన్నానని భావించి ఉండవచ్చు గాని, ముస్లిం మహిళల విషయంలో తీవ్రమైన అన్యాయం చేసిన వ్యక్తిగా రాజీవ్ గాంధీ చరిత్రలో మిగిలిపోయాడు. ఈ చర్యవల్ల మెజారిటీగా ఉన్న హిందూ సమాజం కాంగ్రెస్‌కు దూరమవడం ప్రారంభమైంది. విడాకులు ఇవ్వబడిన స్త్రీ ఉదర పోషణ బాధ్యత ఏకపక్షంగా విడాకులు ఇచ్చిన పురుషునిపై ఉంచకుండా తాను బతుకు వెళ్లదీయడం కోసం పలుచోట్ల ప్రాధేయపడుతూ తిరగాల్సిన ఆవశ్యకత కల్పించాడు ఆ ప్రధాన మంత్రి.

'తక్షణ విడాకుల' పద్ధతిని ముస్లిం మహిళలు తీవ్రంగా వ్యతిరేకించారు. 'భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్' సంస్థవారు 2014లో నిర్వహించిన సర్వేలో 10 రాష్ట్రాల నుండి పాల్గొన్న 4,700 మంది ముస్లిం మహిళలలో 90 శాతం కంటే ఎక్కువ మంది 'తక్షణ విడాకుల' పద్ధతి పరమ కిరాతకమని నిరసించారు.

సుప్రీంకోర్టులో దావా వేసిన పిటిషనర్‌లలో 35 ఏళ్ల షయారాబాను ఒకరు. ఆమె భర్త అలహాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారి. వారిది 13 ఏళ్ల వైవాహిక జీవితం. ఓ తెల్లని కాగితంపై మూడు సార్లు తలాఖ్ రాసి, వారి ముగ్గురు పిల్లలను తీసుకొని ఆమె మానాన ఆమెను వదిలేసి వెళ్లిపోయాడు. ఆ తర్వాత ఆమె ఎలా బతకాలి అని ముస్లిం మత పెద్దలు ఆలోచించలేదు.

ఇష్రత్ జహన్ మరొక పిటిషనర్. 15 ఏళ్లుగా ఆమెకు భర్తగా ఉన్న అతను సంపాదన కోసమని దుబాయ్ వెళ్లాడు. కొన్నాళ్ల తర్వాత దుబాయ్ నుండే ఫోన్ ద్వారా తలాఖ్ చెప్పేసి నీకు నాకు విడాకులు అయిపోయాయి. ఇక నీమానాన నీవు బతకమన్నాడు. వివాహ బంధంలో పుట్టిన నలుగురు పిల్లలను మాత్రం దుబాయ్ పిలిపిం[illegible] జహన్‌కు ఎలాంటి భరణం ఇవ్వలేదు.

మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం 'తక్షణ [illegible] వ్యతిరేకంగా అత్యున్నత న్యాయస్థానంలో సవాలు చేసిన [illegible] పిటిషనర్ల వాదనను సమర్థించింది. ప్రభుత్వం తరఫు [illegible] ముకుల్ రొహత్గి ముస్లిం మహిళలు వివక్షకు గురవుతు[illegible] విడాకుల' ప్రహసనం ఇస్లాం సాంప్రదాయంలో భాగం [illegible] తెలిపాడు. అయితే, ముస్లిం మహిళలకు న్యాయం జరగ[illegible] కోశానా లేదు గాని, హిందూ సాంప్రదాయ వాదులను స[illegible] ఆతురత మాత్రం చాలా ఉందన్న విమర్శలు బాగా [illegible] వివాహం, విడాకులు, వారసత్వంలకు సంబంధించిన [illegible] ప్రాతిపదికన కాకుండా పౌరులందరికి సమానంగా [illegible] హిందూ సాంప్రదాయ వాదులు చాలా కాలంగా వాది[illegible] ప్రభుత్వం పనిగట్టుకొని ఈ సమస్యను లేవనెత్తింద[illegible] అవాస్తవం. సుప్రీంకోర్టులో కేసు విచారణకు వచ్చిం[illegible] అనుకూలంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరించింది. విడా[illegible] మహిళకు భరణం ఇవ్వాల్సిన అవసరం లేదు అని పార్ల[illegible] తెచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ వివాదం సుప్రీంకు వచ్చిన ఈ సం[illegible] అధికార పీఠంపై ఉండి ఉంటే పిటిషనర్‌లకు వ్య[illegible] ఉండేది లేదా మారిన పరిస్థితులకనుగుణంగా తటస్థ [illegible] ఉండేది. రాజ్యాంగంలో చెప్పబడిన అందరూ సమా[illegible] సూత్రానికి ఇది విరుద్ధమని ఐదుగురు న్యాయమ[illegible] ధర్మాసనం తీర్పు నిచ్చింది. అంతర్జాతీయ మానవ [illegible] ఖురాన్‌లో చెప్పబడిన ధార్మిక నియమాలకు భారత [illegible] బడుతున్న తక్షణ విడాకుల పద్ధతి పూర్తిగా వ్యతిరే[illegible] ఉటంకించారు. తమ తీర్పులో న్యాయమూర్తులు అం[illegible] కూడా వివరించారు. ఈజిప్టు, పాకిస్తాన్, టర్కీ, ఆగ్[illegible] ఆసియా దేశాలు 'ముమ్మారు తలాఖ్' పద్ధతిని ర[illegible] దేశాలైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఈజిప్టు, [illegible] ఇరాక్, జోర్డాన్, లెబనాన్, లిబియా, మొరాకో, [illegible] టునీషియా, మెమన్ దేశాలు ఈ పద్ధతికి వ్యతిరేక [illegible] చేశాయి.

ఇది పితృస్వామిక వ్యవస్థ. ముస్లిం సమాజ[illegible] పురుషాధిక్య సమాజం. సుప్రీంకోర్టు తీర్పు పట్ల భార[illegible] ఎంత సంబరపడినప్పటికి ఆ సంతోషం ఎంతకా[illegible] ఖరా ఖండిగా చెప్పలేం. దేశంలోని ముస్లింలలో [illegible] సున్నీ హనాఫి తెగకు చెందినవారు. మిగతా 10 శా[illegible] – హదీస్, షఫియాస్ సాంప్రదాయాన్ని పాటించే వా[illegible] సాంప్రదాయాలను పాటించే వాళ్లు 'ముమ్మా[illegible] సమర్థిస్తున్నారు. షఫియాలు ఈ విషయంలో స[illegible] తెలుపుతున్నారు. కొద్ది సంఖ్యలో ఉన్న అహ్లె – [illegible] వారు ఈ 'తక్షణ విడాకుల' పద్ధతి తప్పు అంట[illegible].

ఈ పరిస్థితిలో రాజకీయ సంకల్పం బలంగ[illegible] ఇచ్చిన ప్రశంసాత్మకమైన తీర్పు అమలయ్యేది.

(రచయిత రిటైర్డ్ ప్రిన్సి[illegible])

అక్టోబర్ విప్లవ శత జయంతి

జార్ ప్రభుత్వ అణచివేత, దోపిడీ పీడనలు, యుద్ధంలో లక్షలాది మంది రష్యన్లు మరణించడం వీటన్నిటి నుంచి బోల్షివిక్ పార్టీ నాయకత్వంలో రష్యన్ ప్రజలు సోషలిజం వైపు పయనించిన తీరును వివరిస్తున్నారు కొండూరు వీరయ్య

రష్యా 1914 వేసవిలో మొదటి ప్రపంచ యుద్ధంలో అడుగుపెట్టింది. ఆనాటికి రష్యాలోని ప్రధాన పరిశ్రమలన్నీ బ్రిటన్, ఫ్రాన్స్, బెల్జియం వంటి దేశాలకు చెందిన పెట్టుబడులతో సదుస్తున్నవే. ఖనిజ పరిశ్రమలో 72 శాతం పెట్టుబడులు ఫ్రాన్స్‌వే. చమురు బావులు, బొగ్గు గనుల్లోనూ ఇదే పరిస్థితి. జార్ ప్రభుత్వం బ్రిటన్, ఫ్రాన్స్‌ల నుండి పెద్ద మొత్తంలో అప్పులు సమీకరించింది. ఈ పరిస్థితుల్లో రష్యా సామ్రాజ్యాన్ని టర్కీ నుండి ఆస్ట్రియా వరకు విస్తరించడంతో పాటు ప్రపంచ మార్కెట్‌లో వాటా సంపాదించి లాభాలు గడించటానికి ఈ యుద్ధంలో శక్తివంతమైన బ్రిటన్, ఫ్రాన్స్‌లతో జతకట్టాలని జారిస్టు రష్యా పాలకవర్గం భావించింది. యుద్ధం ముగిసేసమయానికి జార్ సామ్రాజ్యం చరిత్రపుటల్లో భాగమైంది. యుద్ధావసరాలు తీర్చటానికి పెద్దఎత్తున ఆర్ధిక వనరులు, మానవ వనరులు సమీకరించాల్సి వచ్చింది. 1913 నాటికి 15 లక్షలుగా ఉన్న జార్ సైన్యం ఆ సంవత్సరం చివరకు యాభై లక్షలకు, 1914 -16 నాటికి కోటి 44 లక్షలకు చేరింది. యుద్ధం ముగిసే సమయానికి 20 లక్షల మంది రష్యన్లు శత్రుదేశాలకు బందీలుగా దొరికిపోతే మరో 25 లక్షల మంది యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. పాలకవర్గాల ప్రయోజనాల కోసం లక్షలాదిమంది ప్రజల ప్రాణాలు ఫణంగా పెట్టడంతో ప్రజల్లో జార్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత కురవటానికి సిద్ధమైన నిండు మేఘంలా గూడుకట్టుకోసాగింది.

పారిశ్రామికోత్పత్తి 1913తో పోలిస్తే ఏడు రెట్లు పడిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో పంటలు దున్నాల్సిన గుర్రాల్లో 40 శాతం యుద్ధరంగంలో సైన్యాన్ని మోస్తున్నాయి. ఉపకరణాల కొరతతో 15 శాతం సాగు భూమి బీడుగా మారింది. వ్యవసాయోత్పత్తి 38 శాతం పడిపోయింది. ఉన్న కొద్ది పాటి ఆహార ధాన్యాలు యుద్ధరంగంలో ఉన్న సైనికుల ఆకలి తీర్చడానికి కేటాయించడంతో దేశం ఆకలి కేకలతో పిక్కటిల్లింది. దైనందిన ఆహార ధాన్యాల కొరతతో ధరలు ఏడు శాతం పెరిగాయి. సాధారణ ప్రజల ఆహార ధాన్యాల వినియోగం 37 శాతం పడిపోయింది. 1905 నాటికి 1200 డాలర్లుగా ఉన్న తలసరి వార్షిక ఆదాయం (1990 సంవత్సరం నాటి జాతీయ ఉత్పత్తిని ప్రామాణికంగా తీసుకుని వేసిన అంచనాల ప్రకారం) 1915 నాటికి ఎనిమిది వందల డాలర్లకు పడిపోయింది. గ్రామీణ యువకులంతా సైన్యంలో చేరడంతో గ్రామసీమల్లో వ్యవసాయానికి అవసరమైన శ్రమ శక్తి కూడా కరువైంది. పని చేయగలిగిన జనాభాలో 37 శాతం సైనికులుగా మారారు. పోలండ్‌కు బైలోరుస్, లాత్వియా, లిథుయేనియా, ఎస్టోనియాలు సరిహద్దు రాష్ట్రాలు కావటంతో ఈ ప్రాంతాలు ప్రధాన యుద్ధరంగంగా మారాయి. టానెన్‌బర్గ్‌లో జార్ సైన్యాలతో తలపడిన జర్మనీ సైన్యాలు 90 వేలమంది జార్ సైన్యాన్ని యుద్ధఖైదీలుగా బంధించాయి. ఈ యుద్ధంలో మరో లక్షా పాతికవేల మంది క్షతగాత్రులయ్యారు. మసూరియా సరస్సు వద్ద జరిగిన మరో పోరాటంలో 40 వేల మంది రష్యా సైన్యం ప్రాణాలు కోల్పోగా లక్షల మంది క్షతగాత్రులయ్యారు. జార్ సైన్యం 1916 నాటికి యుద్ధం కొనసాగించే శక్తిని కూడా కోల్పోయింది. ప్రతిష్టాత్మకమైన ఆస్ట్రియా నగరం గలీషియాను ఆక్రమించి ఎనిమిది నెల్లపాటు తమ అజమాయిషీలో నిలుపుకోగలగటం జార్ సైన్యాలకు కొంత ఊపిరి పోసింది. జారిస్టు సైన్యాల ధాటికి నిలబడలేని ఆస్ట్రియాకు మద్దతుగా జర్మనీ సైన్యాలు గలీషియాను స్వాధీనం చేసుకున్నాయి.

యుద్ధంలో ప్రవేశించిన మొదటి సంవత్సరంలోనే దాదాపు ఐదు లక్షల మంది రష్యా సైన్యం శతృశిబిరంలో చేరిపోవడమో ఆస్ట్రియా, హంగరీల్లో యుద్ధ ఖైదీలుగా లొంగిపోవడమో జరిగింది. పోలండ్ సరిహద్దుల వరకు చేరుకున్న జర్మనీ సైన్యాలను అడ్డుకోవటానికి అవసరమైన కనీస మందుగుండు సామాగ్రిని కూడా సమకూర్చలేని స్థితిలో ఉన్న జారిస్టు రష్యా సరికొత్త వ్యూహానికి తెరతీసింది. శతృసైన్యాల పురోగమనాన్ని అడ్డుకునే లక్ష్యంతో రష్యా సైన్యాధ్యక్షుడు నికొలాయ్ ఇయానుష్కెవిచ్ స్కోర్చ్‌డ్ ఎర్త్ విధానానికి తెరతీశాడు. శతృసేనల పురోగతిని ఆటంకపర్చేందుకు కందకాలు తవ్వటం, పంటలు కాల్చేయటం, ఊళ్లు ఖాళీ చేయటం, రైల్వే లైన్లు ధ్వంసం చేయటం, నగరాలకు నగరాలు కాల్చి బూడిద చేయటం ఈ విధానంలో కొన్ని ఎత్తుగడలు. రష్యా సరిహద్దుల్లోకి దూసుకొస్తున్న జర్మనీ సైన్యాన్ని నిలువరించే లక్ష్యంతో ఆరు వందల మైళ్ల పొడవునా ఊళ్లకు ఊళ్లే ఖాళీ చేయించి దక్షిణం దిక్కుకు తరలించింది. అధికారిక అంచనాల ప్రకారమే ఈ విధంగా ఊళ్లొదిలి వెళ్లిన వారి సంఖ్య 10 కోట్లు. హాబ్స్‌బర్గ్ (ఆస్ట్రియా) సామ్రాజ్యానికి చరమగీతం పాడిన 1916 యుద్ధంలో 14.22 లక్షల మంది రష్యా సైనికులు చనిపోయారు. 1910-1914 మధ్య తీవ్రమైన కరువు కాటకాలతో కోటీ ముప్పై లక్షల మంది చనిపోయారని పరిశోధకుల అంచనా.

యుద్ధావసరాల కోసం అదనపు నోట్లు అచ్చు వేయడంతో రష్యా ఆర్థిక వ్యవస్థలో కరెన్సీ మోతాదు ఐదున్నర రెట్లు పెరిగింది. పెద్దఎత్తున ప్రజలు పట్టణ ప్రాంతాలకు వలస రావడంతో నిత్యావసర వస్తువుల ధరలకు రెక్కలొచ్చాయి. ఇళ్ల అద్దెలు పెరిగాయి. తూర్పు రాష్ట్రాల్లో ఉప్పెనలా వస్తున్న వలసలతో తలెత్తే సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించటానికి ఈ వలసవాసులను పొరుగు రాష్ట్రాలకు బదిలీ చేయాలని జార్ ప్రభుత్వం నిర్ణయించింది.

మొదటి ప్రపంచ యుద్ధం గ్రామీణ రష్యాలో కొన్ని మహత్తరమైన మార్పులకు పునాదులు వేసింది. అత్యధిక సంఖ్యలో పురుషులు యుద్ధావసరాలు సమకూర్చడంలో భాగస్వాములు కావడంతో

వ్యవసాయం, కుటుంబ యాజమాన్యం, ఆర్థిక వ్యవహారాల భారం, బాధ్యత మహిళలపై పడింది. ప్రపంచ యుద్ధంలో రష్యా భాగస్వామ్యం దేశీయంగా మహిళ ఆర్థిక సామాజిక రాజకీయ శక్తి సామర్థ్యాలు పెంపొందించుకునే అవకాశం కల్పించింది. విప్లవకాలంలో మహిళల సమీకరణ, నాయకత్వ సామర్థ్యాలకు పునాదులు వేసింది యుద్ధం. యుద్ధంలో రష్యా జోక్యం గ్రామీణ ఆర్థిక వ్యవస్థల్లో అనేక మార్పులకు నేపథ్యాన్ని కల్పించింది. రాజకీయ పరిణామానికి సంబంధించిన డిమాండ్లను సార్వత్రిక డిమాండ్లుగా మార్చిన కాలం కూడా ఇదే.

ప్రజాందోళనలు, ఉద్యమాలను అణచివేసే లక్ష్యంతో 1914 జూలై 16న యావత్ దేశాన్ని సైనిక నియంతృత్వ పాలన కిందకు తెస్తూ జార్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అంతర్గత భద్రతా వ్యవహారాల మంత్రి నికొలాయ్ మక్లకోవ్ పౌర హక్కులపై దాడికి నాయకత్వం వహించాడు. పౌర పరిపాలన విభాగాలు తీసుకునే ఏ నిర్ణయాన్నైనా రద్దు చేయగల సంపూర్ణ అధికారం సైనిక విభాగాలకు కట్టబెట్టబడింది. అప్పటికే రెక్కలు తెగిన పక్షిలా మారిన డ్యూమా యుద్ధవాతావరణంలో మరింత బలహీనపడింది. యుద్ధ సమయంలో ఆర్థిక వనరులు సమకూర్చుకోవడానికి జార్ ప్రభుత్వం అనేక సార్లు పన్నులు పెంచింది. యుద్ధ నిర్వహణ, యుద్ధ బడ్జెట్ వంటి కీలక అంశాలు నిర్ణయించడంలో డ్యూమా పాత్ర నామమాత్రమైంది. కేవలం బడ్జెట్‌కు ఆమోదముద్ర వేయడానికి నాల్గో డ్యూమా 1915 జనవరి 27-29లల్లో మూడు రోజులు మాత్రమే సమావేశమైంది. 1907లో స్టోలిపిన్ అమలు చేసిన ఓటుహక్కు సంస్కరణలు 1915 నాటికి పూర్తి ప్రభావాన్ని చూపించాయి. నాల్గో డ్యూమాలో అల్పసంఖ్యాక జాతుల నుండి ఒక్క సభ్యుడు కూడా లేడు. ఆస్తిహీన వర్గాల నుండి కూడా ఒక్క ప్రతినిధి లేకుండా జార్ ప్రభుత్వం సైంధవ పాత్ర పోషించింది. బూర్జువా ప్రజాతంత్ర సంస్కరణల పట్ల ఆశాభావంతో ఉన్న మధ్యతరగతి, పెటీ బూర్జువా తరగతుల ఆశలు ఈ పరిణామాలతో అడియాశలయ్యాయి. అంతర్గత భద్రతకు ప్రమాదంగా భావించిన ఉక్రెయిన్, పోలిష్, యూదు జాతుల ప్రతినిధుల, నాయకులపై నిర్బంధం పెరిగింది. దీంతో యూరోపియన్ దేశాలన్నింటా ఈ మైనారిటీ జాతులకు చెందిన నాయకులు మిలిటెంట్లుగా మారారు.

అప్పటి వరకు సైనిక నిఘా నీడ సోకని రాష్ట్రాలు సైతం పరాజితులైన రష్యన్ సైన్యం పలాయనం చిత్తగిస్తున్న సమయంలో సరిహద్దు రాష్ట్రాల తరహాలోనే ప్రజల జీవితం సైనిక పదఘట్టనల నడుమ నలిగింది. 1915, 16 సంవత్సరాల్లో యాభై లక్షల మంది సరిహద్దు రాష్ట్రాల నుండి వలస వెళ్లారు. దీంతో స్థానిక జీవనోపాధి, వనరులపై విపరీతమైన పోటీ పెరిగింది. దీంతో పౌర జీవనాన్ని సైనిక నిఘా కిందకు తెస్తూ జార్ ప్రభుత్వం కొత్త ప్రయోగాలకు తెరతీసింది. తాత్కాలిక సైనిక సెన్సార్ చట్టం రూపంలో పత్రికా రంగం, పోస్టల్ సేవలపై నిఘా పెట్టింది. యుద్ధ రంగం నుండి సైన్యం కుటుంబ సభ్యులకు రాసే లేఖలను తనిఖీ చేయసాగింది. జార్ వ్యతిరేక ఆలోచనలు, అభిప్రాయాలు వ్యక్తం చేసే సైనికుల కదలికలపై ఆంక్షలు విధించింది యుద్ధ పరాజయాలు, దేశీయ ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో గొంతువిప్పుకుంటున్న రాజకీయ అసంతృప్తిని అణచివేసేందుకు పౌర జీవనాన్ని సైతం సైనిక పర్యవేక్షణ పరిధిలోకి తెచ్చింది జార్ ప్రభుత్వం. బహుళజాతి సమ్మేళనమైన రష్యాలో ఈ తరహా జాతి వివక్ష, జాతి అణచివేత విధానాలు అల్పసంఖ్యాక జాతి ప్రజలు రాజకీయంగా సంఘటితమయ్యేలా పురికొల్పాయి.

మొదటి ప్రపంచ యుద్ధం రష్యా సామాజిక జీవితంలో పెను మార్పులకు తెరతీసింది. భారీ సంఖ్యలో సైన్యం బలవటాన్ని ప్రశ్నిస్తూ దేశీయంగా రాజకీయ ప్రజాస్వామిక సమీకరణలు పుంజుకున్నాయి. ఈ క్రమంలోనే పరాజయంపాలై తిరిగి వచ్చిన సైనికులతో పాటు యుద్ధఖైదీలకు కనీస పౌరహక్కులు, పునరావాస చర్యలు [illegible] విశ్వాసపాత్రమైన ప్రభుత్వం, రాజకీయ, మతపరమైన అల్పసంఖ్యాక తరగతులకు కనీస రాజకీయ స్వాతంత్ర్యం, మైనారిటీ జాతులపై విధించిన నియంత్రణలు రద్దు, స్థానిక స్వపరిపాలన సంస్థల స్వయం ప్రతిపత్తి వంటి డిమాండ్లు ముందుకు వచ్చాయి. ఇంకా చెప్పాలంటే 1905 అక్టోబరు ప్రణాళిక సారాంశాన్ని జార్ చక్రవర్తి ఆమోదించి అమలు జరపాలనే డిమాండ్లు రాజకీయ సమీకరణకు కేంద్రమయ్యాయి. కానీ ఈ రాజకీయ కార్యాచరణకు ఒక పరిమితి ఉంది. అఖండ రష్యా సామ్రాజ్యం రష్య[illegible] జాతీయాధిపత్యాన్ని కొనసాగించాలన్న విషయంలో మితవాద, ఉదారవాద ప్రజాతంత్రవాదుల మధ్య ఉన్న అభిప్రాయ బేధాలు నామమాత్రమే. దీనికి భిన్నంగా పార్లమెంట్‌లో (డ్యూమా) యుద్ధ బడ్జెట్‌కు వ్యతిరేకంగా బోల్షివిక్ ప్రతినిధులు మాత్రమే ఓటు చేశారు. దేశ ద్రోహులన్న ముద్ర వేసి బోల్షివిక్కులను పెద్దఎత్తున ఖైదు చేసింది జార్ ప్రభుత్వం. ఈ [illegible] అణచివేతతో విసుగు చెందిన ప్రజానీకానికి దైనందిన సమస్యలే [illegible] యుద్ధ వ్యతిరేకత మౌలిక రాజకీయ అంశంగా మారింది. దీనిని సద్వినియోగం చేసుకున్న బోల్షివిక్కు పార్టీ యుద్ధం-శాంతి ప్రధాన రాజకీయ నినాదంగా మార్చింది.

ఈ సమయంలోనే ముందుగా చెప్పుకున్నట్లు పెరిగిన ధరలతో ఆహార సమస్య ముందుకొచ్చింది. ప్రధాన నగరాలన్నింటా రొట్టె కోసం పెద్దఎత్తున క్యూలు కట్టారు. 1916 డిశంబరు, 1917 జనవరి [illegible] పెరిగిన చలిబారిన పడకుండా నెగళ్లు వేసుకునేందుకు [illegible] బొగ్గు కూడా కరువైంది. రాజకీయంగా సమరశీలమైన బోల్షివిక్ [illegible] ప్రభావంలో ఉన్న పెట్రోగ్రాడ్ కార్మికులు ఈ పరిస్థితుల [illegible] 1917 జనవరి, ఫిబ్రవరిలో ఆందోళనకు దిగారు. [illegible] పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని, [illegible] పరిశ్రమలను తెరిపించాలని, ఉద్యోగాల నుండి తొలగించబడిన కార్మికులను పునర్నియమించాలని తక్షణ నిర్దిష్ట నినాదాలతో పుటిలోవ్ ఫ్యాక్టరీ కార్మికులు ఫిబ్రవరి 22న సమ్మెకు దిగారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వస్త్రపరిశ్రమలో పని చేస్తున్న వేలాది [illegible] మహిళా కార్మికులు సమ్మెకు దిగారు. తమకు సంఘీభావంగా [illegible] మిగిలిన పెట్రోగ్రాడ్ కార్మికులను ఆహ్వానించారు. ఫిబ్రవరి 25 [illegible] రెండు లక్షల మంది సమ్మెలో భాగస్వాములయ్యారు. [illegible] నిరవధిక సమ్మె సాగింది. పెట్రోగ్రాడ్ స్థంభించింది. [illegible] రంగాల్లో పని చేస్తున్న కార్మికుల్లో 86 శాతం [illegible] పాల్గొన్నారని ఒక అంచనా. ప్రభుత్వం స్పందించకపోవటం[illegible] చేస్తున్న కార్మికులు డ్యూమా ముందు నిరసన ప్రదర్శనకు పిలుపు[illegible] దీన్ని ఎదుర్కోవటానికి ప్రభుత్వం పెద్దఎత్తున సైనిక [illegible] రంగంలోకి దించింది. రిజర్వు సైనిక బలగాలు [illegible] కార్మికులతో కలిసి కదం తొక్కాయి. కార్మికులు, [illegible] ఐక్య సంఘటన ముందు జార్ తొత్తులైన పోలీసు [illegible] చేయలేకపోయింది. పెట్రోగ్రాడ్‌లో జార్ ప్రభుత్వం [illegible] ప్రభుత్వం అవతరించింది. పెరుగుతున్న రాజకీయ [illegible] సామాజిక అస్థిరతగా మారకుండా నిలువరించే లక్ష్యంతో [illegible] తాత్కాలిక చట్టసభను సమావేశ పర్చింది. ఈ తాత్కాలిక [illegible] తిరస్కరిస్తూ ఫిబ్రవరి 27న పెట్రోగ్రాడ్ కార్మికుల ప్రతినిధుల [illegible] అవతరించింది. ఈ ప్రతినిధుల సభే చరిత్రలో ప్రసిద్ధిగాంచిన [illegible] ప్రజా మద్దతు సమీకరించిన పెట్రోగ్రాడ్ సోవియట్.

1917 మార్చి 2 న జార్ చక్రవర్తి నికొలస్ 2 గద్దె దిగాడు. జార్ బంధువర్గం దేశపగ్గాలు పట్టుకోవటానికి ముందుకు రాలేదు. హటాత్తుగా దోపిడీ వర్గాల పాలన సాధనంగా ఉన్న రాజ్యం అంతర్థానమైంది. ఇటువంటి పరిస్థితి నుండి బయట పడటానికి కులీన వర్గాలు ఏకమై దోపిడీవర్గాల తాత్కాలిక ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని ముందుకు తెచ్చాయి. యువరాజు జి. ఇ. లువోవ్ నాయకత్వంలో మితవాదులతో కూడిన ప్రభుత్వం ఆరంగేట్రం చేసింది. అప్పటికి లువోవ్ అఖిల రష్యా జమిస్ట్వోవ్ యూనియన్ అధ్యక్షుడిగా ఉన్నాడు. జమిస్ట్వోవ్‌లు స్థానిక స్వయం పరిపాలన సంస్థలు. ప్రభుత్వం ప్రధాన సిబ్బంది యుద్ధ నిర్వహణలో నిమగ్నమై ఉండటంతో పౌర పరిపాలన బాధ్యత మొత్తం జమిస్ట్వోవ్‌లదే. అటుంటి సంస్థలకు అఖిల రష్యా నేతగా ఉన్న లువోవ్‌ను నూతన ప్రభుత్వాధినేతగా ఎన్నుకోవాలని పాలక వర్గాలు నిర్ణయించటం సహజమే. 1917మే వరకు కొనసాగిన ఈ ప్రభుత్వంలో కెరెన్స్కీ ఒక్కడే వామపక్ష వాదిగా ఉన్నాడు. లువోవ్ ప్రభుత్వంలోని మంత్రులందరూ వివిధ యుద్ధ నిర్వహణ, పర్యవేక్షణ కమిటీల్లో నాయకులుగా ఉన్నవాళ్లే కావటంతో అనివార్యంగా కొత్త ప్రభుత్వం కూడా యుద్ధోన్ముఖంగానే పరిపాలన సాగించింది.

మరోవైపున కార్మిక, సైనిక ప్రతినిధులతో మరో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. దీన్నే పెట్రోగ్రాడ్ సోవియట్ అని పిలుస్తున్నాము. ఈ రెండు తాత్కాలిక పరిపాలన వ్యవస్థలు పరస్పరం ఘర్షణ పడుతూ అక్టోబరు విప్లవం విజయవంతమయ్యే వరకు కొనసాగాయి. పెట్రోగ్రాడ్ సోవియట్ ఏర్పాటులో వివిధ స్రవంతులకు చెందిన వామపక్ష మేధావులు కీలక పాత్ర పోషించారు. మార్చి 1న అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పాటించాలని పెట్రోగ్రాడ్ సోవియట్ పిలుపునిచ్చింది. 1905 మార్చి1న రైతాంగ సమస్యలు పరిష్కరించమని జార్ చక్రవర్తి వద్దకు వెళ్లిన ప్రతినిధులపై కాల్పులు జరిపిన సంఘటనలో అశువులుబాసిన వారిని స్మరించుకుంటూ నాటి నుండీ విప్లవ శక్తులు పలు కార్యక్రమాలు జరుపుతూ వచ్చాయి. 1910 తర్వాత సంస్మరణ కార్యక్రమాలను ప్రభుత్వం నిషేధించింది. ఆ తర్వాత 1917 మార్చి1 పెట్రోగ్రాడ్ సోవియట్ ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించి సంస్మరణదినోత్సవానికి పిలుపునిచ్చింది. మొదటి ప్రపంచ యుద్ధంలో రష్యా సైనికుల బలిదానాలు, యుద్ధం పేరుతో దేశీయంగా పెరిగిన దోపిడీ, అణచివేత, ఆకలి, పంట పొలాల ధ్వంసం వంటి పరిణామాలతో ప్రజల్లో గూడుకట్టుకున్న ఆగ్రహాందోళనల ప్రదర్శనా వేదికగా సంస్మరణ దినోత్సవం మారింది. రష్యా కనీవినీ ఎరుగని స్థాయిలో సంఘటితమైన ప్రజావాహిని అన్ని ప్రధాన నగర వీధుల్లో కదం తొక్కటంతో తాత్కాలిక ప్రభుత్వానికి దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది.

మార్చి 1 మొదలైన ప్రజా సమీకరణ ఏప్రిల్ వచ్చేసరికి యుద్ధ వ్యతిరేక విశాల ప్రజా పోరాటంగా రూపు దిద్దుకుంది. దీనికి తోడు లువోవ్ ప్రభుత్వం స్థానిక సంస్థలను పాలకవర్గాల మిత్రులతో నింపే ప్రయత్నంతో స్థానిక పరిపాలన గందరగోళంగా మారింది. మరోవైపున జార్ ప్రభుత్వం పతనమైందన్న వార్త నిదానంగానైనా గ్రామీణ రష్యా అంతటా వ్యాపించింది. దోపిడీ ప్రభుత్వం పతనంగా, దోపిడీని పెంచి పోషించే ఆస్తి సంబంధాల పతనంగా గ్రామీణ ప్రజలు జార్ ప్రభుత్వ పతనాన్ని పరిగణించారు. భూస్వాములు, చర్చి, జార్ చక్రవర్తి భూములపై హక్కు సాధన 1905 రైతాంగ తిరుగుబాట్ల లక్ష్యం. నాటి అంతర్గత వ్యవహారాల మంత్రి స్టోలిపిన్ అమలు జరిపిన వ్యవసాయక సంస్కరణల ప్రభావం కూడా అదే. ఈ పరిస్థితుల్లో జార్ ప్రభుత్వం పతనంతో ప్రజల్లో నిద్రాణంగా దాగి ఉన్న భూకాంక్షకు రెక్కలొచ్చాయి. దోపిడీ కౌలు సంబధాల నుండి కౌలు రైతులు విముక్తి కావచ్చన్న ఆకాంక్ష ప్రబలింది. ఈ కాంక్షను ఆచరణ సాధ్యం చేసుకోవటానికి 1905 తరహాలో గ్రామీణ రైతాంగ సోవియట్‌లు ఏర్పడ్డాయి. రైతాంగ సోవియట్ల ప్రధాన నినాదం భూపంపిణీ. గ్రామీణ రైతాంగ మద్దతు ఆశించిన లువోవ్ ప్రభుత్వం భూసమస్యను పరిష్కరించే బాధ్యత రాజ్యాంగ పరిషత్‌కు అప్పగించ నున్నామని ప్రకటించింది. గ్రామీణ ప్రాంతంలో ప్రధానంగా రాజకీయ పలుకుబడి సోషలిస్టు రివల్యూషనరీ పార్టీది. భూసమస్య పట్ల బోల్షివిక్ పార్టీ అవగాహనకు సోషలిస్టు రివల్యూషనరీ పార్టీ అవగాహనకు మధ్య వ్యత్యాసం ఉంది. గ్రామీణ రైతాంగ సోవియట్లన్నీ ప్రధానంగా సోషలిస్టు రివల్యూషనరీ పార్టీ ప్రతనిధులతో నిండిపోయాయి. అక్కడక్కడా అడపాదడపా బోల్షివిక్కులకు స్థానం దక్కింది. ఈ పరిస్థితుల్లో రాజ్యాంగ పరిషత్ భూసమస్యను పరిష్కరిస్తుందన్న అంచనాకు వచ్చిన సోషలిస్టు రివల్యూషనరీ పార్టీ గ్రామీణ ప్రాంతాల్లో రాజ్యాంగ పరిషత్ సాధన నినాదం చుట్టూ రైతాంగాన్ని సమీకరించటం ప్రారంభించింది.

ఇటువంటి సయయంలో పెట్రోగ్రాడ్ సమీప గ్రామం ఉస్ట్ కు చెందిన రైతాంగ సోవియట్ "మేము కార్మిక, సైనిక ప్రతినిధులతో కూడిన సోవియట్ ప్రభుత్వానికి స్వాగతం పలుకుతున్నాము. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు అయ్యేవరకు మా పోరాటం కొనసాగిస్తామని హామీ ఇస్తున్నాము..." అని తీర్మానించగా కిన్షెమా ప్రాంతానికి చెందిన కొస్ట్రామా రైతాంగ సోవియట్ రాజ్యాంగ పరిషత్ డిమాండ్‌ను మరింత విపులీకరిస్తూ "రహస్య ఓటింగ్ ప్రాతిపదికన జరిగే ప్రత్యక్ష ఎన్నికల్లో సార్వత్రిక ఓటు హక్కు కల్పించే విధంగా రాజ్యాంగ పరిషత్ తీర్మానించేలా ఒత్తిడి తేవటానికి కార్మిక సైనిక సోవియట్ ప్రభుత్వానికి మద్దతిస్తాము" అని తీర్మానించింది. సమారాలో మార్చి చివరి వారంలో జరిగిన రైతాంగ సోవియట్ల మహాసభ రైతాంగ డిమాండ్లను మరింత విస్పష్టంగా ముందుకు తెచ్చింది. మహాసభ ఆమోదించిన తీర్మానంలో "మాతృదేశానికి అవసరమైన ఆహార ధాన్యాల సరఫరాకు, అంతర్గత శాంతి భద్రతలు కాపాడేందుకు, (రాజ్యాంగ పరిషత్ ద్వారా భూ సమస్యకు)చట్టబద్ధమైన శాశ్వత పరిష్కారం కనుగొనేంత వరకు సాగు భూమి లభ్యత సమస్యనెదుర్కొంటున్న రైతాంగానికి తాత్కాలిక పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలి, సాగు చేయని భూస్వాములు, రైతుల వద్ద ఉన్న వ్యవసాయ పరికరాలు గ్రామ కమిటీలకు అప్పగించటం ద్వారా సాగు చేసే రైతాంగం వినియోగానికి అందుబాటులో ఉంచాలి" అని తీర్మానించింది. భూమి సాగు చేయడానికి ఉపయోగించే గుర్రాలతో సహా అన్ని రకాల సాధన సంపత్తిని యుద్ధరంగానికి తరలించడం వల్ల సాగు కుదేలైంది. భూములు బీళ్లుబడ్డాయి. దీనికి తోడు దేశంలోని అన్ని ఇనుము ఉక్కు కార్ఖానాలు యుద్ధ సామాగ్రి తయారీలో నిమగ్నమయ్యాయి. వ్యవసాయోపకరణాలు ఉత్పత్తి చేసే సమయంలేదు. దాంతో కాలం చెల్లిన ఉపకరణాలతో సేద్యం చేయటం ఉత్పాదక సమస్యలకు దారితీసింది. ఈ పరిస్థితుల్లో సమారా రైతాంగ సోవియట్ల మహాసభ తీర్మానం వాస్తవిక సమస్యల ప్రతిబింబంగా ఉంది. ఈ తీర్మానం ముగింపులో ఇచ్చిన కరువు బారి నుండి రష్యా భూములను కాపాడుకుందాం అన్న నినాదం అటు రైతాంగ డిమాండ్లలో ఆర్థిక కోణాన్ని ముందుకు తీసుకురావడంతో పాటు జాతీయ అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవడం రైతాంగంపై జమిస్ట్వోవ్‌ల పలుకుబడిని కూడా రుజువు చేసే దృష్టాంతం.

పెరుగుతున్న రైతాంగ ఆందోళనలకు అడ్డు కట్ట వేయడానికి మార్చి

7న ద్యూమా ఆమోదించిన ఒక తీర్మానంలో " విదేశీ దాడుల నుండి దేశాన్ని కాపాడుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటూ కొత్త ప్రభుత్వం రూపురేఖల పట్ల ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను కూడా గమనంలోకి తీసుకుని సాధ్యమైనంత త్వరలో ప్రత్యక్షంగా జరిగే రహస్య ఎన్నికల్లో ఒక పౌరుడు ఒక ఓటు ప్రాతిపదికన సార్వత్రిక ఓటు హక్కుతో పాటు దేశ సరిహద్దుల్లో ప్రాణత్యాగానికి సిద్ధమైన సైనికులకు కూడా ఓటు హక్కు గ్యారంటీ చేసే విధంగా రాజ్యాంగ పరిషత్‌ను సమావేశ పరుస్తాం" అని తీర్మానించింది. అయితే రైతాంగానికి ప్రభుత్వం మీద ఉన్న ఆశలు ఎంతో కాలం కొనసాగలేదు. తాత్కాలిక ప్రభుత్వం వర్గ దృక్పథం కొద్దిరోజుల్లోనే బట్టబయలైంది. భూసమస్యను పరిష్కరించాల్సిన రాజ్యాంగ పరిషత్ ఊసు లేదు. కనీసం పడావుగా ఉన్న భూములపై సాగు హక్కులు దఖలు పర్చడానికి కూడా చర్యలు తీసుకోకపోవడం రైతాంగాన్ని బాగా నిరాశపర్చింది.

దేశ బహిష్కృతులై విదేశాల్లో ఉంటూ రష్యా విప్లవోద్యమానికి మార్గదర్శనం చేస్తున్న నాయకులందరూ రష్యా చేరుకోవాల్సిన సమయం ఆసన్నమైందని విదేశాల్లో నివసిస్తున్న విప్లవకారులతో ఏర్పాటైన కేంద్ర కమిటీ భావించింది. అందులో భాగంగా జర్మనీ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన రాబర్ట్ గ్రిమ్ ప్రతిపాదనను కేంద్ర కమిటీ ఆమోదించింది. ఈ ఒప్పందం కలిగించిన వెసులుబాటుతో మార్చి 31 జూరిచ్‌లో బయల్దేరి లెనిన్ ఏప్రిల్ 3న అర్ధరాత్రి పెట్రోగ్రాడ్‌కు చేరుకున్నారు. ఏప్రిల్4న జరిగిన కార్మిక, సైనిక ప్రతినిధుల అఖిల రష్యా మహాసభలో లెనిన్ ప్రసంగించాల్సి ఉంది. కానీ ప్రయాణం ఆలస్యం కావటం వల్ల రాతపూర్వక ఉపన్యాసాన్ని ప్రతినిధులకు పంపిణీ చేశారు. ఇదే తర్వాతి ఆర్నెల్ల కాలంలో విప్లవాన్ని బూర్జువా ప్రజాతంత్ర విప్లవ దశ నుండి సోషలిస్టు విప్లవం దిశగా నడిపించడానికి కావల్సిన వ్యూహం, ఎత్తుగడలతో నిండి ఉన్న ఏప్రిల్ థీసెస్.

తాత్కాలిక ప్రభుత్వానికి నాయకుడుగా ఉన్న లువోవ్ రష్యా పెట్టుబడిదారీ వర్గాల ప్రతినిధి. ఈ బూర్జువా వర్గం యుద్ధం ద్వారా తమ వర్గ ప్రయోజనాలు సాధించుకోవాలని చూస్తోంది. అందువల్లనే విపరీతంగా ధన ప్రాణ నష్టానికి లోనవుతున్నా ప్రపంచ యుద్ధం నుండి వైదొలగడానికి సిద్ధంకాలేదు. ఈ పరిస్థితుల్లో కార్మికవర్గం, దాని మిత్రులకు అధికారాన్ని బేషరతుగా బదిలీ చేయడం, యుద్ధంలో భాగంగా ఆక్రమించుకున్న భూభాగాల నుండి రష్యా సైన్యం వైదొలగడం, అన్ని రకాల పెట్టుబడిదారీ ప్రయోజనాలతో తెగతెంపులు చేసుకోవడం అన్న లక్ష్యాలపై ఆధారపడి మాత్రమే కార్మికవర్గం విప్లవ యుద్ధంలో అనుసరించబోయే రక్షణాత్మక వ్యూహం ఉండాలి. బూర్జువా ప్రభుత్వ తప్పుడు ప్రచారంతో ప్రభావితులై యుద్ధంలో భాగస్వాములు కావడం సముచితమే అని భావిస్తున్న నిజమైన విప్లవకారుల అవగాహనలోని లోపాన్ని ఎత్తి చూపి వారిని మేల్కొల్పాలి. దేశీయ పెట్టుబడిదారీ వర్గ ప్రయోజనాలు, యుద్ధ ఫలితాల మధ్య ఉన్న బాదరాయణ సంబంధాన్ని వివరించి బూర్జువావర్గాన్ని అధికారం నుండి దించకుండా యుద్ధంలో కార్మిక, కర్షక, సైనిక ప్రయోజనాలు కాపాడలేమన్న వాస్తవాన్ని ప్రచారం చేయాలి. దేశంలో కొనసాగుతున్న తొలి దశ విప్లవంలో కార్మిక, కర్షక వర్గాలకు ఉండాల్సినంత వర్గ చైతన్యం లేకపోవడంతో అధికారం బూర్జువావర్గం చేతుల్లోకి జారిపోయింది.

విప్లవం, రెండో దశలోనైనా అధికారాన్ని బూర్జువా వర్గం నుండి కార్మికులు, కర్షకులు హస్తగతం చేసుకోవాలి. అన్నిరకాల వాగ్దానాలను ఉల్లంఘించిన బూర్జువా ప్రభుత్వానికి ఎటువంటి మద్దతు అందించరాదు. ప్రస్తుతం పని చేస్తున్న సోవియట్లలో (బోల్షివిక్)విప్లవకారుల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. మితవాదులు, పెటీ బూర్జువాల ఆధిపత్యం ఎక్కువగా ఉంది. అందువల్ల నిజమైన విప్లవానికి ప్రజలను సన్నద్ధం చేయలేకపోతున్నాము. ఈ పరిస్థితుల్లో సోవియట్లలో ఆధిపత్యం వహిస్తున్న రాజకీయ పక్షాల ఎత్తుగడల్లో ఉన్న లోపాలు, పొరపాట్లు ఓపిగ్గా ఎత్తి చూపాలి. కార్మిక కర్షక సైనిక సోవియట్లే భవిష్యత్ పరిపాలన విభాగాలన్న ప్రాధాన్యతను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలి. బోల్షివిక్కులు మైనారిటీగా ఉన్నంతకాలం మొత్తం రాజ్యాధికారం కార్మిక ప్రతినిధుల సోవియట్లకు బదిలీ చేయాలన్న నినాదాన్ని ప్రచారం చేయాలి. పార్లమెంటరీ రిపబ్లిక్ స్థానంలో కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక రిపబ్లిక్ సాధనకై పోరాటాన్ని ఉధృతం చేయాలి. వ్యవసాయ కార్మిక ప్రతినిధుల ద్వారా వ్యవసాయ కార్యక్రమాన్ని ముందుకు తీసుకురావాలి.

భూములు జాతీయం చేయాలి. జాతీయం చేయబడ్డ భూములను రైతు, వ్యవసాయ కార్మిక సోవియట్ల ద్వారా పంపిణీ చేయాలి. [illegible] కార్మిక సోవియట్ల ఆధీనంలో నడిచేలా సహకార వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటు చేయాలి. సోషలిస్టు విధానాలు అమలు చేయటం తక్షణ లక్ష్యం కాదు. ఉత్పత్తి, పంపిణీని కార్మిక సోవియట్ల ఆధీనంలోకి తేవడమే [illegible] లక్ష్యం. ఈ లక్ష్యాల సాధన కోసం తక్షణమే పార్టీ మహాసభ నిర్వహించాలి. ఈ మహాసభలో పార్టీ పేరు మార్చడం, సామ్రాజ్యవాద యుద్ధం పట్ల పార్టీ వైఖరిని స్పష్టం చేయటం, రాజ్యాంగ యంత్రం పట్ల మన వైఖరి స్పష్టం చేయడం, మారిన పరిస్థితుల్లో పార్టీ కార్యక్రమాన్ని తాజాపరచుకోవడం ఎజెండాగా ఉండాలి. ఈ లక్ష్యాలతో లెనిన్ ప్రతిపాదించిన ఏప్రిల్ థీసెస్ తర్వాతి కాలంలో విప్లవగమనాన్ని నిర్దేశించింది.

విప్లవ సాధన పట్ల కార్మికవర్గ చైతన్యాన్ని పెంపొందించే క్రమంలో లెనిన్ వరుసగా విప్లవ పరిణామాలు, నేపథ్యాలు, వాటి తాత్విక భూమిక గురించి మార్క్సిస్టు దృక్కోణం నుండి వ్యాఖ్యానించాడు. ఇందులో భాగంగా ద్వంద్వ పరిపాలనా కేంద్రాల గురించి ప్రావ్దా లో రాసిన వ్యాసంలో దిగువ నుండి ప్రజల భాగస్వామ్యంతో పుట్టుకొచ్చిన కార్మిక కర్షక సైనిక సోవియట్లను 1871లో పారిస్ కమ్యూన్ సందర్భంగా విప్లవకారులు ముందుకు తెచ్చిన ప్రత్యామ్నాయ ప్రభుత్వ [illegible] పిలుపునిచ్చాడు. బూర్జువా రాజ్యాంగ యంత్రాన్ని సంస్కరించాలన్న [illegible] నినాదాన్ని ఖండిస్తూ అటువంటి రాజ్యాంగ యంత్రాంగాన్ని పూర్తిగా కూలదోసి కార్మిక కర్షక, సైనిక, వ్యవసాయ కార్మికులతో కూడిన ప్రజాతంత్ర రాజ్యాంగ వ్యవస్థలను ఉనికిలోకి తేవాలని ప్రతిపాదిస్తూ కార్మిక, కర్షక, సైనిక, వ్యవసాయ కార్మిక సోవియట్లకు విప్లవ [illegible] నేపథ్యాన్ని అందించడం ద్వారానే తాత్కాలిక బూర్జువా ప్రభుత్వాన్ని కూలదోయడం సాధ్యమవుతుందని లెనిన్ ఈ వ్యాసంలో [illegible] పద్దాడు. నిజమైన విప్లవానికి అవరోధంగా మారే ధోరణుల [illegible] ముందుకు తెచ్చి వారి మద్దతుతో బోల్షివిక్ సూత్రాలు ప్రాతిపదికగా కార్మికవర్గ విప్లవ పార్టీని పునర్నిర్మించాలని లెనిన్ పిలుపునిచ్చాడు. ఈ క్రమంలోనే బోల్షివిక్ పార్టీ శాంతి, భూమి, ఆహారం అన్న మౌలిక నినాదాలను రాజకీయ నినాదాలుగా మలిచింది. ఈ [illegible] నుండి అక్టోబరు మధ్య కాలంలో పెట్రోగ్రాడ్ మొదలు గ్రామీణ [illegible] వరకు విస్తరించి ఉన్న బూర్జువా రాజ్యాంగ యంత్రాన్ని [illegible] చేసింది. ప్రత్యామ్నాయ ప్రభుత్వ నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేసుకుంటూ వచ్చింది.

(రచయిత వ్యవసాయ కార్మిక సంఘం
అఖిల భారత వర్కింగ్ కమిటీ సభ్యుడు)

భద్రతను తుంచేసిన నూతన పెన్షన్ విధానం

ప్రభుత్వ రంగంలో పనిచేసి పదవీ విరమణ పొందిన తరువాత జీవన భద్రత కోసం ఇచ్చే పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం తుంచేయడం అంటే జీవించే హక్కును కాలరాయడమే అవుతుందని అంటున్నారు సతీష్ బైరెడ్డి

భారతదేశ ఆర్థికాభివృద్ధి శరవేగంతో దూసుకుపోతుంది, నవ భారత నిర్మాణం జరగబోతుంది, ప్రపంచమంతా మనవైపే చూస్తుంది, అగ్రదేశాల సరసన సరిసమానంగా నిలవబోతుందని ఆ పార్టీ, ఈ పార్టీ అనక అన్ని పాలక పక్షాలు పదేపదే చెబుతూ ఉన్నాయి. 1990ల నాటి నుండి ఉధృతంగా మొదలైన పునాదిరంగ సంస్కరణలు భారతదేశ రూపురేఖల్ని మార్చివేసి ప్రజా జీవితాన్ని సుఖమయం చేస్తాయని, అభివృద్ధి ఫలాలు అందరికి అందుతాయని ప్రచారం చేస్తూ వస్తున్నాయి. సమిష్టి సంపద అయిన సమస్త సహజ వనరుల్ని మార్కెట్ శక్తులకు దారబోసి ఉపాధి రహిత వృద్ధిని చూస్తున్నది దేశం. ప్రభుత్వరంగ సంస్థలు పతనమవుతూ ప్రైవేటు వ్యవస్థలు పతాకస్థాయికి చేరుకుంటున్నాయి. ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, కార్పొరేట్ సంస్థల కనుసన్నల్లో విధాన నిర్ణయాలు జరిగిపోతున్నాయి. ఇంతా చేస్తే గొప్ప అభివృద్ధి జరిగిందని, జరుగుతున్నదని ఊదరగొడుతున్న పాలకులు, యవ్వనంలో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి తమ రక్తమాంసాలను అర్పించి పదవీ విరమణ వరకు తమ సేవల్ని అందిస్తే అవసాన దశలో ఆసరాగా ఉండి సామాజిక భద్రతను ఇచ్చే పెన్షన్ హక్కును రద్దు పర్చారు. దేశంలో వృద్ధులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు పెరుగుతున్నారని వారి ఆర్థిక భారాన్ని భరించే స్థితిలో దేశం లేదని ఎవరి బాగోగులు వారే చూసుకోవాలనే ప్రపంచ బ్యాంకు నిర్దేశంతో శ్రేయోరాజ్య ప్రధాన బాధ్యత అయిన శ్రేయస్సును గాలికి వదిలేసినవి ప్రభుత్వాలు. దీపం ఉండగానే ఇంటిని చక్కబెట్టుకోవాలన్నట్టు పదవిలో ఉండగానే వృద్ధాప్య 'భద్రత' ను ఉద్యోగే ఆలోచించుకోవాలని, పనికాలానికే వేతనం పదవి దిగగానే తన బాధ్యత ఏమీలేదన్నట్టు తప్పుకుంటున్నారు పాలకులు. జీవితకాలం సేవలందించిన ఉద్యోగులు, ఉద్యోగ విరమణానంతరం హక్కుగా పొందే పెన్షన్ని భరించలేని స్థితిలో దేశ ఆర్థిక వ్యవస్థ ఉంటే పాలకులు గొప్పగా జరిగిందని, జరుగుతున్నదని చెబుతున్న అభివృద్ధి అంతా ఒట్టి బూటకమేనా!

ఆంగ్లేయుల వలస కాలం నుండి ఒక సామాజిక భద్రతా సౌకర్యంగా భారతదేశంలో పెన్షన్ విధానం అమలులో ఉండడమే కాకుండా అది కాలానుగుణంగా మరింత మెరుగుపడి ఉద్యోగి మరణానంతరం కూడా కుటుంబానికి భరోసా ఇచ్చేలా కుటుంబ పెన్షన్ పద్ధతి కూడా ప్రవేశపెట్ట బడింది. నూతన ఆర్థిక విధానాల నేపథ్యంలో ఈ సామాజిక భద్రత అభద్రతలోకి నెట్టివేయబడింది. రాజ్యం సంక్షేమ బాధ్యతల నుండి తప్పుకుంటూ రక్షణ బాధ్యతల పేరుతో ప్రజలమీద మరింత ఆధిపత్యాన్ని నెరిపే పోలీస్ పాత్రకు మాత్రమే పరిమితమైంది. పదవీ విరమణ అనంతరం వృద్ధాప్య భద్రతను ఉద్యోగులకే పరిమితం కాకుండా సాధారణ ప్రజలకు, సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గానికి కూడా పగడ్బందీగా అమలుచేయాల్సిన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఆదేశాలతో పెన్షన్ సంస్కరణలను చేపట్టి ఉద్యోగ వర్గాన్ని ప్రమాదంలోకి తోసింది. ప్రపంచ దేశాల పెన్షన్ విధానాల అధ్యయనం జరిపిన ప్రపంచ బ్యాంకు ఆ విధానాల సంస్కరణలకు, వృద్ధాప్య భృతి, భద్రత పేరుతో దేశ ఆర్థిక వ్యవస్థ భరించేదిగా ఉండే పెన్షన్ విధానాన్ని రూపొందించాలనే సూచనలే మన దేశ పెన్షన్ విధానంలో పెను మార్పులకు కారణమయ్యింది. ఆ ఒత్తిడి మూలంగానే నిర్వచిత లాభాదాయక వ్యవస్థ (డిఫైన్డ్ బెనిఫిట్ సిస్టం) నిర్వచిత చందా పద్ధతికి (డిఫైన్డ్ కాంట్రిబ్యూటరీ సిస్టం) మారడం జరిగింది.

ఎస్.ఎ. దావే అధ్యక్షతన నియమించబడిన కమిటీ సిఫారసులతో నూతన పెన్షన్ విధానపు బీజాలు వేయబడ్డాయి. ఇటువంటి విధానం ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచంలో అనేక దేశాల్లో ప్రవేశ పెట్టడము దాని విష ఫలితాలు అనుభవించడమూ జరిగింది. ఉన్న పెన్షన్ విధానాన్ని కాలానుగుణంగా మరింత మెరుగుపర్చి మరింత భద్రతను అందివ్వాల్సిన ప్రభుత్వం పెన్షన్ హక్కును కాలరాస్తూ జనవరి 1, 2004 నుండి నూతన పెన్షన్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చింది. ఐ.ఎం.ఎఫ్., ప్రపంచ బ్యాంకు నిర్దేశాలకు చట్ట బద్ధతను కల్పించే చర్యల్లో భాగంగా ఆనాటి యు.పి.ఎ. ప్రభుత్వం పెన్షన్ ఫండ్ క్రమబద్ధీకరణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (పిఎఫ్ఆర్డిఎ) ను ఏర్పాటు చేసింది. గమనించాల్సిన విషయమేమంటంటే ఎటువంటి చట్టబద్ధత లేకుండానే దశాబ్దకాలంపాటు నూతన పెన్షన్ విధానం అమలు చేయబడింది. కనీస పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రాలను కూడా పాటించకుండా, సమగ్ర చర్చ లేకుండానే పార్లమెంట్ ఆమోదం పొందకుండానే బిల్లు అమలుకావడం మొదలయ్యింది. సామ్రాజ్యవాద ప్రపంచీకరణలో భాగంగా బడా పెట్టుబడిదారుల, దేశీయ విదేశీ బహుళ జాతి కంపెనీలు, అంతర్జాతీయ ద్రవ్య సంస్థలకు లబ్ది కల్గించేలా చేపట్టిన చర్య ఇది. నూతన ఆర్థిక విధానాల అమలులోనే కాదు ఉద్యోగుల హక్కులను కాలరాసే విధానంలో కూడా బి.జె.పి. కాంగ్రెస్ దొందూ దొందే అని తేటతెల్లమయిపోయింది.

పెన్షన్ విధానం కేవలం నూతన విధానం లోకి వచ్చిన ఉద్యోగులకు మాత్రమే కాకుండా ఆ పరిధిలోకి రాని వారికి, రిటైర్డ్ అయిన వారికి కూడా వర్తించేలా పదవీ విరమణ ప్రయోజనాల ఖర్చును తగ్గించే ఉద్దేశంతో ప్రభుత్వం సుదీర్ఘ అధ్యయనం కూడా చేయించింది. ఆర్థిక రంగంలో నోబెల్ బహుమతి పొంది, ప్రపంచ బ్యాంకు ఉపాధ్యక్షుడిగా పనిచేసిన జోసెఫ్ స్టిగ్లెడ్జ్ 2005లోనే పెన్షన్ విధానాన్ని ప్రైవేటీకరించడాన్ని దాని దుష్ఫలితాల గురించి హెచ్చరించాడు. "అర్జెంటీనా పెన్షన్ విధానాన్ని ప్రైవేటీకరించకుండా ఉండి ఉంటే దాని బడ్జెట్ సమతుల్యంగా ఉండేది.

ఆ దేశ ఆర్థిక వ్యవస్థ దివాలా తీయడానికి అదే ప్రధాన కారణమయ్యింది. పెన్షన్ ప్రైవేటీకరణ ఏ దేశ ఆర్థిక వ్యవస్థనైనా దివాలా తీయిస్తుంది. అమెరికా కూడా దీన్ని గుర్తించాలి". పెన్షన్ విధానాన్ని మరింత మెరుగు పర్చాల్సిన ప్రభుత్వాలు నూతన విధానాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగుల ప్రయోజనాలకే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థనే దిగజార్చేలా వ్యవహరించాయి. ఈ నూతన పెన్షన్ విధానం ప్రతిపాదనల ప్రకారం పెన్షన్ ఫండ్‌ను దేశీయ కంపెనీ లేదా విదేశీ కంపెనీ వాళ్లెవరైనా నిర్వహించవచ్చు. ఈ విధానాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పాటిస్తూ వస్తున్నాయి.

1982లో డి.ఎస్. నఖారా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా పెన్షన్ కేసులో వెలువరించిన తీర్పులో సుప్రీంకోర్టు కీలక వాఖ్యలు చేసింది. పెన్షన్ అనేది యజమాని ఇచ్ఛానుసారం ధర్మంగానో, భిక్షగానో భరిస్తే అది పచ్చి స్వార్థ చింతన అవుతుంది. పెన్షన్ పరిహారపు చెల్లింపు (ఎక్స్‌గ్రేషియా పేమెంట్) కాదు. అది ఉద్యోగి జీవిత కాల సేవకు ఇచ్చే చెల్లింపు. జీవితాంతం యజమాని (ప్రభుత్వం) కోసం కష్టపడి పనిచేసినందుకు ప్రతిఫలంగా ఉద్యోగిని కష్టకాలంలో, వృద్ధాప్య దశలో నిస్సహాయంగా వదిలివేయకుండా ఇచ్చే హామీగాను, సామాజిక ఆర్థిక న్యాయం జరిపే దిశగా చేపట్టే ఒక సామాజిక భద్రతాచర్య. పెన్షన్ అనేది విధేయతతో చేసిన సర్వీసుకు పరిహారం మాత్రమే కాదు అంతకు మించిన ప్రాముఖ్యత ఉంటుంది. ఉద్యోగి వయస్సు పైబడి, మానసిక శారీరక శక్తులు ఉడిగిపోయి, పొదుపు చేసిన సొమ్ముపై ఆధారపడి బతకాల్సిన స్థితిలో ఆర్థిక భద్రతనిచ్చేందుకు తీసుకునే చర్య. రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన ఈ తీర్పును తోసిరాజని రాజ్యాంగం, న్యాయవ్యవస్థ కంటే ప్రపంచ బ్యాంకు ఆదేశాలకే విలువనిచ్చి వాటిని శిరసావహించి పెన్షన్‌ను ప్రైవేటీకరించి ఉద్యోగుల ప్రయోజనాలను మార్కెట్ శిల మీద శిలువ వేశారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ సూచించిన పెన్షన్ సంస్కరణలకు తలొగ్గిన ఆనాటి వాజ్‌పేయ్ ప్రభుత్వం 2001 మేలో బి.కె. భట్టాచార్య కమిషన్‌ను నియమించింది. 2003లో నూతన పెన్షన్‌పై నివేదిక సమర్పించిన ఈ కమిషన్ 1982 నాటి సుప్రీంకోర్టు తీర్పును పరిగణలోకి తీసుకున్నది. భట్టాచార్య కమిటీ వాస్తవంగా రెండంచెల మిశ్రమ పథకాన్ని సిఫారసు చేసింది. మొదటి అంచె ప్రకారం ఉద్యోగి అందించిన సేవకు ప్రతిఫలంగా ఉద్యోగి పొందిన సగటు జీతభత్యాల్లో సగం నిర్ధారిత (డిఫైన్డ్ పెన్షన్) పెన్షన్‌గా ఇవ్వడం. రెండో అంచెగా నిర్ధారిత వాటా ద్వారా వచ్చే భవిష్యనిధి (డిఫైన్డ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్) పథకం. ఇది స్వచ్ఛందంగా పొదుపు చేసుకొనే స్వభావం కలిగిన పథకం. 2004 జనవరి 1 నుండి సర్వీసులో చేరే ఉద్యోగి ఈ కొత్త పథకాన్ని ఇప్పుడున్న పెన్షన్ స్కీంకు అదనంగా సామాజిక భద్రత కోసం ఐచ్ఛికంగా ఎంచుకునే వీలుండాలి. కానీ దాన్ని తప్పనిసరి చేయకూడదు. ఏదైతే తప్పనిసరి చేయకూడదు అని కమిషన్ చెప్పిందో దాన్నే తప్పనిసరి చేసి అమలు పరుస్తున్నారు.

భారత సైన్యంలో ఉన్నవారికి కాకుండా అన్ని రకాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇది వర్తిస్తున్నది. అంతకు ముందు అమలులో ఉన్న నిర్వచిత ప్రతిఫల పెన్షన్ (డిఫైన్డ్ బెనిఫిట్ పెన్షన్)లో విరమణానంతరం ఎంత ప్రతిఫలం వస్తుందో ఖచ్చితంగా తెలుసుకునే వీలుంటుంది. ఈ నిర్వచిత చందా పెన్షన్ (డిఫైన్డ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్)లో ఎంత వస్తుందో, ఎలా వస్తుందో తెలియని అయోమయ పరిస్థితి ఉంటుంది. ఈ పెన్షన్ ఫండ్ నిర్వహణకై ఉద్దేశించబడిన చట్టబద్ధత కల్గిన పి.ఎఫ్.ఆర్.[illegible] 2005లో పార్లమెంటులో ప్రవేశపెట్టబడినా నెగ్గించు[illegible] ప్రభుత్వం అన్ని అభ్యంతరాలను పక్కన పెట్టి 13 సెప్టెం[illegible] 20[illegible] ఆమోదింపచేసుకొని దాని ద్వారా నూతన పెన్షన్ విధాన[illegible] గా మార్చారు. ఏ పేరుతో పిలువబడినా అది ప్రైవే[illegible]కు ఉద్యోగుల, ప్రభుత్వ నిధులందించే పథకమే. మొదటి దఫా [illegible]లో ఉన్న ఎన్.డి.ఎ. ప్రభుత్వ హయాంలో ప్రపంచ బ్యాంకు [illegible] సంస్థల అధ్యయనంలో వృద్ధులు, పదవీ విరమణ చే[illegible] సంఖ్య పెరుగుతున్నదని వారి పెన్షన్ నిర్వహణ భారం [illegible] ఎక్కువగా అవుతున్నదనే కాకి లెక్కల వాదనతో అంగీకరి[illegible] పెన్షన్ విధానంను తెరపైకి తెచ్చింది ప్రభుత్వం. ప్రణాళి[illegible] నుంచి పెన్షన్ భారాన్ని భరించడం కన్నా ఉద్యోగుల [illegible] రూపంలో వసూలు చేసి, ప్రభుత్వ వాటాను కలిపి మార్కె[illegible] కుప్పలుగా డబ్బు చేకూరుతుందని అది ఉద్యోగ[illegible] లాభానిస్తుందని తప్పుడు ప్రచారం కూడా చేసింది ప్రభు[illegible]

తుమ్మితే తూలిపోయే షేర్ మార్కెట్‌లో డబ్బులు [illegible] పోతుందో ఎంత వస్తుందో ఎవరికీ తెలియదు. ఉత్పత్తితో [illegible] షేర్ మార్కెట్ జూదంలో ఉద్యోగుల కష్టార్జితంను ఏ ప్రైవే[illegible] తన ఇష్టానుసారం పెట్టుబడిగా పెడ్తే మునుగుడ్డో, తే[illegible] పరిస్థితి. దానికి తోడు ఈ నిధుల నిర్వహణకు అయ్యే [illegible] ఉద్యోగులే భరించాల్సి ఉంటుంది. నిర్వహణా వ్యయ[illegible] పోను ఉద్యోగులకు నికరంగా లభించే మొత్తం [illegible] ఉంటుంది. అర్జెంటీనా, చిలి, బ్రిటన్ తదితర దేశాలు [illegible] గోచరమైన స్థితినే ఎదుర్కొన్నాయి. అవకాశం దొరికినప్పు[illegible] పాత పెన్షన్ విధానంపైన బురద జల్లుతూ మాట్లాడారు [illegible] ఆర్థిక వ్యవస్థే దాని వల్ల కూలిపోతుందని పదేపదే చెబుత[illegible] తయారుచేసే పనిలో నిమగ్నమయ్యారు. బ్యాంకులకు [illegible] వేత్తలు ఎగ్గొట్టిన సొమ్ముగురించి కానీ, ప్రోత్సాహ[illegible] పరిశ్రమలకు అందించే లక్షలకోట్ల మినహాయింపులు [illegible] పన్ను ఎగవేత, విదేశాల్లో దాచుకున్న అవినీతి అక్రమ [illegible] పదవుల్లో ఉన్న వాళ్లపైనా, బ్యూరోక్రసి పైనా చేస్తున్న [illegible] గురించి ఏనాడూ మాట్లాడని వాళ్లంతా ఉద్యోగుల పెన్షన్[illegible] ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందని గంభీరంగా పచ్చి అబ[illegible] చేస్తున్నారు.

2004 కంటే ముందు ఉన్న పెన్షన్ విధానంలో ఉద్యో[illegible] విరమణ చేసే నాటికి ఉన్న చివరి నెల వేతనంలో [illegible] పొందే వీలు ఉండడంతో పాటు గ్రాట్యుటీ, కమ్యుటేషన్, [illegible] పెన్షన్‌లాంటి అనేక ప్రయోజనాలున్నాయి. ఈ నూతన పెన్షన్ వి[illegible] ఏ గ్యారెంటీ లేక ఉద్యోగి ఉద్యోగం చేసినంతకాలం [illegible] పద్ధతే ఉన్నది. పదవీ విరమణ అనంతరం ఎంత వస్తుం[illegible] ఎలా [illegible] ఎప్పుడు వస్తుంది, అసలు వస్తుందో రాదో తెలియని [illegible] పరిస్థితి ఉన్నది. పాత పెన్షన్ విధానంలో పెన్షనర్స్‌కి [illegible] పెరిగే కరువుభత్యం, వేతన సంఘ సిఫార్సులకు అనుగుణ[illegible] పెన్షన్ పెరుగుతూ పోతుంది. ఈ ప్రయోజనం గ్యారెంటీ[illegible] ప్రభుత్వమే పెన్షనర్‌లకు హామీగా ఉంటుంది. ఈ నూతన [illegible] విధానంలో ఒక్కసారి ఉద్యోగి విరమణ పొందితే ప్రభు[illegible] సంబంధమూ ఉండదు. మార్కెట్ మాత్రమే వృద్ధాప[illegible]

నిర్దేశిస్తుంది. పి.ఎఫ్.ఆర్.డి.ఎ.చట్టం చాప్టర్-6 లోని సెక్షన్-20(2)(జి) లో ఇది స్పష్టంగా చెప్పబడింది. పెన్షన్ వస్తుందా రాదా, వస్తే ఎంత అనేది షేర్ మార్కెట్ మలుపులకనుగుణంగా ఉంటుంది. అసలు ఈ పెన్షన్ విధానాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు నిరంతరాయ ద్రవ్యసరఫరా ఉండేలా రూపొందించి వారి మార్కెట్ జూదంలో నాలుగు రాళ్లు మిగిలాయని రిటైర్డ్ అయినాక ఉద్యోగి ముఖం మీద విదిలిస్తే భాగ్యం మహాప్రభో అని వృద్ధాప్యంలో అఘోరించాలన్నమాట. ఒకవేళ ఈ పెన్షన్ నిధులను నిర్వహించే ఏ సంస్థ అయినా దివాలా తీస్తే పరిస్థితి ఏమిటన్నది ఎవ్వరూ చెప్పడం లేదు. ఆర్.బి.ఐ. పర్యవేక్షణ పూచికత్తు ఉన్న అనేక బ్యాంకులు దివాలా తీసినట్టే పి.ఎఫ్.ఆర్.డి.ఎ. ఉన్నప్పటికి ఫండ్ మేనేజర్స్‌గా ఉండే అనేక దేశ విదేశీ కంపెనీలు దుకాణం మూయవన్న గ్యారెంటీ ఏమీ లేదు. షేర్ మార్కెట్‌లో స్కాంలు షరామామూలుగా జరుగుతున్నవే. ఎవ్వరికి అర్థంకాని ఈ గందరగోళ నూతన పెన్షన్ వ్యవస్థలో ఉద్యోగి వాటా, ప్రభుత్వ వాటాలను సేకరించి మార్కెట్‌లో మదుపు చేసి జమైన మొత్తంలో రిటైర్‌మెంట్ సమయంలో 60 శాతం ఉద్యోగికి, 40 శాతం ఆన్యూయిటికి తరలిస్తారు. ఈ 60 శాతం సొమ్ముపైన పన్నులను కూడా విధిస్తారు. ఈ మొత్తం ప్రక్రియ అంతా అత్యంత సంక్లిష్టమైనది. కానీ మొత్తం జమయ్యేదెంత, దానిపై వడ్డి ఎంత ఏ మార్కెట్‌లో ఏ కంపెనీ పెట్టుబడి పెడితే ఎంత లాభం వచ్చింది అనే విషయం పథకం ప్రారంభమై 13 ఏళ్లైనా లెక్కలు, పత్రాలు ఏమీలేవు.

ప్రభుత్వ ఉద్యోగులు తమ జీవిత కాలం శ్రమించి ఆర్జించిన సొమ్మును ప్రైవేటు పెట్టుబడులకు తరలించడం, మ్యూచువల్ ఫండ్స్, ఈక్విటీలు షేర్ మార్కెట్‌ల జూదంలో పెట్టి లాభనష్టాలను ఉద్యోగుల మీద నెట్టివేయడం అనైతికమే కాదు అన్ని న్యాయసూత్రాలను, హక్కులను ఉల్లంఘించడమే అవుతుంది. అభివృద్ధి జరుగుతున్నప్పుడు ఆ అభివృద్ధి ఫలాలు ఉద్యోగులకు కూడా ఒనగూడాలికదా! మరి ఉన్న ప్రయోజనాలను మరింత మెరుగు పర్చే బదులు భవిష్యత్ జీవితాన్ని అదీ కూడా వృద్ధాప్యాన్ని స్టాక్ మార్కెట్ చిలుకొయ్యకు వేళ్లాడదీస్తున్నారు. ఉద్యోగ చందాదారుల నుంచి మూలవేతనం, డి.ఎ.లో 10 శాతం, ప్రభుత్వ వాటాగా 10 శాతం, మ్యాచింగ్ గ్రాంట్‌గా ఇచ్చే నిధులకు ప్రైవేట్ సంస్థలు ఫండ్ మేనేజర్స్‌గా ఉంటాయి. రిలయన్స్ క్యాపిటల్, ఎచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ, కోటక్ మహీంద్రా, యుటిఐ రిటైర్‌మెంట్ సొల్యూషన్స్ లిమిటెడ్, ఎల్.ఐ.సి., ఎస్.బి.ఐ. పెన్షన్ ఫండ్ వంటి వాటిని పెన్షన్ ఫండ్ మేనేజర్లుగా (పిఎఫ్ఎం) గా నియమించారు. వీళ్లు తమకు అందే నిధుల్లో 50 శాతం షేర్ మార్కెట్‌లో, ప్రభుత్వ సెక్యూరిటీలో 30 శాతం, 20 శాతం ఇతర వ్యాపార సంస్థలు జారీచేసిన బాండ్లలో మదుపుచేసి వచ్చిన లాభం నుండి పెన్షన్ ఇస్తారట. అంటే నష్టాన్ని సాకుగా చూపెట్టి అసలు మొత్తంగా పెన్షన్ రాకపోయే ప్రమాదమూ ఉంది. గడిచిన పదమూడేళ్ల అనుభవాన్ని పరిశీలిస్తే ఉద్యోగ మదుపుదారులకు వచ్చిన ప్రతిఫలం బహుస్వల్పం అనేది కాదనలేని సత్యం. ఇంత దుర్మార్గమైన ఈ విధానం 2004 తరువాత వచ్చిన ఉద్యోగులకే కాదు అంతకు ముందు నుంచి ఉన్న లేదా ఇప్పటికే రిటైర్డ్ అయిన వారికీ వర్తింపజేస్తామని ప్రభుత్వాలు ప్రకటించే ప్రమాదమూ లేకపోలేదు.

ఎన్.డి.ఎ. ప్రభుత్వం ప్రవేశపెడితే యు.పి.ఎ. ప్రభుత్వం ఈ విధానానికి చట్టబద్ధత కల్పించి కొనసాగించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 సెప్టెంబర్ 1 నుండి ఈ విధానాన్ని అమలు పరుస్తున్నారు. ఒక్క త్రిపుర, బెంగాల్ మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్రాల్లోనూ అమలులో ఉన్నది. నిజానికి కేంద్రం తెలిపిన దాని ప్రకారం ఈ నూతన పెన్షన్ విధానం అమలు చేయాలా వద్దా అనే ఆప్షన్‌ను రాష్ట్రాలకే వదిలివేశారు. ఆంధ్రప్రదేశ్ విడిపోయాక నూతన తెలంగాణలోనూ 'ఎంప్లాయి ఫ్రెండ్లీ' గా ఉంటానన్న ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా ఈ విధానం కొనసాగింపుకే మొగ్గుచూపింది. ప్రజలకు భద్రత కల్పించడం భారమవుతుందనే ప్రభుత్వాలు ప్రజలకు కూడా భారమే! నిజానికి జి.డి.పి.లో .51 శాతం మాత్రమే పెన్షన్ ఖర్చుల రూపంలో ప్రభుత్వాలు భరించాలి. దానిలో .26 శాతం సైనిక ఉద్యోగుల పెన్షన్‌లకే అనేది మరిచిపోరాదు. ఈ విధానంలోనే ప్రతినెల ప్రభుత్వం తన 10 శాతం వాటా రూపంలో కోట్లాది రూపాయలను ప్రైవేట్ సంస్థలకు విడుదల చేయాల్సిన అనివార్యమైన పరిస్థితి ఉంటుంది. ఒకవైపు అసంఘటిత రంగ ప్రజలకు మరింత భద్రతను కల్పించాలని ఉద్యమాలు తలెత్తుతుంటే సంఘటిత రంగపు ఉద్యోగుల నెత్తిన నూతన పెన్షన్ పిడుగు వేసింది ప్రభుత్వం. తెలంగాణలో ఒక లక్ష 25 వేలు, ఆంధ్రప్రదేశ్‌లో లక్షా యాభై ఆరు వేల ఉద్యోగులతో పాటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 16 లక్షలు, వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఉద్యోగులతో కలిపి ఈ సంఖ్య ఇప్పటికే 44 లక్షలకు చేరుకున్నది. ఒక ప్రజా ప్రతినిధి 5 సంవత్సరాలు సేవచేస్తే జీవిత కాలం పెన్షన్ పొందే వ్యవస్థ ఒక వైపు, జీవిత కాలం సేవ చేసే ఉద్యోగికి వృద్ధాప్య దశలో సామాజిక భద్రత లేకుండా పెన్షన్ ఎత్తేసిన దుర్మార్గపు పరిస్థితి మరొకవైపు ఒక్క దేశంలోనే కొనసాగుతున్నది.

దేశ సర్వోన్నత న్యాయ స్థానం స్పష్టంగా చెప్పినట్టు పెన్షన్ భిక్ష కాదు అది ప్రతి ఒక్క ఉద్యోగి హక్కు. ఈ హక్కును నిరాకరించడం అంటే రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే. అసలే ఉద్యోగ నియామకాలు జరపకుండా ప్రజాజీవితంతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాలు ఇచ్చిన అరకొర ఉద్యోగాలకు కూడా పెన్షన్ లేకుండా చేసి అమానవీయ పాలన చేస్తున్నాయి. ఒకవైపు విపరీతంగా పెరుగుతున్న జీవన వ్యయం, వినిమయవాద సంస్కృతి విస్తరిస్తున్న నేపథ్యంలో వయస్సు మీరిపోయాక సంపాదించుకున్న ఉద్యోగాలు, విరమణ తరువాత భద్రమైన బ్రతుకులేదనే బాధతోనే ఉద్యోగ విరమణతోనే తనువుచాలించాలేమో! ఆర్థికాభివృద్ధి పెరుగుతున్నది కానీ ఉద్యోగ భద్రత కాదు ఉద్యోగ విరమణాంతర సామాజిక భద్రత అస్సలే ఇవ్వని అభివృద్ధి ఏమిటి? వివక్షను, అంతరాలను పెంచేదిగా సామాజిక అభద్రతను కలిగించేదిగా ఉన్న ఈ నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యోగులు ఉద్యమిస్తున్నారు.

ఉద్యోగాలకోసం ఉద్యమించినట్టే ఉద్యోగ కాలంలో కూడా ఉద్యమాలు తప్పడం లేదు. తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు సమన్వయంతో సంఘటిత ఉద్యమాలు నిర్వహించాలి. నూతన ఆర్థిక విధానాలైన సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, సామ్రాజ్యవాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించకుండా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించుకోలేము. నూతన ఆర్థిక విధానాలను అవలంభించే పాలకులపై సైద్ధాంతిక పోరాటాలు చేస్తూనే వాటి ఫలితమైన ఈ నూతన పెన్షన్ విధానంపై సంఘటితంగా మిలిటెంట్ పోరాటాలు జరపాలి. ఇది ఇప్పటి తరపు చారిత్రక అవసరమేకాదు భవిష్యత్ తరాల హక్కులకు సంబంధించినదని కూడా గుర్తించాలి.

(రచయిత ఆంగ్ల ఉపన్యాసకులు) వీ

వాకపల్లి ఘటనపై సుప్రీంకోర్టు స్పందన

పది సంవత్సరాలు గడిచినా నేటికీ బాధిత ఆదివాసి మహిళలకు న్యాయం జరగకపోగా వారు తీవ్ర నిర్బంధాలకు గురయ్యారనీ, సుప్రీంకోర్టు తాజా తీర్పుతోనైనా వారికి న్యాయం అందేలా అందరూ కృషిచేయాలనీ అంటున్నారు **చిమ్మె జాన్ బర్నబాస్**

గత పది సంవత్సరాల క్రితం విశాఖపట్నం జిల్లా వాకపల్లి ఆదివాసి మహిళలపై గ్రేహౌండ్స్ బలగాల పోలీసులు జరిపిన సామూహిక అత్యాచార ఘటనపై 2017 సెప్టెంబర్ 1న సుప్రీంకోర్టు స్పందన ద్వారా నైనా కనీసం ఆ బాధితులకు న్యాయం జరుగుతుందో లేదో వేచి చూడాలి. ఆరు నెలలలోగా కేసు విచారణను పూర్తి చేయాలని భారత అత్యున్నత న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆదివాసి గ్రామంపై మూకుమ్మడిగా గ్రేహౌండ్స్ పోలీసులు సామూహిక అత్యాచారం జరిపితే, ఇంత వరకూ ఆ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేసిందంటే, ఈ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిందితులైన పోలీసులకు మద్దతు ఇస్తున్నట్లా? లేదా రాష్ట్ర పోలీసు యంత్రాంగం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై వత్తిడి తీసుకొనివచ్చి, తమను ఏదో ఒక విధంగా రక్షించాలని వేడుకున్నట్లో? అర్థం కావడం లేదు. ఈ కేసులో 13 మంది పోలీసులను అత్యాచారానికి గురైన మహిళలే గుర్తించారు. (పెరేడ్ నిర్వహించినప్పుడు). ఈ రాష్ట్ర గవర్నర్ (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో) వద్దకు మొత్తం బాధిత మహిళలంతా వచ్చి తమను పోలీసులు అత్యాచారం చేశారని, తమకు న్యాయం చేయాలని బహిరంగంగా రాజ్‌భవన్‌లోనే పెరేడ్ నిర్వహించి చెప్పారు. నాడు రాష్ట్రంలోని అన్ని మహిళా సంఘాలు గొంతెత్తి ఘర్జించాయి.

. అసలు నిందితులైన పోలీసులే తమను ఈ కేసునుంచి తొలగించాలని సుప్రీంకోర్టుకు అప్పీలుకు వెళ్లారు. తాము నేరం చేయలేదని, అసలు డ్యూటీలో తాము లేనట్లుగా వాంగ్మూలాలు సృష్టించి, కోర్టులో తమకు న్యాయం జరగాలని అన్యాయంగా, అక్రమంగా తమకు అనుకూలమైన న్యాయం పొందాలని భావించారు. ఇది మరో దుర్మార్గం. ఈ సమాజంలో మహిళలు బహిరంగంగా, సామూహికంగా, తమకు జరిగిన అన్యాయమైన సంఘటనపై గొంతెత్తింది బహుశా 70 సంవత్సరాల స్వాతంత్ర్య చరిత్రలో ఇదే ప్రప్రథమం కావచ్చు. ఇటువంటి ఘటనపై 10 సంవత్సరాల నుంచి నిందితులపై నేరారోపణ ఉన్నప్పటికీ విచారణ ప్రారంభం కాలేదంటే ఈ దేశంలో పరిపాలనా వ్యవస్థ పనితీరు, న్యాయ వ్యవస్థ క్రియాశీలత పనితీరుపైనా కూడా ఎవరికైనా అనుమానం - సంశయం కలుగక మానదు.

పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సమయంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. న్యాయం పొందే హక్కును ఈ బాధితులు కోల్పోయారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం బాధితుల ప్రాథమిక హక్కులను ఇంతవరకూ తొక్కి పెట్టిందా? అనే అనుమానాన్ని వ్యక్తం చేసింది. భారత రాజ్యాంగం కల్పించిన పౌర ప్రాథమిక హక్కులను సామాన్య పౌరులకు అందడంలో ఎందుకు జాప్యం అవుతున్నదో సమాధానం చెప్పాలని ఆదేశించింది. అంతే కాకుండా ఈ సంఘటనలో అత్యాచారానికి గురైంది ఆదివాసి మహిళలు అనగా అటవీ పుత్రికలు - ఎస్‌టిలు. వీరికి భారత రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు [illegible] అంతే కాకుండా ఎస్‌సి/ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం 1[illegible] కింద ఇప్పటికే విచారణ చేపట్టి, వీరికి రావలసిన శిక్షా[illegible] చేయవలసి ఉండింది. కానీ అవేమీ జరుగలేదు. అం[illegible] దళితులకూ, ఆదివాసులకూ న్యాయం అందడంలో [illegible] జరుగుతున్నట్లు మనకు చెప్పకనే చెప్పినట్లయింది [illegible] సందర్భాలలో రుజువు కూడా అయింది. సమాజం [illegible] సంఘటనను గర్హించినప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వ పని[illegible] చలనం రాలేదు. ఇది కేవలం పోలీసులను రక్షించడానికే [illegible] రహస్యమే.

సంఘటన పూర్వాపరాలు

2007 ఆగస్టు 20న గ్రేహౌండ్స్ పోలీసులు విశా[illegible] జి.మాడుగుల మండలం పరిధిలోని ఏజెన్సీ గ్రామమైన వాకపల్లి [illegible] గూడాన్ని మావోయిస్టులు ఉన్నారనే నెపంతో సోదా[illegible] మహిళలు ఎంత చెప్పినా వినకుండా, బలవంతంగా ఇళ్లలోకి [illegible] ఇళ్ల తలపులు వేసి, మహిళలను కొట్టి, చెదిరించి, [illegible] అత్యాచారం జరిపారు. ఇదొక పెద్ద సంఘటన. దీని[illegible] పోలీసులకు పెద్ద ఘర్షణ, తీవ్రమైన ప్రతిఘటన జరిగి [illegible] ఇంట్లో లేరని చెప్పినా వినకుండా ఆ గూడెంలోకి [illegible] పెద్ద నేరం. అత్యాచారం జరపడం ఇంకా తీవ్రమైనది. ఈ [illegible] 1[illegible] మంది మహిళలు తమపై పోలీసులు అత్యాచారం జ[illegible] బహిరంగంగా ఒప్పుకుంటూ ముందుకు రావడమే [illegible] ఆందోళనా క్రమంలో ఇద్దరు మహిళలు కూడా చనిపోయ[illegible] ఆరోపణలు ఎదుర్కొంటున్న 22 మంది పోలీసులపై ఐపి[illegible] ఎస్‌సి/ఎస్‌టి (పిఒఎ) 1989 సెక్షన్ 3 కింద కేసులు పె[illegible] స్టేషన్‌లో నమోదు కాబడ్డాయి. పాడేరు (ప్రథమ శ్రేణి) [illegible] ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో మొదట విచారణ ప్రార[illegible] జిల్లా ఎస్‌సి/ఎస్‌టి కోర్టుకు (బదిలీ) కమిటల్ కావలసి [illegible] పోలీసులు తమకున్న అన్ని కుయుక్తులనూ ప్ర[illegible] నిందితులలోని 22 మంది పోలీసులలో ఆ రోజు 9 [illegible] లేరనే కారణం చూపించి, రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన[illegible] ఆశ్రయించగా, ఆ 9 మందిని నిందితుల జా[illegible] ఉపసంహరింప చేయబడ్డారు. అయినప్పటికీ ఆ 9 మం[illegible] వారిపై విచారణ మరో రూపంలో జరుగవలసి ఉంది [illegible] మాత్రాన నేరంలో పాలుపంచుకోలేదనేది శుద్ధ అ[illegible] జరిగినట్లు తెలిసినప్పుడు, దానిని కప్పిపుచ్చే ప్రయత్న[illegible] ఎస్‌సి/ఎస్‌టి కేసులాంటి తీవ్రమైన నేరాలలో నేరాన్ని [illegible]

జన్యుమార్పిడి ఆవాల పంటను తిరస్కరించండి

జన్యుమార్పిడి పంటల వల్ల పంటల్లో పోషక పదార్థాలు హరించి పోతాయనీ, దేశ వ్యవసాయ రంగం, ఆహార భద్రత మొత్తంగా నాశమవుతుందనీ, దీనికి వ్యతిరేకంగా మేధావులు, రైతులు, ప్రజలు పోరాడాలనీ అంటున్నారు **పి.వి. రమణ**

2004లో బి.టి వంకాయకు చెందిన జన్యుమార్పిడి పంటను మార్కెట్‌లోకి దించాలని ప్రభుత్వం ప్రయత్నం చేసినా తీవ్రమైన ప్రజా ఒత్తిడికి తలొగ్గి ఫిబ్రవరి 2010లో దానిని నిలుపుదల చేయవలసి వచ్చింది. ఢిల్లీ యూనివర్శిటీకి చెందిన ప్రొ. దీపక్ పెంటాల్ నాయకత్వం లో పరిశోధన జరిపిన జన్యుమార్పిడి ఆవాల పంటను మార్కెట్‌లోకి తేవాలని ప్రయత్నిస్తున్నారు. దీని పరిశోధన కోసం దాదాపు 100 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినట్లు తెలుస్తుంది. ఇది స్వదేశీ ఆవిష్కరణ అని, ఈ కొత్త జన్యుమార్పిడి విత్తనాల వలన ఆవాల పంట ఉత్పాదకత పెరుగుతుందని ప్రచారం చేస్తున్నారు. కానీ దీని రుజువు చేస్తూ ఎటువంటి శాస్త్రీయమైన రుజువులు లేవు. పైగా జరిపిన పరిశోధన కూడా శాస్త్రీయమైన పద్ధతిలో జరగలేదని అనేక మంది మేధావులు, శాస్త్రవేత్తలు చెప్తున్నారు. పరిశోధన చేసినట్లుగా చెప్తుతున్న కమిటీలో అధికశాతం బహుళజాతి కంపెనీలకు అనుకూలమైన వారినే నియమించడం వల్ల ఈ కమిటీ నివేదికను విశ్వసించడానికి అవకాశం లేదు.

బిటి వంగను క్షేత్రస్థాయిలో పరిశోధనకు జెనెటిక్ ఇంజనీరింగ్ ఎప్రైజల్ కమిటీ (జి.ఇ.ఎ.సి.) అంగీకరించిన దశలోనే (2006) అనేక స్థానిక సంస్థలు, శాస్త్రవేత్తలు, ఉద్యమకారులు విమర్శించారు. సూటిగా మొక్క నుండి తెంపగానే ఆహారంగా తీసుకోబడే పంటలపై ఇటువంటి విషాలు నింపే టెక్నాలజీలు శ్రేయస్కరం కాదని. వివరించడం జరిగింది. అయితే జి.ఇ.ఎ.సి జన్యు మార్పిడి విధానాన్ని సమీక్షించే నిపుణుల సంఘం సిఫార్సు ఆధారంగా మహికోకి (మాన్‌సెంటో) క్షేత్రస్థాయి అనుమతినిచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు, మంచి చెడ్డల అంచనా లక్ష్యంతో రూపొందిచబడ్డ నిఘా కమిటీ కూడా ఈ ఒరవడికి అనుకూలంగా నడిచింది. ఆ దశలో ఢిల్లీ హైకోర్టు దీనికి అభ్యంతరం తెలిపింది. సుప్రీంకోర్టు దాన్ని సమర్థించింది. జీవ సాంకేతిక రంగంలో నిపుణుడు ప్రఖ్యాత భారత శాస్త్రవేత్త (సి.సి.ఎం.బి. వ్యవస్థాపక నిర్దేశకుడు) జాతీయ జ్ఞాన సంఘటన ముఖ్య సభ్యుడు డా. పుష్ప ఎం. భార్గవ్‌ని సుప్రీంకోర్టు తన సలహాదారుడు గా తీసుకొంది. ఆయన జి.ఇ.ఎ.సి. వైఖరిని తప్పుపట్టారు. ఈ తరహా బిటి విషం మనుషులకు హానికరం కాదని నిర్ధారించడంలో అనుసరించిన ప్రయోగాలు లోపభూయిష్టమని తేల్చారు. అందుకే ప్రభుత్వం తరఫున సరైన నిపుణులు, వనరులు ఉన్న ప్రయోగశాలను రూపొందించి, ఈ బిటి టెక్నాలజీ మంచి చెడ్డల్ని నిష్పక్షపాతంగా బేరీజు వెయ్యాలని సూచించారు. విశ్వసనీయత ఏమాత్రంలేని, పూర్తిగా వ్యాపార దృష్టితో నిర్వహించిన పరిశీలనల ద్వారా రూపొందించబడ్డ నివేదికలో ఉన్న తప్పుల్ని జీవశాస్త్రవేత్త జిల్లిస్-ఎరిక్ సెరాలనీ, ఆరోగ్య పర్యావరణ రంగ సంస్థల నిర్దేశకుడు, జూడి-కారమిన్‌లు ఎత్తి చూపారు.

అలాగే మార్చి 2006లో పార్లమెంటులో జరిగిన చర్చ ప్రకారం,

సాక్ష్యాన్ని తారుమారు చేసే ప్రయత్నం చేసినా అది కూడా నేరమవుతుంది. అది ఇప్పుడు చర్చనీయాంశం కాదు. కానీ ఆధునిక న్యాయ సూత్రంలో బాధితులకు న్యాయం జరిగినట్లు కనబడవలెను అన్నది ఈ దేశంలో సరిగా జరగడం లేదు. దీనిపై న్యాయమూర్తులకు కూడా స్పష్టత లేదు.

నిందితులైన 13 మంది పోలీసులు తమను కూడా ఈ కేసు నుండి మినహాయించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించగా, పది సంవత్సరాల క్రితం ఎఫ్ఐఆర్ నమోదు కాబడిన కేసులో ఇంతవరకూ ఎందుకు చార్జిషీట్ కానీ, కోర్టులో విచారణ కానీ ప్రారంభించకపోవడం పట్ల సుప్రీంకోర్టు తీవ్రమైన ఆక్షేపణనూ, విస్మయాన్నీ వ్యక్తం చేసింది. ఇది బాధితులకు సరియైన సమయంలో న్యాయం అందనట్లే, పొందవలసిన న్యాయం, న్యాయం పొందే హక్కును బాధితులు పొందలేదనే బాధను అత్యున్నత న్యాయస్థానం తన తీర్పులో వ్యక్తం చేస్తూ, నిందితులైన పోలీసులను ప్రాసిక్యూషన్ ఎదుర్కొని, తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని ఆదేశించింది.

ఈ కేసు వలన మనం అర్థం చేసుకోవలసిన విషయం ఏమంటే, పోలీసులు తాము నిందితులుగా ఉన్న కేసులనైతే ఒక రకంగా భావిస్తారు. వారు చట్టానికి అతీతులైనట్లు, చట్టం తమ చేతిలో చుట్టం అయినట్లు తమకు తాము స్వంత భాష్యం చెప్పుకొని,. భారత రాజ్యాంగ పరిధి తమకు వర్తించనట్లు భావిస్తారు. ఈ కేసు ద్వారా రాష్ట్ర పోలీసు వ్యవస్థ తమ పనితీరును, ప్రజలలో వారు అవుతున్న చులకన భావన, హేయ భావనను కూడా గమనించాలి. ఇది పోలీసుల దివాలాకోరు తనానికి నిదర్శనం. చట్టం ముందు అందరూ సమానులే అనే ఆర్టికల్ 14ను సుప్రీంకోర్టు తన వివరణ ద్వారా ఈ కేసులో మరోసారి రుజువు చేసింది.

ఇప్పటికైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును త్వరితగతిన ప్రారంభించి, తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. నిందితులైన పోలీసులకు శిక్షలు పడేలా ఎస్సి/ఎస్టి కేసులలో నిష్ణాతులైన దళిత/ఆదివాసులకు చెందిన న్యాయవాదులను నియమించి, బాధితుల పక్షాన నిలబడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఎలాగూ సుప్రీంకోర్టు ఈ కేసును ఆరునెలల లోగా పూర్తిచేయాలని ఆదేశించింది కాబట్టి, అంతకంటే ముందుగానే కేసును పూర్తి చేయడం-సాధ్యా సాధ్యాలను పరిశీలించి, బాధితులకు పూర్తిగా న్యాయం జరిగేలా కృషి చేయాలి. అన్యాయానికి గురైన మహిళలకు ధైర్యం చెప్పే విధంగా, వారికి జీవనోపాధి, భవిష్యత్తు నిర్మించే విధంగా వారి పక్షాన నిలబడాలని ప్రజాస్వామిక వాదులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులను పోరాటంద్వారానే సాధించుకోగలం తప్ప మరోమార్గం లేదు.

(రచయిత న్యాయవాది, ఒపిడిఆర్ రాష్ట్ర కమిటీ సభ్యులు) వీ

ప్రణాళికా సంఘం ఈ నూతన జన్యుమార్పిడి జీవులపై అధ్యయనం జరిపే నిమిత్తం ప్రముఖ జన్యుశాస్త్రవేత్త డా. సుమన్ సహాయ్ నిపుణతను వాడుకొంది. ఆ అధ్యయనం ప్రకారం, అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో ఈ జన్యుమార్పిడి జీవులపై (మొక్కలు, జంతువులు, సూక్ష్మజీవులు) నిష్పక్షపాత కోణంలో పరిశీలనలు జరుపబడి, సరైన నిర్ధారణలు బయటకొచ్చేవరకు, ఈ తరహా వంగడాల్ని, జీవుల్ని మన వ్యవసాయం లోకి రానివ్వకూడదు. అటువంటి స్థితికి చేరేవరకు, మనం ప్రత్యామ్నాయ సాంకేతికాలపై ఆధారపడి మనపంట దిగుబళ్లను తగ్గకుండా వ్యవసాయాన్ని నడిపే వీలుందని, సహేతుక ఉదాహరణలతో సూచించారు. దేశంలో అనేక ప్రభుత్వ, ప్రభుత్వేతర పరిశోధనా సంస్థలు, పర్యావరణాన్ని మనుషుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని జీవచలన చక్రాలకు అనుగుణంగా నడిచే వ్యవసాయ విధానాన్ని రూపొందిస్తున్నాయి. వాటిని ఇంకా మెరుగుపరిచి, విస్తృత స్థాయికి చేరేవరకు ప్రభుత్వం పరిశోధనారంగ వనరులను పెంచాలని డా. సుమన్ సహాయ్ సూచించారు.

కొంతమంది ధనికరైతులతో జన్యుమార్పిడి ఆవాల విత్తనాలతో అధికోత్పత్తి జరుగుతుంది కదా వీటిని ఎందుకు వినియోగించరాదు అనే ప్రశ్నలు లేవనెత్తించి, ఈ జన్యుమార్పిడి పంట రైతులకు లాభం చేకూరుస్తుంది అని ప్రచారం చేస్తున్నారు. నిజానికి దేశంలో అధికశాతం రైతులకు ఈ కొత్తరకం విత్తనాలపై సరైన అవగాహన లేకపోవడంలో శాస్త్రీయమైన అంశాల కంటే, జరగబోయే నష్టాల కంటే, అధికోత్పత్తి ద్వారా అధిక లాభాలు సంపాదించవచ్చు అనే ప్రచారం రైతులను వీటికి అనుకూలంగా మారుస్తుంది. ఈ విధంగా బహుళజాతి కంపెనీల ఎత్తుగడలలో కూరుకుపోతున్నారు.

ఇప్పటివరకు బిటి పత్తికే పరిమితమైన పంటల సాగు ఇటీవల ఢిల్లీ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రూపొందించిన డి.హెచ్.ఎమ్.11 ఆవాల పంటకు జెనిటిక్ ఇంజనీరింగ్ అప్రూవల్ కమిటీ (జి.ఇ.ఎ.సి.) ఇవ్వనున్న అనుమతితో ఆహార పంటలకు సైతం విస్తరించనున్నది. వ్యవసాయ పరిశోధనలో సాంప్రదాయ బ్రీడింగ్ ప్రక్రియకు భిన్నంగా 'హెటిరోసిస్' అనే జన్యు ప్రక్రియను ప్రయోగించి రూపొందించిన హైబ్రీడ్లతో అధిక దిగుబడి లభిస్తుంది. మొక్కజొన్న, టమాట, పుచ్చ వంటి పంటల్లో హైబ్రీడ్లు ఈ పంటల సాగులో అధికోత్పత్తికి తోడ్పడ్డాయి. ఢిల్లీ విశ్వవిద్యాలయం రూపొందించిన డి.ఎచ్.ఎమ్. 11 ఆవ కూడా ఈ కోవకు చెందినది, కాగా దీని రూపకల్పనలో మట్టిలోని బాక్టీరియా నుంచి వెలికి తీసిన జన్యువులు ఉపయోగించబడ్డాయి.

జన్యుమార్పిడి ఆవ హైబ్రీడ్ రూపకల్పనలో వినియోగించిన బాక్టీరియా జన్యువులు గ్లూకోసినేటు, గ్లైఫోసేట్ వంటి కలుపు నివారణ రసాయనాల నిరోధక శక్తి హెచ్చు మోతాదుల్లో స్ప్రే చేసినా ఆవ పంట దెబ్బతినదు. ఇతర కలుపు మొక్కలన్నీ సంహరింపబడతాయి. ఈ కారణంగానే ఈ జన్యుమార్పిడి ఆవ హైబ్రీడ్ సాగులో కలుపు నివారణకు ప్రముఖ బహుళజాతి కంపెనీ ఉత్పత్తి చేసిన 'బాస్తా' అనే కలుపుమందును తప్పనిసరిగా అధిక మోతాదుల్లో స్ప్రే చేయాలి. మనం నిత్యం వినియోగించే పళ్లు, కూరగాయలు తదితర ఆహారం ద్వారా పొలాల్లో స్ప్రేచేసిన రసాయనాల అవశేషాలు శరీరంలో చేరి, క్రమంగా పేరుకుపోయి, గ్లైఫో సేట్, గ్యూకోసినేట్, ఆర్గనో ఫాస్పేట్లు, సింథటిక్ పెరిత్రాయిడ్లు కాన్సర్, పార్కిన్‌సన్ తదితర వ్యాధులకు కారణ మవుతున్నాయి. కనుకనే సాగులో ఈ రసాయనాల వినియోగాన్ని తగ్గించుకోవాలని, ప్రజారోగ్యాన్ని, పర్యావరణాన్ని రక్షించుకోవాలని శాస్త్రజ్ఞులు వివిధ వైద్య సంఘాలు, ఐరాస తదితర సంస్థలు హెచ్చరిస్తున్నాయి. ఆవ నూనెను, మొక్కల ఆకుల్ని ఉత్తర భారతంలోని పంజాబ్, యూపీ, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో ఆహారంలో [illegible] వినియోగిస్తారు. కేవలం పంజాబ్‌లోని భటిండా నుంచి పొరుగు రాష్ట్రంలోని బికనీరుకు నిత్యం ఒక రైలు ప్రయాణిస్తుంది. [illegible] పంజాబ్ గ్రామీణ ప్రాంతాల్లోని కేన్సర్ పేషంట్లను వైద్యం కోసం తీసుకెళ్లే ఈ రైలుకు మరోపేరు కేన్సర్ రైలు. హరిత విప్లవ క్రమంలో విరివిగా (మితిమీరిన) వినియోగింపబడిన కీటక నాశక రసాయనాల దుష్పరిణామాలకు ఈ ఒక్క ఉదాహరణ చాలు. బిటి పత్తి నుంచి జన్యుమార్పిడి ఆవ హైబ్రీడ్ వరకు రూపకల్పనలో వినియోగించిన 'కన్నామైసిన్', ఆహారం ద్వారా శరీరంలో చేరి ఉదరంలోని బాక్టీరియాల్లో ఉత్పరివర్తినాలను కలిగించి (మ్యుటేషన్స్) యాంటీ బయోటిక్ నిరోధక శక్తిని పెంపొందిస్తున్నది. దీని వలన వైద్యులకు యాంటీబయోటిక్ నిరోధకత ఒక పెద్ద సమస్యగా మారింది.

ఆవ, మొక్కజొన్న, వరి, సోయాచిక్కుడు వంటి జన్యు[illegible] పంటల్లో కలుపు నివారణ, క్రిమి సంహారక రసాయనాలకు సంబంధించిన జన్యువులు ఉండడం వలన బహుళజాతి సంస్థలకు అటు జన్యుమార్పిడి విత్తనాలు, ఇటు అధికంగా కలుపు, కీటక నివారణ రసాయనాల అమ్మకాలను ఏక కాలంలో భారత్ వంటి వర్ధమాన దేశాల్లో మార్కెటింగ్ చేసుకోవడానికి అవకాశం లభించింది.

మన దేశం వంగ, ఆవాలు, పనస, మామిడి, వరి తదితర పంటలకు పుట్టినిల్లు. ఈ మొక్కల్లో ఎంతో జీవవైవిధ్యం ఉంది. బాక్టీరియా వంటి ఇతర జీవుల నుంచి సేకరించిన జన్యువులు జన్యుమార్పిడి పంటల నుంచి దేశీయ పంటలపై పరాగసంపర్కం ద్వారా పుప్పొడి ద్వారా చేరి కలుషితం చేసే ప్రమాదం ఉన్నది. దీని కారణంగా బంగ్లాదేశ్, మొక్కజొన్నల ఆవిర్భావానికి పుట్టినిల్లైన పెరూ, మెక్సికో దేశాలలో ఆ పంటల్లో జన్యుమార్పిడి పంటల సాగును నిషేధించడం గమనార్హం. ఈ కారణంగానే గత ప్రభుత్వ హయాంలోని వాసుదేవ్ [illegible] అధ్యక్షతనున్న పార్లమెంటరీ కమిటీ, సుప్రీం ధర్మాసనం జన్యు పరిశోధనల నుంచి పూర్తి సమాచారం లభించే వరకు తొందరపడక ఈ పంటల సాగును విరమించు కోవాలని కోరడం గమనార్హం.

జన్యుమార్పిడి విధానాలకు భిన్నంగా ప్రభుత్వ రంగ పరిశోధనల్లో భాగంగా జి.బి.పంత్ వ్యవపాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలు, ఢిల్లీలో భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐ.ఎ.ఆర్.ఐ)కు చెందిన శాస్త్రవేత్తలు సంప్రదాయ బ్రీడింగ్ ప్రక్రియలను ఉపయోగించి వివిధ [illegible] మేల్, రిస్టోరర్ లైనులతో రూపొందించిన ఆవ హైబ్రీడ్సుకు ప్రోత్సాహం లభించకపోవడం దురదృష్టకరం. అదే విధంగా గతంలో ప్రముఖ బహుళజాతి సంస్థల బిటి పత్తి హైబ్రీడ్లకు ప్రత్యామ్నాయంగా రైతులకు చౌకగా విత్తనాలను సమకూర్చే బికనీర్ బిటి వంటి రకాలు బహుళజాతి విత్తన సంస్థల ఒత్తిడి వలన కానీ, ప్రభుత్వ ప్రోత్సాహం లేక వెలుగు చూడలేకపోయాయి.

ప్రపంచ దేశాలలో అనేకం జాతీయ హైబ్రీడ్ విత్తనాల ద్వారా అధికోత్పత్తిని సాధిస్తున్నాయి. వాటితో పోలిస్తే జన్యుమార్పిడి పంటలకు మారిన దేశాలలో ఉత్పాదకత తక్కువగానే ఉంది. జర్మనీలో ఆవాలు హైబ్రీడ్ విత్తనాల ద్వారా హెక్టారుకు 3,700 కిలోలు ఉత్పత్తి చేస్తుంటే, జన్యుమార్పిడి విత్తనాలు వినియోగిస్తున్న ఆస్ట్రేలియాలో 1[illegible] కిలోలు, కెనడాలో హెక్టారుకు 2,000 కిలోలు, చైనాలో 1800 కిలోలు, బ్రిటన్లో

3300 కిలోలు, జకోస్లోవాకియాలో హెక్టారుకు 3100 కిలోలు, ఫ్రాన్స్‌లో హెక్టారుకు 3600 కిలోలు ఉత్పత్తి చేస్తున్నారు.

కొత్తగా ప్రవేశపెట్టబోతున్న జన్యుమార్పిడి ఆవాల విత్తనం బి.ఎం.ఎచ్.11 ఒక్కసారి వాతావరణంలోకి విడుదల చేసిన తరువాత వాటిని నియంత్రణ దాదాపు అసాధ్యమని నిపుణులు ప్రకటిస్తున్నారు. మనుషులకే కాకుండా పూర్తిగా వాతావరణానికి, జీవవైవిధ్యానికి హానికలిగించినా దాన్ని ఆపలేని పరిస్థితి ఏర్పడుతుంది.

200 పైగా ఉన్న ప్రపంచ దేశాలలో కేవలం 20 దేశాలలో మాత్రమే జన్యుమార్పిడి పంటలు వినియోగిస్తున్నారు. వీటిలో 66 శాతం అమెరికాలోనే జరుగుతున్నాయి. ఇతర దేశాలలో బ్రెజిల్, కెనడా, అర్జెంటీనా ఉన్నాయి.

కురుగంటి కవిత నాయకత్వంలో ఏర్పడిన ప్రత్యేక సామాజిక కమిటీ జన్యుమార్పిడి ఆవాల విత్తనాల వలన ఎటువంటి ప్రమాదం ఎదురవబోతుందో వివరించి శాస్త్రీయమైన పరిశోధన జరపకుండా వీటిని ప్రకృతిలోకి విడుదల చేయడం చాలా ప్రమాదకరం అని ఈ జన్యుమార్పిడి ఆవాల పంటను ప్రభుత్వం ఆమోదిస్తే మనదేశంలో వ్యవసాయ రంగానికి తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతుందని వివరించారు. నిర్ణీత పరీక్షలు జరపకుండా, జి.ఎం. ఆవాల విత్తనాలను మార్కెట్‌లోకి దించుతున్నారని, వీటి వలన తేనెటీగల జాతి అంతరించిపోయే ప్రమాదం తోపాటు ప్రజల ఆరోగ్యానికి కూడా ప్రమాదముందని సుప్రీంకోర్టులో కేసు నడుస్తుంది. పర్యావరణ వేత్త అరుణా రోడ్రిగ్స్ జి.ఎం. ఆవాల విడుదలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే విత్తనాల మీద బహుళజాతి కంపెనీలపట్టు పూర్తిగా ఉంది. ఈ పట్టు మరింత బిగిసిపోతుంది. తద్వారా వారు ఏం చెబితే అది, ఎక్కడ చెబితే అక్కడా రైతులు పాటించవలసిన దుస్థితికి నెట్టబడతారు. ఇది ఒక రకంగా వ్యవసాయ రంగానికి ఉరి లాంటిది అని వ్యవసాయ శాస్త్రజ్ఞులు ప్రకటిస్తున్నారు. జి.ఎం. ఆవాల విత్తనాలకు ఆమోదం లభిస్తే క్షేత్రస్థాయిలో జరిగే ప్రయోగాత్మక సాగుపై నిషేధం విధించాలని కోరుతూ వేసిన ఈ కేసులో సుప్రీంకోర్టు ప్రజాభిప్రాయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి 2016 అక్టోబర్ 7న ఆదేశించింది.

సాక్షాత్తు కేంద్రమంత్రి మేనకా గాంధీ, "భారతదేశంలో తేనెటీగలు అంతరించిపోవడానికి, రసాయన ఎరువులు, రసాయన పురుగుమందుల వాడకమే కారణం. వీటిని నిషేధించాల్సిన అవసరముందని" ప్రభుత్వానికి ఎన్నోసార్లు కోరారు. కానీ "దేశంలో జన్యుమార్పిడి ప్రత్తి పంటకు మాన్‌శాంటో కంపెనీ సహకారం చాలా అవసరమని, దీని వలన భవిష్యత్తులో ఇక ఇతర రసాయన పురుగు మందులు వాడాల్సిన అవసరముండదని" ప్రభుత్వం చెబుతూ వచ్చింది. కానీ మాన్‌శాంటో విత్తనాలు వాడిన వారంతా ఇక ముందు రసాయన పురుగు మందులు వాడుకోవలసిన అవసరమే లేదని చెప్పిందంతా పెద్ద అబద్ధమని ఇప్పటికే రుజువైపోయింది. నిజానికి ఈనాడు మాన్‌శాంటో కంపెనీకి చెందిన జన్యుమార్పిడి పంటలకు గతంలో కన్న మరింత ఎక్కువగా రసాయనాలు వాడాల్సిన దుస్థితి కొనసాగుతుంది. దీనివలన ప్రజలకే కాకుండా, తేనెటీగలు, ఇతర జీవజాలానికి కూడా ప్రమాదం పెరిగిపోయిందని ఏప్రిల్ 30న 'ది సండే స్టేట్స్' పత్రికలో మేనకా గాంధీ వెలిబుచ్చిన అభిప్రాయాలు జన్యుమార్పిడి ఆవాలను వ్యతిరేకిస్తున్న శాస్త్రవేత్తల అభిప్రాయాల్ని బలపరుస్తున్నాయి.

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి నాయకత్వం వహిస్తున్న రేణుకా చౌధరి జన్యుమార్పిడి ఆవాల పంట మనుష్యుల ఆరోగ్యంపై ఎటువంటి ప్రభావం చూపుతుందో తెలియజెప్పడానికి అవసరమైన శాస్త్రీయ అధ్యయనాలు పూర్తిగా జరగలేదన్నారు.

జి.ఎం (జెనిటికల్లీ మోడిఫైడ్), హెచ్ టి (హెర్బిసైడ్ టాలరెన్స్), బిటి (బాసిల్లస్ థరంజెనెసిస్) పంటలకు (మూడింటిని జిఎం పంటలుగా పిలుస్తారు) పుట్టినిల్లయిన అమెరికాలో అక్కడి రైతాంగం వాటిని పక్కన పెడుతుండడంతో మోన్‌శాంటో వంటి కంపెనీలు మన వంటి వర్ధమాన దేశాల మీద రుద్ది సొమ్ము చేసుకొనేందుకు పూనుకున్నాయన్నది స్పష్టం. కలుపు మొక్కలు లేకుండా చేస్తుందనే పేరుతో హెచ్‌టి పంటలను సాగుచేసినా అమెరికా రైతాంగానికి ఇప్పుడు కొరకరాని కొయ్యలుగా ఏడెనిమిది అడుగుల పొడవు పెరిగి తామర తంపరగా విత్తనాలను వెదజల్లుతున్న రాకాసి కలుపు మొక్కలు నిద్ర లేకుండా చేస్తున్నాయి. ఒక్కొక్క మొక్క నాలుగున్నర లక్షల విత్తనాలను ఉత్పత్తి చేస్తుంది. పత్తి చేలల్లో అవి ఆరుమీటర్ల వరకు పెరిగి నాలుగోవంతు పత్తి దిగుబడులను తగ్గించివేస్తున్నాయి. వాటిని నిర్మూలించడం సాధ్యంగావడం లేదని అక్కడి శాస్త్రజ్ఞులు, రైతులు ప్రకటించారు. గతేడాది అక్టోబర్‌లో అర్కన్సాస్ రాష్ట్రంలోని పదిలక్షల ఎకరాల పత్తి, సోయబీన్ పంటలలో రాకాసి కలుపు మొక్కలను తీసివేయలేక అలాగే ఉంచేశారు. ఇవి ఎంత వేడి, కరువు పరిస్థితులనైనా తట్టుకొని నిలబడే విధంగా శక్తి సంపాదించాయని, వాటి వేళ్లు పంటల్లోని పోషకపదార్థాలను హరిస్తాయని, వాటిని కనుక సమూలంగా తొలగించి నాశనం చేయకపోతే ఏడాది కాలంలో పొలమంతా వ్యాపించే శక్తి కలిగినవిగా వెల్లడైంది. మన రైతాంగం పచ్చపురుగులను చేతితో ఏరివేయాల్సి వచ్చినట్లుగా ఇప్పుడు అమెరికా పొలాల్లో పెరిగిన ఈ రాకాసి కలుపును యంత్రాలు నిర్మూలించ లేకపోవడంతో మనుషుల ద్వారా తీయిస్తున్నారు. అమెరికాలో ఇప్పుడు కొత్తగా 189 రకాల కలుపు మొక్కలు నివారణ మందులను తట్టుకొనేవిగా తయారయ్యాయి. ఒకచోటి నుంచి మరో ప్రాంతానికి వేగంగా విస్తరిస్తున్నాయి.

జన్యుమార్పిడి పంటల విషయంలో అమెరికా లాంటి అగ్ర దేశమే ఇంత ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కొంటూ, దిక్కుతోచని స్థితికి గురవుతుంటే, మనలాంటి పేద దేశాల సంగతి వేరే చెప్పనక్కర్లేదు. దేశ వ్యవసాయ రంగం, ఆహార భద్రత మొత్తంగా నాశనమవుతాయి. అందువల్లనే మేధావులు, శాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణులు జన్యుమార్పిడి పంటను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దేశంలో అశాస్త్రీయ భావాలపై, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతరం పోరాడిన ప్రఖ్యాత శాస్త్రవేత్త డా. పుష్ప మిత్ర భార్గవ ఈ మధ్యనే కన్ను మూసిన సంగతి అందరికీ తెలుసు. ఆయన జన్యుమార్పిడి ఆవాల పంట వ్యతిరేకపోరాటంలో ముందు భాగాన నిలబడి "జన్యుమార్పిడి ఆవాల పంటను దేశంలో అనుమతిస్తే, ఇక మొత్తం జన్యుమార్పిడి ఆహార పంటల వరదకు గేట్లు తెరిచినట్లే అవుతుంది. వచ్చే 10-12 సంవత్సరాలలో ప్రపంచంలో అతిపెద్ద జన్యుమార్పిడి పంటలకు భారతదేశం కేంద్రం అవుతుంది. దాంతో మన దేశ వ్యవసాయరంగం అమెరికా అనుకూల బహుళజాతి కంపెనీల చేతిలో బంధీగా మారిపోక తప్పదు. బి.టి వంకాయ విషయంలో పోరాడి ఎలా విజయం సాధించామో, అదేవిధంగా బి.టి. ఆవ పంటకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఉన్న మేధావులు, రైతులు, ప్రజలు అందరూ ఐక్యంగా పోరాడి ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవాలి'' అని ఆయన ఇచ్చిన పిలుపులో అందరం భాగస్వాములవుదాం.

(రచయిత కార్మికోద్యమ నాయకులు)

మెటాఫిజిక్స్ గందరగోళం

***శాస్త్రవేత్తలుగా చెప్పుకుంటున్నవారు శాస్త్రం గురించి ఎంత అశాస్త్రీయ అవగాహనతో ఉన్నారో ఒక ఉదాహరణ ఇస్తున్నారు* సత్యం**

ఆగస్టు 2017 'సైన్స్ రిపోర్టర్' మాసపత్రికలో 'డిఫైనింగ్ సైన్స్' శీర్షికతో ఒక శాస్త్రవేత్త ఒక వ్యాసాన్ని రాశాడు. ఆ వ్యాసం విపరీతార్థాలకు దారితీసేదిగా ఉంది. అందుకే నా అభిప్రాయం రాయక తప్పడం లేదు. ఆ శాస్త్రవేత్త ఆ వ్యాసంలో 'సైన్స్ అంటే ఏమిటి? ప్రకృతిని అధ్యయనం చేయడమేనని కొందరు నిర్వచిస్తారు, మరికొందరు ప్రకృతిలో లభ్యమయ్యే వస్తువుల గుణాలను అధ్యయనం చేయడమేనని నిర్వచిస్తారు. ఇంకొందరు ప్రకృతిలో ఉన్న జీవ – అజీవ రంగాలను లేదా ప్రకృతి దృగ్విషయాలను చూడడం, అధ్యయనం చేయడమేనని అంటారు' అని రాశారు.

'కాని, ఈ ప్రతిపాదనలు ఏవీ కూడా సైన్స్ అంటే కచ్చితంగా నిర్వచించ లేవు.' మరి సైన్స్ అంటే ఏమిటి? ఆయన ఇలా రాశారు. 'సైన్స్ అంటే క్వాంటిఫికేషన్ అని నిర్వచించాలి' ఈ నిర్వచనానికి సమర్థనగా ఈ కింది ఉదాహరణలు పేర్కొన్నారు.

'ఒక వ్యక్తికి జ్వరం వచ్చిందనుకుందాం! వంద సంవత్సరాల కిందట కొన్ని కుటుంబాల దగ్గర మాత్రమే థర్మా మీటర్లు ఉండేవి. సాధారణంగా జ్వరాన్ని మనం నాడి (పల్స్) ని చూడడం ద్వారా, స్పర్శ ద్వారా కనుక్కుంటాం... అయితే శరీర వేడిని లేదా జ్వరాన్ని చాలా సందర్భాలలో చేతితో నాడిని చూడడం ద్వారా జ్వర పరిమాణాన్ని చెప్పలేం. థర్మా మీటర్‌తో చెప్పగలం. ఇలా శరీర ఉష్ణోగ్రతను కొలవడం అనేది సైన్స్ చిత్రపటంలోకి వస్తుంది. శరీర ఉష్ణోగ్రత పరిమాణాన్ని (క్వాంటిఫైడ్) సంఖ్యాపరమైన పరిమాణాన్ని బట్టి అంటే సెంటిగ్రేడ్, ఫారెన్‌హీట్‌తో లెక్కపెడతాం. కనుక ఈ విధంగా శరీర ఉష్ణోగ్రతను కొలవడానికి థర్మా మీటర్‌ను ఉపయోగించడం అనేది ఒక సైంటిఫిక్ చర్య (సైంటిఫిక్ యాక్ట్) గా రూపొందింది.'

అలాగే 'ప్రఖ్యాత ఆర్కిమెడిస్ ప్రిన్సిపుల్‌కు పరిమాణాన్ని లెక్కపెట్టడం అనేది పునాది' అనీ 'న్యూటన్ ఐన్‌స్టయిన్, మాక్స్‌ప్లాంక్, హిగ్స్ బోసాన్‌లు పరిమాణాన్ని లెక్క బెట్టిన వాళ్లు'గా పేర్కొన్నాడు. ఇలా ఈ ఉదాహరణలు చెప్పి ఆ వ్యాసంలో 'కనుక సైన్స్ అంటే క్వాంటిఫికేషన్' అని నిర్వచించాడు.

నిజమే! మనం జ్వరాన్ని కొలవడానికి, దాని పరిమాణాన్ని తెలుసుకోవడానికి థర్మా మీటర్‌ను ఉపయోగిస్తాం. అది శాస్త్రీయ చర్యే.ఏ ఆవశ్యకత థర్మా మీటర్‌ను రూపొందించింది? ఈ ప్రశ్నను కూడా పక్కన పెడదాం! అయితే క్వాంటిఫికేషన్ అంటే అర్థమేమిటి? క్వాంటిఫికేషన్ అంటే పరిమాణాన్ని గ్రహించుట అని అర్థం. ఇది మ్యాథమెటిక్స్ నిర్వచనం లోనిది. 'ప్యూర్ మ్యాథమెటిక్స్ ఇజ్ సైన్స్ ఆఫ్ క్వాంటిటీ' లేదా ఇంకా సమగ్రంగా చెప్పాలంటే 'ప్యూర్ మ్యాథమెటిక్స్ డీల్స్ విత్ ది స్పేస్ ఫార్మ్స్ అండ్ క్వాంటిటీ రిలేషన్స్ ఆఫ్ ది రియల్ వరల్డ్' ఈ నిర్వచనాన్ని వ్యాసకర్త సంగ్రహించాడు. ఆ వ్యాసంలో మ్యాథమెటిక్స్ అనే పదాన్ని ఎక్కడా రాయలేదు. మ్యాథమెటిక్స్ నిర్వచనాన్ని సైన్స్ నిర్వచనంగా రాశాడు. ఇది ఆ శాస్త్రవేత్తకు కూడని పని. సైన్స్‌ను సైన్స్‌లోని ఒక విభాగం (ముఖ్యమైన విభాగమే) లోకి కుదించడానికి ప్రయత్నించాడు. ఇది గందరగోళాన్ని సృష్టిస్తుంది.

నిజానికి సైన్స్ అంటే ఏమిటి? సైన్స్ అనేది ప్రకృతితో జరుగుతున్న పోరాటంలో మార్చడం, మార్చడం ద్వారా తెలుసుకోవడం ఒక ముఖ్యమైన (ఫీల్డ్) రంగం. సైన్స్ మనిషి విస్తరణకు దోహదపడేది. ఇంకా చెప్పాలంటే సైన్స్ ఒక అరూపమైన భావన.

ఫిజిక్స్, మ్యాథమెటిక్స్, కెమిస్ట్రీ, బయోకెమిస్ట్రీ, బయోలజీ, జువాలజీ, న్యూక్లియర్ ఫిజిక్స్, ఆస్ట్రానమీ ఈ (సబ్జెక్ట్) విభాగాలన్నీ సైన్స్ నిర్దిష్ట రూపాలు (కాంక్రీట్ ఫార్మ్స్). అలాగే ఆర్ట్స్ (సబ్జెక్ట్స్) విభాగాలు ఉన్నా అవి సైన్స్ స్థాయికి రాలేదు.

శాస్త్రీయ చర్యలే శాస్త్రీయ దృక్పథాన్ని కలుగ చేస్తాయి. అధికారిక శాస్త్రవేత్తలు (అఫిషియల్ సైంటిస్ట్స్) మెటాఫిజికల్ దృక్పథాన్ని అంటే అధిభౌతికవాద దృక్పథాన్ని వదులుకుని ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని వ్యాప్తి చేయడానికి కృషి చేస్తారని ఆశిద్దాం. వీ

(రచయిత సామాజిక కార్యకర్త)

(... 4వ పేజీ తరువాయి)

నులిమేయాలనే ప్రయత్నాలు దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయి. మేధావుల హత్యలు ఈ కోవకే చెందుతాయి. ఇపిడబ్ల్యు యాజమాన్యంపై ఒత్తిళ్లు కూడా ఇందులో భాగంగానే చూడాల్సిన సందర్భం ఇది ఇపిడబ్ల్యు నిరాటంకంగా కొనసాగాలని ఆసిస్తున్నాం. ఆ అవసరం కూడా నేడు ఉన్నది. ఈ వ్యాసాలను వీక్షణం పాఠకులకు చేరువ చేసినందుకు 'వీక్షణం'కు కృతజ్ఞతలు.

– మహేష్
కరీంనగర్

వీక్షణం సెప్టెంబర్ 2017 సంచికలో సంపాదకీయం బాగుంది. దేరా బాబాకు వ్యతిరేకంగా వచ్చిన కోర్టు తీర్పు అనంతరం జరిగిన హింసాకాండ గురించి, దేరా బాబా గుర్మీత్ సింగ్ రామ్ రహీమ్ ఇన్సాన్ నేపథ్యం గురించి, అతడు పాల్పడిన అకృత్యాల గురించి, దేరా సచ్చా సౌదా పూర్వాపరాల గురించి, అలాగే భక్తి ముసుగులో దాగున్న అరాచక శక్తులు, బహిరంగ సాక్ష్యంగా నిలిచిన వారి దుశ్చర్యల గురించి, సుదీర్ఘకాలంగా వారితో పరస్పర సహకార సంబంధాలు కలిగి ఉన్న రాజకీయ పార్టీల గురించి చక్కగా వివరించారు.

– ఎస్. కిశోర్ కుమార్
హైదరాబాద్

'జిగిరి' నవల-రాజ్యాంగ నైతికత

- కె.పి. అశోక్‌కుమార్

పెద్దింటి అశోక్ కుమార్ కరీంనగర్ జిల్లా గంభీరావుపేట మండలంలోని భీముని మల్లారెడ్డి పేట గ్రామంలో జన్మించారు. లింగన్నపేట హైస్కూలు విద్య, గంభీరావుపేటలో ఇంటర్మీడియట్, సిద్ధిపేటలో బిఎస్‌సి, కాకతీయ యూనివర్సిటీలో ఎంఎస్‌సి (మాథమెటిక్స్) పూర్తి చేశారు. ఉస్మానియాలో బిఇడి చదివిన వారు ప్రస్తుతం ఇల్లంతకుంట మండలంలోని రామిజీపేటలో గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. 1999లో తొలికథ 'ఆశ నిరాశ ఆశ' ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధంలో అచ్చయింది. ఇప్పటివరకు దాదాపుగా వంద కథలు రాశారు. అనేక కథలకు బహుమతులు వచ్చాయి. ఐదు కథా సంపుటాలు ప్రచురితమయ్యాయి. సంక్షుభిత సమాజాన్ని, ధ్వంసమైపోతున్న కుల వృత్తులను, కళావిహీనమైన పల్లెలను, దారిద్ర్యం - వలసలను, ప్రపంచీకరణ ఫలితాలను విశ్లేషిస్తూ రచనలు చేయడం ఆయన ప్రత్యేకత. కథలను వైవిధ్యభరితంగా తీర్చిదిద్దే పెద్దింటి అశోక్ కుమార్ మంచి నవలాకారుడు కూడా. విభిన్న ఇతివృత్తాలతో ఎడారి మంటలు, ఊరికి ఉప్పలం, సంచారి, దాడి అనే నవలలను అంతకు ముందే వెలువరించారు. 'జిగిరి' ఆయన ఐదో నవల. ఇందులో ఎలుగుబంటి ఒక క్రూర జంతువు. అది అడవి నుంచి ఊరికి వచ్చి మనుషులతో స్నేహం చేసి మృగ లక్షణాలను పోగొట్టుకుని సాధువైపోతుంది. కాని సాధువులా ఉండాల్సిన మనిషి మృగమైపోతాడు. మృగ లక్షణాలున్న మనిషికి, సాధు లక్షణాలున్న మృగానికి మధ్య స్నేహాన్ని, సంఘర్షణను హృద్యంగా చిత్రించిన నవల 'జిగిరి'.

'జిగిరి' నవలలో కథ విషయానికి వస్తే...-ఎలుగుబంటిని ఆడించి పొట్టపోసుకునే దంపతులు ఇమామ్, బీబమ్మ. వారు ఆడించే ఎలుగుబంటి చనిపోగా, జీవనాధారం కోల్పోయి దిగాలు పడిపోతారు. అలాంటి పరిస్థితిలో ఒకరైతు వచ్చి తల్లి ఎలుగు, కూనతో వచ్చి తమ పొలం నాశనం చేస్తున్నదనీ, దాన్ని పట్టుకోమని చెప్పగా ఇమామ్‌కు ప్రాణం లేచివస్తుంది. కాని అతనికి ఎలుగును మచ్చిక చేసుకోవడం, ఆడించడం మాత్రమే తెలుసు. వాటిని పట్టుకోవడం తెలీదు. అయినా ప్రాణాలకు తెగించి చీకట్లో మాటువేసి, ఉచ్చులు పన్ని ఎలుగు కూనను బందీగా పట్టుకుంటాడు. మంటతో రెచ్చగొట్టి తల్లి ఎలుగును తరిమేస్తాడు.

ఆరు నెలల ఆ ఎలుగు కూన కొత్త వాతావరణానికి, తిండికి అలవాటు పడక కృంగి కృశించిపోతుంది. ఇమామ్ దంపతులు వైద్యులకు, దర్గాలకు తిప్పి చూపిస్తారు. బీబమ్మ కొడుకు చాంద్ ఏడాది వయసువాడు. బీబమ్మ ఒక రొమ్మును చాంద్‌కు, ఇంకో రొమ్మును షాదుల్ (ఎలుగుబంటి) కిచ్చి పెంచుతుంది. షాదుల్, చాంద్ అన్నదమ్ముల్లా పెరుగుతారు. బీబమ్మ షాదుల్‌ను తన కొడుకుకంటే ఎక్కువగా ప్రేమగా చూసుకునేది. ఇమామ్ శిక్షణ కోసం షాదుల్‌ను హింసిస్తుంటే ఆమె తట్టుకోలేకపోయేది. క్రమంగా షాదుల్ అన్ని విద్యలను నేర్చుకుంటుంది. రెండు చేతులు జోడించి



జిగిరి - నవల - పెద్దింటి అశో[illegible]
కుమార్ - నయనం ప్రచుర[illegible]
136 పేజీలు, 1/10 డెమీ, [illegible] 75
ప్రతులకు : పెద్దింటి అశోక్ కు[illegible],
మల్లారెడ్డిపేట పోస్ట్, గంభీరావుపే[illegible]
మండల్, కరీంనగర్ - 505 [illegible]

చుట్టూ తిరగడం, బతుకమ్మ ఆడడం, తాయెత్తులు విసరడ[illegible] [illegible] ప్రదర్శించి ప్రజల అభిమానాన్ని చూరగొనేది. షాదు[illegible] [illegible]కి పోయినా ధాన్యంతో లేదా తిండితో వారి జోలె నిండిపో[illegible] [illegible] వచ్చిన తరువాత మూడు పూటలా వారు తినగలుగుతారు. [illegible] కూడా వచ్చేది.

నిరుపేదలకు, బలహీన వర్గాలకు ఉండడానికి ఇల్లు [illegible] చేసుకోవడానికి కొంత పొలం ఇచ్చే ప్రభుత్వ పథకా[illegible] ఇమామ్‌కు ఇందిరమ్మ ఇల్లు రాకపోయినా అతడ్ని నిరుపే[illegible] రెండెకరాల పొలం ఇవ్వడానికి అధికారులు నిర్ణయిస్తా[illegible] [illegible]కి కొత్తగా వచ్చిన ఇన్‌స్పెక్టర్ కులాభిమానంతో వాళ్లను రెక[illegible] ఇకమీదట ఎలుగుబంటిని ఆడించవద్దనే షరతు పెడతా[illegible] [illegible] సంరక్షణ చట్టం కింద అది నేరమని చెబుతారు. అయి[illegible] దగ్గర ఎలుగు లేదని అబద్ధమాడతారు. ఇంటికొచ్చిన [illegible] రెండెకరాల ఆసామి అయినట్లు కలలుగంటాడు. ఆ కల [illegible] షాదుల్‌ను వదులుకోవాలి. షాదుల్‌ను కన్న కొడుకుకం[illegible] చూసుకున్న బీబమ్మను భూమి ఆశ, చాంద్ మీద ప్రేమ [illegible] షాదుల్‌ను విడిచిపెట్టమని ఇమామ్ మీద తల్లి కొడుకులు [illegible] గత్యంతరం లేని ఇమామ్ షాదుల్‌ను తీసుకుని దూర[illegible]లో విడిచిపెడతాడు. అయినా అది ఒక రాత్రి వెతుక్కుం[illegible]కి వచ్చేస్తుంది. ఇక దాన్ని తమ బంధువులకు అమ్ముతానని [illegible] కొనరు సరికదా ఊరికే ఇచ్చినా తీసుకోని పరిస్థితి. చేసేది [illegible]తో తిరిగివచ్చిన ఇమామ్ మీద తల్లికొడుకులు ఎగిరిపడతా[illegible] వదులుకోలేక ఇమామ్ నాటకాలాడుతున్నాడని [illegible] ఎలుగుబంటి ఉందని ఎవరు చూసినా లేదా చెప్పి[illegible] తమకురాదు. అందుకని చాంద్ ఇక ఆగలేక షాదుల్‌ను [illegible] గోతిలో పూడ్చి పెట్టాలనుకుని విఫలమవుతాడు. ఇమా[illegible] వాలినా సహించని షాదుల్ - చాంద్, ఇమామ్ మీద [illegible]తో ఆగ్రహించి చాంద్ మీద దాడి చేయడంతో అంతా భ[illegible] దాంతో చాంద్ తను కావాలో, షాదుల్ కావాలో తేల్చు[illegible] మూర్ఖుడైన చాంద్ అన్నంత పనిని చేస్తాడేమో[illegible] భయపడిపోతాడు. దాన్ని తన చేతులతో చంపలే[illegible]

తీసుకుపోయి పిచ్చెక్కే మందు ఇస్తే, అది మతి పోగొట్టుకుని తిరిగి ఎటో వెళ్లిపోతుందని ఇమామ్ నమ్మబలుకుతాడు. పెంచిన ప్రేమకు లొంగిపోయిన ఇమామ్ దానికి మందు పెట్టలేక తిరిగి ఇంటికి తీసుకువస్తాడు. చాంద్ సోదర ప్రేమను, బీబమ్మ పెంచిన ప్రేమను మరిచిపోయి ఎందుకు క్రూరంగా ప్రవర్తిస్తున్నారో ఇమామ్‌కు అర్థం కాదు. షాదుల్‌ను చంపడం ఇమామ్‌తో కాదని నిర్ణయించుకున్న తల్లి కొడుకులు విషం తెచ్చి షాదుల్ ఆహారంలో కలిపి ఇవ్వాలని ప్లాన్ చేస్తారు. విషం ఎక్కి అది నరకయాతన పడి గలాభా సృష్టిస్తే అందరికి తెలుస్తుంది. కాబట్టి దాన్ని అడవికి తీసుకెళ్లి అక్కడే విషాహారం తినిపిస్తానని చెప్పి ఇమామ్ షాదుల్‌ను తీసుకుని అడవికి వెళతాడు. ఇంక వారు తిరిగి రాలేదని చెబుతూ నవల ముగుస్తుంది.

ఈ నవల గొప్పతనాన్ని మూడు అంశాలుగా విభజించవచ్చు.

1. ఎలుగుబంటి ప్రవర్తన – వాటి జీవిత విధానం గురించి రచయిత చేసిన సునిశిత పరిశీలన.

2. ఒక అడవి మృగం పెంపుడు జంతువులా మారిన విధానం – ఇమామ్ కుటుంబంతో దానికున్న అనుబంధం.

3. ఎలుగుబంటిని రక్షించుకోవడానికి ఇమామ్ చేసిన పోరాటం – అతను పడిన క్షోభ.

మానవీయ విలువలు సంతరించుకున్న ఎలుగుబంటి ఈ నవలకు కేంద్రం. అది కుటుంబంలో ఒక వ్యక్తిగా కలిసిపోయిన విధానాన్ని తెలియపరచడానికి గాను ఎలుగుకు సంబంధించిన ప్రతి చిన్న విషయాన్ని రికార్డు చేయడంలో రచయిత ఒక జంతు శాస్త్రవేత్త పాత్రను పోషించారు.

ఎలుగును అడవికి తీసుకెళ్లిన ఇమామ్ దాన్ని సంబోధిస్తూ 'నిన్ను అడవి నుంచి తెచ్చిన్నాడు ఇప్పపూల సారా తాగించిన. ఇల్లు విడిచి పారిపోకుండా మరుగు మందు తినిపించిన. బతుకుతెరువు కోసం మొగతనం పోవడానికి చెక్కమందు పెట్టిన. ఇప్పుడు నిన్ను వదిలించుకోవడానికి ఎర్రిమందు పెడుతున్న. నిన్ను అన్నింటికి దూరం చేసిన. ఇప్పుడు నా నుంచి కూడా దూరం చేసుకుంటున్నా' అని ఆక్రోశిస్తాడు. ఇందులో పేర్కొనబడిన మందులన్నీ జానపద వైద్య విజ్ఞానం గురించి తెలియజేస్తాయి. అడవిలో ఉండే ఏ చెట్లు, ఏ మూలికలు, ఏ బెరడులు ఎంత నిష్పత్తిలో కలిపితే వాటి ఫలితం ఎలా ఉంటుందో బాగా తెలిసిన ఇమామ్ వాటన్నింటిని ఎలుగుబంటిపై ప్రయోగించి ఫలితాలను రాబట్టుకుంటాడు.

ఈ నవలంతా చదివినవారు ఇమామ్, షాదుల్ అనుబంధానికి ముగ్ధులైపోతారు. ఎలుగుబంటిని ఉంచుకోవద్దనే ప్రభుత్వ చట్టాల సాకు చూపి ఇమామ్ కుటుంబాన్ని నాశనం చేశారనే అభిప్రాయానికొస్తారు. ఒకవేళ చట్టం ఉన్నా, షాదుల్ విషయంలో చూసీ చూడనట్లు వదిలేస్తే ఏం పోయేదని వాదించేవారున్నారు. దీనివల్ల సెంటిమెంట్ పేరిట రచయిత అల్లిన కథాకథనాలతో ప్రభావితులై పాఠకులు తమ అభిప్రాయాన్ని మార్చుకునే ప్రమాదముందని తెలుస్తుంది.

రాజ్యాంగ నైతికత :

ఎలుగుబంటి ఆట ప్రాచీన జానపద కళారూపం. ప్రాచీనకాలం నుండి మొదలుకుని క్రీ.శ. 1950 వరకు ఎలుగుబంటి ఆటను ప్రజలు, ప్రభువులు ఆదరించారు. అక్కడి నుండి ఒక్కసారిగా అంటే స్వాతంత్ర్యం వచ్చి రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుండి ఎలుగుబంటి ఆట నేరంగా తయారయింది. కోతులను ఆడించడం, పాములను ఆడించడం, కుక్కలు – గుర్రాలకు శిక్షణ ఇవ్వడంలో లేని అభ్యంతరం ఎలుగుబంటిని ఆడించడానికి ఎందుకుండాలని కొంత మంది ప్రశ్నించవచ్చు. ఇవన్నీ పెంపుడు జంతువులు. ఎలుగుబంటి అడవి జంతువు. అడవులు క్షీణించడం, వేట పేరుతో అడవి జంతువులను చంపుతుండడంతో అవి అంతరించిపోయే ప్రమాదముంది. వాటిని కాపాడడానికి గాను వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని తయారు చేశారు. అంతకు ముందు లేనిది కొత్తగా ఈ చట్టం తేవడం అనవసరం అని వాదించేవాళ్లున్నారు. సామాజిక ఆమోదం పొందడం వేరు. రాజ్యాంగాన్ని మన్నించడం వేరు. అనాదిగా కొనసాగుతున్న అచారాలకు, సంప్రదాయాలకు అడ్డుకట్ట వేయడానికి – భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రజల నడవడికను పెంచడానికి – వారిలో సత్ప్రవర్తనను – ఆరోగ్యకరమైన, అభివృద్ధికరమైన ఆలోచనా విధానాన్ని పెంచడానికి రాజ్యాంగం కొన్ని నియమ నిబంధనలను ఏర్పరచింది. అందులో భాగమే వన్యప్రాణి సంరక్షణ చట్టం.

నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న మనదేశంలో ఈ చట్టాల గురించి అందరికి తెలిసే అవకాశం లేదు. తెలుసుకున్న తర్వాత ఇష్టం ఉన్నా, లేకపోయినా ఆ చట్టాలకనుగుణంగా నడుచుకోకతప్పదు. 'జిగిరి' నవలలో – ఎలుగుబంటిని ఆడించడం వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద నేరమని ఇమామ్‌కు తెలియదు. ఇందిరమ్మ ఇళ్ల ప్రసక్తిని బట్టి కథాకాలాన్ని 1980గా అంతఃసాక్ష్యాల్ని బట్టి గుర్తించవచ్చు. ఇమామ్‌కు తెలియకపోయినా చాంద్ తరానికి వచ్చేసరికి ఆ చట్టం గురించి అతనికి తెలిసిపోతుంది. ఇమామ్‌ను ఎంఆర్‌ఓ పిలుస్తున్నాడని సుంకరి వచ్చి చెప్పి 'ఏమిరా... గుడ్డేలుగు కనపడుతలేదు' అంటూ విచారించి 'ఇప్పుడు కొత్త కానూన్ వచ్చిందట. అడవి జంతువులను సంపినా, పట్టుకున్నా జైలేనట' అని అడుగుతాడు.

'ఇప్పుడే కాదు. అది ఎప్పుడో ఉండె. పోలీసోళ్లకు ఎప్పుడు తడుపుతుంటిమి. వాళ్లు చూసి చూడనట్లు పోదురు. ఫారెస్టోళ్లు కూడా ఆశపడుదురు. అయిదో, పదో అడుగుదురు. కాళ్లు మొక్కి బతిమిలాడుకుందుము. ఇప్పుడు ఎస్సైలు కొత్తగా వచ్చింద్రు గదా! కానూన్ అంటంద్రు' అని చాంద్ చెబుతాడు. అందుకే ఇమామ్ ఎలుగుబంటిని అమ్మడానికి పోయినప్పుడు, ఒకప్పుడు అది కావాలని అడిగిన వారు కూడా కొనడానికి ముందుకురారు. ఊరికే ఇచ్చినా తీసుకోరు. అంటే అప్పటికీ ఈ చట్టం గురించిన అవగాహన వారికి ఉందనే అనుకోవాలి.

ఎలుగుబంటిని వదిలించుకోవడానికి ఇమామ్ చేసిన ప్రయత్నాలు పాఠకునిలో సానుభూతిని, సెంటిమెంట్‌ను పెంచడానికి రచయిత ఉపయోగించుకున్నారు. ఇమామ్ దాన్ని అడవిలో వదిలేసి వస్తే, అది తిరిగి ఇంటికి చేరుకుంటుంది. ఇక అది తమల్ని వీడిపోదని నిర్ధారించుకున్న చాంద్ దాన్ని చంపడానికి ప్రయత్నిస్తూ ఉండడం – ఇమామ్ అడ్డుకోవాలనుకోవడం మామూలైపోతుంది. తమ దగ్గర వన్యప్రాణి ఉన్నట్లుగా ఎంఆర్‌ఓ ఆఫీసులో కానీ, తెలియపరిస్తే, వాళ్లు జువాలజికల్ పార్క్ వాళ్లకు చెప్పడం, వాళ్లు వచ్చి వాహనంలో తీసుకుపోవడం జరుగుతుంది. దీనివల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఈ విషయం వాళ్లకు తెలియదా అంటే తెలుసు. 'భూమి కావాలంటే ఎంఆర్‌ఓ గుడ్డేలుగుని ఆడించవద్దని కండీషన్ పెట్టాడు. షాదుల్‌ను పట్నంల జంతు ప్రదర్శనశాలకు అప్పజెప్పాలెనట. మన ఇంట్లో ఉండనీయద్దంట' అని చాంద్ చెబుతాడు. తర్వాత ఈ విషయాన్ని

ఓటు, నోటు, కులాధిపత్య రాజకీయాలు

భారతదేశంలో ప్రజాస్వామ్యమనేది లేదని, కులాధిపత్య, ధనాధిపత్య సామ్రాజ్యవాద దళారీల పాలన సాగుతోందని, దళిత, బడుగ వర్గాలు ఏకమై ఈ ఆధిపత్య రాజకీయాలను ఎండగడితేనే అంబేద్కర్ ఆశయాలు నెరవేరతాయని అంటున్నారు **డా. కత్తి పద్మారావు**

భారతదేశ రాజకీయాలు ఈనాడు సంక్షోభంలో ఉన్నాయి. పెట్టుబడిదారీ సామ్రాజ్యవాద కులవాద శక్తుల చేతుల్లో ఓటు సరుకుగా మారింది. ప్రజలు ఓటు విలువను కూడ మరిచిపోయి ఓటును అమ్ముకుంటున్నారు. భారత రాజకీయ చరిత్రలో ఓటు కొనుగోలు చర్య ఎన్నికలకు ఉండే ప్రజాస్వామిక దృక్పథానికి వెన్నుపోటు పొడుస్తుంది. ప్రజలు చైతన్యంతో, ఆలోచనతో, అవగాహనతో తమకు మేలు చేసే నాయకులను ఎన్నుకోవాల్సిన ప్రజాస్వామ్యంలో డబ్బులకు ఓట్లు అమ్ముకుంటున్నారు. డబ్బులున్న పార్టీలు కొనుక్కుంటున్నాయి. ఈనాడు స్వాతంత్ర్య ఫలాలను స్వాతంత్రోద్యమ చరిత్రను ఇప్పుడున్న పాలకవర్గం అపహాస్యం చేస్తుంది. ప్రజల నుండి, ప్రజల కొరకు, ప్రజల చేత ఎన్నుకోబడాల్సిన ప్రజాప్రతినిధులు ధనస్వాముల చేతుల్లోకి వెళ్లడం ఆశ్చర్యకరమైన విషయం. అందువల్లే నెహ్రూ కాలం నుంచి కూడా భారతదేశ రాజకీయాల్లో కులం, మతం, డబ్బు, అధికారం, ఆధిపత్యం, పెత్తనం కొనసాగుతూ వచ్చాయి. నెహ్రూ కానీ, ఇందిరాగాంధీ కానీ ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ నాయకులు కానీ ఆయా రాష్ట్రాల్లో ధనం ఉన్న కులాలకే ఆధిపత్యం ఇచ్చారు.

కులాధిపత్య రాజకీయాలు

ఆయా రాష్ట్రాల్లో ధనం ఉన్న కులాలన్నీ కూడా అల్ప [illegible] ఈ కులాధిపత్య భావనే భారత రాజకీయాల్లో తక్కువ [illegible] కులాలకు కూడా తమ ధనం వల్ల, ఆధిపత్యం వల్ల [illegible] వస్తుంది. ఆంధ్రదేశంలో ఉన్న కమ్మ, రెడ్డి మూడు, ఏడు [illegible] మాత్రమే. అందుకే ఈ కులాధిపత్య మూలాల గురించి [illegible] రామమనోహర్ లోహియా ఇలా విశ్లేషించారు. 'వే[illegible] కాకపోయినా వంద సంఖ్యలో భారతీయ సమాజం [illegible] కులాలుగా విభజితమై వాటికి సాంఘిక, రాజకీయ [illegible] సంతరించుకున్నందువల్లనే భారతదేశం విదేశీ సేనల ముందు [illegible] వచ్చి ఉంటుందని అవగతమౌతున్నది. భారతదేశ [illegible] కులకట్టుబాట్లు సడలి ఉన్న కాలాల్లో మాత్రమే, భారతదేశం [illegible] తలొగ్గని సందర్భాలు కనిపిస్తాయి. ఈ విషయంలో [illegible] చరిత్రాధ్యయనం తప్పుడు మార్గాల్లో సాగుతున్నది. [illegible] ఓడిపోయిన, శోచనీయమైన విదేశీ దండయాత్రల పరంపర [illegible] అంతరంగిక కలహాలు, కుట్రలు అని ఆరోపిస్తున్నారు [illegible]

రచయిత ఉద్దేశపూర్వకంగా దాటవేసి ఎలుగుబంటిని చంపడానికి చేసిన ప్రయత్నాలతో పాఠకులలో దాని పట్ల సానుభూతిని పెంచడానికి ప్రయత్నించాడు.

ఎలుగుబంటి ఆటను నిషేధిస్తే, దానిమీద ఆధారపడి బతికేవాళ్ల జీవనాధారం పోతుంది. వాళ్లు జీవించే హక్కులను లాక్కున్నట్లే అవుతుంది కదా అని ప్రశ్నించేవాళ్లున్నారు. భారత రాజ్యాంగంలో 21వ అధికరణంలో చట్టం నిర్దేశించిన విధంగా తప్ప మరొక విధంగా వ్యక్తికి గల జీవించే హక్కును గానీ, అతనికి గల స్వేచ్ఛను హరించరాదని స్పష్టంగా తెలియజేశారు. అందుకని వాళ్లు ప్రత్యామ్నాయాలను వెతుక్కోక తప్పదు. చట్టం సంగతి అలా ఉంచినా, ఇలాంటి ప్రాచీన జానపద కళారూపాలన్నీ క్రమంగా కనుమరుగవుతున్నాయి. సినిమాలు, కేబుల్ టివి వచ్చిన తర్వాత ఎవరూ ఇప్పుడు కళారూపాలను పట్టించుకోవడం లేదు. మారిన పరిస్థితుల్లో ఎలుగుబంటి ఆట ద్వారా పొట్ట నింపుకోవడం కూడా కష్టమే. అందుకని క్రమంగా ఇలాంటి వాళ్లు తమ వృత్తులను వదిలేసి కూలీలుగానో, బిచ్చగాళ్లగానో మారిపోతున్నారు.

ఎలుగుబంటిని ఆడించేవాళ్లు సంచారజీవులు. దళితులు, బలహీన వర్గాల మాదిరిగానే సంచార జీవులకు కూడా ప్రభుత్వమే పూనుకొని ఇళ్లు కట్టించి ఇస్తుంది. ఇల్లు దొరికిందంటే వారు సంచార జీవితాన్ని కోల్పోతారు. దాంతో తమ వృత్తికి దూరమవుతారు. ఈ నవలలో జరిగింది, జరగబోయేది కూడా అదే. ఇమామ్‌కు ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో ఇల్లు దొరకదు. కాని ఇల్లు, ముంగిలి [illegible] వారికోసం రెండెకరాల భూమిని కేటాయించే పథకంలో ఇన్[illegible] వల్ల ఇమామ్ ఆ జాబితాలో చేరిపోతాడు. ఆ భూమిని దక్కి[illegible] కోసం చాంద్ పడిన ఆరాటమే, ఎలుగుబంటి జీవన [illegible] మారిపోతుంది.

మనిషికి జీవించే హక్కు, వన్యప్రాణి సంరక్షణ చట్టం రా[illegible] నిర్దేశించిన అంశాల మధ్యే వైరుధ్యం ఏర్పడ్డప్పుడు జరిగే [illegible] ఈ నవలకు ప్రధాన సూత్రం కాబట్టి – రాజ్యాంగ నైతిక [illegible] రచయిత స్వీకరించిన వస్తువు – దాని నిర్వహణ ఛాలెంజ్‌గా [illegible]

మొత్తానికి మనిషికి, మృగానికి ఉన్న అనుబంధా[illegible] అద్భుతంగా చిత్రీకరించింది. దీనితో పాటు సంచార జీవు[illegible] విధానం, మారుమూల తెలంగాణ పల్లెల వాతావరణా[illegible] మాండలికాన్ని పొదువుకున్న ఈ నవల ఉత్కంఠభరితం [illegible] పాఠకులను ఆకట్టుకోగలిగింది. దీనికి 'ఆటా' నవలల పోటీ[illegible] బహుమతి లభించింది. సాహిత్య అకాడమీ ప్రమేయం లేకు[illegible] భారతీయ భాషలలోకి అనువాదమైన నవలగా ఒక అరుదై[illegible] సాధించుకున్నది.

(2-11-2014 అస్మిత, సాహిత్య అకాడమీతో కలిసి [illegible] 'రాజ్యాంగ నైతికత – స్వాతంత్ర్యానంతర తెలుగు సా[illegible] సదస్సులో సమర్పించిన వ్యాసం)

అర్థరహితమైంది. ఒకే ఒక్క బ్రహ్మాండమైన కారణం కులం. జనాభాలో పది మందిలో తొమ్మిది మందిని ప్రేక్షకులుగా చేసిపారేస్తుందది. ఘోరాతి ఘోరమైన జాతీయ దుర్ఘటనల పట్ల కూడా నిజానికి వారు ఎలాంటి శ్రద్ధను కానీ కనపరచకుండా ఊరికే గమనిస్తూ ఉంటారు. వేల సంవత్సరాలుగా కులాలు పాతుకొనిపోయాయి. కొన్ని లక్షణాలనూ, రీతులనూ ఆవిష్కరించాయి. ఒకరకమైన సహజ సిద్ధమైన ఎంపిక జరిగిపోయింది. ఈ ఎంపిక సహజసిద్ధంగా ఎంత సార్థకమైనదో సామాజికపరంగా కూడా అంతే సార్థకమైంది. వర్తకం, చేతిపనులు, వ్యవసాయం, పరిపాలనా రంగం, సిద్ధాంత ప్రవచనాలకు సంబంధించిన కార్యకలాపాలన్నీ వంశపారపర్యమైనవై పోయాయి. ఇందులో నుంచి బయటపడి విజయాన్ని సాధించటం ప్రతిభాశాలికి మాత్రమే సాధ్యం.

ఈ విధంగా కులాల వారీగా ప్రతిభా సామర్థ్యాలను నిర్ధారించి, వంశపారపర్యమైన ఎంపిక జరుగుతూ ఉన్నందువల్ల అనేక ప్రయోజనాలు కూడా సమకూరుతాయని ఎవరైనా ఆశించవచ్చు. అయితే అన్నిరకాల పనులకూ సమానమైన సామాజిక ప్రతిష్ఠ సమానమైన ఆర్థిక లాభం సమకూరుతూ ఉండేట్లయితే అది సంభవమయ్యేదే. అలాంటిదేమీ లేదన్న సంగతి అందరికీ తెలిసిందే కదా. కొన్ని పనులను, ఇతర పనులకన్నా, విశ్వసనీయం కానంత గొప్ప పనులుగా పరిగణిస్తారు. ఆ నిచ్చెన మెట్లలో నుంచి అనంతమైన నిచ్చెనమెట్లు ఉత్పన్నమవుతూ ఉంటాయి. అల్ప పనులూ, గొప్ప పనులూ అన్న వర్గీకరణతో పాటు, అల్ప పనులు చేసేవారిని నీచులుగా పరిగణించటం అవుతుంది. దాదాపు నిర్జీవమైన మట్టిముద్దలుగా వారు పేరుకొనిపోతారు. జాతి తనను తాను నూతనం చేసుకోవడానికి, మనస్ఫూర్తిని పొందడానికీ అనుగుణమైన భాండాగారాలుగా వారు ఉపకరించారు. గొప్ప పనులు చేసే కులాలు, జనసంఖ్య దృష్ట్యా అల్ప సంఖ్యాకులే అయినప్పటికీ స్వభావసిద్ధంగా జాతీయ నాయకత్వ పదవులను అధిష్ఠిస్తారు. స్వభావసిద్ధమైన అధికారాలను అత్యధికంగా కొనసాగించుకోవడానికి, పైపైన చాలా సంస్కారులుగానూ, పరిష్కృతులుగాను కనిపించినప్పటికీ, లోలోపల మోసమూ, కుట్రలూ, ఎత్తుగడలూ నిండుగా ప్రవహించే నదులుగా వ్యవహరిస్తూ ఉంటారు. ప్రజలు నిర్జీవులు, విశిష్ట వర్గాలవారు మోసకారులు. కులమే ఇలా తయారుచేసింది. కులాధిపత్య రాజకీయాలు స్వాతంత్ర్యానికి ముందే ప్రారంభమయ్యాయి. బ్రాహ్మణులు మొదట స్వాతంత్ర్యోద్యమంలో విరివిగా పాల్గొన్నట్లు నటించి స్వాతంత్ర్య కులాలను ఎక్కువగా పొందారు. అలాగే అన్నీ రాష్ట్రాలలో ఉన్న భూస్వామ్య కులాలు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నట్లుగా నాటకాలు చిత్రించి ఆ రాజ్యాధికారాన్ని అందిపుచ్చుకున్నారు.

చిన్న కులాలను చీల్చడం ద్వారా రాజ్యాధికారం

అన్ని రాష్ట్రాలలోను చిన్న కులాలను అన్నింటినీ చీల్చేసి, ఒకరికొకరికి వైరుధ్యాలు పెంచి అతి తక్కువ సంఖ్య ఉన్న కులాలు రాజ్యాధికారం చేస్తూ ప్రజల్లో వచ్చిన నిరసనను తట్టుకోవడం కోసం ఓట్లు కొనే పథకాన్ని ప్రవేశపెట్టారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ నంద్యాలలోను, కాకినాడలోను ఎన్నికల్లో గెలవడంతో చంద్రబాబు ముఖం కళకళలాడుతోంది. కానీ ప్రజాస్వామ్యం సిగ్గుపడింది. నిజానికి ఎన్నికలు అంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఏ విధమైన ప్రేరణ లేకుండా తమకు ఇష్టం వచ్చినవాళ్లని ఎన్నుకోవడం. అందుకు భిన్నంగా నంద్యాల ఎన్నికల్లో ఇంటింటికీ తిరిగి ప్రధానమైన రెండు పార్టీలు ఓటుకు రూ. 2 వేల నుంచి రూ. 7 వేల వరకు పంచారు. ఓటింగ్ శాతం కూడా బలంగా పెరిగింది. స్త్రీలు, పురుషులు, వృద్ధులు, యువకులు పోటీలు పడి అమ్ముడుపోయారు. పోటీలు పడి ఓట్లు వేశారు. మొత్తం భారతదేశ స్వాతంత్ర్యాన్ని ఈ రెండు ఎన్నికలు అపహాస్యం చేశాయి.

చంద్రబాబునాయుడు గారు ఓటు కొనడంలో, ఓటర్లను ప్రభావితం చేసే అబద్ధ ప్రకటనలు ఇవ్వడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్నాడు. ఓట్ల ఎలక్షన్‌కు అర్థాన్ని మార్చేశారు. భూమా నాగిరెడ్డి మొదట వై.ఎస్.ఆర్.సి.పిలో గెలిచాడు. తర్వాత తెలుగుదేశంలో చేరాడు. మంత్రి ఇస్తానని ఆశ చూపినందుకు, ఆలస్యమైనందుకు ఒత్తిడికి గురై మరణించాడు. మళ్లీ ఆయన కుమార్తెకు, వారసుడికి సీట్లు ఇప్పించి ఆ సెంటిమెంట్‌ను కూడా వాడుకున్నాడు. చంద్రబాబు తన మంత్రులు అందరినీ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి, ప్రతి మండలానికి డబ్బులు పంచే బ్రోకర్లుగా వినియోగించారు.

నంద్యాల, కాకినాడలలో మద్యం ఏరులై పారింది. రాయలసీమలో ఉండే కుల, మత భావనలన్నింటినీ రెచ్చగొట్టారు. ప్రజలు కూడా 'గెలిచి వీళ్లు ఏం చేయటం లేదు. ఎలక్షన్ అప్పుడే డబ్బు తీసుకుందా'మనే భావనకు వచ్చారు. ముఖ్యంగా క్రైస్తవులు, ముస్లింలు చర్చిల అభివృద్ధికి అని, మసీదుల అభివృద్ధికి అని సంఘాలు సంఘాలుగా డబ్బులు తీసుకుంటున్నారు. వ్యక్తులుగా కూడా డబ్బులు తీసుకుంటున్నారు. ఇదివరకు కింద కులాలవాళ్లు పేదవాళ్లే డబ్బు తీసుకునేవాళ్లు. ఇప్పుడు ప్రతి ఓటరు డబ్బు తీసుకుంటున్నారు. డివిజన్లకు డబ్బులు పంచేవాళ్లే రాజకీయ నాయకులుగా ఎదుగుతున్నారు. మరీ ముఖ్యంగా రౌడీషీటర్లను జైళ్ల నుంచి తీసుకువచ్చి బూత్‌కాప్చర్ టీంలుగా ముందే తయారు చేస్తున్నారు. రౌడీలకు పెద్దఎత్తున డబ్బులు ముట్టచెప్తున్నారు. ఫ్యాక్షనిజాన్ని అంతర్గతంగా పోషిస్తున్నారు. అంబేడ్కర్ విగ్రహాలు వేయటం కోసమని అంబేడ్కర్ యువజన సంఘాలు రాజకీయ నాయకుల దగ్గర డబ్బులు అడుక్కుంటున్నారు. దళిత దళారులు అనేక పదవులు పొంది దళిత వాడల్లో తిరిగి సబ్ ప్లాన్ నిధులను దళితులకు వాడని చంద్రబాబును గెలిపించటానికి కృషి చేస్తున్నారు. ఓటు ఒక వ్యక్తిగా, ఒక సంస్థగా అమ్ముడుపోవడం ప్రారంభించింది. కానీ భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చుకుంది ఇందుకు కాదు కదా! ఇలా ఓట్లు కొనే పద్ధతుల్లో, అమ్మే పద్ధతుల్లో రాజకీయం నడిస్తే ఇక భావజాల రాజకీయాలు ఉండవు. ఇక డబ్బులేని వారు నిలబడే పరిస్థితి ఉండదు. లక్షలు, కోట్లు కాంట్రాక్టుల పేరుతో కాజేసివాళ్లే ఎన్నికల్లో డబ్బు పంచి గెలుస్తారు.

ఇద్దరికీ ఒకేమార్గం

చంద్రబాబు పరిస్థితి ఇలా ఉంటే ఇక జగన్ ఆయన ఉపన్యాసాల్లో చంద్రబాబును పదే పదే ప్రస్తావించి 'ఆయన అది చేయలేకపోతున్నాడు, ఇది చేయలేకపోతున్నాడు' అని చెప్తున్నాడు కానీ తానేం చేస్తాడో చెప్పటం లేదు. ముఖ్యంగా నవరత్నాలు అని అంటున్నాడు. ఆ నవరత్నాల్లో కొత్తదనం ఏమీ లేదు. అందులో 'భూమి పంపకం ఏమీ లేదు'. 'సంపూర్ణ మద్యపాన నిషేధం లేదు'. 'వృద్ధులకు నెలకు కనీసం రూ. 10 వేల ప్రకటన లేదు'. 'వృద్ధాశ్రమాల ప్రకటన లేదు'. 'విద్యాలయాలను పునరుద్ధరించే ప్రకటన లేదు'. ముఖ్యంగా 'సబ్‌ప్లాన్ గురించిన మాట లేదు'. ఎన్నికలు మొత్తం చంద్రబాబు పద్ధతిలోనే ఈయన చేశాడు. కొంచె డబ్బులు ఎక్కువ, తక్కువ అంతే తేడా.

శిల్పా మోహన్‌రెడ్డి జగన్ ఎంపి సీటు ఇచ్చేవరకు తెలుగుదేశంలో

ఉన్నవాడే. ఆ సామాజిక వర్గం అరాచకం ఎన్నికల్లో మనకు తెలియంది కాదు. అన్ని నియోజకవర్గాల్లో రెండు పార్టీల్లో వాళ్ళే నిలబడతారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఒక ప్రాంతం, వైఎస్.జగన్ ఒక ప్రాంతం, భూమా నాగిరెడ్డి ఒక ప్రాంతం ఇలా పంచుకోవడమే కాని 56 శాతం ఉన్న బీసీలకు వాళ్లు ఎప్పుడూ సీట్లు ఇవ్వలేదు. 15 శాతం ఉన్న ముస్లింలకు వాళ్లు ఎప్పుడూ సీట్లు ఇవ్వలేదు. ఇప్పుడు చంద్రబాబు ఏం చేస్తున్నాడు? ఏ సామాజిక వర్గం ఎక్కడ బలంగా ఉందో, కులాధిపత్యంతో ఉందో, పెత్తనంలో ఉందో, ధనవంతంగా ఉందో వాళ్లకే సీటు ఇస్తున్నాడు. అందువల్ల ఇద్దరూ రాజకీయాలు ఒకటిగానే నడుస్తున్నాయి.

గరగపర్రులో క్షత్రియులు దళితులను వెలివేస్తే జగన్ వెళ్లి వాళ్లకు లొంగి ఉండమని ప్రభోదించి వచ్చాడు. చంద్రబాబు శ్రీకాకుళంలో అక్కడ ధనవంతులైన, కులాధిపత్యం కలిగిన కళా వెంకట్రావు సామాజిక వర్గాన్ని బలపరుస్తున్నాడు. విజయనగరం జిల్లాలో దళితులను అణచివేసే క్షత్రియులు అయిన అశోక గజపతిరాజు వంటివారిని బలపరుస్తున్నారు. విశాఖపట్టణంలో తన సామాజిక వర్గానికి తోడుగా ఘంటా శ్రీనివాస్‌ను కలిపి ఉమ్మడి దోపిడీకి అక్కడ సీట్లు ఎక్కువగా ఇస్తున్నాడు. ఇక ఈస్ట్, వెస్ట్‌లో ఇంతకుముందు రౌడీషీటర్లుగా ఉన్నవాళ్లు దళితులను అణచివేసిన వాళ్లు రెండు భూస్వామ్య కులాలకు సీట్లు ఇస్తున్నాడు. కృష్ణా, ప్రకాశం, గుంటూరు తన సొంత సామాజిక వర్గానికే బీసీల సీట్లు అన్ని ఇస్తున్నాడు. ఇక నెల్లూరు నుంచి రాయలసీమ మొత్తం రెడ్డి సామాజిక వర్గం మీద ఆధారపడి ఉన్నాడు. అంటే కులాధిపత్య రాజకీయాలకు, ధనాధిపత్య రాజకీయాలకు ఆయన ఒక సీఈఓగా ఉండి ప్రజల బలహీనతలను సొమ్ము చేసుకుంటూ రాజకీయాలు నడుపుతున్నాడు.

మరి జగన్ అంతకంటే భిన్నంగా బీసీ సామాజిక వర్గానికి 50 శాతం సీట్లు ఇస్తానని ప్రకటించలేకపోతున్నాడు. మొత్తం ఆంధ్రుల రాజకీయాల్లో ఎక్కువ దెబ్బ తగులుతుంది బీసీలకు, దళితులకు, మైనార్టీలకు, స్త్రీలకు. ఈ వర్గాలనే డబ్బుతో కొంటున్నారు. ఇక బూత్‌లు అంటారా! అది ఒక రాజకీయ క్రీడ. బూత్ కమిటీలు రెండు అనేక సందర్భాల్లో చివరి గంటలో ఏకమవుతాయి. అనేక లావాదేవీలు జరుగుతూ ఉంటాయి. ఇక పీవోలు అందరినీ, తమ సొంత కులాల వారిని వేసుకుంటారు. ఉద్యోగులు కూడా అనేక సందర్భాల్లో కులాధిపత్య భావాలకు లొంగిపోతారు.

ఇక ఎన్నికలు అయిన తర్వాత గెలిచిన చంద్రబాబు దళితులు ఎక్కడెక్కడ ఓట్లు వేయలేదో లెక్కలు తెప్పించుకుని వారి మీద దాడులు చేయిస్తారు, వాళ్లని బెదిరిస్తారు. ఇలా ఎన్నికలు అనే ఒక కొనుగోలు స్కూల్‌ను చంద్రబాబు తయారుచేశాడు. అయితే ఈ స్కూల్‌లో ఉన్న చాలామంది ఇప్పుడు జగన్ దగ్గర కూడా ఉన్నారు. ఉమారెడ్డి వెంకటేశ్వర్లు ఈ స్కూల్ నుంచి వెళ్లినవాడే. ఇలాంటివాళ్లే అక్కడ ఎన్నికల ప్రణాళికను మారనివ్వడం లేదు. ఇక కాంగ్రెస్ పార్టీని మొదటి నుంచి ఎదిరించి నిలబడి అనేక కార్మికోద్యమాలు నిలబడినటువంటి, పోరాట చరిత్ర ఉన్నటువంటి వామపక్ష పార్టీలు, అంబేద్కర్ సిద్ధాంతాల మీద ఏర్పడిన పార్టీలు, భావజాల రంగాన్ని ప్రచారం చేసే పార్టీలుగానే నడుస్తున్నాయి.

ఇక ఇంత డబ్బు పెట్టలేం కాబట్టి ఎన్నికల్లో మనం నిలబడటం కష్టం. ఇది చంద్రబాబుకు, జగన్‌కు సంబంధించినది అనే పరిస్థితి వచ్చేసింది.

నిజానికి భారత జాతీయ నాయకులు కానీ, వామపక్ష నాయకులు కానీ, అంబేద్కర్, పెరియార్ రామస్వామి నాయకర్ వంటివాళ్లు కానీ భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది, ఓటు హక్కుకు ప్రాధాన్యత ఇచ్చింది ఇలా ఓట్లు మార్కెట్లో అమ్ముతారు, కొంటారు అని కాదు. నిజానికి దళిత బహుజనులు ఆలోచించాల్సింది ఏమిటంటే రాజ్యాధికారం వస్తే ప్రధానమైన తాళంచెవి మనకు వస్తుంది. అప్పుడు పేదలకు భూమి పంచొచ్చు. మద్యపాన నిషేదం చేయొచ్చు. విద్య, వైద్యం, సమస్తం రాష్ట్రంలో చేసుకుని అభివృద్ధి చెందొచ్చు. కానీ ఓటును ఒకసారి అమ్ముకోవడం వల్ల మనం ఏం కోల్పోతున్నాం, ఓటును అమ్ముకోవడం అనేది మన హక్కును అమ్ముకోవడమే.

అంబేద్కర్ ఏం చెప్పారు?

అందుకే బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో ప్రజాస్వామ్యం లేదు. ఇది ఒక ఆట. డబ్బున్నవాళ్లు బీదవారి ఓట్లతో ఆడుకుంటారు. అందుకొరకే దీన్ని ప్రజాస్వామ్యం అనడం లేదు. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలన్నారు. ఈనాడు ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలంటే మనీ, మాఫియా, మీడియా శక్తులను ఎదుర్కోవాలి. ఇదే బాబాసాహెబ్ కల. చిరకాల వాంఛ. ఈ నోట్ల ఆటకు అంతం పలకాలంటే సామాజిక, ఆర్థిక సమానత్వం సంపాదించడమే మన ముందున్నటువంటి ప్రథమ కర్తవ్యం. ఇది బాబాసాహెబ్ కోరిక కాకుండా మన అవసరం కూడా అని మనం తెలుసుకోవాలి.

భారత రాజకీయ నేతలంతా భారత పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్నారు. విజయ్ మాల్యా, నరేశ్‌గోయల్, ధీరూబాయి అంబానీ, ముకేశ్ అంబానీ, అనిల్ అంబానీ, మోహన్‌సింగ్ ఒబెరాయ్, భాటియా మోహన్‌సింగ్, లలిత్ సూరి, కుమార మంగళం బిర్లా, కుశల్ పాల్‌సింగ్, కర్సన్ భాయ్ ఖొడిదాస్ పటేల్, ఏక్తాకపూర్, డాక్టర్ బ్రిజ్ మోహన్‌లాల్ ముంజల్, అదీ గోద్రెజ్, జహంగీర్ రతన్ దాదాభాయ్ టాటా, అజీమ్ హషీమ్ ప్రేమ్‌జీ, ఎన్.ఆర్.నారాయణమూర్తి, సబీర్ భాటియా, అలన్ మైకేల్ షుగర్, సంజీవ్ సిద్ధూ ఇటువంటి కోట్లకు పడగలెత్తినవారి డబ్బుతోనే మోడీ, చంద్రబాబు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. దాని ఫలితంగా వారు భారతదేశంలోను ఆంధ్రదేశంలో ఉన్న భూములను, కొండలను, సముద్రాలను, అడవులను, మానవ ప్రకృతి వనరులను ఆయా పెట్టుబడిదారులకు తాకట్టుపెడుతున్నారు. ఈ విషయాన్ని దళిత బహుజనులు, లౌకికవాదులు గుర్తించలేక పోతున్నారు.

ఆంధ్ర రాష్ట్రంలో నేటికీ పార్లమెంట్, అసెంబ్లీ ముఖం చూడని చిన్న కులాలైన రజక, వడ్రంగి, మంగలి, బెస్తలు, వడ్డెర, కుమ్మరి, దూదేకుల, ముదిరాజ్ కురుమ లాంటి కులాలతో పాటు సంచార వెనుకబడిన సంచార కులాలు కొండ ప్రాంత గిరిజనులు, మైనార్టీలతో పాటు ఇతర కులాలలోని అభ్యుదయ వాదులను రాజకీయ నిర్మాణంలోకి వచ్చే విధంగా మన రాజకీయ ఉద్యమాన్ని తయారు చేసుకోవాల్సి ఉంది. ఈనాడు పోరాట ఉద్యమాల పార్టీలుగా ఉన్నవి కూడా ప్రజలకు ఓటు హక్కు తెలియచేసే పార్టీలుగా మారాల్సిన అవసరం ఉంది. వారు ఓటు హక్కు అమ్ముకున్న తరువాత మరి వారి హక్కుల కోసం పోరాడితే అందులో దశమ భాగం కూడా నెరవేరటం లేదు. పార్టీలు ఎవరి గుప్పెట్లో ఉన్నాయో వారికి దేశం తాకట్టులో ఉంది.

మండల కమిషన్ నివేదికల ప్రకారం భారతదేశ వ్యాప్తంగా వెనుకబడిన కులాలు పదిహేను వందలు, షెడ్యూల్ కులాలు వెయ్యి, వెనుకబడిన కులాల మూడు వేల ఏడు వందల నలభై తొమ్మిది ఉన్నాయి. అవి నిచ్చెన మెట్ల సమాజంలో మనుషులను ఆరువేల కులాలుగా చీల్చారు

వీళ్లందరినీ పాలిస్తున్నవారందరూ కూడా భారతదేశ వ్యాప్తంగా యాభై కులాలలోపే ఉన్నాయి. అందుకే అంబేడ్కర్ కుల నిర్మూలనను ప్రబోధించాడు. కులరహిత సమాజ నిర్మాణమే బానిసత్వం నుంచి విముక్తికి మార్గమని చెప్పాడు.

ఓటును కొనడం, అమ్మడం రెండూ నేరమే

మోడీ, చంద్రబాబు కులాలకు పదును పెడుతున్నారు. ఎన్నికల సమయంలో రెండు బలమైన సామాజిక వర్గాలకు ఓటేసి ఆ తర్వాత 'వారు మమ్మల్ని మోసగించారు. మా భూములు లాక్కున్నారు. మా విద్యాలయాలు మూసేశార'ని బాధపడి ప్రయోజనంలేదు. దళిత బహుజనులు, మైనార్టీలు, పాలకవర్గాల స్వభావాన్ని అర్థంచేసుకోవాలి. వాళ్లు ఇక్కడ ఓట్లనే కాదే మనుషులనే సరుకులుగా మార్చేశారు. ఎన్నికలు జరిగే సమయంలో ఓటర్లను కొనే సాంప్రదాయానికి, మద్యాన్ని పారించే సాంప్రదాయానికి మత సంస్థలకు, మందిరాల నిర్మాణం పేరిట, ఓటు అమ్ముకునే దుస్సంప్రదాయానికి, ప్రజాస్వామ్య వ్యతిరేక సాంప్రదాయానికి చరమగీతం పాడాల్సిన అవసరం ఉంది. దళితులు ఎందుకు ఓటు అమ్ముకోకూడదో వారి అభ్యున్నతి కోసం అంబేడ్కర్ పడి ఆవేదనను ఒకసారి మనం పరికిస్తే అర్థమవుతుంది.

'చిన్న నాటి నుండే నా జీవితం దళిత జాతీయుల సేవకై అంకితమైంది. ఆ మధ్యకాలంలో నాకెన్నో అవకాశాలు రాకపోలేదు. నా స్వార్థ ప్రయోజనాలకే నేను ప్రాధాన్యత ఇచ్చినట్లయితే నే కోరిన ఏ పదవి అయినా సులభంగా దక్కించుకొని ఉండేవాణ్ణి. ఆనాడే నేను కాంగ్రెస్ సంస్థలో చేరి ఉన్నట్లయితే ఇప్పటికెంతో ఉన్నత స్థితిలో ఉండేవాడిని. కానీ దళిత జాతుల దాస్య విముక్తికి, ప్రగతికి కృషి చేయటమే నా జీవితాశయం. దానిని బట్టి దళిత జాతులకు జరుగుతున్న అన్యాయాల పట్ల నాకెంతో బాధగా ఉందో మీరు ఊహించవచ్చు. నేను మంత్రి పదవికి రాజీనామా చేయటానికి రెండవ కారణం. విదేశాంగ విధానం రూపొందించటంలో పాలకవర్గం అనుసరించే ధోరణి నాకు అసంతృప్తి కలిగించడం నా రాజీనామాకు మూడవ కారణం.

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చేనాటికి మనకు శత్రు రాజ్యమే లేదు. ఈ నాలుగేళ్ల తరువాత పరిశీలించినట్లయితే మన దేశానికి ఆనాడు మిత్రరాజ్యమే లేదు. విదేశాంగ నీతిని అనుసరించటంలో మనం పూర్తిగా తప్పటడుగు వేశాం. 350 కోట్ల రూపాయల జాతీయ ఆదాయంలో 180 కోట్ల రూపాయలు కేవలం రక్షణ ఖర్చు కిందనే వాడవలసి వస్తుంది. విపత్కర పరిస్థితుల్లో మరే ఇతర దేశంపైనా ఆధారపడే అవకాశం లేకపోవడం వలనే మనం కోట్లాది రూపాయలను రక్షణ ఖర్చు కింద వృధా చేయవలసి వస్తుంది. సంవత్సరాల తరబడి కాశ్మీరు సమస్యను పరిష్కరించకుండా వివాదస్పదంగా ఉంచడం వల్లనే కశ్మీరు రక్షణ కోసం భారతదేశం తన యావశ్చక్తిని వినియోగిస్తూ కోట్లాది రూపాయలు ఖర్చు చేయవలసి వస్తుంది.

ఆయా మంత్రిత్వ శాఖలకు సంబంధించి ఏర్పాటు చేయబడ్డ కమిటీలు తీసుకునే నిర్ణయాలను నమోదు చేయడమే మంత్రుల పనైపోయింది. ఉదాహరణకు విదేశాంగ శాఖను తీసుకుందాం. విదేశాంగ వ్యవహారాల ప్రధానమైన నిర్ణయాలను విదేశాంగ కమిటీయే తీసుకుంటుంది. ఈ నిర్ణయాలను నమోదు చేసి పాటించడమే విదేశాంగ మంత్రి చేయాల్సిన పని. ఇలాగే రక్షణ సంఘం, ఆర్థిక సంఘం లాంటివి పనిచేస్తున్నాయి. ఈ సంఘాల్లో ఏ ఒక్కదానిలోను నేను సభ్యుడిని కాను, ఈ సంఘాలన్నీ ఇనుపతెర వెనుక పని చేస్తున్నాయి. ఈ సంఘాల్లో సభ్యత్వం లేకున్నా ఇవి తీసుకునే నిర్ణయాలపై మంత్రులందరికీ సంయుక్తమైన బాధ్యత ఉంది. ఈ పద్ధతితో నేను తీవ్రంగా విభేదించడం నా రాజీనామాకు నాల్గవ కారణం'. అంబేడ్కర్ ఆనాడు చూసిన సమాజం, ఆయన చెందిన ఆవేదనను దళితులు తప్పక అర్థం చేసుకోవాల్సి ఉంది.

రాజకీయ హక్కులను అమ్మివేసే బ్రోకర్లను తరిమికొట్టగలగాలి. తమ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవడం కోసం అగ్రకులాధిపతులు పెట్టే పార్టీలకు వీరు జాతిని తాకట్టు పెడుతున్నారు. ఈ దళిత దళారులు చంద్రబాబు, జగన్ కంటే ప్రమాదకారులు. మనకు అంతర్గత శత్రువులు కూడా.

అంబేడ్కర్ ఆలోచనలు రాజకీయాల్లో అవసరం

అంబేడ్కర్ భావజాలాన్ని ప్రచారం కానివ్వకుండా దళారులు కుల సంఘాల పేరుతో డబ్బులు అడ్డుకునే సంఘాలుగా మారాయి. అంబేడ్కర్ అడుక్కోవడాన్ని నిరసించాడు. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ఆయన బలంగా నడిపారు. డబ్బున్న పార్టీలు ముందు నాయకుడిని కొంటున్నారు. కుల నాయకుల వెనక జనం లేకపోయినా వారు కులం పేరుతో ధనం సంపాదిస్తున్నారు. అంబేడ్కర్ తన జీవిత కాలంలో కూడా ఈ రాజకీయ దళారులను ఎదుర్కొన్నాడు. ఎంతో మధనపడ్డాడు. ఆయన ఆరోగ్యం కూడా వీరి వల్ల క్షీణించింది. ఆయన తన ప్రజలు నేను సాధించిన హక్కులను అమ్ముకుంటున్నారని ఎంతో ఆవేదన, బాధ, వ్యధ చెందాడు. ఆయన రాజకీయ అర్థశాస్త్రాన్ని, రాజకీయ, సామాజిక శాస్త్రాన్ని, రాజకీయ పరిపాలనా శాస్త్రాన్ని రచించాడు. పాలకవర్గాలను ఎదిరించి సొంతగా పార్టీలు నిర్మించి, ప్రణాళికలు రూపొందించి భారతదేశ పునర్నిర్మాణానికి ఎంతో కృషి చేశాడు.

ఈనాడు దళిత బహుజనలు, మైనార్టీలే కాక లౌకిక, హేతువాద భావజాలం కలిగినవారంతా రాజకీయ నైతికతను ప్రచారం చేయవలసిన బాధ్యత ఉంది. సిపిఐ, సిపిఎంలు కూడా రాజకీయ నైతికతను ప్రజలకు బోధించాలి. వారు దళిత, బహుజన మైనార్టీలకు తమ పార్టీ కీలక పదవులు ఇచ్చేస్థాయికి చేరాలి. వామపక్షాలు అగ్రకుల నాయకత్వంలోనే నడుస్తున్న మాట వాస్తవం. అంబేడ్కర్ ఆలోచనలను వాళ్లు ఆచరణలో సాధించినప్పుడే ప్రజాస్వామ్యంలో కులాధిపత్య రాజకీయాలకు ప్రత్యామ్నాయ విధానాలు వస్తాయి. దళిత బహుజనులు, మైనార్టీలు, లౌకికవాదులు ఆత్మగౌరవంతో తలవంచకుండా తమ ఓటుహక్కును ఆంధ్రుల రాజకీయ పునర్నిర్మాణానికి, భారతదేశ పునర్నిర్మాణానికి ఉపయుక్తం చేసే చైతన్యవంతమైన రోజుల కోసం మనమందరం పోరాడాల్సిన చారిత్రక సందర్భం ఇది.

అంబేడ్కర్ సిద్ధాంతాల మీద ఉన్న పార్టీలు ఇప్పుడు భావజాలపరంగానే నడుస్తున్నాయి. మనం ఓట్లు అమ్ముకోకుండా మన పార్టీలకు ఓటు వేసుకుంటే అప్పుడు అంబేడ్కర్ ఆశయాలు నెరవేరతాయి. అప్పటివరకు మనం అడుక్కునేవారిగానే ఉంటాం. ఆత్మగౌరవం రాదు. ఆత్మగౌరవం రావాలంటే ముందు ఓటు అమ్ముకోవడం మానివేయాలి. నంద్యాల, కాకినాడలలో నైతికంగా చంద్రబాబు, జగన్‌లు ఇద్దరూ ఓడిపోయారు. రాబోయే కాలంలో కులాధిపత్య; ధనాధిపత్య రాజకీయాలు వదిలిపెట్టి రాజకీయ, సామాజిక పునరుజ్జీవనానికై ముందడుగు వేయవలసిన చారిత్రక సందర్భం ఇది. అంబేడ్కర్ రాజకీయ మార్గంలో నడుద్దాం...

(రచయిత సామాజికత తత్వవేత్త, దళిత ఉద్యమ నిర్మాత) వీ

తత్వశాస్త్రం కొంతే, సొంత కవిత్వమే అంతా...-3

రంగనాయకమ్మ రాసిన 'తత్వశాస్త్రం - చిన్న పరిచయం' పుస్తకం తప్పుల తడక అని విమర్శిస్తున్నారు

లంకా పాపిరెడ్డి

(గత సంచిక తరువాయి భాగం...)

7 సృష్టికర్త మీదా...వచ్చే ప్రశ్నలు, ...పదార్థం మీదా కూడా రావా?

భావవాదానికి చెందిన వాదననే రంగనాయకమ్మ, భౌతికవాదం పేరుమీద 7వ చాప్టర్‌లోనూ చేశారు. సృష్టికర్త ఎలా వచ్చాడు అని ప్రశ్న వచ్చింది కదా? అలాగే పదార్థం ఎలా వచ్చిందని కూడా సందేహం రావలసిందే అంటారు. భావవాదాన్ని, భౌతికవాదాన్ని ఒకే గాటన కట్టివేశారు, రంగనాయకమ్మ. ఈ రెండింటి మధ్య ఉన్న మౌలికమైన తేడాను గుర్తించలేకపోయారు. మొదటి విషయం ఏమిటంటే, సృష్టికర్త ఎక్కడ నుండి వచ్చాడు, అనేది అసలు విషయం కాదు. అసలు విషయం సృష్టికర్త అనేది నిరూపించ లేని విషయం. పదార్థం అనేది నిరూపించబడే విషయం. సృష్టికర్తను నిరూపించ గలమా లేదా అనేది అసలు విషయం. ఇదే ప్రశ్న పదార్థం విషంలో కూడా చూడవలసిందే. అసలు నిరూపించబడలేని సృష్టికర్త, ఎక్కడి నుండి వచ్చాడు అనేదే అర్థంలేని ప్రశ్న. ఆ ప్రశ్నను పట్టుకువచ్చి పదార్థానికి లంకె పెట్టడం హేతుబద్ధతనా? పదార్థాన్ని ఎవరో ఒకరు సృష్టించకుండా ఎలా వచ్చింది? వస్తుంది? అనేది భావవాదుల ప్రశ్న. భావవాదుల ప్రశ్నను, భౌతికవాదుల ప్రశ్నగా తీర్చిదిద్దినారు రంగనాయకమ్మ. కుండను చేసినవాడు లేకుండా, కుండ ఎలా ఉంటుంది అనే, కుండ సిద్ధాంతం, భారతీయ తత్వశాస్త్రంలో ఎప్పటి నుండో ఉంది. "అంటే సృష్టికర్త ఎలా వచ్చాడో, దానికీ ప్రారంభం కనపడదు. పదార్థం ఎలా వచ్చిందో దానికీ ప్రారంభం కనపడదు." ...."అయితే సృష్టికర్తనీ, పదార్థాన్ని, రెండూ ఒకటే అనుకుందాం." ...."అనుకోవచ్చు రెండు ఒకే రకం అయితే.- అవి ఒకే రకమా? (తల్లీ రక్షించు). సృష్టికర్త కనపడదు. పదార్థం కనపడుతుంది. సృష్టికర్త ఏ విధంగానూ రుజువు కాడు. పదార్థం అన్ని విధాల రుజువవుతుంది." ...."అయితే సృష్టికర్త అసలు లేని విషయం కాబట్టి, దాని ప్రారంభం కూడా ఉండదని అర్థం చేసుకోవచ్చు." అంటారు. హమ్మయ్య బతికి పోయాం చాలా బాగా చెప్పారు అనుకుంటాం. మొత్తానికి రంగనాయకమ్మ, రెండింటి మధ్య ఉన్న తేడాను తెలుసుకున్నారని అనుకుంటాం. కాని తరవాతి వాక్యం చదివితే మళ్లీ మొదటికే వచ్చామని అర్థం అవుతుంది. "కాని పదార్థం నిజంగా ఉన్నదే కదా? దాని ప్రారంభం ఎందుకు దొరకడం లేదు" అంటారు, రంగనాయకమ్మ. పదార్థానికి, సృష్టికర్తకు మధ్యన ఉన్న మౌలిక తేడాను గుర్తించినట్లు పైకి కనిపించినా, రంగనాయకమ్మ గారి అసలు అవగాహనలో ఆ తేడా ఏమీలేదు. అందుకే ఓ రెండు మూడు పేరాల తరవాత మళ్లీ సృష్టికర్త గురించి అదే అవగాహనను ఇంకో విధంగా చెప్పారు."అయితే సృష్టికర్తను కూడా అలాగే అనుకుందాం. సృష్టికర్తకు, ఆది అంతం ఉండవనీ, సృష్టికర్తే మూలపదార్థం అనీ, సష్టికర్తను ఎవరు సృష్టించ నక్కరలేదనీ, ఎందుకు అనుకోకూడదు?". సృష్టికర్త అసలు లేని విషయం కాబట్టి, దాని ప్రారంభం కూడా ఉండదని అర్థం చేసుకోవచ్చు అని రంగనాయకమ్మ ముందే చెప్పి ఉన్నారు. కాని మూడు పేరాలు దాటే సరికి, ఆ విషయం మరిచిపోయి లేదా మార్చి అంటే ప్రారంభం గురించి [illegible], సృష్టికర్తకు కూడా ఆది అంతాలు ఉండవని ఎందుకు అనుకోకూడదు అని అన్నారు. దాని వెంటనే మళ్లీ ముందు చెప్పినట్లుగానే 'అనుకోవచ్చు అది ఉన్నట్టు రుజువు అయితే". సృష్టికర్తకు రుజువు లేదని తెలిసినా, తిరిగి తిరిగి పదార్థానికి, సృష్టికర్తకు లంకెపెట్టి, పదార్థం లాగానే సృష్టికర్త గురించి ఎందుకు అనకోకూడదు?... సృష్టికర్త గురించి ఆలోచించినట్లు గానే పదార్థం గురించి ఎందుకు అనుకోకూడదు? అని అంటున్నారు. రంగనాయకమ్మ ఎంత గందరగోళంలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఆ గందరగోళం కొద్దిగా రంగనాయకమ్మగారికి కూడా అర్థం అయినా, దాన్ని వదులుకోదలుచుకోలేదు. అందుకే, "సృష్టికర్త సంగతి [illegible] కాని దాన్ని గురించి ఇంకేమి వాదించలేం. దాని సంగతి వదిలేద్దాం. పదార్థం సంగతే చూద్దాం" అన్నారు. నిజానికి ఇక్కడ రంగనాయకమ్మ సృష్టికర్తను వదిలివేయలేదు. తలపై నుండి తీసి కనపడకుండా చంకలో పెట్టుకున్నారు అంతే. సృష్టికర్తను వదిలి పదార్థం సంగతే చూద్దాం అని దేని గురించి చర్చించారు? మళ్లీ అదే, సృష్టికర్త పేరు ఎత్తకుండా, పదార్థానికి ప్రారంభం ఏమిటి? పదార్థానికి ఆది అంతాలు ఎందుకు ఉండవు? అంటారు. సృష్టికర్తతో పోల్చుకునే ఈ ప్రశ్నలు [illegible] సంధించబడ్డాయి. సృష్టికర్తను వదిలేద్దాం అన్నారు గాని, సృష్టికర్తే రంగనాయకమ్మ గారిని నడిపిస్తున్నాడు. లేని సృష్టికర్తతో పోల్చుకుని, రుజువుకు నిలవని సృష్టికర్తతో పోల్చుకుని పదార్థం గురించి ఆలోచించినంత కాలం పదార్థం కాదు. భౌతికవాదమూ అర్థం కాదు.

పదార్థం స్వయంగా తనకు తాను అస్థిత్వం కలిగి ఉండగలదనీ, ఉంటున్నదనీ, దానికి ఆది అంతం లేదనీ ఇప్పటి వరకు రోజూ రుజువు అవుతూనే వస్తున్నది. కళ్ల ముందున్న భౌతిక వాస్తవికతను వదిలి, పదార్థానికి ప్రారంభం ఏమిటి అని చర్చించడం అర్థం లేనిది. పదార్థం ఒక రూపం నుండి మరో రూపంలోకి మారడం చూస్తున్నాం. పదార్థం రకరకాల రూపాలలో అభివృద్ధి చెందడం, ఇతర రూపాలలోకి మారడం చూస్తున్నాం. అంతేకాని పదార్థం నశించడం లేదు. అందుకే శాస్త్రజ్ఞులు, కొత్తగా పదార్థాన్ని సృష్టించలేం, ఉన్న పదార్థాన్ని నాశనం చేయలేం అని సిద్ధాంతీకరించారు. ఈ సిద్ధాంతాన్ని సవాలు చేసే ఉదాహరణలు ఇప్పటివరకు లేవు. కాని రంగనాయకమ్మ పదార్థానికి ఆది అంతాలు ఎందుకుండవు అంటారు. ఉన్న దాని గురించే ఎవరైనా [illegible] కాని లేని దాని గురించి ఎవరూ చెప్పరు కదా?... భావవాదులే [illegible] వాటి గురించి ప్రశ్నిస్తారు, (దేవుడు లేకుండా పదార్థం ఎలా వచ్చింది [illegible]

లేని వాటి గురించి చెపుతారు (దేవుడు ఉన్నాడు అని). భౌతికవాదం అంటే, అస్థిత్వంలో ఉన్న విషయాలే. గతితర్కం అంటే, అస్థిత్వంలో ఉన్న నియమాలే. రంగనాయకమ్మ 'నాకు భావవాదం అర్థం కావడం లేదు' అంటారు కాని వారికి అసలు గతితార్కిక భౌతికవాదమే అర్థం కాలేదు. అందుకే భౌతికవాదాన్ని, భావవాద దృక్పథం నుండి వివరించ పూనుకున్నారు. భౌతికవాదం పైన వారి సందేహాలన్ని, భావవాద సందేహాలే. ఇప్పటివరకు మనకు తెలిసిన రకాల పదార్థాలు కాకుండా, తెలవకుండా ఉన్న రకాల పదార్థాల గురించి అన్వేషించడం సరి అయిందే. అటువంటి కృషిలో భాగంగానే, గెలాక్సీలు, నెబ్యూలాలను, కంటికి కనిపించని సూక్ష్మ రూపంలో ఉన్న పదార్థాలను మానవుడు తెలుసుకోగలినాడు. కాని పదార్థానికి మొదలు ఏది అంటూ వెతకడం అర్థం లేనిది. కొత్త రకపు పదార్థం ఏదైనా తెలిసినా, అది మొత్తం పదార్థంలో భాగమే అవుతుంది కాని మొదలో, ప్రారంభమో కాదు కదా?

పదార్థం గురించిన రంగనాయకమ్మ గారి దృష్టికోణం భావవాద దృష్టికోణమే. ఈ దృష్టికోణం అనివార్యంగా సృష్టికర్త వద్దకే తీసుకు వెల్తుంది... ఈ ప్రపంచాన్ని, విశ్వాన్ని ఎవరో ఒకరు సృష్టించాలి. ఎవరూ సృష్టించకుండా, ప్రకృతి ఎలా వచ్చింది? ఎవరో ఒకరు, దేవుడే కావచ్చు, విశ్వాత్మ, పరమాత్మ అయినా కావచ్చు, సృష్టించారు. ఎందుకు సృష్టించాడు? ఏదో ఒక కారణం ఉంటుంది. ఏదో ఒక కారణం వల్లనే సృష్టికర్త ఇదంతా నడిపిస్తున్నాడు. కావున మన సమాజంలోని దోపిడీ పీడనలూ అన్నిటిని ఆ సృష్టికర్తనే నడిపిస్తున్నాడు. అంటే మనమంతా నిమిత్త మాత్రులం, ఆ దేవుడు ఆడిస్తున్న జగన్నాటకంలో మనమంతా పాత్రదారులం అంతే. పదార్థానికి చెందిన భావవాద దృక్పథం, ఈ విధంగా, సమాజంలోని అసమానతలను సమర్థించే పాయింట్ వద్దకు చేరుకుంటుంది, అనివార్యంగా. అందుకే దోపిడీ వర్గాలు, దేవుడు అనేవాడు నిజంగా లేకున్నా, దేవుడ్ని సృష్టించాలి అంటాయి. అంతిమంగా రంగనాయకమ్మగారి భావాద దృక్పథం ఇలాగే కొనసాగితే సృష్టికర్త వద్దకే చేరుకుంటుంది. పదార్థం తనకు తాను మనగలుగుతుండడం, పదార్థం రూపాలు మారడం తప్ప పదార్థం అంతం కాకపోవడం నిత్యం రుజువు అవుతున్న విషయం. అయినా రంగనాయకమ్మ పదార్థానికి కూడా ప్రారంభం ఉండదా? ఎక్కడి నుండి వచ్చింది? లాంటి భావవాదపు సందేహాలను, రుజువు లేని సందేహాలను వదలలేకున్నారు.

ఈ చాప్టర్‌లోనే పదార్థం ఎక్కడి నుండి వస్తుందని చెప్పడానికి మామిడి చెట్టు మీద ఓ పిట్టకథ చెప్పారు. ఇంకా రంగనాయకమ్మగారి భాషలో చెప్పితే, ఎల్లయ్య, పుల్లయ్యల సోది సంభాషణలు కూడా ఉన్నాయి. వీటన్నిటి సారాంశం ఏమిటంటే, ఏదో ఒక ఆధారం లేకుండా పదార్థం సృష్టి జరగలేదు అని. "తనకన్నా వెనక ఉన్న పదార్థాలు లేకపోతే, తర్వాత పదార్థం రాదు."....."ఏ పదార్థం అయినా శూన్యం నుండి రాదు". .... "ఒక కొత్త పదార్థం ఏర్పడడానికి, కొన్ని ఇతర పదార్థాలు అందడం తప్పనిసరి అని తెలుతోంది. దీన్ని హేతుబద్ధ విషయంగానే తీసుకోవచ్చు". (పేజీ 31) ఇలా చెప్పిన రంగనాయకమ్మ, ఈ విషయాన్ని ఎన్నో మలుపులు తిప్పారు. ముందు తను చెప్పిన దానికే వ్యతిరేకంగా చెపుతున్నట్లు కనిపిస్తారు. కాని పదార్థం పుట్టడానికి ఏదో మూలం, మొదలు ఉంటుందనే అవగాహననే కలిగిస్తారు. ఆధారం అన్నా, ప్రారంభం అన్నా, అవి అన్నీ రుజువు లేని సృష్టికర్త వద్దకే చేరుతాయి. అందుకే అనివార్యంగానే, ఆ అవగాహననే రంగనాయకమ్మ గారిని, పదార్థం, సృష్టికర్తను కూడా ఒకే గాటన కట్టేలా చేసింది. చివరిగా చెప్పాల్సివస్తే భావవాదమే కాదు, రంగనాయకమ్మ గారికి భౌతికవాదమూ అర్థంకాలేదు. అవును అంతే కదా... భావవాదం అర్థం కాకపోతే భౌతిక వాదం కూడా అర్థం కాదు. భౌతికవాదం అర్థం కాకపోతే భావవాదమూ అర్థం కాదు. అందుకే వారు భౌతికవాద భావవాది అయ్యారు.

8 ప్రపంచాన్ని తెలుసుకోగలమా?

8వ చాప్టర్ పేరు, ప్రపంచాన్ని తెలుసుకోగలమా? అనేది. ఈ హెడ్డింగ్ కింద ఉన్న 5 పేజీలలో అసలు విషయం రెండు మూడు పేరాలకు మించి లేదు. మళ్లీ ఒకసారి భావవాదం, భౌతికవాదాల గురించి వివరించారు. రెండు పేజీల తరువాత అసలు విషయం గుర్తుకు వస్తుంది. అపుడు,"ఆ 2 వాదాలకు ఉండే ఇంకో సమస్య, ప్రపంచాన్ని తెలుసుకోగలమా? లేదా అనేది". అంటూ ప్రశ్నను ముందు పెట్టారు. దీనికి జవాబుగా "భావవాదం తెలుసుకోలేం అంటుంది, తెలుసుకోవడం అనవసరం అని కూడా అంటుంది". అని చెప్పారు. భౌతికవాదం ఈ ప్రపంచాన్ని తెలుసుకోగలం అంటుంది అని చెపుతూ, "మౌలిక పదార్థాలకు ఆదీ, అంతం ఉండవు అని తెలుసుకోవడమే, ప్రకృతి గురించి తెలుసుకోవడం". (పేజీ 37) అంటూ ఒక సూత్రీకరణ కూడా చేశారు. ప్రకృతి గురించి కానీ ప్రపంచం గురించి కానీ తెలుసుకోగలం. అది ఒక భౌతికవాస్తవం కావున తెలుసుకోగలం. కాని అది ఎపుడూ చలనంలో ఉంటుంది, మారుతూనే ఉంటుంది. కావున ప్రకృతి గురించి 'సంపూర్ణంగా తెలుసుకోవడం' ఎపుడూ సాధ్యం కాదు. అందుకే తెలుసు కోవడానికి, జ్ఞానానికి అంతం లేదంటారు. తెలుసుకోగలమూ, అలాగే సంపూర్ణంగా తెలుసుకోలేం అంటున్నపుడు, పైపైన చూస్తే వైరుధ్యం ఉన్నట్లు కనిపిస్తుంది. కాని వైరుధ్యం ఏమి లేదు. ఒక మార్పును, ఒక విషయాన్ని అర్థం చేసుకోవడానికి సమయం పడుతుంది. ఒక మార్పును చూడగానే అర్థం అయిపోదు. ప్రారంభంలో అనుభూతి జ్ఞానం మాత్రమే పొందగలం, తరువాత మాత్రమే హేతుబద్ధ జ్ఞానానికి చేరుకోగలం. అందుకే సమయం పడుతుంది. ఒక విషయాన్ని అర్థం చేసుకునేసరికి, ప్రపంచంలో మరో మార్పు, మార్పులు జరిగిపోతూనే ఉంటాయి. ఒక విషయాన్ని తెలుసుకునేసరికి మరో కొత్త విషయం, విషయాలు తెలుసుకోవడానికి సిద్దంగా ఉంటాయి. అందుకే తెలుసుకోవడం, జ్ఞానం అంతులేని ఒక క్రమం. (ప్రకృతి మార్పు లేకుండా నిలిచిపోతే, అపుడు సంపూర్ణంగా తెలుసుకోవచ్చు. కాని అపుడు తెలుసుకోడానికి మనిషి కూడా ఉండడు.) కాని రంగనాయకమ్మ చెప్పిన, 'మౌలిక పదార్థాలకు, ఆదీ, అంతాలు ఉండవు అని తెలుసుకోవడమే ప్రకృతి గురించి తెలుసుకోవడం' అంటే ఏమిటో అర్థం కావడం కష్టమే. అసలు వారు దేని గురించి చెప్పారో, దేని గురించి చెప్పదలుచుకున్నారో అర్థం కాదు. పదార్థానికి ఆదీ, అంతం లేవని తెలుసుకోవడం ఏమిటి? అది రోజూ రుజువు అవుతున్న విషయం.

తరువాత భౌతిక వాదాలలోని రకాల గురించి కొంత చెప్పారు, సందర్భం లేకుండా. వీటి వివరణ తరువాత మళ్లీ అకస్మాత్తుగా, "ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం అంటే, ప్రపంచం అంతా భౌతిక పదార్థంతో నిండి ఉంటుంది. పదార్థానికి ఆదీ అంతం ఉండవు. పదార్థ భావన, ఏ ప్రకృతి శాస్త్రానికైనా అవసరమే. ఏ శాస్త్రం అయినా, పదార్థంలో ఏదో ఒక కోణాన్ని అధ్యయనం చేస్తుందని గ్రహించడమే". (పేజీ 39) అన్నారు. దీని అర్థం ఏమిటో, సందర్భం ఏమిటో, రంగనాయకమ్మ వివరించితే తప్ప అర్థం కాదు. ఇక ఈ చాప్టర్‌లో 'గొప్ప సత్యాన్ని' ఆవిష్కరించారు. "ప్రపంచాన్ని అందులోనే భాగం అయిన

మానవ సమాజాన్నీ, అర్థం చేసుకోవడానికి తగిన జ్ఞానం, ఈ నాటి భౌతికవాదానికి కూడా ఇంకా అందలేదనే చెప్పుకోవాలి. దీనికి కారణం ఏమిటంటే, ప్రకృతి శాస్త్రాలు ఇంకా అభివృద్ధి చెందలేదని కాదు– సరైన సామాజిక శాస్త్రమే ఇంకా ప్రజలకు అందలేదు. మనుషులు బతికేది కేవలం ప్రకృతిలోనే కాదు, సమాజంలో కూడా. ఆ సమాజం గురించిన సరైన జ్ఞానం లేనపుడు, భౌతిక జ్ఞానం పెరగదు. సమాజ సత్యాలు తెలిసేదాక, భౌతికవాదంలో కూడా పొరపాట్లూ, అసంపూర్తులూ తప్పవు". (పేజీ 39) ఇక్కడ, భౌతికవాదం అభివృద్ధి చెందక పోవడానికి కారణం, సరైన సామాజిక శాస్త్రం అభివృద్ధి చెందక పోవడమా?, అది ప్రజలకు అందకపోవడమా? అర్థం కాదు. ఎలా అయినా అది కూడా తప్పే. సమాజ సత్యాలు తెలిసేదాక, భౌతికవాదంలో కూడా పొరపాట్లూ, అసంపూర్తులూ తప్పవు అని చెప్పడం అంటే, విషయాన్ని తల కిందులుగా చెప్పడమే. సమాజాన్ని భౌతికవాద దృష్టితో చూడకపోతే సమాజానికి చెందిన సత్యాలు తెలవవు. భావవాద దృష్టితో చూస్తే సమాజానికి చెందిన వాస్తవాలు, అసత్యాలుగానూ, భ్రమలుగానూ కనిపిస్తాయి. రంగనాయకమ్మ కనీసం, సమాజ సత్యాలు ఎలా తెలుస్తాయో కూడా చెప్పలేదు. భౌతికవాద దృష్టి లేకుండానే సమాజ సత్యాలు ఎలా తెలుస్తాయో?, చెప్పితే బాగుండేది. ఈ ప్రకృతి, సమాజం అంతటిని ఏ దేవుడో సృష్టించాడు అనే అవగాహనతో సమాజాన్ని చూస్తే, ఆ సమాజ సత్యాలు, ఆ సామాజిక శాస్త్రం వేరే విధంగా ఉంటాయి. కాదు ఈ ప్రకృతి, సమాజం అంతా ఒక భౌతిక వాస్తవం, ఏ దేవుడి సృష్టికాదు, అనే అవగాహనతో సమాజాన్ని పరిశీలిస్తే, కనిపించే సమాజ సత్యాలు, సామాజిక శాస్త్రం వేరే విధంగా ఉంటాయి. సరైన సామాజిక శాస్త్రం గురించిన తలకిందుల అవగాహనను, 9వ చాప్టర్ మొదటి పేరాలో కూడా కొనసాగించారు."మార్క్స్, శ్రమ దోపిడీ రహస్యాన్ని బయట పెట్టాడంటే, అది సామాజిక శాస్త్రమే గానీ, ప్రకృతి శాస్త్రం – కాదు. కాని మానవ సంబంధాల్లో ఉన్న అసలు నిజాన్ని గ్రహించిన ఆ సామాజిక శాస్త్రం, సరైన తత్వశాస్త్రాన్ని కూడా ఇస్తుంది. ఇవ్వగలదు". ఇక్కడ కూడా అదే తలకిందుల తత్వం. మార్క్స్ సమాజాన్ని ముందు భౌతికవాద దృక్పథంతో చూశాడు. భౌతికవాద దృష్టితో చూడడం వల్లనే శ్రమ దోపిడిని తెలుసుకోగలిగాడు. భావవాద దృష్టితో చూస్తే అంతా మాయ అనే చెప్పేవాడు.

40 వ పేజీ నుండి, 51 వ పేజీ వరకు క్రీస్తు పూర్వ, ఆధునిక తత్వవేత్తలు అంటూ వివరించారు, రంగనాయకమ్మ. రన్నింగ్ కామెంటరీ చేస్తూనే వివరించారనుకోండి. మొత్తం 224 పేజీ పుస్తకంలో, కేవలం 12 పేజీల్లో 22 మంది తత్వవేత్తలను 'పరిచయం' చేశారు రంగనాయకమ్మ. దీనికి 'తత్వశాస్త్రం చిన్న పరిచయం' అని పేరు. ఇంకా కవరు పేజీ మొత్తం తత్వవేత్తల ఫోటోలు.

మిగతా పుస్తకం

ఇక మిగతా పుస్తకంలో ప్రధానంగా హెగెల్, ఫ్యుయర్‌బా, మార్క్స్, ఎంగెల్స్‌ల గురించిన చర్చనే ఉంది. ఫ్యుయర్‌బా కూడా చాలా దూరమేమి ప్రయాణించ లేదు. కొద్దిదూరంలోనే వదిలి వేయడం జరిగింది. హెగెల్, మార్క్స్, ఎంగెల్స్‌ల మధ్య సంబంధం, ప్రభావాల గురించిన చర్చ (అవును పరిచయం కాదు) నే పుస్తకంలోని ప్రధాన భాగం. అందులోనూ ముఖ్యంగా, హెగెల్ మూడు గతితర్క నియమాల గురించిన చర్చనే ఉంది. మళ్లీ అందులోనూ, హెగెల్ గతితర్క మూడవ నియమం, అభావం అభావం చెందడం పైన్నే రంగనాయకమ్మగారి దుఃఖం, బాధ, క్రోధం, ఆక్రోషం, ఉక్రోషం అంతా వ్యక్తం అయ్యింది.

హెగెల్ కానీ ఫ్యుయర్‌బాకు కానీ కొత్తగా పెద్ద చెప్పింది ఏమీ లేదు. క్రీస్తు పూర్వం చెప్పబడ్డ విషయాలనే వీరూ చెప్పారు. కాకపోతే వివరంగా చెప్పారు, అంతేతప్పా పెద్ద గొప్ప తత్వవేత్తలేం కాదు అన్నట్లుగా చెపుతారు రంగనాయకమ్మ. మార్క్స్, ఎంగెల్స్‌లు ఏదో చిన్న వయసులో, పెద్దగా తెలియని సమయంలో హెగెల్, ఫ్యుయర్‌బాలను చదివి [illegible] అయ్యారు తప్పా, వారికి అంత సీన్ లేదన్నట్లుగా ఉంటుంది [illegible] ధోరణి. హెగెల్ మీద చాలా వ్యతిరేకత ఉన్న రంగనాయకమ్మ గారికి హెగెల్‌నే తన గురువుగా మార్క్స్ ప్రకటించుకోవడం, అస్సలు నచ్చలేదు. అయితే రంగనాయకమ్మ, ఏ విషయం వలన హెగెల్ అంటే వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారో, ఆ భావవాదం, ఆ అఖండభావం గురించి మార్క్స్‌కు కూడా తెలుసు. తెలిసి కూడా హెగెల్‌ను తన గురువుగా ఎందుకు చెపుకున్నాడనే విషయం రంగనాయకమ్మ గారికి అర్థం కాలేదు. కాదు కూడా. ఎందుకంటే ఏదైనా విషయాన్ని అర్థం చేసుకోవాలన్నా, తెలుసుకోవాలన్నా వినయం అవసరం. తెలుసుకునేటపుడు వినయం కల విధ్యార్థిగా ఉండాలి. నీకు తెలిసిన విషయం బోధించేటపుడు దృఢ నిశ్చయం కల గురువుగా ఉండాలి. వినయం కల విధార్థి అంటే విమర్షనాత్మక దృష్టి ఉండకూడదని అర్థం కాదు. ఆ.. వాడికేం తెలుసు, వీడికేం తెలసు బోడి, అనే అహంభావం ఉండకూడదనే అర్థం. కానీ రంగనాయకమ్మ గారికి వినయం అంటేనే తెలవదు. తెలుసుకునేటపుడు వినయంకల విధ్యార్థిగా ఉండలేని వారు, బోధించేటపుడు ధృఢ నిశ్చయం కల గురువుగా కూడా వ్యవహరించలేరు. అర్థం పర్థం లేకుండా బోధిస్తారు, ప్రశ్నిస్తే దబాయిస్తారు. హెగెల్, ఫ్యుయర్‌బాలు చెప్పిన విషయాలలో లోపాల గురించి రంగనాయకమ్మగారి కంటే, మార్క్స్, ఎంగెల్స్‌లకే ఎక్కువగా తెలుసు. మార్క్స్, ఎంగెల్స్‌లు లోపాలను గుర్తించి, తిరస్కరించి, వారు చెప్పిన విషయాలలోని మంచివాటిని, సమాజానికి ఉపయోగపడే వాటిని తీసుకున్నారు. హెగెల్‌ను [illegible] ప్రకటించుకున్నా, ఫ్యుయర్‌బాకు 'అనుచరులం అయిపోయామంటూ' చెపుకున్నా, ఈ నేపథ్యంలోనే. మార్క్స్ శిష్యురాలిని అని చెప్పుకునే రంగనాయకమ్మ, తన గురువు అర్థం మరెవరికీ శిష్యుడు కాకూడదని అనుకుంటుంది. మార్క్స్ అన్నింటిని స్వయంగా, గతంలో ఏర్పడిన జ్ఞానం ఆధారం లేకుండానే కొత్త విషయాలు కనుగొన్నాడని అంత శక్తిసంపన్నుడని రంగనాయకమ్మగారి అవగాహన. వ్యక్తి పూజను వ్యతిరేకించే రంగనాయకమ్మ వ్యక్తి పూజకు పూనుకున్నారు.

రంగనాయకమ్మ గారికి మార్క్సిస్టు గతితర్క నియమాల పట్ల సరైన అభిప్రాయం లేదు. వ్యతిరేక అభిప్రాయం మాత్రమే ఉంది అంటే ఇంకా సరిగ్గా ఉంటుంది. ఆ గతితర్క నియమాలను, హెగెల్ వద్ద నుండి తీసుకోవడమే దానికి కారణం. ఈ నియమాల మీద తనకున్న వ్యతిరేకత న్యాయబద్ధమైనదేనని నిరూపించడానికి కావలసినంత వక్ర పరిశ్రమ చేశారు వారు. మనకు తెలిసినా, తెలవకున్నా ప్రకృతిలో కొన్ని నియమాలు ఉంటాయి. ప్రకృతి ఆ నియమాలతో సాగిపోతూ ఉంటుంది. వాటి గతితర్క నియమాలు అంటారు అని రంగనాయకమ్మ చెపుతారు. కాని వెంటనే, "ఆ నియమాలు గతితర్క నియమాలు. ఈ నియమాల్లో నేర్చుకోవలిసిన మంచి నియమాలు ఉన్నాయి. గొప్ప నియమాలుగా చలామణి అయ్యే తుక్కు నియమాలూ ఉన్నాయి. సరైన నియమాల ప్రకారం ప్రకృతిని అర్థం చేసుకుంటే, ప్రకృతిని 'గతితార్కికంగా' అర్థం

చేసుకోవడం అవుతుంది." (పేజీ 63). అని చెపుతారు. ఒక వైపోమో మనకు తెలిసినా, తెలవక పోయినా ఈ నియమాలు ప్రకృతిలో ఉంటాయి అంటారు. మరో వైపోమో వాటిల్లో సరైన నియమాలు, తుక్కునియమాలూ ఉంటాయని చెపుతారు. అసలు తుక్కు నియమాలు అంటే ఏమిటి? అవి ప్రకృతిలో ఎందుకు ఉంటాయి. ప్రకృతి ఈ తుక్కు నియమాలతో ఎలాసాగుతుంది? మొదలైన విషయాలను రంగనాయకమ్మ వివరించలేదు. అవి ఏంటో, ఎలానో వారికే తెలవాలి. (రంగనాయకమ్మ కూడా, వారి ప్రకారపు తత్వవేత్త అయిపోయారన్నమాట. వారి ప్రకారపు, తత్వవేత్తలకు ఏమి వివరించ వలసిన అవసరం కానీ, నిరూపించవలసిన అవసరం కానీ ఉండదట.) ఇంకా ఈ తుక్కు నియమాలు, గొప్ప నియమాలుగా చలామణి అవుతున్నాయని అంటారు. ప్రకృతిలో లేకుండానే గొప్ప నియమాలుగా చలామణి అయితే, ఆ విషయం నిరూపించాలి. నిరూపించి తిరస్కరించాలి. అంతేకానీ ప్రకృతిలో ఉండే నియమాలను రెండు రకాలుగా విభజించి, ఒక రకం నియమాల ప్రకారమే ప్రకృతిని అర్థం చేసుకోవాలని చెప్పడం, అతి విచిత్రం.

మళ్లి కొంత ముందుకు వెళ్లి, కొన్ని పేజీల తరువాత, అసలు ఈ గతితార్కిక నియమాలు ప్రకృతి నుండి గ్రహించినవే కావని అంటారు రంగనాయకమ్మ. తన వాదనకుదన్నుగా, ఎంగెల్స్ వ్యాఖ్యలను అసందర్భం గానూ, అర్థం చేసుకోకుండానూ పేర్కొన్నారు. హెగెల్ గురించి ఎంగెల్స్, ఇలా అంటాడు, "అయితే హెగెల్ ఆ నియమాలను జిజ్ఞాస (ఆలోచన)నియమాలుగా ప్రకృతి మీదా, చరిత్ర మీదా రుద్దాడు గానీ వాటి నుండి రాబట్టలేదు. ఇది ఆయన చేసిన పొరపాటు." (పేజీ66) ఈ వ్యాఖ్యను ఆధారం చేసుకుని, రంగనాయకమ్మ, అసలు గతితర్క నియమాలు ప్రకృతి నుండి, సమాజం నుండి గ్రహించినవి కావు అని చెపుతారు. నిజానికి ఎంగెల్స్ అక్కడ హెగెల్ చెపుతున్న విషయాన్ని విమర్శిస్తున్నాడు. ఏమని?... హెగెల్, గతితర్క నియమాలను, మనిషి ఆలోచనకు చెందిన విషయాలుగా చెపుతున్నాడు. అవి ప్రకృతికి కూడా వర్తిస్తాయి అంటూ ఉదాహరణలు చూపుతున్నాడు. అయితే, అసలు ఆ నియమాలు ప్రకృతి నియమాలే కానీ, హెగెల్ వాటిని ఆలోచనకు చెందిన నియమాలుగా చెప్పి ప్రకృతి మీద రుద్దుతున్నాడని ఎంగెల్స్ విమర్శిస్తాడు. దీన్ని అర్థం చేసుకోవడం ఇష్టం లేకనూ, తనకు అనుకూలమైన వ్యాఖ్య దొరకడం వల్లనూ, రంగనాయకమ్మ అసలు గతితర్క నియమాలకే ఎసరు పెట్టారు. ఇంకా ఆశ్చర్యం ఏమిటంటే, 'రుద్దడం' గురించి హెగెల్‌ను విమర్శించిన ఎంగెల్స్, ఆ తరువాత ఏమి చెప్పింది తెలిసినా, రంగనాయకమ్మ తన అభిప్రాయాన్ని మార్చుకోలేదు. రంగనాయకమ్మగారే చెప్పిన విషయం, "ఆ తరువాత ఎంగెల్స్ ఇంకా ఇలా అంటున్నాడు, 'ఈ అభిప్రాయాన్ని (హెగెల్ అభిప్రాయాన్ని) తల్లకిందులు చేస్తే, ఆయన వాదం అంతా సక్రమంగా కనిపిస్తుంది. అంతేగాక భావవాదంలో ఎంతో అగమ్యంగా కనిపించే గతితార్కిక నియమాలు సులభంగా విషదమవుతాయి." (పేజీ66) ఎంగెల్స్ చెప్పిన ఈ విషయం చూస్తే, హెగెల్ విషయంలో అసలు ఎంగెల్స్ విమర్శ ఏమిటో ఎవరికైనా అర్థం అవుతుంది. రంగనాయకమ్మగారికి అర్థం కాలేదా? ఇంకా ఇంకా ఆశ్చర్యం ఏమిటంటే, స్వయంగా రంగనాయకమ్మ గారే హెగెల్ వాదంలోని తప్పు ఏమిటో వివరించి, మళ్లీ వాటిని ప్రకృతి నియమాలు కాదంటారు. రంగనాయకమ్మగారి ప్రకారం హెగెల్ వాదంలోని తప్పు ఏమిటంటే, "భావవాదులు చేసే తప్పే ఇది. భావవాది అనేవాడు, భావాన్ని (ఆలోచనను)ప్రారంభ విషయంగానూ, విశ్వాన్ని (ప్రకృతిని) రెండో విషయంగానూ చూస్తాడు కదా? హెగెల్ చేసిందీ అదే. ఆయన ప్రకారం, ఆయన చెప్పిన నియమాలు ఆయన ఆలోచనలో పుట్టాయి. ఆ నియమాలు ప్రకృతికి కూడా వర్తిస్తాయని, హెగెల్ అర్థం. అసలు ఏ భావాలకైనా ఆధారం ప్రకృతి. ఆ నియమాలు ప్రకృతి నడక లోనివే. ప్రకృతిని బట్టే, భావాలు. సరైన పద్ధతి ఏమిటంటే, ఆ నియమాల్ని మొదట ప్రకృతి నియమాలుగా చెప్పి. ఆ తరువాత వాటిని జిజ్ఞాస నియమాలుగా కూడా చెప్పుకోవచ్చు. కాని హెగెల్ ఏం చేశాడు? ఆ నియమాల్ని మొదట జిజ్ఞాస నియమాలుగా చెప్పి, ఆ పైన ప్రకృతి ఉదాహరణలు కూడా చెప్పాడు. సరిగ్గా తారుమారుగా. దీని వల్ల మనిషి భావాల్ని బట్టే ప్రకృతి నడక ఉంటుంది అని చెప్పినట్టు అర్థం వస్తుంది. ఇదే హెగెల్ తప్పు."(పేజీ67) అంటే రంగనాయకమ్మ గారికి ఎంగెల్స్ చెప్పిన విషయం స్పష్టంగానే అర్థం అయ్యిందన్న మాట. ఇంత మంచిగా అర్థం అయ్యాక కూడా, మళ్లి ఆ నియమాలను ప్రకృతి నుండి గ్రహించిన నియమాలు కాదు అంటారు. "భావవాదులు చెప్పే ఏ తల్లకిందుల వాదాన్ని అయినా, తిన్నగా తిప్పవలసిందే. హెగెల్ వాదాన్ని అలా తిప్పడం బాగుంది గానీ, హెగెల్ చెప్పిన ఆ నియమాల మీద కూడా నాకు ఒక సందేహం! (సందేశాలు తక్కువ సందేహాలు ఎక్కువ) హెగెల్ ఆ నియమాల్ని ఎలా గ్రహించినట్టు ఎంగెల్స్ చెప్పాడు?" (పేజీ 68) అని మొదలు పెట్టి, ఆ నియమాలు ప్రకృతి నుండి, మానవ సమాజం నుండి గ్రహించినవి కావు. ఆలోచనకు చెందిన నియమాలను ప్రకృతి మీద రుద్దాడని, ఎంగెల్స్ చెప్పాడంటు మళ్లీ మొదటికి వచ్చారు. (ఒక విషయాన్ని అర్థం చేసుకోవడం ఇష్టం లేకపోతే ఇలాగే ఉంటుంది.) ఎంగెల్స్ చెప్పాడు కావున అవి ప్రకృతి నియమాలు కావు అంటారు. ఎక్కడివో గాలి నియమాలు తీసుకువచ్చి తలకిందులు చేసి భౌతిక వాదానికి అతికిస్తే మాత్రం అవి ప్రకృతి నియమాలు అయిపోతాయా? అని అమాయకంగానూ, అతి తెలివిగానూ అడుగుతారు.

చివరికి, "అసలు ప్రకృతి నుండి గ్రహించని నియమాల్ని ప్రకృతి నియమాలుగా ఎందుకు గుర్తించాలి? అలా గుర్తిద్దాం అంటే, అవి ప్రకృతి నియమాలు అయిపోతాయా?" (పేజీ 68) అంటారు. అంటే రంగనాయకమ్మగారే, ముందు ఏమి చెప్పినా, గతితర్క నియమాలను గుర్తించడం లేదన్నమాట. ఇక ఇపుడు అసలు విషయం ఏమిటంటే, అసలు గతితర్క నియమాలను, ప్రకృతి నియమాలుగా గుర్తించని రంగనాయకమ్మ వాటిని పరిచయం ఎలా చేస్తారు? ఎందుకు చేస్తారు? చేస్తే గీస్తే ఆ నియమాలు, ప్రకృతి నియమాలు కావని నిరూపిస్తూ లేదా ఖండిస్తూ రాయాలి. అవి ప్రకృతి నియమాలు కాదంటూనే, వాటిని పరిచయం చేయ పూనుకోవడం అవకాశవాదమే అవుతుంది. అవకాశవాదం ఏ విషయాన్ని అయినా తప్పుగానే, వక్రీకరించే చెపుతుంది. రంగనాయకమ్మ అదే పని చేశారు, ఈ పుస్తకంలో. "హెగెల్ చెప్పిన నియమాల్ని, ప్రకృతికీ, సమాజానికీ కూడా వర్తించేవే – అని ఎంగెల్స్ చెపుతున్నాడు కాబట్టి, ఇక ఆ నియమాలు ఎలా ఉన్నాయో చూడడం మొదలు పెట్టాలి." (పేజీ69) (కింది గీత నాది) అదీ విషయం అన్నమాట. ఎంగెల్స్ చెపుతున్నాడు కాబట్టి ఆ నియమాలను పరిశీలిస్తారన్నమాట. అసలు తత్వశాస్త్రం పైన్నే ఒక సదాభిప్రాయం లేదు. గతితర్క నియమాల మీద అంగీకారమూ లేదు. అయినా, తత్వశాస్త్రం పైన విమర్శ అని రాయకుండా, పరిచయం అని రాయడం అవకాశవాదం తప్ప మరొకటి కాదు.

(ఇంకా ఉంది)

(రచయిత సామాజిక కార్యకర్త)

70 ఏళ్ల బూటకపు స్వాతంత్ర్యం

- కృష్ణ [illegible]

'70 ఏళ్ల బూటకపు స్వాతంత్ర్యం' శీర్షికతో వీక్షణం ఆగస్టు-సెప్టెంబరు సంచికల్లో ఎడ్ల పోచయ్యగారి వ్యాసాన్ని ప్రచురించారు. ఆయా విషయాలకున్న చారిత్రిక, సైద్ధాంతిక, రాజకీయ ప్రాధాన్యత దృష్ట్యా ఈ సందర్భంగా కొన్ని విషయాలు గమనార్హం.

పై వ్యాసంలో కమ్యూనిస్టు పార్టీల విధానాల గురించి కొన్ని విషయాలు రాశారు. ఆ వ్యాస పరిమితిలో అన్ని విషయాలూ ఇమడవనేది వాస్తవం. వాటిపై వ్యాఖ్యానిస్తూ టి. హనుమాన్ చౌదరి గారు ఒక లేఖ ద్వారా సెప్టెంబరు సంచికలో కొన్ని అంశాలు లేవనెత్తారు. వాటిలో కొన్నిటి గురించి కొన్ని వాస్తవాలు:

1) 'తెలంగాణ కమ్యూనిస్టుపార్టీ' నిజాం భారతదేశంతో కలవకూడదని ప్రకటించింది - అని రాసి వ్యాఖ్యానించారు. ఈ పని చేసింది తెలంగాణ పార్టీ కాదు, హైదరాబాద్ నగర పార్టీ నాయకులు. వారు నిజాం ప్రభుత్వం ఇచ్చిన ఆజాద్ (స్వతంత్ర) హైదరాబాద్ నినాదాన్ని బలపరిచారు. భారత్లో విలీనమైతే కేంద్ర ప్రభుత్వపు బరువు అదనంగా ఏర్పడుతుంది; స్వతంత్రంగా వుంటే, కేవలం నిజాం ప్రభుత్వపు బరువు మాత్రమే ఉంటుంది, నిజాంది బలహీనమైన ప్రభుత్వం కనుక అదొక్కటే అయితే ప్రజలకు, వారి పోరాటానికి అనుకూలం అని వారి వాదన. అలాటి ప్రకటనతో పాటు, రాజబహదూర్ గౌర్, మరొకరిద్దరు కూడా ఆ మేరకు ఉపన్యాసాలిచ్చారు. ఈ ప్రకటన తనకు అనుకూలమని చెప్పి ఉపయోగించుకోవటానికి నిజాం ప్రభుత్వం దానికి విశేష ప్రాచుర్యం కల్పించింది. కాగా ఇది దేశద్రోహం అని కమ్యూనిస్టు పార్టీని దెబ్బ తీయటానికి కేంద్రం కూడా ఆలిండియా రేడియో ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. ఆ తప్పు వలన, దానికిచ్చిన విశేష ప్రచారం వలన చాలా నష్టం జరిగింది. ఈ విషయం తెలియగానే నాడు రణదీవె కార్యదర్శిగా ఉన్న కేంద్ర పార్టీ దీన్ని ఖండించింది. ఈ నినాదం తప్పు, దీనితో పార్టీకి సంబంధంలేదని, దీన్ని బలపరిచేవారు తప్పు చేస్తున్నారనీ ఖండిస్తూ ప్రకటన చేసింది. అదేరీతిలో రాష్ట్ర పార్టీ కేంద్రం కూడా ప్రకటన ఇచ్చింది. అయితే, ఈ ప్రకటనలకు పాలకులు చాలా తక్కువ ప్రచారం ఇచ్చారు. ఆ విధంగా వీరోచిత పోరాటం చేస్తూ మంచి పేరుగాంచిన పార్టీని స్థానిక పార్టీ చేసిన తప్పు ఆధారంగా అపఖ్యాతిపాలు చేయటానికి వీలుకలిగింది. ఈ తప్పుని అటు కాంగ్రెస్, ఇటు సంఘ్ పరివార్ కూడా తమ దుష్ప్రచారానికి వాడుకుంటూ వచ్చాయి.

ఆనాడు నగరపార్టీ మితవాద సంస్కరణవాద ధోరణితో ఉండేది. వారంతా చీలిక తర్వాత మితవాద సిపిఐలో కొనసాగారు. వారెన్నడూ 'శ్రద్ధగా ఆత్మవిమర్శన చేసుకున్నట్లు కనిపించలేదు' అని పై వివరాలనిచ్చారు. కా. దేవులపల్లి వెంకటేశ్వర రావు. ఆయన 1950 నుంచీ పార్టీ కేంద్రకమిటీ సభ్యుడిగా ఉండేవారు. తెలంగాణ పోరాట చరిత్ర గురించి సవివరమైన, సాధికారికమైన ఆయన రచన 'తెలంగాణ ప్రజల సాయుధ పోరాట చరిత్ర (1946-51)' (తొలి ముద్రణ 1988 జూలై. మూడవ ముద్రణ 2015 లోని 357-358 పేజీల్లో ఈ వివరాలున్నాయి.) ఆనాడు అలాంటి తప్పుచేసిన మితవాద కమ్యూనిస్టులు 1948 మిలిటరీ అణచివేతను ఈనాడు తెలంగాణ విముక్తి దినంగా చిత్రించటం విడ్డూరం. వారికీ, సంఘ్ పరివార్కీ ఈ విషయంలో తేడా లేదన్నది గమనార్హం.

2) 'ఆయుధాలు దించమని, శాంతికోసం ప్రయత్నించమని, ఒక విశాల ఐక్య సంఘటనను ఏర్పరచి, ఎన్నికలలో పాల్గొనమని స్టాలిన్ సలహా ఇచ్చాడు' అని హనుమాన్ చౌదరి గారు రాశారు. ఇందులో ఏ ఒక్క అంశమూ నిజం కాదు. చారిత్రక ఆధారాలతో, డాక్యుమెంట్లతో ఈ విషయాన్ని దేవులపల్లి ఖండించి, వాస్తవాలను వెల్లడించారు. సుందరయ్యగారు తెలంగాణ [illegible] పోరాట విరమణను వివరిస్తూ, తర్వాత కాలపు తన సిపియం దృ[illegible] వక్రీకరించిన తీరుని దేవులపల్లి 1974లోనే సాధికారికంగా [illegible] సుందరయ్యగారి తెలంగాణ పోరాట చరిత్ర గ్రంథంపై సవివర[illegible] సమీక్షలో దేవులపల్లి ఈ విషయాన్ని వివరించారు. ఈ సమీక్షే భా[illegible] పంథాను చూపిన తెలంగాణ సాయుధ పోరాటం' అనే శీర్షికతో [illegible] లోనూ, ఇంగ్లీష్లోనూ, ఆ తర్వాత కూడా అనేక రూపాల్లో [illegible] పుస్తకంగా ప్రకటించబడింది. సోవియట్ పార్టీ (స్టాలిన్) తో చర్చ[illegible] ఈ పుస్తకంలో సమీక్షించారు.

సుందరయ్య గారు తన వాదన కోసం ఉదహరించిన 'భారతదేశ [illegible] ఒక నోట్ (1951)' లో 'ఒక్క పదం కానీ, వాక్యం కానీ, [illegible] సాయుధ పోరాట విరమణను సూచించలేదు అని స్పష్టం చేశారు. [illegible] చర్చల తర్వాత ప్రకటించిన కీలక డాక్యుమెంటు అది. అలాగే [illegible] వివరాలలో స్టాలిన్ అలాటి సూచన ఇచ్చినట్టు ఎక్కడా లేదని నొక్కి చెప్పారు. అయినా తమ విరమణ వాదాన్ని సమర్థించు కోవటానికి సుందరయ్యగారు స్టాలిన్ని వాడుకున్నారనీ, ఇలా తమ వాదాన్ని స్టాలిన్ నోట్లో పెట్టడ[illegible] 'నిజాయితీ రహితమనీ' విమర్శించారు డి.వి.

ఈ పనిలో భాగంగా సుందరయ్యగారు 1951 డాక్యుమెంటులో [illegible] ఉన్న రెండు కీలకమైన పేరాలను దాటవేసి, మరుగుపరిచారని, [illegible] పేరాలని కామ్రేడ్ డి. వి. బయటపెట్టారు. ఆ రెండు పేరాలూ 'శాంతియుత మార్గం కాదు, విప్లవ పంథా' అనే శీర్షికతో ప్రారంభమవుతా[illegible] ఉటంకించారు. అంతేకాక, మరో కీలకమైన పేరాను కూడా [illegible] తప్పుడు పద్ధతిని అనుసరించారని చెప్పారు. రైతాంగాన్ని సాయుధ పోరాటా[illegible] ఎలా సంసిద్ధం చేయాలో వివరంగా ఉన్న పేరా అది. కాబట్టి స్టాలిన్ సాయుధ పోరాట విరమణను సూచించారనటం 'విచిత్రమూ, దుర్మార్గమూ' [illegible] నిర్ధారించారు. (పై రెండు రచనలతోపాటు, కా. దేవులపల్లి రాసి[illegible] పుస్తకాలను ప్రొలిటేరియన్ లైన్ ప్రచురణలు ప్రచురించింది). డి.వి. గారి పుస్తక సమీక్ష ప్రచురించిన 10 ఏళ్ల దాకా సుందరయ్య గారు, బసవపు[illegible] గారు బతికే ఉన్నారు. అయినా వారు దానిపై ఎలాటి వ్యాఖ్యనూ చే[illegible] గమనించాలి.

భారత రాజ్యాంగం-అంబేద్కర్: గమనించాల్సిన కొన్ని విషయాలు

భారత రాజ్యాంగ తుది ముసాయిదాను రాజ్యాంగ సభలో [illegible] నవంబర్ 25 నాడు ప్రవేశపెడుతూ అంబేద్కర్ కీలకోపన్యాసం [illegible] జనవరి 26 నుంచీ దేశం వైరుధ్యాలమయమైన జీవనంలోకి [illegible] పెడుతుంది. రాజకీయ సమానత్వం (ఒక ఓటుకి ఒకేవిలువ) [illegible] దానికి పునాది అయిన ఆర్థిక సామాజిక సమానత్వం వుండకపో[illegible] వైరుధ్యం అని ఆయన అంటారు. పై ఉపన్యాస భాగాన్ని ఎడ్లపోచయ్య [illegible] చేశారు. అంబేద్కరువాదులు చాలామంది ఈ భాగాన్ని ఏళ్ల త[illegible] దాచిపెట్టారు. ప్రస్తుత వ్యాస రచయిత ఎడ్ల పోచయ్య దానిలోని కీలక భాగా[illegible] విస్మరించారు-కొటేషన్ గుర్తులున్నా. పై వైరుధ్యం గురించి వది[illegible] క్రింది వాక్యాలు ముఖ్యమైనవిబీ

'ఈ వైరుధ్యాన్ని సత్వరం తొలగించాలి. లేకపోతే, ఈ అ[illegible] గురైనవారు-రాజ్యాంగసభ ఎంతో శ్రమతో నిర్మించిన రాజకీయ[illegible] ప్రజాస్వామ్యపు సౌధాన్ని విస్ఫోటనం గావిస్తారు (బ్లో అప్)'. [illegible] తీసుకున్న అనువాద పాఠం ఏది? దానిలోనే ఈ వాక్యాలను [illegible] అని అనుమానం కలుగుతుంది. ఎందుకంటే, అనేక ఇతర [illegible]

కూడా ఈ కీలక వాక్యాన్ని వదిలేశారు. ఏ మూలం నుంచి దీన్ని గ్రహించారో వీరు, ఆయా రచయితలు క్లారిఫై చేసుకోవాలి. 1971లోనే తరిమెల నాగిరెడ్డి తన 'తాకట్టులో భారతదేశం' కోర్టు ప్రకటనలో ఈ వాక్యాలతో సహా పై కొటేషన్ని ఇచ్చారు. అప్పటికి అంబేద్కర్ రచనలు-తెలుగులో సంగతి అలా ఉంచి-పెద్దగా వెలుగులోకి రాలేదు. అయినా నాగిరెడ్డి వెల్లడించారు.

సెప్టెంబర్ సంచికలోనే కత్తి పద్మారావుగారి 'హిందూ ఉగ్రవాదం రాలుస్తున్న నెత్తుటి చుక్కలు' అనే వ్యాసం ఉంది. అందులోనూ అంబేద్కర్ని ఉటంకిస్తూ, రాజ్యాంగం గొప్పతనాన్ని మరోసారి చెప్పారు. అంతకుముందు చాలాసార్లు వారూ, ఇతరులూ కూడా చెప్పారు. వారిలో అత్యధికులు పైవాక్యాన్ని, వైరుధ్యాన్ని ప్రస్తావించకుండా, రాజ్యాంగాన్ని ఆకాశానికెత్తు తుంటారు. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, గ్రీసు-ఇలా వివిధ దేశాల రాజ్యాంగాల నుంచి వివిధ అంశాలని గ్రహించి, భారత రాజ్యాంగాన్ని రూపొందించారని, అందులో తప్పులేదని కత్తి పద్మారావు రాశారు. ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఒకటుంది:

'గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ 1935' పేరిట ప్రసిద్ధమైన బ్రిటిష్ చట్టం ఒకటుంది. ఇది వలస చట్టమనీ, తిరస్కరించాలనీ చాలా మంది జాతీయవాదులు అప్పట్లో నొక్కి చెప్పారు. కాంగ్రెస్ కూడా మొదట అలాగే తిరస్కరించింది, కానీ తర్వాత ప్లేటు ఫిరాయించి, ఆ చట్టం ప్రాతిపదికపై జరిగిన ఎన్నికల్లో 1937లోనూ, ఆ తర్వాత కూడా పాల్గొని, తాత్కాలిక, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలను ఏర్పరచింది. ఎల్ల పోచయ్య గారు ఈ చట్టాన్ని విమర్శనాత్మకంగా ఎత్తిచూపారు కూడా. ఆ చట్టంలో వయోజన ఓటు హక్కు లేదు-హోదా, ఆస్తి, విద్య మొదలగు గీటురాళ్లతో పరిమిత జనానికే ఓటు హక్కుండేది. 10 శాతంలోపు వయోజనులకే ఓటు హక్కుండేది. ఈ వలస చట్టం ఆధారంగా, ఈ పరిమిత ఓటింగుతో, మతాలవారీ ప్రాతినిధ్యంతో, బ్రిటిష్ వారి అజమాయిషీలో, ఆధ్వర్యంలో 1946 లో 'ఎన్నికైనదే' భారత రాజ్యాంగ సభ. దానిద్వారా తయారైనదే 1950 రాజ్యాంగం. నిజమైన స్వాతంత్ర్యం, ప్రజలకు ప్రజాస్వామ్యంలేని ఈ రాజ్యాంగపు దళారీ, అప్రజాస్వామిక స్వభావాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

మరో విషయం - అనేక దేశాల నుంచి మంచిని స్వీకరించటంలో తప్పులేదు అన్న కత్తి పద్మారావు గారి అభిప్రాయం గురించి. పైన పేర్కొన్న 1935 రాజ్యాంగం నుంచి సుమారు 70-75 శాతం భాగాలని (దాదాపు) యథాతథంగా, పేరాకి పేరాగా, 1950 రాజ్యాంగంలో చేర్చారు. ఈ విషయాన్ని 2015లో ప్రచురింపబడిన 500 పేజీల ఒక గ్రంథంలో విడమరచి చూపెట్టారు. ఈ పుస్తకంలో, ఎడమ వైపు పేజీలో 1935 చట్టంలోని భాగాలు, కుడివైపు పేజీల్లో 1950 చట్టంలోని సంబంధిత భాగాలు పేర్చి; సరిపోల్చుకోవటానికి వీలుగా ప్రచురించారు. న్యాయకోవిదుడు ప్రొ. కె.ఎస్. శర్మ, ఎస్.జి. నాడ్గిర్ రచించిన ఈ పుస్తకాన్ని 2015లో కర్నాటక-హుబ్లీకి చెందిన పురోగామి సాహిత్య ప్రకాశనం ప్రచురించింది. ఈ పుస్తకం శీర్షిక: ఇండియన్ కాన్స్టిట్యూషన్ అన్రిడిల్డ్ ఈ విధంగా ఉన్న రాజ్యాంగపు వలస మూలాలని చూడకుండా, దాన్ని కీర్తించడం అర్థం లేనిది.

రాజ్యాంగ ముసాయిదా రచయిత డా. అంబేద్కర్ పేరిట రాజ్యాంగాన్ని ఆకాశానికెత్తటం కూడా ఇలాంటిదే. 1953 సెప్టెంబరు 2 నాడు రాజ్యసభలోని ఒక చర్చ సందర్భంగా అంబేద్కర్ ఇలా అన్నారు: 'మీరేకదా రాజ్యాంగ నిర్మాత అంటూ జనం నిత్యం నాతో అంటూ ఉంటారు. దానికి నా జవాబు-నేనొక 'కిరాయి రచయితను' (ఇంగ్లిష్లో హ్యాక్ అనే పదం వాడారు). నన్నేం చేయమన్నారో అది చేశాను. చాలా వరకు నా ఇష్టానికి వ్యతిరేకంగా చేశాను'. రాజస్థాన్ నుండి ఒక సభ్యుడు-మీరు దాన్ని సమర్థించారు కదా అని అన్నాడు. దానికి అంబేద్కర్ టకీమని ఇలా జవాబిచ్చారు: 'లాయర్లమైన మేము చాలా వాటినే డిఫెండ్ చేస్తుంటాం.' ఈ వివాదాన్ని కొనసాగిస్తూ అప్పటి హోంమంత్రి కట్జు-రాజ్యాంగ రచనా బాధ్యత అంబేద్కర్దే కదా అన్నారు. దానికి జవాబుగా అంబేద్కర్ సభాముఖంగానే ఇలా అన్నారు. 'మీ లోపాలకు నన్ను బాధ్యుడిని చేసి నిందించాలనుకుంటున్నారు మీరు. నేనే ఈ రాజ్యాంగాన్ని తయారు చేశానని మిత్రులు తరచూ నాతో అంటున్నారు. కానీ దాన్ని తగుల బెట్టటానికి నేను మొదటివాడిగా ఉంటానని చెప్పటానికి నేను సిద్ధంగా ఉన్నాను. నాకు ఈ రాజ్యాంగం అక్కరలేదు. అది ఎవరికీ తగినట్టుగా (సూటయ్యేట్టుగా) లేదు.' పై ఉదంతాన్ని అంబేద్కర్ జీవిత రచనలో ఉటంకించారు, ప్రసిద్ధ రచయిత ధనంజయ్ కీర్. దీన్ని అంబేద్కర్ జీవించి ఉన్నకాలంలోనే 1954 లో ప్రచురించారు. 1971లో, తర్వాతా పునర్ముద్రించబడింది. తన రచన ముసాయిదాను రచయిత అంబేద్కర్కి చూపెట్టి, అనేక వివరణలు పొందాకనే, పై పుస్తకాన్ని ప్రచురించారు.

పైన పేర్కొన్నట్టు 292 మంది పరిమిత ఓటింగుతో, పరోక్ష ఎన్నికలద్వారా ఎన్నికైన వారితోపాటు, 93 మందిని సంస్థానాధీశులు తమ ప్రతినిధులుగా నామినేటు చేసి పంపించారు. హిందువులతోపాటు ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, షెడ్యూల్డ్ కులాలు-ఇలా ఆయా సమూహాలకు ప్రాతినిధ్యం వుండేలా చేశారు. ఇదంతా బ్రిటిష్ అజమాయిషీలో (1946లో), బ్రిటిష్ వలస చట్టం (1935) ప్రాతిపదికపై జరిగింది. రాజ్యాంగ ముసాయిదా కమిటీకి బెనెగల్ నర్సింగ రావు(ఐ.సి.యస్) అనే బ్రిటిష్ ప్రభుత్వ అధికారి సలహాదారుగా వుండి, రచనా ప్రక్రియను నడిపించారు.

1935 చట్టాన్ని 'బానిసత్వ నిబంధనావళి' (ఛార్టర్ ఆఫ్ బాండేజ్)గా నెహ్రూ అభివర్ణించారు. అలాకాక వయోజన ఓటింగుతోనే రాజ్యాంగసభ వుండాలన్నారు. ఈ చట్టం 1919 చట్టం ఆధారంగా రూపొందించ బడినదని, దీనితో సహకరించడమంటే 'విద్రోహం' అవుతుందని ఎ.ఐ.సి.సి. తీర్మానం పాసు చేసింది. ప్రపంచంలోని రాజ్యాంగాలన్నిటినీ 'కొల్లగొట్టి రూపొందించిన' ఈ 1950 రాజ్యాంగం 'అందమైన ప్యాచ్ వర్క్' అని దీన్ని గూర్చి నిపుణులు, రాజ్యాంగసభ సభ్యులు వ్యాఖ్యానించారు. 'పాశ్చాత్య దేశాలను బానిస పద్ధతుల్లో అనుకరించినది' అని ఒక సభ్యుడంటే, దీని 'ఉపోద్ఘాతం ఒక దగా'అని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శరత్ చంద్రబోస్ అన్నారు. ఈ పూర్వరంగంలో చూస్తే తానొక కిరాయి రచయితననీ అంబేద్కర్ అన్న మాటల అంతరార్థం బోధపడుతుంది.

నిజానికి 1946 రాజ్యాంగసభకు అంబేద్కర్ ఎన్నికవకుండా శాయశక్తులా ప్రయత్నించారు కాంగ్రెసు వారు, హిందూవాదులూ కూడా. అయినా తూర్పు బెంగాల్ ఎస్.సి. ఫెడరేషన్, ముస్లిం లీగ్ల మద్దతుతో ఆయన ఎన్నికైనారు. 1947 దేశ విభజనతో ఆ సీటు తూర్పు పాకిస్తాన్కి పోయింది. దాంతో అంబేద్కర్ ఆ సీటుని కోల్పోయారు. తర్వాత నామినేషన్ ద్వారా మళ్లీ వచ్చారు. ముసాయిదా కమిటీ ఛైర్మన్ అయ్యారు. ఆ తర్వాత 1952 ఎన్నికలలోనూ, 1954లో జరిగిన ఉప ఎన్నికలోనూ కూడా (రిజర్వుడ్ సీటు నుంచి కూడా) అంబేద్కర్ గెలవకుండా ఆయన్ని ఓడించారు. తమ దయా దాక్షిణ్యాలతో నామినేషన్ ద్వారా మాత్రమే రానిచ్చారు. దానికి ఆయన ఎంత బాధ పడ్డారో ఆయన జీవిత కథలో ఉంది. అలాంటి భారతపాలక వర్గాలవారు, ముఖ్యంగా కాంగ్రెసేతర పార్టీలవారు 1990ల తర్వాత కాలంలో దేశమంతటా ఆయన విగ్రహాలు నెలకొల్పారు. హడావుడిగా భారతరత్న ఇచ్చారు. ఆయన విగ్రహాల చేతిలో రాజ్యాంగం పుస్తకం పెట్టి, ఆ దారినే వేదవాక్యం లాగా ఆయన చూపెడుతున్నట్టు కల్పించి చిత్రిస్తున్నారు. ఆయన పేరుని యూనివర్సిటీకి పెట్టడాన్ని కూడా వ్యతిరేకించిన వారు, అందులో భాగమైన బిజెపి కూడా అయన్ని గౌరవిస్తున్నట్టు ఇటీవల నటిస్తున్నారు. తమ పార్టీ ఆఫీసులన్నిటా ఆయన ఫోటో పెట్టాలని పైనుంచి ఆదేశాలున్నట్టు ఒక ప్రముఖ నాయకుడు చెప్పారు. ఇవన్నీ ఆయా వర్గాల వారు చేస్తున్న పనులే. నిజానికి రాజ్యాంగం గురించి అంబేద్కర్ వ్యాఖ్యలను పైన గమనించాం. ఆ వ్యాఖ్యలను విస్మరించి, లేదా కప్పిపుచ్చి, కొందరు (ఎల్ల పోచయ్య గారు కాదు) అంబేద్కరు వాదులూ, పాలకవర్గాల వారు, పలువురు రచయితలూ తెలిసి కొందరూ, తెలియక కొందరూ రాజ్యాంగాన్ని ఆకాశానికెత్తుతున్నారు. చాలా ముఖ్యమైన ఈ విషయాలను పాఠకులు, పౌరులూ విశ్లేషించుకుని, జాగ్రత్తగా గమనించి, వ్యవహరించాల్సిన అవసరం ఉంది. అందుకే ఈ వివరణ.

(రచయిత పాఠకేయులు)

పౌర హక్కుల సంఘాల సదస్సు

ఆదివాసి ప్రాంతాల్లో జరుగుతున్న హక్కుల హననం అనే అంశంపై ప్రజాస్వామ్య హక్కుల సంఘాల సంస్థ, పౌరహక్కుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 2,3 తేదీల్లో సదస్సు నిర్వహించారు. సదస్సుకు హాజరైన వక్తలు ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, జార్ఖండ్ తదితర రాష్ట్రాల్లో పోలీసు బలగాలు ఆదివాసి మహిళలపై అత్యాచారాలకు ఒడిగడుతున్నాయన్నారు. ఇటువంటి ఘటనలు ఎన్నో జరుగుతున్నాయని అవి బాహ్య ప్రపంచానికి తెలియడంలేదని వీటిని అడ్డుకోవడానికి బలమైన హక్కుల ఉద్యమాన్ని నిర్మించాలని అన్నారు. ఈ సదస్సుకు బేలా భాటియా, ప్రొఫెసర్ అలోక్, సోనీ సోరీ తదితరుల పాల్గొన్నారు

దళిత, ముస్లిం, ఆదివాసుల పై దాడులు ఆపాలి

దళిత, ముస్లిం, ఆదివాసులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 3న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ముస్లిం ఆలోచనాపరుల వేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక మతోన్మాదం పేరుతో ముస్లిం, దళిత, ఆదివాసులపై విపరీతమైన దాడులు పెరిగిపోయాయని అన్నారు. ఈ దాడులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేయాలని అన్నారు.

నక్సల్బరీకి యాభై ఏళ్ల సందర్భంగా విరసం సదస్సు

నక్సల్బరీ పోరాటానికి యాభై ఏళ్లు నిండిన సందర్భంగా భారత సమాజంపై నక్సల్బరీ ప్రభావాలు, విజయాలు-సవాళ్లు అనే అంశంపై సెప్టెంబర్ 9-10 తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విప్లవ రచయితల సంఘం అఖిల భారత సదస్సు నిర్వహించింది. ఈ సదస్సుకు వివిధ రాష్ట్రాల్లోని వివిధ రంగాలపై నక్సల్బరీ ప్రభావానికి సంబంధించి పత్రాలు సమర్పించి ప్రసంగించారు. ఈ సదస్సులో తెలుగు రాష్ట్రాలకు చెందిన విప్లవాభిమానులు వక్తలు అజయ్, ప్రొఫెసర్ హరగోపాల్, వెర్నన్ గొన్‌సాల్వెస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణాలో సిఆర్‌పిపి పోరాట వారోత్సవాలు

షహీద్ జతిన్‌దాస్ స్మృతి లో భాగంగా సెప్టెంబర్ 13,14,16 తేదీల్లో వరంగల్, ఖమ్మం, హైదరాబాద్‌లలో రాజకీయ ఖైదీల హక్కుల పోరాట వారోత్సవాలను కమిటీ ఫర్ ది రిలీజ్ ఆఫ్ పొలిటికల్ ప్రిజనర్స్ (సిఆర్‌పిపి) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో వక్తలు రాజకీయ ఖైదీలను బేషరతులగా విడుదల చేయాలని కోరారు. ఆపరేషన్ గ్రీన్‌హంట్‌లో భాగంగా కొనసాగుతున్న మిషన్ 2017 ఫాసిస్టు దాడిని ఆపివేయాలన్నారు. యుఏపిఏ, ఏఎఫ్ఎస్‌పిఏ, సిఎస్‌పిఎస్ఏ, ఉరిశిక్ష, రాజద్రోహం వంటి అప్రజాస్వామిక చట్టాల రద్దుకోసం ఉద్యమించాలన్నారు.

సామూహిక సెలవుతో స్తంభించిన పాలన

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సిపిఎస్)ను రద్దుచేసి పాత పింఛన్ విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులు సెప్టెంబర్ 1న మూకుమ్మడిగా సెలవు పెట్టి రోడ్డెక్కారు. కార్యాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించారు. పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రతలేని సిపిఎస్ రద్దయ్యే వరకు తమ పోరాటం ఆగదని ఉద్యోగులు నినదించారు. సిపిఎస్ పరిధిలోకి వచ్చే 1.40 లక్షల మంది ఉద్యోగుల్లో దాదాపు 90 శాతం మంది టిఎస్‌సిపిఎస్ఇఏ ఇచ్చిన పిలుపు మేరకు మూకుమ్మడిగా సెలవు పెట్టారు.

భూమి కోసం దళితుల ఆత్మహత్య

తెలంగాణాలోని సిద్దిపేట్ జిల్లా గూడెం గ్రామానికి చెందిన దళిత యువకులు శ్రీనివాస్, పర్శురాములు ఆత్మహత్య యత్నం చేసుకున్నారు. ప్రభుత్వం నిరుపేద దళిత కుటుంబానికి మూడెకరాల భూమి పథకంలో అనర్హులకు భూమి ఇస్తూ భూమిలేని తమకు ఇవ్వలేదనే నిరసనతో సెప్టెంబర్ 3న మానకొండూరు ఎంఎల్ఏకు చెందిన అల్గునూర్‌లోని క్యాంపు కార్యాలయం ముందు ఒంటిపై పెట్రోలు పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో యాభై శాతానికి పైగా శరీరం కాలిపోయిన శ్రీనివాస్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ సెప్టెంబర్ 24న మరణించాడు.

నేరెళ్ల ఘటనకు నిరసనగా ర్యాలీ

నేరెళ్ల ఘటనకు నిరసనగా బషీర్‌బాగ్‌లోని బాబుజగ్జీవన్ రామ్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ గజ్జెల కాంతం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 6న ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రతిపక్ష పార్టీలు పాల్గొని రాష్ట్రాన్ని పోలీసు రాజ్యంగా మారుస్తున్నారంటూ టిఆర్ఎస్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తంచేశారు. దళితులపై రోజురోజుకి దాడులు పెరిగిపోతున్నాయని నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగేవరకు పోరాడుతామన్నారు. దళితులకు మూడెకరాల భూపంపిణీలో వ్యవహరించిన నిర్లక్ష్యం వల్లే దళితులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు

వేతనాలు పెంచాలని కాంట్రాక్ట్ ఎఎన్ఎంల ఆందోళన

ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ ఎఎన్ఎంల వేతనాలు పెంచాలని కోరుతూ సెప్టెంబర్ 18న ఆందోళన వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల నుంచి వందలాది మంది ఎఎన్ఎంలు చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ నుంచి ధర్నాచౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో యూనియన్ అధ్యక్షురాలు ఎ. మాధవి కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు పెంచుతూ ఇచ్చిన జిఓ 151 ప్రకారం [illegible] ఎఎన్ఎంల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీం కోర్టు ఆదేశాలను అమలుచేయాలన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్ ఎఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలన్నారు

గౌరి లంకేశ్ హత్యను ఖండిస్తూ సదస్సు

జర్నలిస్టు గౌరీ లంకేశ్ హత్యను ఖండిస్తూ హిందూ మతోన్మాద వ్యతిరేక వేదిక ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించారు. వక్తలు గౌరీ లంకేశ్ హత్య యాదృశ్చికం కాదని, [illegible] చెప్పు చేతల్లో ఉంచుకోవడానికే ఈ ఘటనకు పాల్పడ్డారని అన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడుకోవాలంటే ప్రజాస్వామ్య యుద్ధం చేయాలని అన్నారు. ఈ సదస్సులో మన తెలంగాణ సంపాదకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, నవ తెలంగాణ సంపాదకులు వీరయ్య, విరసం నేత వరవరరావు, సియాసత్ సంపాదకులు జహీద్ అలీఖాన్, సహదత్-ఏ-ఇస్లామీ ప్రతినిధి నసీరుద్దీన్ పాల్గొన్నారు.

రాచకోయల గుడిసెల్ని కూల్చిన పోలీసులు

మహబూబాబాద్ జిల్లాలోని తాడ్వాయి పరిధిలో గల అటవి ప్రాంతంలో గత 16 సంవత్సరాల క్రితం ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చి 30 గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారు. వీరు పక్కనే ఉన్న అటవీ ప్రాంతంలో పోడు చేసుకొని జీవిస్తున్నారు. పోడు సాగు వల్ల అటవి దెబ్బతింటుందని డిఎఫ్ఓ [illegible] ఆధ్వర్యంలో సెప్టెంబర్ 16న సుమారు 250 మంది ఫారెస్టు అధికారులు 50 మంది పోలీసులు రాచకోయలపై విరుచుకుపడ్డారు. అడ్డుకున్న వారిపై లాఠీచార్జీ చేశారు. ఇండ్లలో చొరబడి సామాన్లు బయటపడేశారు. ఈ క్రమంలో అడ్డువచ్చిన మహిళల చీరలను లాగేసి చెట్లకు కట్టేశారు. ఆ తరువాత 30 కుటుంబాలకు చెందిన గుడిసెలను జెసిబితో నేలమట్టం చేశారు. ఈ దాడిలో 100 మందికి పైగా గాయపడ్డారు. అనంతరం రాచకోయల్ని బలవంతంగా ట్రాక్టర్‌లో తీసుకెళ్లి రోడ్డుపక్కన వదిలివెళ్లారు.

గరగపర్రులో కొనసాగుతున్న ఆందోళనలు

దళితులపై సాంఘిక బహిష్కరణ తరువాత కొనసాగిన ఆందోళన కారణంగా మంత్రుల బృందం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. దళితులు చేపడుతున్న నిరాహార దీక్షలకు స్పందన రాకపోవడంతో ప్రజా సంఘాలతో కలిసి సెప్టెంబర్ 16న 'చలో గరగపర్రు'కు ఇచ్చిన పిలుపు ఉద్రిక్తంగా మారింది. భారీగా మోహరించిన పోలీసులు నేతలను అరెస్ట్ చేసి చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ అమలు చేశారు నాయకుల అరెస్ట్‌కు నిరసనగా ర్యాలీ చేపట్టారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. మంత్రులు ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో పరిష్కరించాలని యాకోబు కుటుంబానికి నష్టపరిహారం అందించాలని, అంబేద్కర్ విగ్రహం గతంలో ఉన్నచోటనే ఏర్పాటు చేయాలని కోరారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే అన్ని దళిత సంఘాలను కలుపుకొని 'చలో అమరావతి'కి పిలుపునిస్తామన్నారు. ❖

సీనియర్ జర్నలిస్ట్ గౌరీ లంకేశ్ దారుణ హత్య

సీనియర్ పాత్రికేయురాలు గౌరీ లంకేశ్ (55) సెప్టెంబర్ 5న బెంగుళూరులో గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌లపై వచ్చి ఆమెపై కాల్పులు జరిపారు. దీంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలిపోయారని కర్ణాటక డిజిపి ఆర్‌కె దత్తా తెలిపారు. కన్నడనాట జర్నలిజాన్ని కొత్త పుంతలు తొక్కించిన ప్రముఖ జర్నలిస్ట్, రచయిత, కవి అయిన లంకేశ్ పెద్ద కూతురు గౌరీ తండ్రి అడుగుజాడల్లో నడిచిన ఆమె.. 'గౌరీ లంకేశ్ పత్రికె' పేరుతో ఒక టాబ్లాయిడ్‌ను ప్రచురిస్తున్నారు. బిజెపి మతతత్వ రాజకీయాలపైనా, హిందుత్వ రాజకీయాలపైనా ఆమె విమర్శనాత్మక వ్యాసాలు ప్రచురించే వారు. ఆమెపై బిజెపి నాయకులు పరువు నష్టం దావాలు వేశారు.

ముంబై పేలుళ్ల కేసులో మరో ఇద్దరికి మరణ శిక్ష

ముంబై పేలుళ్ల కేసులో మరో ఇద్దరు నిందితులకు ప్రత్యేక టాడా కోర్టు మరణ శిక్ష విధించింది. 1993, మార్చ్ 12న జరిగిన వరుస బాంబు పేలుళ్ల కేసులో నిందితులుగా నిర్ధారించిన ముస్తఫా దోసా, అబూ సలేం సహా అరుగురిని ప్రత్యేక టాడా కోర్టు జూన్ 16న దోషులుగా నిర్ధారించి సెప్టెంబర్ 7న శిక్షలు ఖరారు చేసింది. తాహిర్ మర్చంట్, ఫిరోజ్ అబ్దుల్ రషీద్ ఖాన్‌లకు మరణ శిక్ష విధించింది. అబూ సలేంతో పాటు కరీముల్లా ఖాన్‌లకు యావజ్జీవ కారాగార శిక్షను, ఐదో నిందితుడు రియాజ్ సిద్ధిఖికి పదేళ్ల జైలు శిక్షను విధించింది. మరో నిందితుడు దోసా... దోషిగా తేల్చిన తర్వాత జూన్ 28న కార్డియాక్ అరెస్టుతో ముంబైలోనే మరణించాడు.

గౌరీ హంతకులను శిక్షించాలి

గౌరీ లంకేశ్ హంతకులను శిక్షించాలని కోరుతూ సెప్టెంబర్ 12న 'గౌరీ హత్యా విరోధి వేదిక' ఆధ్వర్యంలో బెంగళూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. గౌరీ హంతకులను శిక్షించాలని కోరుతూ 'నేను గౌరీని' అని రాసిన ప్లకార్డులను పట్టుకొని, గౌరీ లంకేశ్ మాస్కులు ధరించి బెంగుళూరు రైల్వేస్టేషన్ నుండి సెంట్రల్ కాలేజీ మైదానం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దేశవ్యాప్తంగా సాహితీ వేత్తలు, సామాజిక కార్యకర్తలు, పాత్రికేయులు, విద్యార్థులు, రచయితలు మేధావులు పాల్గొని ఖండించారు. సిద్ధాంతపరమైన విబేధాలను చూపి ఎంతమందిని చంపుతారని వక్తలు ప్రశ్నించారు. ధైర్యం లేకుండా జర్నలిజం లేదు.. అసమ్మతి లేకుండా ప్రజాస్వామ్యం లేదు. అవి రెండూ లంకేశ్‌లో ఉన్నాయంటూ గౌరీ లంకేశ్‌కు నివాళిగా తీసుకొచ్చిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు

పోలీసు కాల్పుల్లో మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా రసాన్‌టాంగ్ ప్రాంతంలో సెప్టెంబర్ 18న ఉదయం జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో డిఆర్‌జి బలగాలు కూంబింగ్‌కు వెళ్లగా బలగాలను గమనించిన నక్సల్స్ కాల్పులు జరిపారని, ప్రతిగా బలగాలు కాల్పులు జరిపాయని దంతేవాడ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సుందర్ రాజ్ తెలిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు నక్సల్స్ చనిపోయారని వారు కుంట ఏరియా కమిటీ మెంబర్ దీపక్, గొల్లపల్లి ఎల్‌ఓఎస్ మెంబర్ బొదియాగా గుర్తించినట్లుగా పోలీసు అధికారి తెలిపారు. మరోవైపు రెండు వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు మావోయిస్టులను అరెస్టు చేసినట్లు ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్ పోలీసులు తెలిపారు.

నెత్తురోడుతున్న కశ్మీర్

జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జహంగీర్ చౌక్ వద్ద సిఆర్‌పిఎఫ్ వాహనం లక్ష్యంగా మిలిటెంట్లు సెప్టెంబర్ 6న గ్రెనేడ్‌తో దాడి చేశారు. ఈ ఘటనలో ఒకరు మరణించగా.. 14 మంది గాయపడ్డారు. గ్రెనేడ్ విసిరిన వ్యక్తుల్లో ఒకరు మరణించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. సోపోర్‌లో సెప్టెంబర్ 8న జరిగిన ఎన్‌కౌంటర్‌లో షాహిద్ అహ్మద్ షేక్‌ను భద్రతా బలగాలు కాల్చిచంపినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఆ ఘటన జరిగిన కొద్ది గంటల వ్యవధిలోనే అనంత్‌నాగ్‌లో మిలిటెంట్లు భద్రతా బలగాల వాహనం పైకి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో పోలీసు ఒకరు ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. జమ్ముకశ్మీర్ కుల్గామ్ జిల్లాలో సెప్టెంబర్ 10న జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా దళాలు ఇద్దరు మిలిటెంట్లను కాల్చిచంపాయి. వీరిని హిజ్బుల్‌కు చెందిన మిలిటెంట్లుగా భావిస్తున్నారు. పుల్వామా జిల్లాలో సెప్టెంబర్ 21న భద్రతా బలగాలపై మిలిటెంట్లు గ్రెనేడ్ విసిరి కాల్పులు జరపడంతో ఏడుగురు సిఆర్‌పిఎఫ్ జవాన్లతో సహా ముప్పై మంది గాయపడ్డారు.

వాకపల్లి ఘటనకు పదేళ్లు

విశాఖ జిల్లా వాకపల్లి గిరిజన మహిళలపై గ్రేహౌండ్స్ బలగాలు 2007 ఆగస్టు 20న జరిపిన అత్యాచారాలపై ఆరు నెలల్లో విచారణ పూర్తి చేయాలని సుప్రీం కోర్టు సెప్టెంబర్ 1న ఆంధ్రప్రదేశ్ పోలీసులను ఆదేశించింది. పదేళ్లు గడిచినా కనీసం విచారణ జరపకపోవడం ఏమిటని ఆంధ్రప్రదేశ్ పోలీసులను జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ మోహన్ శంతాన గౌడార్‌ల సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. పదేళ్ల క్రితం జరిగిన ఈ ఘటనకు సంబంధించి 13 మంది పోలీసులపై అభియోగాలు నమోదయ్యాయి. తమను కేసునుంచి మినహాయించాలంటూ నిందితులు సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

త్రిపుర, పంజాబ్‌లో జర్నలిస్టుల హత్యలు

త్రిపురలోని స్థానిక వార్తా ఛానెల్ 'దిన్‌రాత్'లో పనిచేస్తున్న శంతన్ భౌమిక్ సెప్టెంబర్ 20న మందయిలో జరుగుతున్న ఆందోళనను కవర్ చేయడానికి వెళ్లారు. అక్కడి ఇండిజెనస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర సభ్యులు నిరసనలు తెలుపుతున్నారు. అక్కడే ఆయన్ను గుర్తుతెలియని వ్యక్తులు వెనుకనుంచి కొట్టి ఎత్తుకెళ్లారు. అనంతరం కత్తిపోట్లతో కనిపించిన ఆయన్ను అగర్తలా వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు ధృవీకరించారు. పంజాబ్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు కె.జె. సింగ్ సెప్టెంబర్ 23న మొహాలీలోని తన ఇంట్లో హత్యకు గురయ్యారు. సింగ్‌తో పాటు ఉన్న ఆయన తల్లిని కత్తితో పొడిచి గొంతుకోసి చంపారు. కె.జె. సింగ్ ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ది టైమ్స్ ఆఫ్ ఇండియాలో న్యూస్ ఎడిటర్‌గా పనిచేశారు. ప్రస్తుతం కెనడాకు చెందిన పత్రికకు ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా పనిచేస్తున్నారు.

జర్నలిస్టుల హత్యలు భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి - అమ్నెస్టీ

త్రిపురలో జరిగిన జర్నలిస్టు శంతన్ భౌమిక్ (28) హత్యను భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడిగా మానవ హక్కుల సంస్థ అమ్నెస్టీ ఇంటర్నేషనల్ విమర్శించింది. శంతన్ హత్యలో దోషులను అరెస్ట్ చేయడం ద్వారా జర్నలిస్టులపై మరిన్ని దాడులు జరగకుండా అడ్డుకోవాలని అమ్నెస్టీ భారత విభాగానికి ప్రోగ్రాం మేనేజర్‌గా పనిచేస్తున్న అరిజిత్‌సేన్ సెప్టెంబర్ 23న కోరారు. భారత్‌లో 1992 నుంచి జరిగిన 27 మంది జర్నలిస్టుల హత్యా సంఘటనల్లో ఏ ఒక్క కేసులోనూ దోషులను శిక్షించలేదని అమ్నెస్టీ తెలిపింది. వీ

బ్రిక్స్ సమావేశాలు

బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సమావేశాలు చైనాలో సెప్టెంబర్ 3 నుంచి 5 వరకు చైనాలోని ఫుజియాన్ ప్రావిన్స్‌లో ఈ సమావేశాలు జరిగాయి. సమావేశాలను చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రారంభించారు. సభ్య దేశాల ప్రతినిధులతో కూడిన 'బిజినెస్ కౌన్సిల్' సమావేశంలో జీ జిన్‌పింగ్ మాట్లాడుతూ బ్రిక్స్ సహకార కూటమి ఒక దేశం అభివృద్ధి నమూనాను మరొక దేశం గౌరవించుకోవడం, వ్యూహాత్మక భాగస్వామ్యం, నమ్మకం పెంచుకవోడం ఎలా అన్నదానిపై కసరత్తు చేశామని అన్నారు. ఈసారి సదస్సుకు ఈజిప్ట్, కెన్యా, తజకిస్తాన్, మెక్సికో, థాయిలాండ్ దేశాలు కూడా పాల్గొన్నాయి. ఈ సదస్సులో ప్రధానంగా ఉగ్రవాద నిరోధం, సైబర్ భద్రతపై చర్చ జరిగింది.

అమెరికాను ముంచెత్తిన తుపానులు

అమెరికాలోని టెక్సాస్, లూసియానా రాష్ట్రాల్లో వచ్చిన హార్వే తుపాను తీవ్ర బీభత్సాన్ని సృష్టించింది. వారంరోజుల పాటు భారీ వర్షాలు, బలమైన గాలుల వల్ల ప్రాణ నష్టం, భారీ ఆస్తి నష్టం జరిగింది. ఈ వరదల వల్ల యాభై మందికి పైగా మరణించారు. లక్షలాది మంది నిరాశ్రయు లయ్యారు. వారికి తాత్కాలిక శిబిరాలు ఏర్పాటు చేసి అధికారులు ఆశ్రయం కల్పిస్తున్నారు. హార్వే తుపాను వల్ల దాదాపు మూడు లక్షల కోట్ల రూపాయల నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. ఫ్లోరిడా నగరాన్ని ఇర్మా తుపాను ముంచెత్తింది. 130 మైళ్ల వేగంతో గాలులు, భారీ వర్షాలతో నగరం అతలాకుతలమైంది.

ఉత్తర కొరియా అణు పరీక్ష-నిషేధాలు

ఉత్తర కొరియా మరోసారి అణు బాంబును పరీక్షించింది. దేశ ఈశాన్య ప్రాంతమై కిల్జు కౌంటీలో ఈ అణు పరీక్షల్ని నిర్వహించింది. ఈ పరీక్షల ద్వారా తన ప్రత్యర్థులైన అమెరికా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలు తనపై దాడి చేస్తే తీవ్రమైన చర్యలుంటాయని హెచ్చరించింది. ఈ అణుబాంబు పేలుడు ధాటికి 9.8 తీవ్రతతో భూకంపనాలు వచ్చాయని అధికారులు తెలిపారు. ఉత్తర కొరియా అణుబాంబు పరీక్షలపై ఐక్యరాజ్య సమితి, ఇతర దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఐక్యరాజ్య సమితి ఉత్తర కొరియా చమురు దిగుమతులపై, టెక్స్‌టైల్ ఎగుమతులపై నిషేధం విధించింది.

ఈయూతో బ్రిటన్ ఒప్పందం

బ్రెగ్జిట్ నేపథ్యంలో యూరోపియన్ యూనియన్ నుంచి వైదొలిగిన బ్రిటన్ ప్రతిష్ఠంభనను తొలగించుకోవడం కోసం ఈయుకు బడ్జెట్ ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. 30 బిలియన్ పౌండ్లు చెల్లించేందుకు సిద్ధమని బ్రిటన్ ప్రధాని థెరెసా మే తెలిపారు. రెండేండ్ల పాటు బడ్జెట్ కోసం 90 బిలియన్ పౌండ్లు చెల్లించాలని ఈయూ డిమాండ్ చేసింది. స్వేచ్ఛా వాణిజ్యం ఒప్పందం అమల్లోకి రావడం కోసం ఇందుకు అంగీకరించాలని బ్రిటన్‌పై ఈయు నేతలు ఒత్తిడి తెస్తున్నారు. బ్రెగ్జిట్ నిర్ణయం తరువాత ఏర్పడ్డ సంధి కాలం (2016 జూన్-2019 మార్చ్)లో ఏడాదికి కనీసం 10 బిలియన్ పౌండ్ల చొప్పున ముందేండ్ల పాటు చెల్లించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మేక్రాన్ ప్రతిపాదించారు.

సింగపూర్ అధ్యక్షురాలిగా హలీమా యాకోబ్

సింగపూర్‌కు తొలిసారిగా మహిళా అధ్యక్షురాలు ఎన్నికయ్యారు. పార్లమెంట్ స్పీకర్‌గా పనిచేసి హలీమా యాకోబ్‌ను ఒక్క ఓటు సహాయం కూడా లేకుండా అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. యాకోబ్ ముస్లిం మలే మైనారిటీకి చెందినవారు. సింగపూర్ చరిత్రలోనే ఎప్పటికీ నిలిచిపోయే ఈ ఘట్టం ఇది. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఎలాంటి అర్హత నియమాలు పాటించకుండానే ఆమెను అధ్యక్షురాలిగా నియమించారంటూ ప్రతిపక్ష పార్టీలు నిరసన తెలిపాయి. ఒకే పార్టీ కొన్ని దశాబ్దాలుగా సింగపూర్‌ను పరిపాలిస్తూ వస్తోంది. ఈ [illegible] వర్గానికి ఆ బాధ్యతలను అప్పగించాలని నిర్ణయించారు.

రోహింగ్యా ముస్లింలపై సైన్యం దాడులు

మయన్మార్‌లో సైన్యానికి, ఆరాకన్ రోహింగ్యా సాల్వేషన్ ఆర్మీకి మధ్య తీవ్రమైన పోరు నడుస్తోంది. ఈ కారణంగా రోహింగ్యా ముస్లింలపై సైన్యం పెద్ద ఎత్తున దాడులు చేస్తోంది. ముఖ్యంగా రఖైన్ రాష్ట్రంలో ఈ పోరు అధికంగా నడుస్తోంది. అక్కడ సాల్వేషన్ ఆర్మీకి రోహింగ్యాలు మద్దతు ప్రకటిస్తుండడంతో సైన్యం సామాన్య ప్రజలపై తమ ప్రతాపాన్ని చూపెడుతోంది. ఈ దాడులతో భీతిల్లిన రోహింగ్యా ముస్లింలు పొరుగు దేశాలకు వలసపోతున్నారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా విచక్షణారహితంగా చంపేస్తున్నారు. పక్కనే ఉన్న బంగ్లాదేశ్, ఇండియాకు పెద్ద సంఖ్యలో రోహింగ్యా ముస్లింలు వలసపోతున్నారు. ఇప్పటికే బంగ్లాదేశ్‌కు నాలుగు లక్షలకు పైగా వలసపోయారు. రోహింగ్యాల సైన్యం దాడులను వెంటనే ఆపాలని ఆ దేశ స్టేట్ కౌన్సిలర్ (ప్రధాని) అంగ్‌సాన్ సూచీని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ విజ్ఞప్తి చేశారు.

మెక్సికోలో భారీ భూకంపాలు

మెక్సికోలో రెండు వారా వ్యవధిలో రెండు సార్లు భారీ భూకంపాలు సంభవించాయి. సెప్టెంబర్ 8న రాజధాని మెక్సికో సిటీతో సహా ఎనిమిది రాష్ట్రాలో నిమిషంకు పైగా భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై 8.2గా నమోదైంది. భూకంపనాల వల్ల పలు రాష్ట్రాల్లో భవనాలు కూలిపోయాయి. తొంబై మందికి పైగా మరణించారు. సముద్ర తీరం వెంబడి భారీ అలలు ఎగసిపడే అవకాశం ఉండడంతో ఎనిమిది దేశాలకు సునామీ హెచ్చరికలు జారీచేశారు. మరోసారి సెప్టెంబర్ 20న భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.1గా తీవ్రత నమోదైంది. అప్పటికే భూకంపం సంభవించి బీటలు వారిన ఇళ్లు ఈ భూకంపంతో కుప్పకూలిపోయాయి. దీంతో మృతుల సంఖ్య భారీగా నమోదైంది. దాదాపు రెండు వందల యాభై మందికి పైగా మరణించారు.

జర్మనీ అధ్యక్షురాలిగా మళ్లీ మెర్కెల్

జర్మనీ అధ్యక్ష పదవికి సెప్టెంబర్ 24న జరిగిన ఎన్నికల్లో అధ్యక్షురాలు ఏంజెలా మెర్కెల్ మరోసారి ఎన్నికయ్యారు. మెర్కెల్ నాయకత్వంలోని అధికార కూటమి అయిన క్రిస్టియన్ డెమొక్రాట్స్, క్రిస్టియన్ సోషల్ యూనియన్ (సిడియు - సిఎస్‌యు) కు 33 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. 2013 ఎన్నికల ఫలితంతో పోల్చితే ఈసారి 8.5 శాతం ఓట్లు తగ్గాయి. సోషల్ డెమోక్రాటిక్ పార్టీ (ఎస్‌పిడి)కి 20.5 శాతం వచ్చాయి.

అసహజ మరణాల సూచి

సంకలనం: ఎస్. వెంకటేష్

మరణం ఎప్పుడయినా విషాద సూచకమే. మృతుల బంధువులకూ, మిత్రులకూ విచారకరమే కాని అందులోనూ మరణించిన మనిషి నిండు జీవితం గడిపి వయోభారంతోనే మరణిస్తే దాన్ని సహజ మరణంగా అంగీకరించి ఊరట పడవచ్చు. సగటు ఆయు ప్రమాణంలో సగం కూడా అనుభవించక ముందే మరణిస్తున్నారు. ఈ అసహజ మరణాలకు లెక్కలేనన్ని ఆర్థిక, సామాజిక, రాజకీయ కారణాలున్నాయి. మన పక్కనే మనతోనే ఉండే మనుషులు అర్థాంతరంగా అసహజంగా అకాలంగా అదృశ్యమైపోతున్నారు. ఇటువంటి అసహజ మరణాలు ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇవి సామాజిక సంక్షోభానికి, సమాజం దిగజారుడుకు ఒక చిహ్నం. మన రాష్ట్రంలో సాలీనా ఈ రకంగా చనిపోతున్న వారి సంఖ్య వేలల్లోనే ఉంటుందని అంచనా. నిజానికి అసహజ మరణాలన్నీ అసహజ మరణాలుగా నమోదు కావడం లేదు గనుక ఈ సంఖ్య వాస్తవంలో ఒక భాగం మాత్రమే కావచ్చు. పత్రికలలో అచ్చయిన ఇటువంటి ఘటనలన్నిటినీ ఒక్కచోట నమోదు చేయాలని భావిస్తున్నాం. ఈ శీర్షిక ప్రతి నెల ఉంటుంది. అయితే రాష్ట్రంలో ప్రతి గ్రామంలో జరుగుతున్న సంఘటనలన్నీ ఇక్కడ రిపోర్ట్ కాకపోవచ్చు. కొన్నయినా మనల్ని ఆలోచింపజేస్తే, మనం మనచుట్టూ ఉన్న మనుషుల కోసం ఇంకాస్త బాధ్యతగాను, జాగ్రత్తగాను వ్యవహరిస్తూ మొత్తంగా పరిష్కారాలవైపు వెళ్లడానికి ఏమయినా తోడ్పడితే ఈ శీర్షిక విజయవంతమైనట్లే.

(ఆగస్టు 1 నుండి ఆగస్టు 31, 2017 వరకు తెలంగాణలోని 10 జిల్లాలు (827), ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో (941) అసహజ మరణాల పాలైన వారి సంఖ్య 1768)

జిల్లా	ఆకలి	ఆత్మహత్యలు				చికిత్స అందక, అనారోగ్యం			గుర్తు తెలియని		హత్యలు		ప్రమాదాలు				పోలీసు కాల్పుల్లో		పోలీసులు, సైన్యం	మిస్సింగ్/ లాకప్ మరణాలు	ప్రకృతి వైపరీత్యాలు
		వ్యవసాయ రంగం	చేనేత రంగం	ఇతరాలు									పనిచేసే స్థలంలో	కరెంట్	రహదారి	ఇతరాలు	ఉద్యమ కారులు	ఇతరులు			
				స్త్రీ	పు.	స్త్రీ	పు.	పి.	స్త్రీ	పు.	స్త్రీ	పు.									
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)	(12)	(13)	(14)	(15)	(16)	(17)	(18)	(19)	(20)	(21)	(22)
ఆదిలాబాద్	1	2	-	12	18	2	4	3	1	1	2	1	1	2	26	32	-	-	-	2	1
హైదరాబాద్	-	-	-	13	10	5	5	2	-	1	1	4	7	6	21	14	-	-	-	-	-
కరీంనగర్	-	1	-	6	13	3	4	1	1	-	4	3	-	8	16	11	-	-	-	1	-
ఖమ్మం	-	1	3	5	12	1	13	20	1	3	3	1	5	12	24	6	-	-	-	-	-
మహబూబ్‌నగర్	-	-	-	3	8	3	7	6	3	4	5	2	3	12	40	3	-	-	-	-	-
మెదక్	1	9	2	6	9	3	9	1	2	5	6	9	15	15	22	42	-	-	-	6	2
నల్గొండ	-	4	-	3	12	-	4	-	-	-	1	3	-	5	19	8	-	-	-	-	-
నిజామాబాద్	-	1	-	3	2	1	-	4	-	-	3	-	1	2	13	8	-	-	-	-	-
వరంగల్	-	2	-	2	14	5	2	2	-	-	-	2	-	4	12	9	-	-	-	-	-
వికారాబాద్	-	1	-	3	5	-	1	-	-	-	1	1	-	2	11	6	-	-	-	-	-
తెలంగాణ	**2**	**21**	**5**	**56**	**103**	**23**	**49**	**39**	**8**	**14**	**26**	**26**	**32**	**68**	**204**	**139**	**-**	**-**	**-**	**9**	**3**
అనంతపురం	-	3	-	19	23	7	6	1	1	4	3	8	7	6	37	-	-	-	-	-	-
చిత్తూరు	-	-	-	7	5	9	7	-	2	-	9	6	6	-	22	7	-	-	-	-	-
కడప	-	1	-	3	3	-	-	-	1	-	-	1	-	5	9	17	-	-	-	-	-
గుంటూరు	-	-	-	5	8	2	-	3	1	3	5	1	-	4	13	10	-	-	-	-	-
కృష్ణా	-	1	-	2	2	-	2	3	-	2	2	4	-	4	16	9	-	-	-	-	-
కర్నూలు	-	4	2	3	4	5	3	7	4	5	3	6	8	5	18	21	-	-	-	-	2
తూర్పు గోదావరి	-	-	-	4	6	2	3	2	1	4	-	4	1	4	25	18	-	-	-	-	-
ప్రకాశం	-	-	-	3	5	-	1	-	1	4	2	2	1	4	24	7	-	-	-	-	4
శ్రీకాకుళం	-	-	-	3	8	4	16	4	1	5	3	2	2	6	20	20	-	-	-	-	1
పశ్చిమ గోదావరి	-	-	-	-	6	5	4	-	-	4	-	2	2	3	24	11	-	-	-	-	-
నెల్లూరు	-	-	-	2	6	1	2	1	-	-	1	1	2	4	17	9	-	-	-	-	1
విజయనగరం	-	-	-	2	5	2	1	1	-	5	-	2	-	5	14	9	-	-	-	-	7
విశాఖపట్నం	-	-	-	11	11	6	5	-	4	5	1	5	4	4	24	14	-	-	-	8	4
ఆంధ్రప్రదేశ్	**-**	**9**	**2**	**64**	**92**	**43**	**50**	**22**	**16**	**41**	**29**	**44**	**33**	**54**	**263**	**152**	**-**	**-**	**-**	**8**	**19**

వీక్షణం విడిప్రతి కొనుగోలు కోసం

రెండు సంవత్సరాల కింది వరకు వీక్షణం విడిప్రతులు రెండు రాష్ట్రాలలోని దాదాపు మూడువందల పత్రికల దుకాణాలలో అందుబాటులో ఉండేవి. అప్పటివరకూ ఉండిన సోల్ డిస్ట్రిబ్యూటర్ పంపిణీ ఆపివేయడంతో ఈ రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో పత్రికల దుకాణాలలో వీక్షణం దొరకడం లేదు. చందాదారులకు మినహా విడిప్రతి కొనుక్కోదలచిన వారికి పత్రిక అందుబాటులో లేకుండాపోయింది. ఈ పరిస్థితి మార్చడానికి చేస్తున్న ప్రయత్నంలో ఇప్పటికి రెండు రాష్ట్రాలలోను కొన్ని న్యూస్‌స్టాల్స్‌లో వీక్షణం అందుబాటులోకి వచ్చింది. మీ సమీపంలోని ఈ కింది న్యూస్‌స్టాల్‌లో వీక్షణం విడిప్రతి కొనుక్కోవచ్చు. అలాగే మీ ప్రాంతాలలో ఆసక్తి ఉన్న న్యూస్‌స్టాల్స్ యజమానులతో సంప్రదించి బాధ్యత తీసుకునే వీక్షణం మిత్రులు, అభిమానులు వీక్షణం కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.

రైజింగ్ సన్ న్యూస్ ఏజెన్సీ (సోల్ డిస్ట్రిబ్యూటర్)	అబిడ్స్, హైదరాబాద్	96666 80857
నవోదయ బుక్‌హౌస్, కాచిగూడ	హైదరాబాద్	90004 13413
సహచర బుక్‌మార్క్	బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్	98483 48173
బాల రాజేశ్వర బుక్ డిపో	నల్లకుంట బస్ స్టాప్	9705055738
వెంకటేశ్వర బుక్ స్టాల్, స్టేషనరీ	నల్లకుంట, శంకర్‌మఠ్	040-66131071
పస్ట్ లక్కీ పాన్ షాప్	విద్యానగర్ సిగ్నల్స్	9848672831
సుధాకర్ బుక్ స్టాల్	సన్‌మాన్ హోటల్ పక్కన, తార్నాక	9949337605
వెంకటేశ్వర బుక్ స్టాల్	రామ్‌నగర్ గుండు	9502964995
భవాని బుక్ స్టాల్	శివం రోడ్	9849836996
శ్రీభవాని బుక్ స్టాల్	శివం రోడ్ (ఇండియన్ బ్యాంక్ దగ్గర)	9640712555
ఓరియన్ బుక్ స్టాల్	అంబర్‌పేట్ (శ్రీరమణ టాకీస్ దగ్గర)	7702535137
అరవింద్ బుక్ స్టాల్	రామంతాపూర్ (టివి స్టూడియో ఎదురుగా)	8977995537
రెడ్డి బుక్‌స్టాల్	అశోక్‌నగర్, హైదరాబాద్	
నేషనల్ బుక్‌హౌస్	అబిడ్స్, హైదరాబాద్	9394495189
దుర్గా భవన్ బుక్‌స్టాల్	నాంపలి, హైదరాబాద్	9030656640
డైమాండ్ బుక్‌స్టాల్	నాంపలి, హైదరాబాద్	9885127491
రాజు రామ్‌దాస్ బుక్‌స్టాల్	మెహిదీపట్నం, హైదరాబాద్	7799244409
రిలెబుల్ బుక్ సెంటర్	నానల్‌గూడ, హైదరాబాద్	040-23512447
ఇస్పెక్ట్రం బుక్‌హౌస్	లంగర్‌హౌజ్, హైదరాబాద్	9848668354
శ్రీలక్ష్మి బుక్‌స్టాల్	హైదర్‌గూడ, హైదరాబాద్	9885581249
లక్ష్మణ్	చిక్కడపల్లి, హైదరాబాద్	9391012051
మల్లిఖార్జున్ బుక్‌స్టాల్	దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్	9059440756
సుధీర్ బుక్‌స్టాల్	తార్నాక, హైదరాబాద్	9542604166
లడ్డు బుక్‌స్టాల్	పంజగుట్ట, హైదరాబాద్	9949215135
వినోద్ బుక్‌స్టాల్	సరూర్‌నగర్, హైదరాబాద్	9553603603
రాజ్ బుక్స్ స్టేషనరీ	ఓల్డ్ బస్‌స్టాండ్ దగ్గర, మెదక్ రోడ్, సిద్దిపేట్	8790560097
బాల్‌రెడ్డి బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, మహబూబ్‌నగర్	98660 18829
శ్రీ స్వయం రాజరాజేశ్వర బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, హుస్నాబాద్	90592 85948
భండారి కిష్టయ్య బుక్‌స్టాల్	ఫైర్‌స్టేషన్ దగ్గర, గోదావరిఖని	98497 93836
గణేష్ బుక్‌స్టాల్	కళాభారతి ఎదురుగా, కరీంనగర్	97019 99007
సాయిగణేష్ బుక్‌స్టాల్	టు టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, కరీంనగర్	93979 94268
మహాలక్ష్మి బుక్‌స్టాల్	సిటీ బస్‌స్టాండ్, హన్మకొండ చౌరస్తా, వరంగల్	99893 30297
వినయ్ బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, మంచిర్యాల	94407 57503
పాండు బుక్ స్టాల్, కూల్ డ్రింక్స్	ఆర్‌టిసి కాంప్లెక్స్, మిర్యాలగూడ	98857 38144
సత్యసాయి బుక్‌స్టాల్	ఖమ్మం	
మహాకవి శ్రీశ్రీ బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, పార్వతీపురం	73825 60366
మణి బుక్‌స్టాల్	సండేమార్కెట్, నెల్లూరు	73862 23538
గణేష్ పుస్తక ప్రదర్శన	గాంధీ రోడ్, ప్రొద్దటూరు	
పద్మావతి బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, అనంతపూర్	73965 09767
అనేక బుక్‌స్టాల్	ఏలూరు రోడ్డు, విజయవాడ	92472 53884
మైత్రి బుక్‌హౌస్	మజీద్ వీధి, అరండల్‌పేట, విజయవాడ	98486 31604
రాజేశ్ బుక్ సర్వీస్	ఆర్‌టిసి బస్‌స్టేషన్ కాంప్లెక్స్, విశాఖపట్నం	99483 19842
వి. భాస్కర్ న్యూస్‌పేపర్ ఏజెన్సీ	డాబా గార్డెన్, విశాఖపట్నం	99482 90318
రాఘవేంద్ర బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, ఒంగోల్	90595 23091
శ్రీసత్యసాయి బుక్‌స్టాల్	ఆర్‌టిసి కాంప్లెక్స్, రాజమండ్రి	73860 66226, 94419 07321

VEEKSHANAM Telugu Monthly Journal of Political Economy and Society - 195 - October 2017 • ISSN 2231-6892
• RNI Regn.No.APTEL/2003/11482. • Published on 27/09/2017 • Postal Regn. No. L II/RNP/HD/1100/2017-19

Date of Posting : 29th, 30th

Edited, printed, published and owned by N. Venugopal Rao, Printed at Charitha Impressions, Azamabad, Hyderabad - 500 020 and Published at 3-6-394, Mythri Residency, Street No. 3, Himayatnagar, Hyderabad 500 029. Editor : N. Venugopal Rao



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA105M180
పుస్తకం పేరు	వీక్షణం
తారీఖు	07 February 2025
ముందు అట్ట	49
వెనుక అట్ట	49
మొత్తం పేజీలు	69
పెద్ద సైజు పేజీలు	110
ఖాళీ పేజీలు	110
లేని పేజీలు	110
తయారు చేసినది	Hema
పేజీలు విడదీసినది	Vedavathi
స్కాన్ చేసినది	akshaya
పరీక్ష చేసినది	THASIN
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good